

14

పందెం కోళ్లూ.. జర భద్రం!

మాయమవుతున్న పుంజులు
అదను చూసి తస్కరిస్తున్న చోరులు
లబోదిబోమంటున్న పెంపకందారులు

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

80 సంవత్సరాలుగా సంప్రదాయం మరియు పవిత్రత
Y.V.S & CO SINCE 1945 80 YEARS OF TRADITION
గోపురం
కుంకుమ మరియు పసుపు పొడి
Shop Online @ www.gopuramproducts.com | yvs@gopuramproducts.com

బుధవారం | 10-12-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 66 సంచిక (Issue) : 235 | శ్రీ విశ్వావసునామసంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు, మార్గశిరమాసం, బహుళపక్షం, తిథి: షష్ఠి మ.1:47 తదుపరి సప్తమి, నక్షత్రం: మఖ రా.2:44 తదుపరి పుబ్బ, వర్జ్యం: మ.2:33-4:10, దుర్ముహూర్తం: ఉ.11:45-12:29, అమృతఘడియలు: రా.12:17-1:55, రాహుకాలం: మ.12:00-1:30, సూర్యోదయం: 6:38, సూర్యాస్తమయం: 5:37 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

"అమెరికా వెళ్లినప్పుడు ఏదైనా వీధిలో గట్టిగా తెలుగులో మాట్లాడండి. వెంటనే ఎవరో ఒకరు పలుకుతారు. అమెరికాలో ఉన్న ప్రతి నలుగురు భారతీయుల్లో ఒకరు తెలుగు వారే"..అని సీఎం చంద్రబాబు తరచూ చెబుతుంటారు. ఒక్క అమెరికాలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఏ అభివృద్ధి చెందిన దేశం చూసినా పరిస్థితి అలాగే మారుతోంది. విదేశీ విద్య కోసం ఏపీ విద్యార్థులు క్యూ కడుతున్నారు. చాలా మంది చదువు అనంతరం అక్కడే ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు.

విదేశీ విద్యకు చలో!

ఏటా లక్షల్లో విదేశాలకు విద్యార్థులు
వారిలో ఎక్కువ మంది ఏపీ నుంచే
సగటున ఏడాదికి 50 వేల మంది పైనే
అమెరికా వెళ్లేవారిలో తెలుగువారే అధికం
విదేశీ వ్యవహారాలు, ఓపెన్ డోర్స్ నివేదికలు




(అమరావతి-ఆంధ్రజ్యోతి)

గత దశాబ్దకాలంగా విదేశాల్లో చదువుకునేందుకు వెళ్తున్న భారత విద్యార్థుల్లో అత్యధికం ఏపీ నుంచే ఉన్నారు. మహారాష్ట్ర, తమిళనాడులాంటి రాష్ట్రాల కంటే కూడా ఏపీ విద్యార్థులే ఎక్కువగా విదేశీ బాట పడుతున్నారు. వివిధ నివేదికల అంచనాల ప్రకారం ఏడాదికి 50 వేల మంది ఏపీ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు వెళ్తున్నారు. బీటెక్ పూర్తిచేసిన అభ్యర్థులు మాస్టర్స్ చేసేందుకు రాష్ట్రం నుంచి అమెరికా వెళ్తున్నారు. ఆ తర్వాత లండన్‌ను

మిగతా 13వ పేజీలో...

విదేశీ బాట వెనుక?

ఎక్కువ మంది విద్యార్థులు భారీస్థాయి వేతనాలను ఆశించే విదేశీ బాట పడుతున్నారని నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. విదేశాలకు వెళ్తున్న వారిలో చదువు అనంతరం తిరిగి స్వరాష్ట్రానికి వస్తున్నవారు చాలా తక్కువ మందే ఉంటున్నారు. ఆ నివేదికల ప్రకారం విదేశాల్లో చదువుకునేందుకు ఎవరెందుకు వెళ్తున్నారంటే..



- ఆకర్షణీయ ప్యాకేజీ కోసం 44%
- నాణ్యమైన విద్య కోసం 33%
- మంచి కోర్సుల కోసం 17%
- అంతర్జాతీయ గుర్తింపు కోసం 6%


నెలలో ఫ్రీ హోల్డ్!

ఆ భూములకు పరిష్కారం చూపాల్సిందే: సీఎం

ఇప్పటికే చాలా ఆలస్యం చేశారు
ఇక ఎదురుచూసే పరిస్థితి లేదు
ఇంకా ఎంత సమయం నాన్చుతారు?
రెవెన్యూపై సమీక్షలో సీఎం అసహనం
సాయిప్రసాద్‌కు 'ఫ్రీ హోల్డ్' బాధ్యత
2027 డిసెంబరు నాటికి రీ సర్వే పూర్తి
రిజిస్ట్రేషన్ల ఆదాయం 10 వేల కోట్లు పెరగాలి
జిల్లా స్థాయిలో సమస్యల పరిష్కారం జేసీలదే
జేసీల పనితీరుకు ఇదే కొలమానం
ఇక ప్రతి నెలా రెవెన్యూపై సమీక్షిస్తా
భూ కబ్జా నిరోధక చట్టం బిల్లుపై కేంద్రంతో సంప్రదింపులు: చంద్రబాబు
'ఆంధ్రజ్యోతి' కథనం 'రెవెన్యూ రాంగ్ రూట్' అంశాలను భేటీలో ప్రస్తావించిన సీఎం

త్వరితగతిన పాస్ పుస్తకాలు

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆటో మ్యుటేషన్
45 రోజుల్లో ఇనాం భూములకు పరిష్కారం
రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి



రెవెన్యూ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు, మంత్రి అనగాని, అధికారులు

రెవెన్యూ శాఖ ప్రజలకు చేరువ కావాలి. ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి. ప్రజల్లో సంతృప్తిని పెంచుకోవాలి. ఈ దిశగా ఏడాదిలోగా రెవెన్యూ శాఖ ప్రక్షాళన జరగాలి. పాస్ పుస్తకం కోసం పట్టాదారులు పదేపదే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి పోవాలి. ఇకపై ప్రతి నెలా రెవెన్యూ శాఖ పనితీరును సమీక్షిస్తా. - సీఎం చంద్రబాబు

అమరావతి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): "ఇప్పటికే చాలా ఆలస్యం చేశారు. ఇక ఎదురుచూసే పరిస్థితి లేదు. ఫ్రీ హోల్డ్ అసైన్డ్ భూములపై త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిందే" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి రెండు నెలల సమయం పడుతుందా? అని ప్రశ్నించగా, ఒక్క నెలలో సెటిల్ చేస్తామని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ నివేదించారు. దీంతో నెలరోజుల్లోగా ఫ్రీహోల్డ్ అసైన్డ్ భూములపై స్పష్టత ఇవ్వాలని, సబ్‌కమిటీకి ఇదే చివరి

మిగతా 13వ పేజీలో...

'పూర్వోదయ'తో ఉషోదయం

మూడు ప్రాంతాల అభివృద్ధికి కార్యాచరణ
సీమలో 20 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు
ఉత్తరాంధ్రలో ప్రకృతి సేద్యంపై ప్రధాన దృష్టి
సాగునీరు, మౌలిక ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం
త్వరలోనే నల్లమల సాగర్ పనులు
ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

13



క్రియేటివ్ ల్యాండ్ వ్యవస్థాపకుడు సజన్ రాజ్ కురుప్‌తో సమావేశంలో మంత్రి లోకేశ్

గ్లోబల్ హబ్‌గా ఏపీ!

క్రియేటివ్ ఎకానమీ, టూరిజం ఇన్నోవేషన్ రంగాల్లో ప్రపంచ గమ్యస్థానంగా రాష్ట్రం
టెక్ సంస్థల ప్రతినిధులతో మంత్రి లోకేశ్
అమరావతిలో వర్చువల్ స్టూడియోలు
క్రియేటివ్ ల్యాండ్ ప్రాజెక్టును త్వరగా ప్రారంభించాలని సంస్థ అధినేతకు వినతి
ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు కలిసి రావాలని ఓపెన్ ఏఐ సీటీవో శ్రీనివాస నారాయణన్‌కు సూచన
అమెరికా పెట్టుబడిదారులతో లోకేశ్ వరుస భేటీలు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఏపీని క్రియేటివ్ ఎకానమీ, టూరిజం డిజిటల్ ఇన్నోవేషన్స్‌లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా అమరావతిలో ఏఐ ఆధారిత వర్చువల్ స్టూడియోలు, ఏఆర్/వీఆర్ థీమ్ పార్కులు ఏర్పాటు చేసి అత్యాధునిక ట్రాన్స్ మీడియా నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో గతంలో చేసుకున్న

మిగతా 12వ పేజీలో...

ప్రజల్ని వేధించేలా ఉండొద్దు

నిబంధనలు వ్యవస్థల్ని సరిచేసేలా ఉండాలి
ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి
ఇండిగో సంక్షోభం నేపథ్యంలో ఎన్డీయే ఎంపీల భేటీలో మోదీ వ్యాఖ్య
ఇండిగో విమాన సర్వీసుల్లో 10% కోత
ఈ సర్వీసులు ఇతర సంస్థలకు కేటాయింపు
పౌర విమానయాన శాఖ కీలక చర్యలు
మంగళవారం 400కు పైగా సర్వీసులు రద్దు
చాలా వరకు పునరుద్ధరించామన్న ఇండిగో



విమానయాన రంగంలో ఆధిపత్యాన్ని రూపుమాపుతాం
ఎంత పెద్ద సంస్థ అయినా సరే వదిలిపెట్టం: రామ్మోహన్‌నాయుడు



న్యూఢిల్లీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా విమాన ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులపాలు చేసిన ఇండిగో సంక్షోభంపై ప్రధాని మోదీ స్పందించారు. విమానాల నిర్వహణ లోపాలతో ప్రయాణికులకు ఎలాంటి సమస్యలూ తలెత్తవద్దని స్పష్టంచేశారు. చట్టాలు, నిబంధనలు ఏవైనా సరే వ్యవస్థలను సరిచేసేలా ఉండాలే తప్ప.. ప్రజలను వేధించేలా ఉండొద్దని పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో ఎన్డీయే ఎంపీలతో జరిగిన సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'విమాన విధుల సమయ నియంత్రణ (ఎఫ్‌డీటీఎల్)' రెండో దశలోని కఠిన నిబంధనల కారణంగా.. పైలట్లు, సిబ్బందిని సర్దుబాటు చేయలేక ఇండిగో విమాన సంక్షోభం తలెత్తిన విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో.. నిబంధనలు, చట్టాలు ప్రజలను ఇబ్బందిపెట్టేలా ఉండొద్దంటూ ప్రధాని చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఎన్డీయే ఎంపీల భేటీ అనంతరం ప్రధాని వ్యాఖ్యల వివరాలను

మిగతా 2వ పేజీలో...



ప్రధాని మోదీతో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల

1.58 లక్షల కోట్ల పెట్టుబడులు

ఆసియాలోనే ఇది మా భారీ పెట్టుబడి
భారత్‌లో ఏఐ రంగంలో మౌలిక వసతులు, నైపుణ్యాల పెంపునకు సహకరిస్తాం
ప్రధానితో భేటీ అనంతరం మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 9: భారత్‌లో ఏఐ (కృత్రిమ మేధ) రంగంలో 1750 కోట్ల డాలర్ల (రూ.1.58 లక్షల కోట్ల) పెట్టుబడులు పెడతామని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే తమ కంపెనీకి సంబంధించి అతి పెద్ద పెట్టుబడి అని తెలిపారు. ప్రధాని మోదీతో సత్య నాదెళ్ల మంగళవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. అనంతరం ఎక్స్‌లో

మిగతా 2వ పేజీలో...

ఎలాగైనా.. కొట్టేద్దాం!



రూ.300 కోట్ల ప్రభుత్వ ఆస్తిపై వైసీపీ నేతల కన్ను

నంద్యాల విజయ డెయిరీలో తారస్థాయికి చేరిన అక్రమాలు
35 ఎకరాల ఆస్తి అన్యాక్రాంతం?
వైసీపీ నేతలతో కుమ్మక్కయిన ఏపీ సహకార శాఖ అధికారులు
ఆ భూములు సర్కారువి కావంటూ సహకార అధికారి లేఖ.. దుమారం
దీని ఆధారంగా విక్రయానికి పావులు
ఇప్పటికే ఒప్పందాలు: టీడీపీ నేతలు
ప్రభుత్వానికి ఫిర్యాదుల వెల్లువ

నంద్యాలలోని విజయ డెయిరీకి సంబంధించిన వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కొల్లగొట్టేందుకు పకడ్బందీగా పావులు కదులుతున్నాయి. సుమారు రూ.300 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసేందుకు ప్రస్తుత పాలకవర్గం సిద్ధమవుతోంది. వైసీపీ నాయకుల నేతృత్వంలోని పాలకవర్గం అక్రమాలపై, వారికి సహకరిస్తున్న సహకార శాఖ అధికారులపై ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని టీడీపీ నేతలు కోరుతున్నారు.

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఏపీలో పాడి రైతుల కోసం 1974లో రాష్ట్ర ప్రభుత్వం 'డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్'ను ఏర్పాటు చేసింది. ఈ కార్పొరేషన్ రైతుల నుంచి పాలు సేకరించి, విక్రయించేది. ఆ తర్వాత కార్పొరేషన్ స్థానంలో 1981లో ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్(ఏపీడీడీసీఎఫ్)ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ 'విజయ బ్రాండ్' పేరుతో

మిగతా 14వ పేజీలో...

స్క్రబ్ టైఫస్‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

జాతీయ స్థాయి నిపుణులతో ఏర్పాటుకు నిర్ణయం
వ్యాధిని పూర్తిగా నివారించేందుకు తక్షణ చర్యలు
సీజనల్ వ్యాధుల నివారణకు కలిసి పనిచేయాలి
అత్యవసర సమావేశంలో సీఎం ఆదేశాలు



అమరావతి, ఆకివీడు రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనం చేసేందుకు, భవిష్యత్‌లో దీన్ని పూర్తిగా నివారించేందుకు జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ఆరోగ్యశాఖ అధికారులతో ఆయన అత్యవసర సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ తీవ్రత, బాధితులకు అందుతున్న వైద్యసాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... స్క్రబ్ టైఫస్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. జాతీయ స్థాయి నిపుణులతో ఏర్పాటు చేసే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఇచ్చే నివేదికను అమలు చేయడంతో పాటు వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల

మిగతా 3వ పేజీలో...



వీఆర్‌ఎస్సా.. బదిలీనా!

టీటీడీలో అన్యమత ఉద్యోగులకు త్వరలో ఆప్షన్లు
పాలకమండలి ప్రతిపాదనలకు ప్రభుత్వం ఓకే
వీఆర్‌ఎస్‌కు అంగీకరిస్తే మిగిలిన సర్వీసు కాలానికి ఇవ్వాల్సిన జీతభత్యాలు ఒకేసారి చెల్లింపునకు సిద్ధం
లేకుంటే ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీకి నిర్ణయం
ఎప్పటినుంచో కొనసాగుతున్న వివాదానికి తెర

(తిరుపతి-ఆంధ్రజ్యోతి)

టీటీడీలో అన్యమత ఉద్యోగుల విషయంలో తదుపరి చర్యలకు రంగం సిద్ధమైంది. హిందూయేతర ఉద్యోగులతో స్వచ్ఛంద పదవీ విరమణ చేయించాలని, లేదా వారిని ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని పాలక మండలి చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీంతో ఎప్పటినుంచో కొనసాగుతున్న ఈ వివాదానికి త్వరలో తెర పడనుంది. టీటీడీలో హిందూయేతర మతాలకు

మిగతా 14వ పేజీలో...

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
45
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

నేటి నుంచి టెట్ పరీక్షలు

11

రాష్ట్రవ్యాప్తంగా 133 కేంద్రాల ఏర్పాటు
2.71 లక్షల మందికి పైగా అభ్యర్థులు
రాష్ట్రానికి 8 మంది కొత్త ఐపీఎస్‌లు
కేటాయించిన కేంద్ర ప్రభుత్వం

భారత్ బియ్యంపై పన్నులేస్తా

భారతీయులు సుంకాలు చెల్లించాల్సిందే
దిగుమతిపై ఏమైనా మినహాయింపులున్నాయా?
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
భారత్ బియ్యాన్ని ఎందుకు రానిస్తున్నారు?
అమెరికా వ్యవసాయరంగ ప్రతినిధులతో భేటీలో ట్రంప్ రుసరుస

2

'సర్' అధికార్లకు బెదిరింపులా?

ఈ ధోరణి గందరగోళానికి దారితీస్తుంది: సుప్రీంకోర్టు
రాష్ట్రాలు సహకరించకపోతే మా దృష్టికి తీసుకురండి
అప్పుడు అధికారుల భద్రతకు తగిన ఆదేశాలు జారీచేస్తాం
ఎన్నికల సంఘానికి సూచన

2



నెయ్యి కల్తీ జరిగినట్లు వైవీకి చెప్పా

అయినా పట్టించుకోలేదు.. విచారణలో మాజీ జీఎం సుబ్రహ్మణ్యం వెల్లడి
మిగతా ప్రశ్నలపై మౌనం.. పలు ప్రశ్నలకు జవాబులు దాటవేసిన సుగంధి
మరో మూడు రోజులు ఇద్దరినీ విచారించనున్న సీబీఐ

14

నకిలీ మద్యం కేసులో జయచంద్రారెడ్డి పీఏ అరెస్టు

డ్రగ్స్ దందాకు నాలుగు ఫోన్ నంబర్లు

బెంగళూరులో ముగ్గురు ఏజెంట్ల ద్వారా నార్కోటిక్స్

13

బయటపడుతున్న వైసీపీ విద్యార్థి నేత కొండారెడ్డి లీలలు

'సర్' అధికారులకు బెదిరింపులా?

» ఈ ధోరణి తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది: సుప్రీం

న్యూఢిల్లీ, డిసెంబరు 9: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్ సహా ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2.0 (సర్) రూపకల్పనలో నిమగ్నమైన బూత్ స్థాయి, ఇతర అధికారులకు బెదిరింపులు రావడాన్ని సుప్రీంకోర్టు తీవ్రం గా పరిగణించింది. ఇలాంటివాటిని తమ దృష్టికి తీసుకురావాలని ఎన్నికల సంఘానికి సూచించింది. లేదంటే ఈ ధోరణి తీవ్ర గందరగోళానికి దారిస్తుందని హెచ్చరించింది. 'సర్' నిర్వహణలో ఎదురవుతున్న పరిస్థితులపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు మంగళవారం విచారించింది. జాబితా తయారీలో ఉన్న అధికారులకు ఆయా రాష్ట్రాలు సహకరించకపోతే తీవ్రంగా పరిగణించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి సారథ్యంలోని ధర్మాసనం మంగళవారం ఈసీకి సూచించింది. రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోవడం, ప్రక్రియలో ఆటంకాలు సృష్టించడం వంటి చర్యల ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని.. అప్పుడు అధికారుల భద్రతకు సంబంధించి తగిన ఆదేశాలు జారీచేస్తామని ఈసీ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది రాకేశ్ ద్వివేదికి ధర్మాసనం సూచించింది. కాగా పరిస్థితి మరింత దిగజారితే రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో ఉన్న పోలీసులను డిప్యుటేషన్‌లో ఉంచడం మినహా మార్గం లేదని ద్వివేది పేర్కొన్నారు. అయితే.. ఈ దిశగా... ఎన్నికల ప్రక్రియ లాంఛనంగా మొదలయ్యేంతవరకు ఈసీ చర్యలు తీసుకోజాలదని ధర్మాసనం స్పష్టం చేసింది.

మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిపై అభిశంసన

» లోక్‌సభ స్పీకర్‌కు నోటీసులిచ్చిన విపక్ష ఎంపీలు

న్యూఢిల్లీ, డిసెంబరు 9: మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్‌పై ప్రతిపక్ష ఎంపీలు అభిశంసన నోటీసు ఇచ్చారు. జస్టిస్ స్వామినాథన్‌ను తొలగించాలని డీఎంకే నేతృత్వంలో విపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లాకు ఈ నోటీసులు అందజేశారు. మధురైలోని సుబ్రమణ్య స్వామి ఆలయం సమీపంలో దీపస్థంభంపై దీపం వెలిగించుకోవచ్చని జస్టిస్ స్వామినాథన్ తీర్పు ఇచ్చారు. ఈ దీపస్థంభం అనుకుని దర్గా ఉండడంతో ఈ తీర్పుపై వివాదం నెలకొంది. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాలు అమలు కాకపోవడంతో కొంతమంది మతపెద్దలు వెళ్లి దీపం వెలిగించుకోవచ్చని, వారికి సీఆర్‌పీఎఫ్ బలగాలు రక్షణ ఇవ్వాలని ఈ నెల 3న న్యాయస్థానం మరోసారి ఆదేశాలిచ్చింది. అయితే, మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను మధురై జిల్లా కలెక్టర్ హైకోర్టు మధురై బెంచ్‌లో సవాలు చేయడంతో ధర్మాసనం దానిని కొట్టివేసింది. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాలను డీఎంకే ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాలు చేసింది. ఈ వరుస పరిణామాలతో జస్టిస్ స్వామినాథన్‌ను తొలగించాలని కోరుతూ డీఎంకే పార్లమెంటరీ పార్టీ నేత కనిమొళి, లోక్‌సభా పక్ష నేత టీఆర్ బాలు, ఎస్పీ నేత అఖిలేశ్ యాదవ్, కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ తదితరుల నేతృత్వంలోని బృందం స్పీకర్ ఓం బిర్లాకు వందమంది ఎంపీల సంతకాలతో కూడిన లేఖను అందజేసింది.

లౌకికవాదంలో ప్రతి మతాన్నీ గౌరవించాలి

» ఈ పేరుతో న్యాయవ్యవస్థకు బెదిరింపులు సరికాదు

» డీఎంకే ఎంపీల తీరుపై డిప్యూటీ సీఎం పవన్ అభ్యంతరం

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): "లౌకికవాదం అనేది రెండు వైపులా ఉంటుంది. ప్రతి మతాన్ని గౌరవించాలి, సమానంగా, న్యాయంగా చూడాలి. అందులో హిందువులు కూడా ఉన్నారు" అని కుహనా లౌకికవాదులు గుర్తించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్‌ను తొలగించాలని డీఎంకే నేతృత్వంలో విపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు నోటీసులు అందజేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. హిందువులకు సమకూరే రాజ్యాంగబద్ధ హక్కులను నిరాకరించే కుహనా లౌకికవాదుల తీరును ఆయన దునుమాడారు. శతాబ్దాల నాటి ఆచారాలను తిరగరాస్తూ శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుపై ఏ న్యాయమూర్తినీ అభిశంసించలేదని గుర్తుచేశారు. అలాగే సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఓ కేసు విచారణ సందర్భంగా 'వెళ్లి ఆ దేవుడినే ప్రార్థించండి' అంటూ చేసిన వ్యాఖ్యలపై ఆయన్ను ఎవరూ క్షమాపణ చెప్పమని అడగలేదని పవన్ పేర్కొన్నారు. మాజీ సీజేఐని ప్రశ్నించిన న్యాయవాది చర్యను ఖండించడానికి మాత్రం రాజకీయ పార్టీలు క్యూ కట్టాయని, న్యాయమూర్తి పవిత్రతను గట్టిగా సమర్థించాయని తెలిపారు. "దీనికి విరుద్ధంగా నేడు రాజకీయ పార్టీలు మరో న్యాయమూర్తిపై దాడికి దిగాయి. తరాల తరబడి వస్తున్న ఆచారాన్ని పాటించే హక్కును సమర్థిస్తూ తీర్పు చెప్పినందుకు ఆయన్ను లక్ష్యంగా చేసుకున్నాయి. న్యాయమూర్తిని అభిశంసించడానికి రాజ్యాంగంలో నిర్దేశించిన నియమావళిని కాలదన్ని రాజకీయానికి దిగారు" అని పవన్ ఆరోపించారు. ఇది న్యాయవ్యవస్థ నిష్పాక్షిక తీర్పరితనాన్ని అణిచివేసే ప్రయత్నం కాదా అని ప్రశ్నించారు. హిందూ సంప్రదాయాలు, విశ్వాసాలపై తీర్పులు ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని న్యాయమూర్తులకు సంకేతం పంపడం కాదా అని ప్రశ్నించారు. "రాజ్యాంగం ప్రకారం హిందూ మత విశ్వాసాలను, ఆచారాలను పాటించడం హిందువుల ప్రాథమిక హక్కు. సనాతన ధర్మాన్ని ఆచరించడం అంటే మరే ఇతర మతం లేదా విశ్వాసాలను వ్యతిరేకించడం కాదు' అని ఆయన పునరుద్ఘాటించారు. దేశంలోని హిందువులు ఎలాంటి కక్ష సాధింపులు లేకుండా తమ మతపరమైన కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి సనాధన ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.

29 మంది నక్సల్స్ అగ్రనేతలు హతం

న్యూఢిల్లీ, డిసెంబరు 9: వామపక్ష తీవ్రవాదంపై ఉక్కుపాదం మోపామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 2019 నుంచి భద్రతా బలగాల చేతిలో 29 మంది టాప్ నక్సల్స్ కమాండర్లు హతమవ్వగా, ఈ ఒక్క ఏడాదిలోనే 14 మంది సెంట్రల్ కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యులను ఎన్‌కౌంటర్ అయ్యారని పేర్కొంది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ మంగళవారం లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానంగా వివరాలు వెల్లడించారు. 2014లో పదిగా ఉన్న మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సంఖ్య 2025 అక్టోబరు నాటికి ఐదుకు తగ్గిందని తెలిపారు. అదేవిధంగా వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల సంఖ్య ఈ కాలంలో భారీగా 126 నుంచి 11కు తగ్గిపోయిందని పేర్కొన్నారు.

చెన్నైలో 41 విమానాలు రద్దు

చెన్నై, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఇండిగో విమాన ప్రయాణికుల కష్టాలు కొనసాగుతున్నాయి. చెన్నై విమానాశ్రయంలో మంగళవారం కూడా 41 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూరు, కొచ్చిన్, తిరువనంతపురం, భువనేశ్వర్, పట్నా, జైపూర్, కోయంబత్తూరు, సింగపూర్‌కు బయలుదేరాల్సిన 18 విమానాలు, చెన్నైకి రావాల్సిన 23 విమాన సర్వీసులు రద్దయినట్లు అధికారులు తెలిపారు.

ఓట్ చోరీ.. అతిపెద్ద దేశద్రోహ చర్య

» ఈసీతో కలిసి బీజేపీ చేస్తోంది అదే..: రాహుల్

న్యూఢిల్లీ, డిసెంబరు 9: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘంతో కలిసి ఓట్ చోరీ చేయడం ద్వారా అతిపెద్ద దేశద్రోహ చర్యకు పాల్పడిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయడానికి బీజేపీ ఎన్నికల సంఘాన్ని వాడుకుంటోందని మండిపడ్డారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడారు. సీఈసీని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ల చోరీపై తమ వద్ద అనేక ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా? సర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో.. ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా? అని ప్రశ్నించారు.

ప్రజల్ని వేధించేలా ఉండొద్దు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. "విమాన నిర్వహణ సమస్యల కారణంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దని ప్రధాని సూచించారు. ప్రజలెవరికైనా ఎలాంటి ఇబ్బందులు ఎదురవకూడదన్నారు. నిబంధనలు, చట్టాలు ముఖ్యమే అయినా, అవి వ్యవస్థలను సరిచేసేలా ఉండాలేగానీ.. ప్రజలను వేధించేలా ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజల జీవితాలను మరింత మెరుగుపరిచేలా సంస్కరణలు అమలు చేయడంపై ఎంపీలు దృష్టిపెట్టాలని సూచించారు.." అని రిజిజు చెప్పారు.



బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించడంతో ప్రధాని మోదీని సన్మానిస్తున్న ఆ కూటమి ఎంపీలు

ఇండిగో సర్వీసులలో 10 శాతం కోత

వందలాది విమానాల రద్దుతో సంక్షోభానికి తెరతీసిన ఇండిగో సంస్థపై కేంద్ర ప్రభుత్వం చర్యలకు దిగింది. శీతాకాలానికి సంబంధించి ఆ సంస్థకు కేటాయించిన సర్వీసులలో 10 శాతం కోత పెట్టింది. ఈ సర్వీసులను ఇతర విమానయాన సంస్థలకు కేటాయించనున్నట్టు తెలిపింది. ఇండిగో సర్వీసులలో 5శాతం కోతపెడుతున్నట్టు మంగళవారం మధ్యాహ్నం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ప్రకటించగా... దానిని రెండింతలు చేస్తూ, 10శాతం కోతపెట్టాలని ఆదేశించినట్టు పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు సాయంత్రం 'ఎక్స్'లో వెల్లడించారు. ఇండిగో సర్వీసులను స్థిరీకరించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. ఇప్పటివరకు ఇండిగోకు రోజుకు 2,200కుపైగా సర్వీసుల నిర్వహణకు అనుమతి ఉంది. తాజా కోతతో అవి రోజుకు 1,950 కంటే తగ్గిపోనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

సంక్షోభంపై ఉన్నత స్థాయి సమీక్ష

పెద్ద సంఖ్యలో విమానాల రద్దు నేపథ్యంలో వివరణ ఇవ్వాలని ఇండిగోకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మంగళవారం ఈ అంశంపై డీజీసీఏ, పౌర విమానయాన శాఖ అధికారులు సమీక్ష నిర్వహించారు. షోకాజ్ నోటీసులపై ఇండిగో ఇచ్చిన వివరణను పరిశీలించి, సర్వీసులలో కోత విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. "శీతాకాలం విమానాల షెడ్యూల్‌కు సంబంధించి నవంబరులో 64,346 సర్వీసులకు అనుమతిస్తే.. 59,438 సర్వీసులు మాత్రమే నిర్వహించింది. 403 విమానాలకు అనుమతిస్తే.. అక్టోబరులో 339, నవంబరులో 344 విమానాలను మాత్రమే నడిపించగలిగింది. కేటాయించిన షెడ్యూల్‌ను పూర్తిస్థాయిలో నిర్వహించే సామర్థ్యం ఉందని ఇండిగో నిరూపించలేకపోయింది. ఈ నేపథ్యంలో సర్వీసులలో 5శాతం కోత విధిస్తున్నాం. ముఖ్యంగా ఎక్కువ డిమాండ్ ఉన్న మార్గాల్లో ఈ కోత వర్తిస్తుంది" అని డీజీసీఏ మంగళవారం ప్రకటించింది. ఇక ప్రధాన విమానాశ్రయాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు పౌర విమానయాన శాఖ ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించారు. వారు విమానాశ్రయాల్లోనే ఉండి ప్రయాణికులకు అవసరమైన సహాయం అందిస్తున్నారు.

మంగళవారం 400కుపైగా విమానాలు రద్దు

ఇండిగో విమాన సర్వీసుల రద్దు మంగళవారం కూడా కొనసాగింది. దేశవ్యాప్తంగా 400కుపైగా సర్వీసులు రద్దయ్యాయి. అందులో ఒక్క శంషాబాద్ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే 78 సర్వీసులు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ప్రయాణికులకు సంబంధించిన లగేజీ డెలివరీ కూడా ఇంకా చాలా వరకు పెండింగ్‌లోనే ఉంది. దీనితో ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు చాలా వరకు సర్వీసులను పునరుద్ధరించామని, ప్రయాణికుల రీఫండ్ల చెల్లింపు కూడా వేగంగా జరుగుతోందని ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. విమానాల రద్దుతో ప్రయాణికులకు కలిగిన ఇబ్బందిపై క్షమాపణలు చెప్పారు. అనంతరం ఇండిగో ఒక ప్రకటన జారీ చేసింది. మంగళవారం 1,800 సర్వీసులు నిర్వహించామని, బుధవారం 1,900 సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపింది. కాగా, 'విమాన విధుల సమయ పరిమితి (ఎఫ్‌డీటీఎల్)' నిబంధనల అమలు నుంచి ఇండిగోకు ఉపశమనం కల్పించడంపై అంతర్జాతీయ ఎయిర్‌లైన్ పైలట్ల సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. ఇది పైలట్లపై ఒత్తిడి పెంచుతుందని, ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తుందని పేర్కొంది.

ఆధిపత్యాన్ని రూపుమాపుతాం..: రామ్మోహన్‌నాయుడు



భారత పౌర విమానయాన రంగంలో నెలకొన్న రెండు సంస్థల ఆధిపత్యాన్ని(డ్యుయోపాలీని) రూపుమాపుతామని.. కొత్త విమానయాన సంస్థలను ప్రోత్సహిస్తామని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. మంగళవారం ఆయన లోక్‌సభలో ఈ అంశంపై మాట్లాడారు. పౌర విమానయాన రంగంలో పోటీని పెంచడానికి కేంద్రం కృషి చేస్తోందని తెలిపారు. భారత్ ఇప్పటికే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా ఉందని, ఈ వృద్ధి దెబ్బతినకుండా కాపాడుతామని చెప్పారు. ఇండిగో విమానాల రద్దు సంక్షోభం కుదురుకుంటోందని.. విమాన సర్వీసు లు యథాతథ స్థితికి చేరుకుంటున్నాయన్నారు. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో రద్దీ తగ్గిందని, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. డీజీసీఏ దర్యాప్తు నివేదికల ఆధారంగా ఈ సంక్షోభానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రణాళికా లోపాలు, నిబంధనలు పాటించడంలో వైఫల్యం ద్వారా ప్రయాణికులకు ఇబ్బంది కలిగించే సంస్థ ఎంత పెద్దదైనా సరే వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

ఇండిగో సంక్షోభం నుంచి పాఠాలు నేర్చుకోండి

» రైలు డ్రైవర్లకు కూడా పరిమిత పని గంటలు ఉండాలి

» రైల్వే శాఖకు లోకోపైలట్ల డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 9: ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో సంక్షోభం వేళ.. రైలు డ్రైవర్లు కూడా పనిగంటల విషయంలో పలు డిమాండ్లు వినిపించారు. అలసటను తగ్గించడానికి, ప్రమాదాలను నివారించడానికి తమకు కూడా పరిమిత పని గంటలు ఉండాలని స్పష్టం చేశారు. రైల్వేలో లోకో పైలట్ల ఖాళీలను భర్తీ చేయడంలో జరుగుతున్న జాప్యంపై ఇప్పటికే పోరుబాటలో ఉన్న వారు.. హేతుబద్ధమైన పని గంటలు, శాస్త్రీయ రోస్టర్ ప్రణాళికతో పాటు మెరుగైన కార్మిక సంస్కరణల కోసం డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ఇండిగో ఎయిర్‌లైన్స్ సంక్షోభం నుంచి పాఠాలు నేర్చుకోవాలని రైల్వే శాఖకు సూచించారు. ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎంతో సహనం ప్రదర్శిస్తోందని, ప్రభుత్వ లోకోపైలట్ల విషయంలో మాత్రం కఠినంగా ఉంటోందని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఏఐఎల్ఆర్ఎస్ఏ) న్యూస్18 మీడియా కథనం వేదికగా విమర్శించింది. ఎంతో కాలం నుంచి లోకో పైలెట్లు ఎదుర్కొంటున్న సమస్యలే ఎయిర్‌లైన్స్‌లో ప్రస్ఫుటంగా కనిపించాయని ఆ యూనియన్ తెలిపింది. ఫేటిగ్ రిస్క్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్ఆర్ఎంఎస్) ఆధారిత పనిగంటల వ్యవస్థను రైల్వే అవలంబించాలని, రోజు వారీగా ఆరు గంటల పని, ప్రతి షిఫ్ట్ తర్వాత 16 గంటల విశ్రాంతి తదితర అంశాలను ఆ యూనియన్ ప్రస్తావించింది.

లోకం తీరు



నెహ్రూది ముమ్మాటికీ ద్రోహమే..

» బుజ్జగింపు రాజకీయాల కోసమే 'వందేమాతరం'లో విభజన: అమిత్ షా

న్యూఢిల్లీ, డిసెంబరు 9: వందేమాతర గేయం విషయంలో తొలి ప్రధాని నెహ్రూది ముమ్మాటికీ ద్రోహమేనని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. బుజ్జగింపు రాజకీయాల కోసం వందేమాతర గీతంలో తెచ్చిన విభజనే దేశ విభజనకు దారితీసిందని ఆయన మండిపడ్డారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా మంగళవారం రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం తరపున అమిత్‌షా చర్చను ప్రారంభించారు. వందేమాతరం చర్చను, పశ్చిమ బెంగాల్ ఎన్నికలతో ముడిపెట్టడం సరికాదన్నారు. బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. వందేమాతరం గేయాన్ని మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్ తాకట్టు పెట్టిందని విమర్శించారు. మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి చాలా ఏళ్లుగా కాంగ్రెస్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించలేదని ఆరోపించారు. వందేమాతర గేయంలోని మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలనే నిర్ణయం ఒక్క నెహ్రూ మాత్రమే తీసుకున్నది కాదని రాజ్యసభలో కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో నెహ్రూతోపాటు మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్, మదన్ మోహన్ మాలవీయా, ఆచార్య జేబీ కృపలానీ కూడా ఉన్నారని, కాంగ్రెస్ నిర్ణయాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ సమర్థించారని గుర్తు చేశారు. కాగా, ముస్లింలు మరణాన్నైనా అంగీకరిస్తారు కానీ.. బహు దేవతారాధనను ఎప్పటికీ అంగీకరించబోరని జమైత్ ఉలేమా-ఐ-హింద్ చీఫ్ మౌలానా అర్షద్ మదానీ అన్నారు. వందేమాతర గీతంపై పార్లమెంటులో జరుగుతున్న చర్చపై మంగళవారం ఆయన 'ఎక్స్'లో స్పందించారు. వందేమాతరం గేయంలో మాతృభూమిని దుర్గామాత అనే దేవతతో పోల్చారని, 'అమ్మా నేను నిన్ను పూజిస్తాను..' అనే అర్థం ఇచ్చేలా గేయం ఉంటుందన్నారు. ఇది ముస్లిం మత విశ్వాసాలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

భారత్ బియ్యంపై పన్నులేస్తా

» భారతీయులు సుంకాలు చెల్లించాల్సిందే

» అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



వాషింగ్టన్, డిసెంబరు 9: భారత్ నుంచి అమెరికాలోకి వచ్చే బియ్యంపై మరిన్ని పన్నులు విధిస్తానని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. భారతీయులు పన్నులు చెల్లించాల్సిందేనని హూంకరించారు. అమెరికా వ్యవసాయ, వ్యవసాయాధారిత పరిశ్రమల ప్రతినిధులతో ఆయన సోమవారం వైట్‌హౌస్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రంప్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికా వ్యవసాయ రంగానికి ట్రంప్ 12 బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీ ప్రకటించారు. ఈ సమావేశంలో బియ్యం ఉత్పత్తి, దిగుమతులపై చర్చ రాగా.. లూసియానాలో కెన్నడీ రైస్ మిల్ పేరుతో బియ్యం వ్యాపారం చేస్తున్న మెరిల్ కెన్నడీ అధ్యక్షుడి కి భారత్‌పై ఫిర్యాదు చేశారు. భారతీయ వ్యాపారులు అమెరికా మార్కెట్లలోకి వారి బియ్యాన్ని కుమ్మరిస్తున్నారని, పన్నులపై మినహాయింపులు కూడా పొందుతున్నారని తెలిపారు. ఇతర దేశాల బియ్యం రాకతో అమెరికా బియ్యానికి డిమాండ్ లేక స్థానిక ఉత్పత్తిదారులు, వ్యాపారులు నష్టపోతున్నారని తెలిపారు. దీంతో ఆ దేశాలేవి? అని ట్రంప్ ప్రశ్నించగా, ఆమె.. 'ఇండియా, థాయ్‌లాండ్.. చైనా కూడా ప్యూర్టోరికోకు కొన్నేళ్లుగా తన బియ్యాన్ని తరలిస్తోంది. మీరు విధించిన అధిక పన్నులు పనిచేస్తున్నాయి. కానీ, మాకు ఇంకా పెద్ద నిర్ణయాలు కావాలి' అని అన్నారు. వెంటనే ట్రంప్.. వాణిజ్య శాఖ మంత్రి బెసెంట్ వైపు తిరిగి.. 'ఇండియా గురించి చెప్పు? వారికి ఎందుకు అలా (బియ్యం దిగుమతికి) అనుమతిస్తున్నారు? వాళ్లు సుంకాలు చెల్లించాల్సిందే. బియ్యం దిగుమతిపై వారికి ఏమైనా మినహాయింపులు ఉన్నాయా?' అని ప్రశ్నించారు. అందుకు బెసెంట్ స్పందిస్తూ.. 'లేదు సర్.. వారితో వాణిజ్య ఒప్పందం కోసం మేము ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నాం' అని సమాధానమిచ్చారు. దీంతో 'వాళ్ల (భారత్) బియ్యాన్ని మనదేశంలో కుమ్మరించటానికి వీల్లేదు' అని స్పష్టం చేశారు.

పన్నులేసినా ప్రభావం తక్కువే..

భారత బియ్యం దిగుమతులపై ట్రంప్ పన్నులేసినా పెద్దగా ప్రభావం ఏమీ ఉండదని భారత బియ్యం ఎగుమతిదారుల సమాఖ్య (ఐఆర్ఈఎఫ్) జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ గార్గ్ తెలిపారు. భారత మొత్తం బియ్యం ఎగుమతుల్లో అమెరికా వాటా 3% మాత్రమేనని చెప్పారు. 'మన బియ్యానికి ప్రధాన మార్కెట్ పశ్చిమాసియా మాత్రమే. అంతేకాదు బిర్యానీ వంటి కొన్ని వంటకాలకు భారతీయ బియ్యానికి ప్రత్యామ్నాయం లేదు. అమెరికాలో పండే బియ్యం నాణ్యతలో మన బియ్యంతో పోటీ పడలేవు. ఇప్పటికే భారత వస్తువులపై ట్రంప్ 50% టారిఫ్‌లు విధించా రు. బియ్యంపై మరిన్ని టారిఫ్‌లు వేసినా మన వ్యాపారులకు పెద్దగా నష్టం రాదు. అమెరికా ప్రజలు మాత్రం ఎక్కువ ధర చెల్లించి బియ్యం కొనాల్సి ఉంటుంది' అని ఐఆర్ఈఎఫ్ ఉపాధ్యక్షుడు దేవ్‌గార్గ్ పేర్కొన్నారు.

చాంతాడంత దరఖాస్తు ఫారాలెందుకు!?

పదే పదే 30-40 పేజీల దరఖాస్తులు చేసుకోవాలా!?.. పనికిరాని పేపర్ వర్క్‌కూ ఇక ముగింపు పలకాలి

» ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ భేటీలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, డిసెంబరు 9: "మా ప్రభుత్వ సంస్కరణలకు పూర్తిగా ప్రజలే కేంద్ర బిందువు. ఆదాయం కోసమో.. ఆర్థికాభివృద్ధి కోసమో వాటిని చేపట్టడం లేదు. ప్రజల రోజువారీ ఇబ్బందులను తొలగించడమే సంస్కరణల లక్ష్యం. తద్వారా, వారు తమ శక్తి మేరకు ఎదగాలన్నదే ఆకాంక్ష" అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. మూడో విడతలో తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల జీవితాలను సులభతరం చేయడమేనన్నారు. నియమ, నిబంధనలన్నీ ప్రజలకు అనుకూలంగా ఉండాలని, చట్టాలు వారికి భారంగా పరిణమించరాదని స్పష్టం చేశారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీని ఉద్దేశించి మంగళవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం ప్రస్తుతం పూర్తిస్థాయిలో సంస్కరణల దిశలో దూసుకుపోతోందని, స్పష్టమైన దృక్పథంతో వేగంగా సంస్కరణలు కొనసాగుతున్నాయని చెప్పా రు. సామాన్య ప్రజలు నిజంగా ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటో చెప్పాలని ఎంపీలను ప్రధాని మోదీ అడిగారని, అప్పుడు వారి రోజువారీ ఇబ్బందులను తొలగించేలా సంస్కరణల పథాన్ని ప్రతి ఇంటికీ చేర్చవచ్చని ఆయన అభిప్రాయపడ్డారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 30-40 పేజీల దరఖాస్తు ఫారాలు, పనికిరాని పేపర్ వర్క్ సంస్కృతికి ఇక ముగింపు పలకాలని, ఒకే పనికి పదే పదే దరఖాస్తులు చేసుకునే పద్ధతికి కూడా చరమగీతం పాడాలని తాను భావిస్తున్నానని, పౌరుల ఇంటి వద్దకే సేవలన్నీ చేరువ కావాలని ఆకాంక్షిస్తున్నానని మోదీ స్పష్టం చేశారని వివరించాయి. స్వీయ ధ్రువీకరణ పత్రాల విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా తమ ప్రభుత్వం పౌరులను విశ్వసించిందని, అందుకే, ఎటువంటి దుర్వినియోగం లేకుండా పదేళ్లపాటు కొనసాగిందని గుర్తు చేశారని తెలిపాయి. సులభతర జీవితం, సులభతర వాణిజ్యం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని మోదీ స్పష్టం చేసినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇక, బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించిన నేపథ్యంలో సమావేశంలో ప్రధాని మోదీని ఘనంగా సత్కరించారు. సమావేశం తర్వాత ఆ వివరాలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు విలేకరులకు వివరించారు. చట్టసభ సభ్యులకు ప్రధాని మోదీ సుస్పష్టంగా దిశానిర్దేశం చేశారని, మూడో విడతలో సంస్కరణలతో దూసుకుపోవడమే ప్రభుత్వ ప్రత్యేకతని చెప్పారని తెలిపారు.

సోనియాకు మోదీ జన్మదిన శుభాకాంక్షలు

కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 79వ పుట్టిన రోజు సందర్భంగా ప్రధాని మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ఆయన ఎక్స్ వేదికగా ఆకాంక్షించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోనియా నాయకత్వాన్ని కొనియాడారు. దేశానికి, పార్టీకి ఆమె అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్ ఎక్స్ వేదికగా సోనియాగాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

1.58 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)



ఒక ప్రకటన చేశారు. ఏఐ రంగంలో భారత్ అవకాశాలపై తనతో జరిపిన స్ఫూర్తిదాయకమైన సంభాషణకు కృతజ్ఞతలు మోదీజీ అని పేర్కొన్నారు. 'భారత్ ఏఐ భవిష్యత్తుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సర్వసత్తాక సామర్థ్యాలను పెంచుకోవటంలో సాయపడేందుకు ఈ పెట్టుబడులు పెట్టనున్నాం' అని పేర్కొన్నారు. ఇదే అంశంపై మైక్రోసాఫ్ట్ ఒక ప్రకటన విడుదల చేసింది. 2026-29 మధ్య నాలుగేళ్ల వ్యవధిలో 1750 కోట్ల డాలర్ల పెట్టుబడి పెట్టనున్నామని, ఏఐని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తామని తెలిపింది. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ దిశగా భారత్ అడుగులు వేస్తున్న సమయంలో.. భారతీయ వినియోగదారులకు సర్వసత్తాక (సావరీన్) పబ్లిక్ క్లౌడ్, సావరీన్ ప్రైవేట్ క్లౌడ్‌ను తాము తీసుకొస్తున్నామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఏఐలో శిక్షణ పొందిన మానవ వనరుల ద్వారానే భారత్ ఏఐ రంగంలో ముందడుగు వేయగలుగుతుందని పేర్కొంది. ఈ మేరకు 2030 నాటికి భారత్‌లో 2 కోట్ల మందికి ఏఐ నైపుణ్య శిక్షణ అందిస్తామని, ఇది ఈ ఏడాది జనవరిలో తాము ప్రకటించిన కోటి మందికి రెట్టింపు అని వెల్లడించింది. అడ్వాంటేజ్(ఐ) ఇండియా కార్యక్రమం కింద ఇప్పటికే 56 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. భారత్‌లో 300 కోట్ల డాలర్ల (రూ.26,955 కోట్లు) పెట్టుబడులు పెడతామని ఈ ఏడాది ప్రారంభంలో తాము చేసిన ప్రకటనను గుర్తు చేస్తూ.. ఈ మొత్తాన్ని వచ్చే ఏడాది పూర్తయ్యేలోపు ఖర్చు చేస్తామని స్పష్టం చేసింది. కాగా, ప్రపంచ ఏఐ హబ్‌గా భారత్ నిలిచేందుకు మైక్రోసాఫ్ట్ తాజా పెట్టుబడులు తోడ్పడనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. క్లౌడ్ స్కేలింగ్, కంప్యూటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఏఐ స్కిల్ ప్రోగ్రామ్స్, డేటా సిస్టమ్‌ల భద్రత వంటి విభాగాల్లో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు ఉండనున్నట్లు తెలుస్తోంది. ఆరోగ్యం, తయారీ, ప్రభుత్వ పాలన, విద్య, ఆర్థిక సేవలు తదితర రంగాలకు భారత్ ఇస్తున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పెట్టుబడులను సమన్వయపర్చనున్నట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచం ఆధారపడదగిన టెక్నాలజీ భాగస్వామిగా భారత్ ఎదిగిన తీరుకు మైక్రోసాఫ్ట్ పెట్టుబడుల ప్రకటన తాజా సంకేతమన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి ఏఐ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా భారత్ వేస్తున్న ముందడుగుకు ఈ పెట్టుబడులు ఇతోధికంగా దోహదం చేస్తాయన్నారు.

ఏడాదిలో మూడు భారీ పెట్టుబడులు

మైక్రోసాఫ్ట్ తాజా ప్రకటనతో.. ఏఐ రంగంలో ఈ ఏడాది భారత్‌లోకి మూడు భారీ పెట్టుబడులు వచ్చినట్లయ్యింది. దేశంలో ఏఐ హబ్‌ను నెలకొల్పుతామని, దీనికోసం రానున్న ఐదేళ్లలో 1500 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెడతామని గూగుల్ ఈ ఏడాది అక్టోబరులో ప్రకటించింది. అదానీ గ్రూపుతో కలిసి దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు కూడా దీంట్లో భాగం. దీని తర్వాత.. బ్రూక్‌ఫీల్డ్, రిలయెన్స్ ఇండస్ట్రీస్, డిజిటల్ రియాల్టీ అనే మూడు కంపెనీలు సంయుక్తంగా డిజిటల్ కనెక్షన్ పేరిట 1100 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించాయి. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ 1750 కోట్ల డాలర్ల భారీ పెట్టుబడులపై ప్రకటన చేసింది.

అమరావతి మహిళలకు ఉపాధి 'లక్ష్యం'!

29 గ్రామాల నుంచి లక్ష మందికి అవకాశం

- సీఆర్‌డీఏలో సోషల్ డెవలప్‌మెంట్ సెల్ ఏర్పాటు
- సామర్థ్యాన్నిబట్టి నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- ఎవరూ ఖాళీగా ఉండకూడదు..
- కోరుకున్నవారికి కోరుకున్న పని
- భూమి లేని నిరుపేదలపై ప్రత్యేక దృష్టి

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

'అమరావతి అమ్మవంట' పేరిట ఉపాధి



వంటలు తయారు చేస్తున్న రాజధాని ప్రాంతంలోని గ్రామాల మహిళలు

నవ్యాంధ్ర రాజధాని అమరావతి కోసం భూములిచ్చిన ఆ ప్రాంత రైతులు, ఆ భూములపై ఆధారపడ్డ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. రాజధాని ఆవిర్భావ సమయంలో భూమి లేని కుటుంబాలకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వడంతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది. ఆ తర్వాత వచ్చిన వైసీపీ సర్కార్ అమరావతి రాజధానిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఫలితంగా ఆ ప్రాంతంలో భూములు కోల్పోయిన రైతులతో పాటు భూమిలేని నిరుపేదలు సైతం తీవ్రంగా నష్టపోయారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి 25 పంచాయతీల్లోని 29 గ్రామాల్లో లక్ష మందికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని నిర్ణయించింది. ఇందుకోసం సీఆర్‌డీఏలో సోషల్ డెవలప్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. దానికి డైరెక్టర్‌గా రిటైర్డ్ ఇండియన్ పోస్టల్ అధికారి కల్నల్ రాములును నియమించారు. ఈయన గతంలో సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ సెక్రటరీగా పనిచేసి గురుకులాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

రాజధాని గ్రామాల్లో నూరుశాతం అక్షరాస్యత సాధించాలని సంకల్పించారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతను గుర్తించి వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తున్నారు. ఎస్ఆర్ఎం, వీఐటీ యూనివర్సిటీల్లో శిక్షణ అందిస్తున్నారు. సైబర్ సెక్యూరిటీ, కంప్యూటర్ హార్డ్‌వేర్, సోషల్ మీడియా మార్కెటింగ్, జీఎస్టీల మీద నాలుగు బ్యాచ్‌లకు శిక్షణ ఇస్తున్నారు. దీంతో పాటు వీఐటీలో 109 మందికి హౌస్ కీపింగ్ మీద శిక్షణ అందించారు. గార్డెనింగ్‌పై శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసి వెలగపూడిలోని సచివాలయం సమీపంలో నర్సరీల దగ్గర గార్డెనింగ్ శిక్షణ ప్రారంభించారు. నిరుద్యోగులకు ఆయా పోటీ పరీక్షలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. అంతే కాకుండా అమరావతి ప్రాంతంలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల కుటుంబాలపై కూడా సీఆర్‌డీఏ సోషల్ డెవలప్‌మెంట్ విభాగం దృష్టి సారించింది. 14 మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించి చదివించేందుకు చొరవ తీసుకుంది.

సీఆర్‌డీఏ కార్యాలయంలో అమరావతి అమ్మవంట కౌంటర్!

అమరావతి ప్రాంతంలో 19-50 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన మహిళలు 50 వేల మంది ఉన్నట్లు గుర్తించారు. ముందుగా ఉండవల్లి రూరల్, అర్బన్, మందడం, ఎర్రబాలెం, అనంతవరం గ్రామాల్లో 275 మంది మహిళలను గుర్తించి వారికి స్వచ్ఛంద సంస్థ సహకారంతో 26 రోజులు తృణధాన్యాలతో వంటల తయారీపై శిక్షణ అందించారు. 'అమరావతి అమ్మవంట' పేరిట ఆయా గ్రామాలకు చెందిన శిక్షణ పొందిన మహిళలు 30 రకాల తినుబండారాలు తయారుచేసి సీఆర్‌డీఏ కార్యాలయంలో ఒక కౌంటర్ పెట్టి విక్రయిస్తున్నారు. ముఖ్యంగా 15 రకాల వంటకాలపై ప్రత్యేక శిక్షణ అందించి వాటికి ప్రమాణాలు కూడా నిర్దేశించారు. ఈ మహిళలందరికీ చిన్న తరహా పరిశ్రమల్లో ఉద్యమంలా రిజిస్టర్ చేస్తున్నారు. వారు తయారుచేసే ఆహార ఉత్పత్తులకు లైసెన్స్ కోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)కు దరఖాస్తు చేసేందుకు సీఆర్‌డీఏ అధికారులు కృషి చేస్తున్నారు.

వినూత్నం.. ఇంటి వంటతో ఉపాధి!

కేవలం వంటలోనే నైపుణ్యముండి బయటికి వెళ్లి ఉపాధి అవకాశాలు దక్కించుకోలేని మహిళలకు కూడా వినూత్న అవకాశాలను కల్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లోను, వీఐటీ యూనివర్సిటీ విద్యార్థులకూ మధ్యాహ్నం భోజనం తయారుచేసి అందించే ఏర్పాట్లు చేశారు. ఒక్కో మహిళ తన ఇంట్లో వంట వండి పది మంది పిల్లలకు మధ్యాహ్నం భోజనం అందించేలా కొత్త అవకాశాలు కల్పించారు. దీంతో ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు ఆ భోజనం ఖర్చు ఈ మహిళలకు చెల్లిస్తారు. దీంతో పలువురు అమరావతి మహిళలు ఉపాధి పొందుతున్నారు. దీంతో పాటు కార్యాలయాలకు పండ్లు కట్ చేసి ఫ్రూట్ సలాడ్‌లను, రాగి జావ, ఇతర తృణ ధాన్యాల జావ తయారుచేసి అందిస్తున్నారు. తక్కువ ధరకు అందించడం ద్వారా విరివిగా విక్రయిస్తున్నారు. అమరావతిలో ఏ పనిచేయగలిగిన ఏ ఒక్కరూ కూడా ఖాళీగా ఉండరాదన్న లక్ష్యంతో సోషల్ డెవలప్‌మెంట్ విభాగం పనిచేస్తోంది.

కొత్తగా మరో 5వేల హెల్త్‌కార్డులు

మొదట్లో అమరావతి ప్రాంతంలో ఏపీఎల్, బీపీఎల్ అనే తేడా లేకుండా ప్రభుత్వం 38 వేల ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసింది. అయితే ఈ మధ్య కాలంలో కొత్తగా 5 వేల కుటుంబాలు వచ్చాయి. వారికి ఆరోగ్యశ్రీ కార్డులు లేవని గుర్తించారు. వారందరికీ ఆరోగ్యశ్రీ కార్డులిచ్చేందుకు శ్రీకారం చుట్టారు. దీంతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు అంచెలంచెలుగా రాజధాని ప్రాంతంలో అమలు చేయాలని నిర్ణయించారు. సీఆర్‌డీఏలో సోషల్ డెవలప్‌మెంట్ విభాగం ద్వారా అమరావతి ప్రాంతంలో అనేక అనేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలవుతుండటంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి

'నల్లతామర' నిర్మూలనకు తక్షణ చర్యలు: మంత్రి అచ్చెన్న

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మిర్చి పంటలో నల్ల తామర పురుగు నిర్మూలనకు అత్యవసర చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఉద్యాన శాఖను ఆదేశించారు. మంగళవారం విజయవాడ క్యాంప్ ఆఫీస్ నుంచి ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులుతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. ఉద్యాన శాస్త్రవేత్తలు తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లి, మిర్చిపై తెగుళ్లు, పురుగులను పరిశీలించి, నివారణ మార్గాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఉద్యాన శాఖ డైరెక్టర్, శాస్త్రవేత్తలను కోరారు.

టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



అమరావతి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అర్జున అవార్డు గ్రహీత, టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయి మైనేనికి రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. క్రీడల కోటాలో డైరెక్ట్ రిక్రూటీ డిప్యూటీ కలెక్టర్‌గా ఆయన్ను నియమించారు. నియామక ఉత్తర్వు జారీ చేసిన నేపథ్యంలో 30 రోజుల్లోగా భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) ముందు హాజరై సర్టిఫికెట్లు సమర్పించి రిపోర్టు చేయాల్సిందిగా రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సాకేత్ సాయి టెన్నిస్‌లో పలు మెడల్స్ సాధించారు. ఆసియన్ గేమ్స్‌లో ఆయన బంగారు, వెండి పతకాలు సాధించారు. కేంద్రం 2017లో ఆయన్ను ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డుతో సత్కరించింది. సాకేత్ సాయికి క్రీడల కోటాలో డైరెక్ట్ రిక్రూటీ డిప్యూటీ కలెక్టర్ (రెండో కేటగిరీ) ఇవ్వాలని యువజన సర్వీసుల శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించింది. ఈ ఏడాది జూలై 24న రాష్ట్ర మంత్రివర్గం ఆ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.

శ్రీవారి ట్రస్టులకు రూ.కోటి విరాళం

తిరుమల, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): టీటీడీ ట్రస్టులకు మంగళవారం రూ.కోటి విరాళంగా అందింది. తమిళనాడులోని ఈరోడ్‌కు చెందిన సౌమ్య తిరుపతిలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరిని కలిసి ఈ విరాళం డీడీ అందజేశారు. ఇందులో రూ.50 లక్షలు ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు, మరో రూ.50 లక్షలు ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు వినియోగించాలని దాత కోరారు.



విరాళం డీడీని అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేస్తున్న సౌమ్య

స్క్రబ్ టైఫస్‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్



వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు, ఉన్నతాధికారులు

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయంతో సీజనల్ వ్యాధులను సున్నా స్థాయికి తీసుకురావాలన్నారు. సమాజంలో అతిపెద్ద జబ్బు అపరిశుభ్రతే అని, దీన్ని మార్చగలిగితే అనేక వ్యాధులను దూరం చేయవచ్చని అన్నారు. మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా.. రాష్ట్రంలో ఈ ఏడాది 1,592 మంది స్క్రబ్ టైఫస్ బారినపడ్డారని, అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. అయితే ఈ వ్యాధి కారణంగానే ప్రాణాలు పోతున్నట్లు ఇప్పటివరకూ నిర్ధారణ కాలేదని చెప్పారు. చనిపోయిన 9 మంది మృతికి కారణం ఏమిటో పరిశీలన చేస్తున్నామన్నారు. ఇతర ఆరోగ్య సమస్యలు, వివిధ అవయవాల వైఫల్యం కారణంగా ఆ తొమ్మిది మంది మరణించినట్లు వివరించారు. మరోవైపు స్క్రబ్ టైఫస్ బారినపడకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత ప్రచారం చేస్తున్నామని, వ్యాధి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో స్క్రబ్ టైఫస్ ప్రభావం ఉందని, ఈ కేసుల్లో ఏపీ 8వ స్థానంలో ఉందని తెలిపారు. తమిళనాడు, ఒడిసాల్లో 7 వేల చొప్పున కేసులున్నాయని వివరించారు. రాష్ట్రంలో గతేడాది తీసుకున్న ముందస్తు చర్యల వల్ల సీజనల్ వ్యాధులు 48 శాతం మేర తగ్గినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాది రాష్ట్రంలో 5,555 డెంగీ కేసులు నమోదు కాగా ఈ ఏడాది 2,452 కేసులే నమోదయ్యాయని చెప్పారు. సమీక్షలో ఆరోగ్యశాఖ సెక్రటరీ సౌరబ్ గౌర్, కమిషనర్ వీరపాండియన్, ట్రస్ట్ సీఈవో దినేష్‌కుమార్, ఎండీ గిరీశా ఇతర అధికారులు పాల్గొన్నారు.

పశ్చిమలో యువకుడికి స్క్రబ్ టైఫస్

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు మండలంలో ఓ యువకుడికి స్క్రబ్‌టైఫస్ పాజిటివ్ వచ్చింది. ఇటీవల కాలికి మచ్చలు రావడంతో ఆ యువకుడు వైద్యులను సంప్రదించాడు. ఐదు రోజుల క్రితం ఆయనకు ఎలీజా పరీక్ష నిర్వహించగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ వచ్చింది. అయినప్పటికీ ఆ యువకుడిలో వ్యాధి లక్షణాలు లేవు. జిల్లా వైద్యాధికారి గీతాబాయి శనివారం యువకుడి పూర్తి వివరాలు సేకరించి.. అప్రమత్తంగా ఉండాలని, వైద్యులు నిరంతరం పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. ప్రస్తుతం ఆ యువకుడి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

డిప్యూటీ సీఎం ఫొటోల మార్ఫింగ్‌పై కేసు నమోదు

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటోలు మార్ఫింగ్ చేయడంపై తిరుపతి ఈస్ట్ పోలీసులు మంగళవారం రాత్రి కేసు నమోదు చేశారు. మాజీ సీఎం జగన్ కాళ్లు పవన్ పట్టుకున్నట్టుగా ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారంటూ తిరుపతి జనసేన నేత కిరణ్‌రాయల్ ఆధ్వర్యంలో ఆ పార్టీ లీగల్ సెల్ నేతలు అదనపు ఎస్పీ రవిమనోహరాచారికి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో వైసీపీ పేటీఎం బ్యాచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఈస్ట్ సీఐ శ్రీనివాసులు చెప్పారు.

ఇద్దరు సంస్కృత వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని జాతీయ సంస్కృత వర్సిటీలో విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ లక్ష్మణకుమార్, డాక్టర్ శేఖర్‌రెడ్డిని పోలీసులు మంగళవారం సాయంత్రం అరెస్టు చేశారు. వారి నుంచి వాఙ్మూలం నమోదు చేశారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు దర్యాప్తు అధికారిగా నియమితులైన తిరుపతి డీఎస్పీ భక్తవత్సలం ఆధ్వర్యంలో దర్యాప్తు చేసిన పోలీసులు పలు కోణాల్లో విచారించారు. మరోవైపు తిరుపతి వెస్ట్ సీఐ మురళీమోహన్, అలిపిరి ఎస్ఐ అజిత, మరో నలుగురు మహిళా కానిస్టేబుళ్లు రెండు రోజుల కిందట ఒడిశా వెళ్లి బాధితురాలి వద్ద వాఙ్మూలం రికార్డు చేశారు.

నిందితులపై కఠినచర్యలకు మహిళా కమిషన్ ఆదేశం

తిరుపతి సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై లైంగిక వేధింపుల ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బీఈడీ విద్యార్థినిపై ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తిరుపతి ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

17న గోల్డెన్ టెంపుల్‌కు రాష్ట్రపతి రాక

తిరుపతి(కలెక్టరేట్), డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 17న తమిళనాడు రాష్ట్రం వేలూరు శ్రీపురంలోని గోల్డెన్ టెంపుల్‌ను దర్శించుకోనున్నారు. ఆ రోజు ఉదయం 9.25 గంటలకు మైసూరు నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 10.15 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ్నుంచి 10.25 గంటలకు వాయుసేన హెలికాప్టర్‌లో శ్రీపురం వెళ్లి గోల్డెన్ టెంపుల్‌ను దర్శించుకుంటారు. తిరిగి మధ్యాహ్నం 12.35 గంటలకు శ్రీపురం హెలిప్యాడ్ నుంచి బయలుదేరి 1.15 గంటలకు తిరుపతికి.. అక్కడ్నుంచి 1.25 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు రాష్ట్రపతి బయలుదేరనున్నారు. అక్కడ బొల్లారంలోని విడిది కేంద్రానికి ఆమె చేరుకుంటారు.

జిన్నింగ్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

- రూ.2 కోట్లకు పైగా విలువైన పత్తి దగ్ధం



జిన్నింగ్ పరిశ్రమలో ఎగసిపడుతున్న మంటలు

ఆదోని, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా ఆదోనిలోని ఓ జిన్నింగ్ పరిశ్రమలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పట్టణంలోని బసాపురం రహదారిలో ఉన్న హరి కాటన్ జిన్నింగ్ పరిశ్రమలో మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు ఎగసిపడి అందులోనే ఉన్న సద్గురు సాయి జిన్నింగ్ పరిశ్రమకు చెందిన పత్తి నిల్వలు కూడా దగ్ధమయ్యాయి. పత్తి పరిశ్రమలో మధ్యాహ్నం సమయంలో పత్తిని జిన్నింగ్ చేస్తుండగా ఒక్కసారిగా నిప్పురవ్వలు పత్తిపై ఎగసిపడటంతో మంటలు వ్యాపించాయి. కార్మికులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా కుదరలేదు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో సుమారు రూ.2 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు యాజమాన్యం తెలిపింది.

టీటీడీ సేవలు ఎలా ఉన్నాయి?

- భక్తుల నుంచి విస్తృతంగా అభిప్రాయ సేకరణ



తిరుమలలో భక్తుల అభిప్రాయాలను తెలుసుకుంటున్న శ్రీవారి సేవకులు

తిరుమల, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తిరుమలలో టీటీడీ సేవలపై భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు వివిధ రకాల ఫీడ్‌బ్యాక్ సర్వేలను టీటీడీ ప్రారంభించింది. ఇందుకోసం తిరుమలలోని వివిధ ప్రదేశాల్లో క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేశారు. ఈ క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే 93993 99399 నంబరుతో కూడిన వాట్సాప్ నెంబరు ఓపెన్ అవుతుంది. అందులో తమ పేరు, విభాగం ఎంచుకుని అభిప్రాయాన్ని టెక్స్ట్ లేదా వీడియో ఫార్మాట్‌లో రేటింగ్ ఇవ్వొచ్చు. ఇదికాకుండా ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా భక్తులు తిరుమల యాత్ర పూర్తి అనుభవం, అన్నప్రసాదం, కల్యాణకట్ట, శ్రీవారి ఆలయం, వసతి, లగేజీ కౌంటర్, ప్రైవేట్ హోటళ్ల ధరలు ఇలా 17 ప్రశ్నలపై తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు. తిరుమల, తిరుపతిల్లో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై శ్రీవారి సేవకులూ ప్రత్యక్షంగా అభిప్రాయ సేకరణ చేస్తున్నారు.

గోదారి వరద ప్రభావిత జిల్లాలకు అదనపు నిధులు

- రూ.12.85 కోట్లు మంజూరు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): గోదావరి వరద ప్రభావిత జిల్లాలకు ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేసింది. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో వరద ప్రభావానికి గురైన అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు, కోనసీమ జిల్లాలకు రూ.12,85,93,273 మంజూరు చేసింది. ఇందులో నిత్యావసర వస్తువుల పంపిణీకి రూ.4,93,46,273, కుటుంబానికి రూ.3వేలు చొప్పున ప్రత్యేక నగదు సాయం కింద రూ.7,61,37,000, దెబ్బతిన్న గృహాలకు రూ.31,10,000 కేటాయించింది. అల్లూరి జిల్లాకు రూ.12,04,89, 235, తూర్పు గోదావరికి రూ.8,83,890, ఏలూరు జిల్లాకు రూ.69,74,148, కోనసీమకు రూ.2,46,000 మంజూరు చేసింది. ఈ మేరకు విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులుజారీ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
'e' NIT No.30(1-17)CE (R&B), SH & MD, APRDC/2025-26, తేది: 05.12.2025
విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, కడప మరియు కర్నూలు సర్కిళ్లలో మొత్తం 17 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది: 26.12.2025న మ.3.30 గం.వరకు. టెండరుదారులు టెండరుషెడ్యూళ్లను మరియు ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/- చీఫ్ ఇంజనీర్ (R&B), SH & మేనేజింగ్ డైరెక్టర్, APRDC
DIPR R.O.No.18321/CL/ADVT/1/1/2021-22, Dt.09.12.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ
టెండరు ప్రకటన
No.EAGLE/Furniture/2025-26/009, టెండరు ఐడి నం: 873762, ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (EAGLE), AP, మంగళగిరికి ఫర్నిచర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సేకరణ కోసం టెండర్లు కోరబడుచున్నవి. టెండరు వివరాలు https://tender.apeprocurement.gov.inలో 08.12.2025 సా.07.40 గం. నుండి 22.12.2025 సా.5.00 గం. వరకు లభిస్తాయి. సంప్రదించు వ్యక్తి: DSP, Tech, EAGLE, AP, Mangalagiri, ఫోన్ నం.: 8686068888
సం/- ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, EAGLE, AP, మంగళగిరి
DIPR RO No.18325/CL/ADVT/1/1/2021-22, తేది: 09.12.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం.23-నిట్ నెం.110-111/ఏ.డి.ఓ./2025-26, తేది: 05.12.2025
ఏలూరు జిల్లాలోని MPLADS (18th LS) 2025-26 గ్రాంట్ నందు 2 పనులకు గాను అంచనా విలువ రూ.100.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల స్వీకరణ తేది: 10.12.2025 నుండి 24.12.2025న మ.3.30గం. వరకు. ఇతర వివరాలను www.apeprocurement.gov.in వెబ్‌సైట్ నుండి పొందవచ్చును.
సం/- పర్యవేక్షక ఇంజనీరు, పంచాయతీరాజ్ సర్కిల్, ఏలూరు
DIPR RO No.18317/CL/ADVT/1/1/2021-22, Dt: 09.12.2025

SARDAR VALLABHBHAI PATEL NATIONAL POLICE ACADEMY
Government of India (Ministry of Home Affairs)
Hyderabad: 500 052
No.11011/1/2022/Estt/A1(E-18097) Dated: 08 December, 2025
Applications are invited from eligible individuals for filling up one vacant post of 'Network Administrator' in Sardar Vallabhbhai Patel National Police Academy, Hyderabad - 500052, purely on outsourcing basis for a period upto 31.03.2026 or till filling up the post on regular basis, whichever is earlier. The details and application form are available in Academy website http://www.svpnpa.gov.in and click on 'Vacancies' tab.
Sd/- Administrative Officer (Estt.)

TRANSMISSION CORPORATION OF ANDHRA PRADESH LIMITED
e-Procurement TENDER NOTICE
APTRANSCO invites bids online for the following work, Spec No.APT-e-25/2025 for Supply, Erection, Testing & Commissioning of 132/33 KV Elchuru sub station along with connected 132KV DC Line (0.5KM) from LILO Point of 132 KV Marturu-Vinukonda line to the Proposed 132/33KV Substation at Elchuru in Bapatla district on turnkey basis". Date & availability of tenders in http://www.apeprocurement.gov.in from 09.12.2025. Phone: 7075270101, 9494078751.
Sd/- Chief Engineer/Projects
DIPR R.O.No.4648PP/CL/ADVT/1/1/2021-22, Dt.09.12.2025

The Andhra Pradesh Mineral Development Corporation Limited
APMDC
Door No.294/1D, 100 Feet Road (Tadigadapa to Enikepadu Road), Kanuru, Vijayawada-521137, Andhra Pradesh, India.
Tel: +91-866-2429999, Fax: +91-866-2429977, Email: contracts-ho@apmdc.in
NOTICE INVITING TENDER
Selection Of Agency for Supply and Installation of 13 Digital Touch Panels in Classrooms at APMDC Public School, Mangampet in Annamaiah District.
Tender No: APMDC/P&C/Supply and Installation of Digital Touch Panels/2025-26, Dt.10.12.2025.
APMDC invites E-tenders from reputed contractors for Selection Of Agency for Supply and Installation of 13 Digital Touch Panels in Classrooms at APMDC Public School, Mangampet. For more information on the eligibility criteria, tender fees, timelines and other details, please visit e-procurement website of GoAP (www.apeprocurement.gov.in) or APMDC website (www.apmdc.ap.gov.in). The tender document is available for download from 10.12.2025 and the last date for bid submission is 30.12.2025.
Place: Vijayawada Sd/-Managing Director
Date: 10th December, 2025 The A. P. Mineral Development Corporation Limited
DIPR R.O.No.4645PP/CL/ADVT/1/1/2021-22, Dt.-09.12.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం,
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం
Ref:B1/140/2025 ఫారమ్ నెం. VI (ఎ) Dt.09.12.2025
(2013వ భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్19, సబ్‌రూల్ (1) ననుసరించి)
ప్రాథమిక ప్రకటన
ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం అయ్యవారిపోలవరం గ్రామము నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద అల్లూరి సీతారామరాజు జిల్లా వి.ఆర్.పురం మండలం చింతరేగులపల్లి గ్రామంలోని పిడిఎఫ్‌లకు, పునరావాస, పునస్థాపనల క్రింద, వారికి ఇండ్ల స్థలాల భూమిని కేటాయించు నిమిత్తం భూమి అవసరమైనట్లు ప్రాజెక్టు ఆఫీసర్, ఐ.టి.డి.ఎ, చింతూరు, ఆర్&ఆర్ అధికారి చింతూరు యూనిట్, చింతూరు, అల్లూరి సీతారామరాజు జిల్లా వారు భావించినందున 2013, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందు మూలముగా నోటీసు జారీ చేయబడినది.
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రభావం మదింపు (ఇఐఏ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె-12011/74/2005-1ఏ1, తేది.25-10-2005 ప్రకారం జారీ చేయబడినది.
చట్టంలోని 43(1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పునస్థాపన కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది.10.06.2020న తేదిన జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం.42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు.
ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటిపాక యూనిట్ - 1 చింతూరు వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము యిచ్చియున్నారు.
పై చట్టంలోని సెక్షన్ 11(4)ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటిపాక యూనిట్-1, చింతూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ,విక్రయాలు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.
పై చట్టంలో సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా కలెక్టరు / ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.
షెడ్యూలు

జిల్లా : ఏలూరు		మండలం : జంగారెడ్డిగూడెం			గ్రామం : అయ్యవారిపోలవరం				
వరుస సంఖ్య	సర్వే నెంబరు	భూసేకరణ క్రింద విస్తీర్ణం (యసెంట్లు)	భూమి తరగతి	సంబంధించిన ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	చెట్లు మరియు కట్టడములు ఇతరముల వివరములు
1	2	3	4	5	6	7	8	9	10
1	133-4	1.47	G.W	పసుమర్తి సత్తిరాజు S/o అప్పారావు	133/4	133/3	156/2	132	2 సంవత్సరాల వయసు గల పామాయిల్ తోట, బోరు, 20 కొబ్బరి మొక్కలు
2	133-4	1.46	G.W	పసుమర్తి ఏడుకొండలు S/o అప్పారావు	దర్భగూడెం గ్రామ సరిహద్దు	133/4	156/1A 156/1B	132, 133/3	2 సంవత్సరాల వయసు గల పామాయిల్ తోట, 25 కొబ్బరి మొక్కలు
3	156-1A	0.96	G.D	పసుమర్తి పాపారాయుడు S/o అప్పారావు	156/1B	156/2	156/1B	133/4	పామాయిల్ తోట
4	156-1B	5.00	G.D	పసుమర్తి పాపారాయుడు S/o అప్పారావు	తాడువాయి గ్రామ సరిహద్దు	156/3A	156/1C	156/2 156/1A	పామాయిల్ తోట, బోరు
5	156-1C	1.65	G.D	పసుమర్తి పాపారాయుడు S/o అప్పారావు	తాడువాయి గ్రామ సరిహద్దు	156/3B	156/3C	156/1B	పామాయిల్ తోట, వినియోగంలో లేని బోరు
6	156-1C	1.35	G.D	పసుమర్తి వల్లిక శ్రీ W/o అశోక్ కుమార్	తాడువాయి గ్రామ సరిహద్దు	156/3B	156/3C	156/1B	2 సంవత్సరాల వయసు గల పామాయిల్ తోట
7	156-2	0.13	G.W	పసుమర్తి సత్తిరాజు S/o అప్పారావు	156/2	156/4B	156/4B	133/4	పామాయిల్ తోట
8	156-2	0.40	G.W	పసుమర్తి పాపారాయుడు S/o అప్పారావు	156/1A	156/4A	156/1B	133/4	పామాయిల్ తోట
9	156-2	3.35	G.W	పసుమర్తి పద్మగీత D/o సత్తిరాజు	156/1A	156/4A	156/1B	133/4	2 సంవత్సరాల వయసు గల పామాయిల్ తోట
10	156-3A	0.96	G.W	పసుమర్తి మాధవి D/o ఏడుకొండలు	156/1B	156/3B	156/4B	156/4B	పామాయిల్ తోట
11	156-3B	2.00	G.W	పసుమర్తి పద్మగీత D/o సత్తిరాజు	156/1C	156/12	156/3C	156/4B	2 సంవత్సరాల వయసు గల పామాయిల్ తోట, బోరు
12	156-3C	5.00	G.W	పసుమర్తి ఏడుకొండలు S/o అప్పారావు	తాడువాయి గ్రామ సరిహద్దు	156/12	156/3D	156/1C 156/3B	పామాయిల్ తోట, బోరు, 64 కొబ్బరి మొక్కలు
13	156-3D	6.80	G.W	పసుమర్తి ఏడుకొండలు S/o అప్పారావు	తాడువాయి గ్రామ సరిహద్దు	156/12	తాడువాయి గ్రామ సరిహద్దు	156/3C	పామాయిల్ తోట, బోరు
14	156-4A	0.16	G.W	పసుమర్తి పాపారాయుడు S/o అప్పారావు	156/2	156/4B	133/3	156/2	పామాయిల్ తోట
15	156-4B	4.04	G.W	పసుమర్తి మాధవి D/o ఏడుకొండలు	156/2	156/5	156/3B	133/4	పామాయిల్ తోట
	మొత్తం	34.73							

ప్రదేశం : ఏటిపాక యూనిట్ - I
తేది : 09-12-2025
జి. బాలకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటిపాక యూనిట్ -I, చింతూరు
సం/- యస్. సరళావందనం, భూసేకరణాధికారి మరియు స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,రాజమహేంద్రవరం

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

గోవాలో ఘోరం

గోవా నైట్‌క్లబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం మన వ్యవస్థల బాధ్యతారాహిత్యానికీ, ప్రజల ప్రాణాలపట్ల ఉన్న నిర్లక్ష్యానికీ నిలువెత్తు నిదర్శనం. అధికారులు ఏమాత్రం నిబంధనలకు అనుగుణంగా నడుచుకున్నా, పాతికమంది ప్రాణాలు హరించిన ఈ దుర్ఘటన జరిగేది కాదు. అర్పోరా గ్రామ సమీపంలోని ఈ నైట్‌క్లబ్‌లో ప్రమాదం సంభవించగానే రెండేళ్ళుగా అది ఏ అనుమతులూ లేకుండా, చట్టవిరుద్ధంగా నడుస్తున్న సత్యాన్ని అప్పుడే తెలుసుకున్నట్టుగా మొఖంపెట్టి, సంతాపంతో పాటు, బాధితకుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని ప్రకటించింది. ఈ దేశంలో అక్రమాలు యథేచ్ఛగా సాగిపోతూంటాయి, నేరాలూ ఘోరాలూ జరగ్గానే ఎప్పటిలాగానే ప్రభుత్వాలు కొత్తగా ఆశ్చర్యపోతూంటాయి. దుర్ఘటనలకు కారణమైన సంస్థలకో, పరిశ్రమలకో, వాహనాలకో అనుమతులే లేవని తేల్చేస్తే తప్పు వాటిమీదకు పోతుందని, ప్రజలదృష్టి మారిపోతుందని ప్రభుత్వాలకు ఓ నమ్మకం.

రెండేళ్ళక్రితం గ్రామపంచాయితీ ఈ నైట్‌క్లబ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ నోటీసులు ఇచ్చి, మరో ఆర్నెల్ల తరువాత కూల్చివేతకు సిద్ధపడితే, స్థల యజమాని పై స్థాయిలో ప్రయత్నాలు చేసుకొని, యథాతథస్థితి కొనసాగేట్టుగా చూసుకున్నాడట. రాష్ట్ర శాసనసభలో ఈ నైట్‌క్లబ్ ప్రస్తావన ఆగస్టులో వచ్చి, మొత్తంగా అక్రమ నైట్‌క్లబ్‌లమీద చర్చ జరిగింది కనుక, ఇదేమీ ప్రభుత్వం దృష్టికి రాని, దానికి తెలియకుండా పోయిన అంశమేమీ కాదు. కఠినచర్యలు ఇప్పుడు హామీ పడుతున్న ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ మూడునెలల క్రితమే ఆ పనిచేసివుంటే ఇన్ని ప్రాణాలు పోయేవి కాదు. అడ్డదారిలో ఏర్పడిన క్లబ్ కనుక, ఏదీ సక్రమంగా లేకపోయింది. ఏకైక రాకపోకలమార్గం ఇరుకుగా ఉండటమే కాక, తగలబడుతున్న ఆ నైట్‌క్లబ్ దగ్గరగా పోయేందుకు కూడా అవకాశం లేక ఫైరింజన్లు అరకిలోమీటరు ఇవతలే ఆగిపోవాల్సివచ్చిందట. విస్తృతంగా వెదురు, గడ్డి ఉపయోగించి తయారుచేసిన పైకప్పును సులువుగా తగలబడే పదార్థాలతో మరింత సుందరంగా ఈ నైట్‌క్లబ్ నిర్వాహకులు తీర్చిదిద్దారు. టపాసులు కాలిస్తే తగలబడుతుందన్న భయం, జ్ఞానం వారికి లేవనుకోవాలో, పోతేపోనీ అన్న నిర్లక్ష్యమో తెలియదు. మంటల్లో బయటకుపోయే దారిలేక వంట సామగ్రితో పాటు ఇతరత్రా అనేకం ఉంచిన ఇరుకైన బేస్‌మెంట్‌లోకి దిగి, తిరిగి పైకి రాలేక చాలా మంది పొగకు ఉక్కిరిబిక్కిరై ప్రాణాలు విడిచారట. మంటలు రేగగానే విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆ చీకట్లో జరిగిన తొక్కిసలాట అధిక ప్రాణనష్టానికి దోహదం చేసిందని అంటున్నారు.

ఎంతోకాలంగా వెలుగులీనుతూ, పర్యాటకులను ఆకర్షిస్తూ, సర్వమూ విక్రయిస్తూ, చక్కగా వ్యాపారం చేసుకుంటున్న ఒక నైట్‌క్లబ్‌ను అధికారులు అక్రమం పేరిట స్వేచ్ఛగా వదిలేసి ప్రోత్సహించిన ఫలితం ఈ దారుణఘటన. ఎంతటివారినైనా విడిచిపెట్టేది లేదంటూ పాలకుల భీషణ ప్రతిజ్ఞలు, కొన్ని అరెస్టులు, ఆరోపణలూ ప్రత్యారోపణలూ ఎప్పటిలాగానే స్క్రిప్ట్‌కు అనుగుణంగా సాగిపోతున్నాయి. ఘోరం జరిగిన ప్రదేశం మారింది తప్ప, మిగతా అంతా పాత కథే. ప్రమాదాలు జరగడం, అమాయకులు మరణించడం, విచారణకు ఆదేశించడం, మళ్ళీ ఘోరం జరిగేంతవరకూ ఆ ఊసు లేకపోవడం షరా మామూలే. జైపూర్ ఆస్పత్రిలోనూ, రాజ్‌కోట్ గేమింగ్‌జోన్‌లోనూ జరిగిన ఘోర అగ్నిప్రమాదాలను ఈ దుర్ఘటన తిరిగి గుర్తుచేస్తోంది. ఢిల్లీ సహా దేశంలో పలుప్రాంతాల్లో పిల్లల ఆస్పత్రుల్లో సంభవించిన ప్రమాదాలు కళ్ళముందు కదలాడుతున్నాయి. పర్యాటకంమీద ఆధారపడే గోవాలో ప్రజల ప్రాణాలకు భద్రతలేదన్న సందేశంపోవడం దాని మనుగడకు మంచిదికాదు. విదేశీయులు తరలివచ్చే ఇటువంటి చోట్లలో దుర్ఘటనలు జరగడం అంతర్జాతీయంగా మనకు అప్రదిష్ఠ తెస్తుంది. దేశంలోని వివిధ నగరాలనుంచి గోవాకు తరలివచ్చే యువతరం గణనీయంగా ఉన్న నేపథ్యంలో, కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్న నైట్‌క్లబ్‌లు వారికి కనీస రక్షణ కల్పించలేకపోవడం సరికాదు. పర్యాటకం నుంచి భారీగా ఆదాయం పొందుతున్న ప్రభుత్వం తగిన నియంత్రణలు లేక, ప్రాణాలకు పూచీపడలేక చేతులు ఎత్తేసిందన్న సందేశాలు వెలువడటం తప్పు. ప్రతీ దుర్ఘటన మనకు ఒక హెచ్చరిక. ప్రజల భద్రతకు పూచీపడే, వారి ప్రాణాలకు విలువనిచ్చే విధానాలను, వ్యవస్థలను తయారుచేసుకొని, తప్పిదాలనుంచి పాఠాలు నేర్చుకోగలిగితే ప్రమాదాలు పునరావృతం కాకుండా నిరోధించవచ్చు.

ఇండిగో రెక్కలు కత్తిరించగలమా?



■ ఎ. కృష్ణారావు

ఇండియాగేట్

విమానయానాన్ని మరింత బలంగా, పోటీపడే విధంగా మార్చేందుకు, కేవలం రెండు సంస్థల గుత్తాధిపత్యాన్ని నివారించేందుకు కట్టుబడి ఉన్నామని తెలుగువాడైన కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పార్లమెంట్ ఉభయ సభల్లో నిర్ద్వంద్వంగా ప్రకటించారు. 'ఎంత పెద్ద ఎయిర్‌లైన్స్ అయినా కావచ్చు, నిబంధనలను పాటించకుండా, ఉద్దేశపూర్వకంగా వైఫల్యాలకు గురికావడం ద్వారా ప్రయాణీకులకు ఇంత పెద్ద ఎత్తున కష్టనష్టాలకు లోను చేయడాన్ని ఇక ఎంత మాత్రమూ అనుమతించే ప్రసక్తి లేదు..' అని ఆయన గర్జించారు. ఈ సమస్యకు పూర్తి బాధ్యత ఇండిగోది మాత్రమే అని రామ్మోహన్ స్పష్టం చేశారు. ఢిల్లీలో పాఠశాల విద్యాభ్యాసం, అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన 38 సంవత్సరాల రామ్మోహన్ నాయుడుకు తండ్రి ఎర్రన్నాయుడు అకాలమరణంతో పిన్నవయస్సులో ప్రజాప్రతినిధి అయ్యే అవకాశం లభించింది. నిజానికి ఎర్రన్నాయుడు కేంద్ర కేబినెట్ మంత్రి అయినప్పుడు ఆయన వయస్సు కూడా 39 సంవత్సరాలే. తండ్రి ప్రత్యేకత వేరు. కుమారుడు హిందీలోనూ, ఇంగ్లీషులోనూ అనర్గళంగా మాట్లాడగలిగిన ప్రతిభావంతుడు. ఎవరినైనా ఇట్టే ఆకర్షించగల స్ఫురద్రూపి. ఈ రెండు భాషలు అంతగా రాకపోయినా జాతీయ స్థాయిలో తనదైన ముద్ర వేసి తెలుగుదేశంకు ఢిల్లీలో ప్రాధాన్యత సంతరించి పెట్టిన ఎర్రన్నాయుడు నీడ నుంచి రామ్మోహన్‌నాయుడు క్రమంగా బయటపడి తన అస్తిత్వాన్ని నిరూపించుకోగలిగారు.

అలాంటి రామ్మోహన్‌నాయుడుకు ఇండిగో నిర్వాకం ఫలితంగా గత పదిరోజుల్లో దేశంలో ఎంతో ప్రచారం లభించింది. డిసెంబర్ మొదటి వారంలో ఇండిగో వేయికి పైగా విమానాలను రద్దు చేయడంతో లక్షలాది ప్రయాణీకులు నానా ఇబ్బందులకు గురికావడంతో అందరి దృష్టి పౌర విమానయానశాఖపైకి మళ్లింది. మీడియాతో సహా ప్రతి ఒక్కరూ ఆయనను ప్రశ్నించడం మొదలుపెట్టారు. ఒక జాతీయ మీడియా సంస్థ నేరుగా ఆయనను బోనులో నిలబెట్టింది. ఇక తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ఉన్న మీడియా సంస్థల గురించి వేరే చెప్పనక్కర్లేదు. చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేరుగా రంగంలోకి దిగి జరిగిన వైఫల్యానికి కారణం ఇండిగోదే అని ప్రకటించారు. ఆ తర్వాత తెలుగుదేశం ఎంపీలు కూడా ఆయనకు అండగా నిలిచారు. ప్రధాని, హోంమంత్రి, కేంద్రమంత్రులు కూడా రామ్మోహన్‌కు బాసటగా నిలిచారని వార్తలు వచ్చాయి.

ఒక ప్రైవేట్ సంస్థ చేసిన తప్పిదానికి కేంద్రమంత్రిని ఎలా బాధ్యత చేస్తారు? అన్న ప్రశ్న సరైనదా అన్న విషయాన్ని పక్కన పెడితే ఈ దేశంలో గత పదేళ్లుగా జరుగుతున్న ఉగ్రవాద దాడులు, ఘోర రైలు ప్రమాదాలతో పాటు అనేక దుస్సంఘటనలకు ఏ మంత్రినీ బాధ్యుడిని చేసిన దృష్టాంతాలు లేవు. ఫలానా మంత్రి ఎక్కడ అని ప్రశ్నిస్తూ జవాబు చెప్పాల్సిందేనని ఏ మీడియా సంస్థా నిలదీసిన దాఖలాలు లేవు. మరి ఒక తెలుగుమంత్రిని అంత అవలీలగా ఎందుకు ప్రశ్నించగలుగుతున్నారు? అయినప్పటికీ రామ్మోహన్‌నాయుడు ధైర్యంగా ముందుకు వచ్చి ఒకటి రెండు సంస్థల గుత్తాధిపత్యం వల్లే ఈ పరిణామాలు జరిగాయని, ఇండిగోదే పూర్తి తప్పిదమని ప్రకటించగలిగారు. కాని ఆ ఒకటి రెండు సంస్థల గుత్తాధిపత్యం దేశంలో నెలకొనేందుకు ఎవరి విధాన నిర్ణయాలు కారణం? ఇండిగో లాంటి సంస్థకు తననెవరూ ఏమీ చేయలేదన్న ధీమాతో ఇష్టం వచ్చినట్లు వ్యవహరించేందుకు ఎవరు ధైర్యం కల్పించారు?

మన దేశంలో ప్రైవేట్ సంస్థలు ప్రజలను దోపిడీ చేస్తుంటే ప్రశ్నించేందుకు ఎవరూ ధైర్యం చేయకపోవడం, అధికారులు, న్యాయస్థానాలు కూడా వాటికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయనే అభిప్రాయం నెలకొనడం ఈ పరిస్థితికి కారణమా? ఈ దేశంలో ప్రభుత్వాలనూ అధికారులనూ తాము మేనేజ్ చేయగలమని, ఎలాంటి విపత్కర పరిస్థితుల నుంచి అయినా అవలీలగా బయటపడగలమనే ధైర్యం చాలా సంపన్నులైన వ్యాపారవేత్తలకు ఉన్నదనడంలో ఎలాంటి సందేహం లేదు. లేకపోతే 2024 మార్చిలో ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ (ఎఫ్‌డీటీఎల్) నిబంధనలను విధించి, ఆ తర్వాత 2025 జూలై 1కి, 2025 డిసెంబర్ 1కి డెడ్‌లైన్లు పొడిగిస్తూ పోయినప్పటికీ ఇండిగో ఆ నిబంధనలను ఎందుకు పాటించలేకపోయింది? డీజీసీఏ అన్ని విమానయాన సంస్థలతో చర్చించిన తర్వాతే ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను రూపొందించింది. కొన్ని విమానయాన సంస్థలు ఆ నిబంధనలను పాటించాయి కూడా. కాని ప్రతి రోజూ 2300 విమానాలు నడిపే ఇండిగో ఈ 20 నెలల కాలంలో సుశిక్షితులైన పైలట్లను, ఫస్ట్ ఆఫీసర్లను, ఇతర సిబ్బందిని ఎందుకు సంపాదించుకోలేకపోయింది? సరైన పైలట్ శిక్షణ నీయలేదని గత అక్టోబర్‌లో ఇండిగోకు జరిమానా విధించిన డీజీసీఏకు నిబంధనలను పాటించేందుకు ఆ సంస్థ ఎలాంటి శ్రద్ధా చూపలేదన్న విషయం అర్థమయ్యే ఉండాలి. ఇవాళ చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఆ నిబంధనలకు డెడ్‌లైన్‌ను ఫిబ్రవరికి పొడిగించే బదులు డిసెంబర్ 1కి ముందే పొడిగించి ఉంటే ఇంత అస్తవ్యస్త పరిస్థితి ఎదురయ్యేది కాదని, నిబంధనలను పాటించే బదులు ఉద్దేశపూర్వకంగా విమానాలను రద్దు చేసి లక్షలాది ప్రయాణీకులను ఇండిగో ఇబ్బందులపాలు చేసి ప్రభుత్వం దిగివచ్చేలా చేసేది కూడా కాదని విమర్శలు వస్తున్నాయి. దేశంలో 65 శాతానికి పైగా తానే విమానాల రాకపోకలను నిర్వహిస్తున్నానన్న అహంభావంతో ఇండిగో వ్యవహరించిందన్న విషయం స్పష్టం.

> చిన్న చిన్న దేశాలకూ ప్రభుత్వ రంగంలో లేదా పీపీపీ నమూనాలో పౌర విమానయాన సంస్థలు ఉంటే మనం ఉన్న సంస్థను కూడా అణాకాణీకి అమ్మేసుకున్నాం. ప్రభుత్వ విమానయాన సంస్థల గుత్తాధిపత్యం తొలగించి ప్రైవేట్ సంస్థలు పోటీ పడేందుకు అవకాశం కల్పించిన మనం ఇప్పుడు ప్రైవేట్ సంస్థల గుత్తాధిపత్యాన్ని నివారించలేకపోతున్నాం!



నిజానికి ఢిల్లీలో టర్మినల్ 1ను కూడా నెలల తరబడి ఖాళీ చేయకుండా ఆ టర్మినల్ తమదేనన్నట్లు వ్యవహరించిన ఇండిగోను ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా మందలించిన మాట వాస్తవం కాదా?

ఇండిగో అనుభవం చాలా ప్రమాదకరమైన సంకేతాలను పంపిస్తోంది. విమానయానరంగంలోనే కాదు, ఏ రంగంలోనైనా ఒకటి రెండు సంస్థల గుత్తాధిపత్యాన్ని అనుమతించడం వల్ల జరిగే ప్రమాదాలేమిటో మనకు తెలియవస్తున్నాయి. ఇంధనం, టెలికమ్యూనికేషన్స్, సిమెంట్, విమానాశ్రయాలు, రేవులు, రవాణా, సినిమా థియేటర్లు, రిటైల్ సూపర్ మార్కెట్ల నుంచి చివరకు ఆహార పదార్థాల వ్యాపారాన్ని, ఆన్‌లైన్ సర్వీసుల్ని కూడా గుత్తాధిత్య సంస్థలు కబళించే పరిస్థితులు మన దేశంలో ఏర్పడుతున్నాయి. నేతలే పని గట్టుకుని కొన్ని వ్యాపార సంస్థల్ని చేరదీసి వాటికి ఎనలేని వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నారు. ప్రభుత్వాధినేతలే విదేశాలకు ఆ సంస్థల తరఫున బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించేందుకు వెళ్లిన తార్కాణాలు లేకపోలేదు. బడా సంస్థలకు రుణాలు ఎగ్గొట్టే అవకాశంతో పాటు భారీగా రుణాలు, ప్రభుత్వ రంగసంస్థల నుంచి నిధులు పొందేందుకు అవకాశం కల్పించే ప్రభుత్వం చిన్న, మధ్యతరహా సంస్థలకు కూడా ఎదిగే అవకాశాలు కల్పించి ఉంటే, వినియోగదారుల ప్రయోజనాలే లక్ష్యంగా వ్యవహరించి ఉంటే ఈ పరిస్థితులు దాపురించేవి కావు. దేశంలో ఐదు సంస్థల గుత్తాధిపత్యాన్ని తొలగించి పోటీని, ధరలు నిర్ణయించే శక్తినీ అడ్డుకోకపోతే మనది దళారీ పెట్టుబడిదారీ దేశమవుతుందని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ విరాల్ ఆచార్య ఏనాడో హెచ్చరించిన మాట నిజం కాదా?

ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళాకు విశేష ప్రచారం లభించడంతో కోట్లాది ప్రజలు అక్కడకు వెళ్లారు. అదే అవకాశంగా తీసుకుని విమానయాన సంస్థలు పోటీ పడి తమ విమానాల సంఖ్యను రెట్టింపు చేసి ప్రజల నుంచి నాలుగు రెట్లు వసూలు చేశాయి. విదేశాల నుంచి కూడా విమానాలు నడిపాయి. అప్పుడు పైలట్లు ఎక్కడి నుంచి వచ్చారు? మన దేశంలో కాంపిటీషన్ కమిషన్ లాంటి సంస్థలు ఉన్నప్పటికీ పోటీ అనేది వివిధ రంగాల్లో మృగ్యమైపోతోంది. అమెరికా వంటి అనేక పెట్టుబడిదారీ దేశాల్లో కూడా యాంటీ ట్రస్ట్ చట్టాలు, ఏజెన్సీలు రంగంలోకి దిగి గూగుల్, యాపిల్ లాంటి సంస్థల గుత్తాధిపత్యాన్ని అరికట్టేందుకు ప్రయత్నిస్తాయి. కాని మన దేశంలో రాజకీయ వ్యవస్థ ఈ గుత్తాధిపత్యానికి లొంగిపోతోంది. చాలా పెట్టుబడిదారీ దేశాలు, చిన్న చిన్న దేశాలకు కూడా ప్రభుత్వ రంగంలో లేదా పీపీపీ నమూనాలో విమానయాన సంస్థలు ఉంటే మనం ఉన్న సంస్థను కూడా అణాకాణీకి అమ్మేసుకున్నాం. ప్రభుత్వ విమానయాన సంస్థల గుత్తాధిపత్యం తొలగించి ప్రైవేట్ సంస్థలు పోటీపడేందుకు అవకాశం కల్పించిన మనం ఇప్పుడు ప్రైవేట్ సంస్థల గుత్తాధిపత్యాన్ని నివారించలేకపోతున్నాం! అవి ఇబ్బడిముబ్బడిగా ధరలు పెంచినా, వాటి సేవలు సరిగా లేకపోయినా శీతకన్ను వేసే పరిస్థితి ఏర్పడింది. కింగ్‌ఫిషర్, జెట్ ఎయిర్‌వేస్, గో ఎయిర్, సహారా లాంటి ఎన్నో సంస్థలు అనేక కారణాల వల్ల మూత పడుతుంటే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా ఉండిపోయాం. వోడాఫోన్, ఐడియా లాంటి సంస్థలు రుణాలను ఈక్విటీగా మళ్లించేందుకు తోడ్పడుతున్న ప్రభుత్వం ఏవియేషన్ కంపెనీలకు ఎందుకు అండగా నిలబడలేకపోతోంది? మరోవైపు అతి చిన్న నగరాల్లో కూడా ప్రభుత్వం విమానాశ్రయాలను నిర్మిస్తూ పోతోంది. మన దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ప్రయాణీకులను దృష్టిలో ఉంచుకుని, ఎన్ని విమానాలు, ఎంత మంది పైలట్లు, సిబ్బంది, విమానాశ్రయాలు అవసరం అన్న అంచనాలు వికసిత్ భారత్–47 వంటి ఉన్నత లక్ష్యాలు పెట్టుకున్న మోదీ వంటి దూరదృష్టి గల నేతలకు, మనకు మరో పది సంవత్సరాల్లో 20 వేల మంది పైలట్లు అవసరమని చెప్పిన రామ్మోహన్‌నాయుడు వంటి విద్యాధికులకు లేవని చెప్పలేం. ఎటొచ్చీ మాటలకూ, చేతలకూ తేడా ఎంతో ఉంటుంది. మన విమానయాన రంగం అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా, ప్రజల అవసరాలను తీర్చే విధంగా ఉండాలంటే ఇంజనీర్లు, పైలట్ల వంటి సుశిక్షితులైన సాంకేతిక సిబ్బంది అవసరమని రెండు దశాబ్దాల క్రితం 2004లో ప్రఫుల్ల పటేల్ పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సివిల్ ఏవియేషన్ పాలసీ ఛైర్మన్ నరేష్ చంద్ర తన నివేదికలో చేసిన సిఫారసులను ఎంతవరకు అమలు చేశాం? ఎన్నో ప్రశ్నలు వేయవచ్చు కాని మన దేశంలో జవాబుదారీ అన్న మాటకు ప్రస్తుతం అర్థం లేదని ఒక్క మాటలో చెప్పగలం. ఇండిగో రెక్కలు కత్తిరించి, మరిన్ని ప్రైవేట్ సంస్థలు పౌర విమానయాన రంగంలో ప్రవేశించేందుకు ఎంతకాలం పడుతుందో వేచిచూడాలి.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

మనందరం పుట్టుకతోనే కలిగి ఉన్న మానవ హక్కుల గురించి తప్పక తెలుసుకోవాలి. వాటిని పరిరక్షించుకోవాలి. వాటికి భంగం కలిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించవలసిన అవసరం ఉంది. ప్రపంచ శాంతి ఒప్పందాలకు అనుగుణంగా ఏర్పడిన ఐక్యరాజ్యసమితి, 1948 డిసెంబర్ 10ని 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం'గా ప్రకటించింది. మారుతున్న కాలంతో పాటుగా రాజ్యాంగబద్ధ హక్కుల ముఖ్యోద్దేశ్యమైన పౌర స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సహజసిద్ధ గౌరవం వంటివి సమాజంలో తగ్గిపోతుండడం విచారకరం. అయితే జాతి, కుల, మత, వర్ణ, వర్గ, లింగ భేదాలకు అతీతంగా ప్రజలు హక్కులు కలిగి ఉన్నారు. వివక్షకు గురికాని క్రూరత్వం నుంచి వెట్టిచాకిరీ, బానిసత్వం వంటి వాటి నుంచి విముక్తి పొంది, పౌరులు స్వేచ్ఛగా వారి ఇష్టానుసారంగా జీవించే, ఏ ప్రాంతంలోనైనా పర్యటించే, జీవించే హక్కులు ప్రజలకున్నాయి. వీటిని నిరోధించడం, లేదా నిర్బంధించడం, వ్యతిరేకించడం వంటివి చట్టవ్యతిరేక చర్యలుగా పరిగణించవచ్చు.

అయితే కాలం మారినా కొన్ని ప్రాంతాల్లో ఈ హక్కులకు అంతరాయం కల్గిస్తూ బాల్య వివాహాలను ప్రోత్సహిస్తూ, కులాంతర వివాహాలను వ్యతిరేకిస్తూ సొంత కుటుంబీకులే అమానుష చర్యలకు పాల్పడడం, తద్వారా హింసాత్మక చర్యలకు దారితీయడం బాధాకరం. కొందరు తమకున్న హక్కులను తెలుసుకోలేకపోవడానికి అవిద్య, అజ్ఞానం కారణాలైతే మరికొన్ని చోట్ల అసూయ, రాగద్వేషాలు, కుల, మత విభేదాలు, గొప్ప-బీద వంటి తారతమ్యాలు కూడా కారణాలుగా కనబడతాయి. అందుకే ఈ హక్కులకు భంగం కలిగినప్పుడు బాధిత వ్యక్తుల రక్షణ కోసం 1993లో 'మానవ హక్కుల పరిరక్షణ చట్టం' ఏర్పాటు చేశారు.

ప్రతి వ్యక్తికీ పుట్టుకతో వచ్చిన స్వేచ్ఛ, సమానత్వంతో పాటూ ఆహారం, ఆరోగ్యం, విద్య వంటి వాటికి కూడా నోచుకోలేని వారు కొందరు ఉన్నారు. గ్రామీణుల నుంచి నగరవాసుల వరకూ చాలా ప్రాంతాల వారికి మానవహక్కులపై అవగాహన, ఆయా హక్కుల ప్రాముఖ్యం తెలియదు. ఇటువంటి వారికి అన్ని విధాలా భద్రత, పౌష్టికాహారం, మెరుగైన వైద్యం వంటివి కల్పించవలసిన బాధ్యత, మానవహక్కుల గురించి తెలియజేయాల్సిన బాధ్యత, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

రాజ్యాంగం ప్రకారం UDHR (Universal Declaration of Human Rights) ప్రకారం... ఆర్టికల్ 1) స్వేచ్ఛ, గౌరవం, 2) జీవించే హక్కు, 3) హింస, దౌర్జన్యం నుంచి రక్షణ, 5) పీడిత బాధ నుంచి విముక్తి, 9) పౌరులను అక్రమంగా అరెస్టు చేయరాదు. 18) మత స్వేచ్ఛ, 19) వాక్ స్వాతంత్ర్యం, 20) విద్యా హక్కు, 30) హక్కులను ఉల్లంఘించరాదు. వంటి వాటితో పాటు ఆర్టికల్ 14 నుంచి 32 వరకూ ఉన్న హక్కులకు భంగం కలిగించరాదు. ఒకవేళ ఆయా హక్కులకు భంగం కలిగితే cr.nhrc@nic.in అనే మెయిల్ ఐడీకి ఫిర్యాదు చేయవచ్చు. లేదా పౌరులు తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ 'జాతీయ మానవ హక్కుల కమిషన్'కు రాతపూర్వకంగా కూడా ఫిర్యాదు చేయవచ్చు. నేరాలను అరికట్టాలంటే సమాజంలోని ప్రతి వ్యక్తీ బాధ్యతతో మెలగాలి. మనం మానవ హక్కులను కాపాడుకోవడంతోపాటు ఇతరుల హక్కులనూ గౌరవించాలి. అప్పుడే మనం సమాజంలో ప్రజాస్వామ్యం, శాంతి భద్రతలు కాపాడినట్లు.

– ఎస్. బాలాత్రిపురసుందరి
అడ్వకేట్

తానే సాంస్కృతిక సంస్థగా పతివాడ!

ప్రముఖ రచయిత, నాటక విమర్శకుడు, నటుడు, సోషలిస్టు, వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత డిప్యూటీ కమిషనర్ పతివాడ సూర్యనారాయణ (94) నవంబర్ 30, ఆదివారం రాత్రి వృద్ధాప్యంతో హైదరాబాద్‌లో కన్నుమూశారు. సూర్యనారాయణ 15 ఆగస్టు 1929లో రాజమహేంద్రవరంలో జన్మించారు. పతివాడ పూర్వీకులు ఉత్తరాంధ్ర నుండి వలస వచ్చి రాజమహేంద్రవరం లక్ష్మీవారపుపేటలో స్థిరపడ్డారు. పతివాడ విద్యార్థి దశ నుంచి చురుకైన కార్యకర్తగా ఉండేవారు. స్వాతంత్ర్య సమరయోధుడు, 'వెలుగు' పత్రిక సంపాదకుడు, ఆంధ్ర నేతాజీగా ప్రసిద్ధి చెందిన మద్దూరి అన్నపూర్ణయ్య గారి శిష్యుడిగా, విద్యార్థి కాంగ్రెస్ నాయకుడిగా పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు.



'వెలుగు' పత్రికల్లో పలు రచనలు చేసేవారు. తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన పతివాడ అప్పట్లో పేరొందిన న్యాయవాదిగా వెలుగొందుతున్న ఎల్లారెడ్డి కుమార్తె విజయలక్ష్మిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని మద్దూరి అన్నపూర్ణయ్య స్వయంగా జరిపించారు. ఈ దంపతులు పలు సేవా సంస్థలతో అనుబంధం పెంచుకుని అవిభక్త ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పేరు గాంచారు. రామమనోహర్ లోహియా, అశోక్ మెహతా వంటి జాతీయ నాయకుల స్ఫూర్తితో సోషలిస్టుగా మారి కార్యకర్తగా సేవలు అందించారు. వీరికి కుమారుడు రాజశేఖర్, కుమార్తె రాధిక వున్నారు. శ్రీమతి రాధికను ప్రఖ్యాత ఆంధ్ర నాట్య కళాకారిణిగా తీర్చిదిద్దారు. అప్పటి రాష్ట్రపతి జ్ఞాని జైల్‌సింగ్ ఆహ్వానం మేరకు రాష్ట్రపతి భవన్‌లో రాధిక ప్రదర్శన నిర్వహించి అభినందనలు అందుకున్నారు. పతివాడ మరో కుమారుడు సుధాకర్ చిన్న వయసులోనే మరణించడంతో 'పతివాడ సుధాకర్ స్మారక ఉత్తమ కవితా బహుమతి'ని ఆంధ్రజ్యోతి వారపత్రికతో కలిసి చాలా కాలం నిర్వహించారు.

రాజమహేంద్రవరం సాహితీ మిత్రులు కొత్తపల్లి సత్యశ్రీమన్నారాయణ, స్మైల్, ఎండ్లూరి సుధాకర్, వంక బాలసుబ్రహ్మణ్యం, సన్నిధానం నరసింహశర్మ, క్రొవ్విడి సత్యం వంటి వారితో సన్నిహితంగా మెలిగేవారు. ప్రకాశంనగర్‌లో వారి ఇంటిలో విలువైన పుస్తకాలతో ఓ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేశారు. దానిని ఇటీవల కాలంలో ఉండవల్లి అరుణ్‌కుమార్ బుక్ బ్యాంక్‌కు బహూకరించారు.

పతివాడ రచయిత మాత్రమే కాదు రంగస్థల నటులు కూడా. సన్నిధానం కృష్ణమూర్తి, శ్రీపాద పట్టాభి వంటి నటులతో పలు పౌరాణిక, సాంఘిక నాటకాలలో నటించారు. అనేక నాటక పరిషత్ పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.

రాజకీయ ప్రముఖులు బెజవాడ గోపాలరెడ్డి, ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణ రావు, భాట్టం శ్రీరామమూర్తి, పోతుకూచి సూర్యనారాయణ మూర్తి, ఉండవల్లి అరుణ్‌కుమార్ వంటి ఉద్ధండులతో పాటు, సినీ ప్రముఖులు జగ్గయ్య, జమున, సి.నారాయణరెడ్డి, రావు గోపాల రావు వంటి వారు పతివాడను ఎంతగానో అభిమానించి సన్నిహితంగా వ్యవహరించేవారు. పతివాడ నటుడే కాక తెలుగు నాటక రంగంపై, దాని ఉద్థాన పతనాలపై సాధికారికత గలవాడు. పలు జాతీయ అంతర్జాతీయ వేదికలపైనా నాటక సాహిత్యంపై విశ్లేషణాత్మక ప్రసంగాలు చేశారు. ఆంధ్ర నాటకరంగ చరిత్రను అలవోకగా విశ్లేషించగల రచయిత కూడా. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లా నాటక రంగం మీద సాధికారిక గ్రంథాన్ని వెలువరించారు. తన సంపాదకత్వంలో 'నవ్వులు పువ్వులు' హాస్య సాహిత్య పత్రికను నడిపారు.

అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో వాణిజ్య పన్నుల అధికారిగా రాష్ట్రంలోను, రాష్ట్రేతర ప్రాంతాల్లోను అనేక ఉన్నత పదవులు అధిష్ఠించారు. ఏ ప్రాంతంలో ఉన్నా అక్కడి కవులు, రచయితలు, నాటక రంగ ప్రముఖులతో సాంగత్యం పొందిన వ్యక్తి. తానే ఒక సాంస్కృతిక సంస్థగా భాసిల్లిన వ్యక్తి. పతివాడ మరణం తెలుగు నాటక రంగానికి తీరని లోటు. ఆయనకు శ్రద్ధాంజలి!

● శిఖామణి
కవిసంధ్య సంపాదకులు

జాతీయ చిహ్నాలలో విశాల దృక్పథం

జాతీయ చిహ్నాల రూపకల్పనలో ఆత్మనూన్యత ప్రభావం ఉందనుకోవడం సరికాదు. స్వయంసేవకుడైన ప్రధానమంత్రి ఆ విధమైన అభిప్రాయంతో ఉండటం, స్వయంగా ఆ వ్యాఖ్యలు కూడా చేయడం బాధాకరం. వాస్తవానికి మన జాతీయ చిహ్నాల రూపకల్పన చాలా విశాల దృక్పథంతో జరిగింది. భారతదేశం అనేక రకాల మత విశ్వాసాలకు నెలవు అనేందుకు మన జాతీయ పతాకం ప్రతీక. వాస్తవానికి భారత రాజ్యాంగ సభ ఆమోదించిన జాతీయ పతాకంలో ఏ రంగుకీ మతం అంటగట్టలేదు.

వందేమాతరం ఉద్యమానికి ముందు భారతదేశానికి ఓ జాతీయ పతాకమంటూ లేదు. మత ప్రాతిపదికన జరిగిన బెంగాల్ విభజన మూలంగా తలెత్తిన వందేమాతరం ఉద్యమంలో భాగంగా ఆగస్టు 7, 1907న కలకత్తాలోని పార్సీ బగాన్ స్క్వేర్ వద్ద తొలిసారి జాతీయ పతాకం ఆవిష్కరించారు. తొలి జాతీయ పతాకాన్ని సచీంద్ర ప్రసాద్ బోస్ రూపొందించారు. రెండవ అంతర్జాతీయ సోషలిస్ట్ కాంగ్రెస్ జరుగుతున్న సందర్భంగా తొలిసారి అంతర్జాతీయ వేదికపై మేడం భికజీ రుస్తుం కామా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ పతాకాన్ని హేమచంద్ర కనుంగో రూపొందించారు. 1917లో హోమ్ రూల్ ఉద్యమంలో బాలగంగాధర్ తిలక్, అనీబిసెంట్ జనంలో ఉద్యమ స్ఫూర్తిని నింపడానికి ఓ జాతీయ పతాకాన్ని రూపొందించి ఆవిష్కరించారు. 1921లో సహాయ నిరాకరణోద్యమం జరుగుతున్నపుడు గాంధీజీ ఇచ్చిన స్ఫూర్తితో పింగళి వెంకయ్య ఎరుపు, ఆకుపచ్చ, తెలుపు రంగులతో మధ్యలో చరఖాతో జాతీయపతాకాన్ని రూపొందించారు.


1931లో జరిగిన కరాచీ కాంగ్రెస్‌లో జాతీయపతాకం రూపకల్పనకు ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీ ఎరుపు రంగు స్థానంలో కాషాయాన్ని, మధ్యలో తెలుపు రంగుపైన చరఖాను పెడుతూ, పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను కొద్దిపాటి మార్పులతో ఆమోదించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలని ఆంగ్లేయులు నిర్ణయించినపుడు మహాత్మాగాంధీ ఆమోదంతో చరఖా స్థానంలో అశోక చక్రాన్ని పెడుతూ ప్రస్తుతం మనం చూస్తున్న జాతీయ జెండా రూపకల్పన అయింది. 22 జూలై, 1947న ఈ జాతీయ జెండాను రాజ్యాంగసభ ఆమోదించింది.

మన జాతీయ చిహ్నాలు నూటికి నూరుపాళ్లు భారతీయమైనవే, భారతదేశ అంతరాత్మను వ్యక్తీకరించేవే. జనంలో దేశభక్తిని నింపడానికి ఆజాదీ కా అమ్రిత్ మహోత్సవ్, హర్ ఘర్ తిరంగా వంటి కార్యక్రమాలు నిర్వహించిన నరేంద్ర మోదీ ఇప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వెనకున్న మర్మం... తిరంగా జెండా స్థానంలో సంఘ్ ఎగురవేసే ధర్మ ధ్వజ్ లేదా భగ్వాధ్వజ్‌ను ప్రతిష్ఠించడమా?

– కుమార్‌బాబు గౌరాబత్తిన

విద్యార్థులకు స్ఫూర్తి 'నమూనా శాసనసభ'

నవంబర్ 26న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆవరణలో జరిగిన విద్యార్థుల నమూనా శాసనసభ సమావేశం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. అక్కడ పాల్గొన్నది 175 మంది విద్యార్థులే కావచ్చు. కానీ వారు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చారు. అంటే రాష్ట్రం మొత్తానికి ప్రాతినిధ్యం వహించినట్లే. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒక ప్రేరణగా నిలిచింది. ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి అభినందనీయులు.



కేవలం ఈ ఒక్క కార్యక్రమమే కాదు, ఈ ప్రభుత్వం నిర్వహించిన మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ కూడా సంచలనం సృష్టించింది. సాధారణంగా పేరెంట్–టీచర్ మీటింగ్ ఎప్పుడూ విద్యార్థుల్ని, ఉపాధ్యాయుల్ని అప్రమత్తం చేస్తుంది. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ఉంటుంది. ఒక విద్యా సంవత్సరంలో కనీసం మూడు, నాలుగు సమావేశాలు ఇటువంటివి జరిగినప్పుడు విద్యా లక్ష్యాలను చేరుకోవడం సులువవుతుంది. ఈ ప్రభుత్వం ఇప్పటికే ఈ విద్యా సంవత్సరంలో మూడు సమావేశాలను ఏర్పాటు చేసింది.


ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి విద్యాశాఖలో తీసుకుంటున్న నిర్ణయాలు విద్యాభివృద్ధికి దోహదపడుతున్నాయి. సాధారణంగా ప్రభుత్వ టీచర్ల బదిలీలు అంటే, అదో తేనెతుట్టె మీద రాయి వేయడం వంటిదే. ఎప్పుడు బదిలీలు జరిగినా అవినీతి, ఆశ్రితపక్షపాతం లాంటి ఎన్నో ఆరోపణలతో గందరగోళం ఉండేది. ఇటీవల నిర్వహించిన బదిలీలు ఎటువంటి ఆరోపణలకు తావివ్వకుండా పారదర్శకంగా జరిగాయి. దీంతో ప్రభుత్వ సంకల్పశుద్ధి మనకు అవగతం అవుతుంది.

గత ప్రభుత్వం పిల్లలకు ఇచ్చిన కోడిగుడ్లు, చిక్కీలతో సహా అన్నిటి మీద తమ ముద్ర వేసుకుంది. కానీ ఈ ప్రభుత్వం మధ్యాహ్నభోజనంలో సన్న బియ్యం దగ్గర నుంచి విద్యార్థులకు పంపిణీ చేస్తున్న అన్ని రకాల వస్తువులలోనూ నాణ్యతను ప్రధానంగా చూస్తూ, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తోంది. దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్ణయమవుతుందనే నానుడికి న్యాయం జరిగేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ సందర్భంలోనే మరికొన్ని అంశాలను కూడా గమనించుకొని వాటిపై తగు చర్యలు తీసుకుంటే ఇంకొంత మెరుగైన విద్యను అందించవచ్చు. సాధారణంగా విద్యా ప్రణాళిక, వార్షిక ప్రణాళికగా ఉండాలి. పాఠశాలల్లో సంవత్సరం పొడుగునా నిర్వహించాల్సిన అనేక కార్యక్రమాలతో పాటు బోధన, మదింపు లాంటి అన్ని అంశాలను కలిపి ముందుగానే వార్షిక ప్రణాళిక తయారు చేసుకోవాలి. సంవత్సరం పొడవునా ప్రత్యేకమైన ఒకటి రెండు సందర్భాలలో తప్ప దాని నుంచి పక్కకు తొలగకూడదు. కానీ ఉన్నతాధికారులు కొందరు రాత్రి వచ్చిన ఆలోచనను ఉదయమే అమలులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి చిన్న ఉదాహరణ ఏమంటే ఇటీవల ప్రభుత్వం ఎస్ఏ–1 పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల తేదీలలో నవంబర్ 14 కూడా ఉంది. ఈ తేదీన బాలల దినోత్సవం జరుపుకుంటామన్నది తెలిసిందే. ఆ రోజు కూడా పరీక్ష ప్రకటించిన అధికారులు, 13న సాయంత్రం 6 గంటలకు దానిని వాయిదా వేసి, 14న బాలల దినోత్సవం జరపమని ఉత్తర్వులు పంపించారు. దీనిలోని అసంగతం అందరికీ అర్థమవుతూనే ఉంది. ఇంకా జీఎస్టీ మీద అవగాహన లాంటి కార్యక్రమాలు అప్పటికప్పుడు ప్రకటిస్తూ, ఉపాధ్యాయుల విద్యానిర్వహణకు ఆటంకాలు కల్పిస్తున్నారు.

ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఆ ప్రభావం విద్య మీద పడుతోంది. గత ప్రభుత్వం తీసుకున్న బైజూస్, టోఫెల్ లాంటి అనుచిత నిర్ణయాలు రద్దయినా, వాటి వల్ల జరిగిన నష్టం పూడ్చుకోలేనిది. విద్యాశాఖ ఉన్నతాధికారులుగా వచ్చే వారిని కనీసం 5 సంవత్సరాలు అదే పదవిలో కొనసాగిస్తే, ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ఒక తరం విద్యార్థుల మీద సానుకూల ప్రభావం చూపించడానికి అవకాశం ఉంటుంది. రాజకీయ జోక్యం లేని వ్యవస్థను నెలకొల్పడం వరకు ప్రస్తుత ప్రభుత్వం విజయం సాధించింది. శాస్త్రీయమైన విద్యను, ప్రాధాన్యతతో కూడిన లోతైన భావనలను అందించే విద్యను విద్యార్థులకు సమకూర్చేందుకు అవసరమైన నిరంతర పరిశోధనలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలి. వాటికి తగిన వనరులను సమకూర్చాలి. ఆ దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిద్దాం.

■ బండ్ల మాధవరావు
కవి, విద్యావేత్త



కార్పొరేషన్‌లో వైసీపీ పాలకపక్షం తీరు పలు విమర్శలకు దారితీస్తోంది. ఎన్టీఆర్ కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్‌కు టెండర్ల గడువు ముగియగా, కేబీఎన్ సెల్లార్ పార్కింగ్‌కు జనవరిలో గడువు ముగియనుంది. ఈ రెండు చోట్ల నూతన టెండర్లు పిలవాల్సి ఉన్నా పాత కాంట్రాక్టర్లకు మరో ఏడాది పొడిగిస్తూ స్టాండింగ్ కమిటీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండు చోట్ల ఆదాయం బాగానే వస్తున్నా.. కొత్త టెండర్లు పిలవక పోవడంపై అనేక ఆరోపణలు వస్తున్నాయి. వైసీపీ పాలక పక్షం నిర్వాకంపై బుధవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో విపక్షలు గళం విప్పనున్నాయి.

అరకొరే..

నగరంలో వేధిస్తున్న బస్సుల కొరత

ఏడాది కిందట వరకు 500 సిటీ సర్వీసులు

స్క్రాప్‌కు పోగా.. ప్రస్తుతం మిగిలినవి 374 బస్సులే..

విజయవాడ నగరంలో ఆర్టీసీ వింత పరిస్థితిని ఎదుర్కొంటోంది. గతేడాది వరకు ఉన్న 500 సిటీ సర్వీసుల్లో స్క్రాప్‌కు పోగా, ప్రస్తుతం 374 బస్సులే మిగిలాయి. సబర్బన్ పరిధి చూస్తే గ్రేటర్ విజయవాడను దాటి మరీ విస్తరించి ఉంది. దీనికి తోడు కొత్తగా విస్తరిస్తున్న కాలనీలకు బస్సులు తిప్పలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వాడి పక్కన పెట్టేసిన ఓ 100 సూపర్ లగ్జరీ బస్సులను సిటీ బస్సులుగా కన్వర్షన్ చేసి తిప్పుతున్నారు. అప్పటికే అవి అరిగిపోయి ఉండటం, మహిళల ప్రయాణంతో ఓవర్ లోడు పడటంతో ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతున్నాయి.



బస్సు మొరాయించడంతో రోడ్డుపై ప్రయాణికు అవస్థలు(ఫైల్)

ఆంధ్రజ్యోతి పరిశీలన

- గ్రేటర్ విజయవాడను దాటి మరీ విస్తరించిన పరిధి..
- ఉమ్మడి కృష్ణాజిల్లాలో సగం ప్రాంతాలకు సిటీ బస్సుల ఆపరేషన్
- నగర శివారులో విస్తరిస్తున్న ప్రాంతాలకు అనుగుణంగా కొత్త రూట్లలో నడపలేని దుస్థితి
- స్త్రీ శక్తి పథకంతో పెరిగిన మహిళల ప్రయాణాలు.. బస్సులపై ఓవర్ లోడ్
- పక్కనపడేసిన 100 సూపర్ లగ్జరీ బస్సులను సిటీ బస్సులుగా కన్వర్షన్
- పాతవి కావడంతో ఎక్కడికక్కడ ఆగిపోతున్న బస్సులు

సిటీ బస్సుల సంఖ్య ఇలా

డిపో	సిటీ ఆర్డినరీ	మెట్రో ఎక్స్‌ప్రెస్	మొత్తం సిటీ బస్సులు
గవర్నర్ పేట -1	48	19	67
ఇబ్రహీంపట్నం	33	22	55
గవర్నర్ పేట	31	54	85
విద్యాధరపురం	73	14	87
ఉయ్యూరు/గన్నవరం	69	11	80
మొత్తం	254	120	374

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): బెజవాడ సబర్బన్ పరిధిలో సిటీ బస్సుల కొరత వేధిస్తోంది. సబర్బన్ డిపోల పరిధిలో నడిచే సిటీ బస్సులన్నీ ఇప్పటికే కాలం తీరిపోయాయి. ప్రస్తుతం డొక్కుబస్సులనే నడపాల్సి వస్తోంది. కొత్త బస్సులు సమకూరకపోవటంతో భవిష్యత్తును తలచుకుంటే ఆందోళన కలిగిస్తోంది. విజయవాడ సిటీ సబర్బన్ పరిధిలో ఉన్న మొత్తం బస్సులతో పోల్చుకుంటే వందకు పైగా బస్సులు తగ్గిపోయాయి. ప్రస్తుతం ఉన్న పాత రూట్ల రీత్యా ఈ బస్సులు చాలకపోవటంతో గత అర్ధ సంవత్సర కాలంగా రూట్లను తగ్గిస్తూ వస్తున్నారు. మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన నేపథ్యంలో సిటీ బస్సులకు విపరీతంగా ఆదరణ పెరుగుతోంది. సిటీ సబర్బన్ పరిధిలో మూడొంతులకుపైగా మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. గతంలో 50 - 60 మంది మిగతా 6లో..

ఉచిత ప్రయాణాలతో ఓవర్ లోడ్

ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. దీంతో అధిక సంఖ్యలో సిటీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. విజయవాడ సబర్బన్ పరిధిలో రూరల్ ప్రాంతాలు ఎక్కువగా ఉంటాయి. ఈ ప్రాంతాల ప్రజలంత పెద్ద సంఖ్యలో విజయవాడలో ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. కాలేజీలు, స్కూల్స్‌కు వచ్చే విద్యార్థినీ, విద్యార్థులు కూడా ఎక్కువ సంఖ్యలో ఉంటారు. ఇవన్నీ సబర్బన్ సిటీ బస్సులపై ఓవర్‌లోడ్‌కు దారి తీస్తున్నాయి. డొక్కు బస్సులపై ఓవర్‌లోడ్ పడటంతో ఇటీవల కాలంలో తరచూ ఆగిపోతున్నాయి. అనేక సాంకేతిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.

ఇక ట్రాఫిక్ సందేశం!

- నగరంలో వీఎంఎస్ సిస్టం అమలు
- కూడళ్లలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు
- త్వరలో 'అస్త్రా'నికి అనుసంధానం
- ట్రాఫిక్ రద్దీ సమాచారం ఎప్పటికప్పుడు డిస్‌ప్లే

బందరు రోడ్డులో ఏర్పాటు చేసిన వీఎంఎస్ బోర్డు సందేశం



"హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి.. డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు ధరించండి.. మద్యం తాగి వాహనాలు నడపొద్దు" ఇదంతా ఇప్పటి వరకు ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు చేసిన కౌన్సెలింగ్. ఇక నుంచి ఈ ప్రచారమంతా ఎల్ఈడీ స్క్రీన్లపై కనిపించనుంది. ఇందు కోసం నగరంలో విజువల్ మెసేజింగ్ సిస్టం అమలు చేయనున్నారు.

(ఆంధ్రజ్యోతి - విజయవాడ): విజయవాడలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే కూడళ్లలో వీఎంఎస్ (విజువల్ మెసేజింగ్ సిస్టం) బోర్డులను వీఎంసీ (విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్) ఏర్పాటు చేసింది. ఇటు రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు, నగరంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన పెంచడానికి ఈ బోర్డులను అమర్చారు. కేంద్ర ప్రభుత్వం మిలినియం సిటీస్ ప్రాజెక్టు (11 లక్షల జనాభా) దాటిన నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు విడుదల చేస్తోంది. అందులో భాగంగా ఎంపికైన విజయవాడలో సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగు పరుస్తున్నారు. ఈ పనులు రెండున్నరేళ్లుగా సాగుతున్నాయి. ఇప్పటికే 25 కూడళ్లలో అత్యాధునిక సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేశారు. ఇప్పుడు తాజాగా ఐదు ప్రధాన కూడళ్లలో వీఎంఎస్ బోర్డులను అమర్చారు. బెంజ్‌సర్కిల్, వారధిపై ఆటవీశాఖ మిగతా 6లో..

డీఈవోగా చంద్రకళ నియామకం

- ప్రస్తుత డీఈవో యూవీ సుబ్బారావు కృష్ణాజిల్లాకు బదిలీ

విజయవాడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖ అధికారిగా చంద్రకళ నియమితులయ్యారు. ఈమె ప్రస్తుతం పల్నాడు డీఈవోగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న యూవీ సుబ్బారావు కృష్ణాజిల్లా డీఈవోగా బదిలీ అయ్యారు. కృష్ణాజిల్లా డీఈవోగా విధులు నిర్వహిస్తున్న పీవీజీ రామారావు పల్నాడు జిల్లా డీఈవోగా వెళ్లారు.



బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను డిసెంబర్ 20, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌ను లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదోని	
068762009177	మేనావత్ లక్ష్మణ్ నాయక్
068762019360	గొల్ల జయరాం
శాఖ పేరు: అనంతపూర్	
043962018532	కమతం శివయ్య
శాఖ పేరు: చీరాల	
238662001833	బొమ్మిలి కిరీటి బాబు
శాఖ పేరు: కడప	
067457000097	మయన సుహేల్ ఖాన్
067462014469	ఉప్పుటూరు నరసింహులు
శాఖ పేరు: దర్శి	
782962000485	రామినేని కుమార్ రాజ
శాఖ పేరు: ధర్మవరం	
103462015932	పి చంద్రశేఖర
శాఖ పేరు: గుడివాడ	
061162007166	మాదాసు వంశీ
శాఖ పేరు: జంగమేశ్వరపురం	
307362001824	సంకటి శ్రీనివాసరెడ్డి
307362002010	గొట్టం శైలజా రెడ్డి
307362001682	ఆవుల వెంకట నరసమ్మ
శాఖ పేరు: కడప-ట్రంక్ రోడ్	
436962001641	షే బషీర్ ఖాన్
436962001642	షే బషీర్ ఖాన్
శాఖ పేరు: కాకినాడ	
028062009711	వరం రమణ
శాఖ పేరు: కంచికచెర్ల	
068657000017	మంధా సంధ్య
శాఖ పేరు: కనిగిరి	
069857000469	గోటిపాటి మధు
శాఖ పేరు: [illegible]	
752462001139	మరుట్ల రామ్ సింగ్
752462001130	మర్సా పెద్ద ఓబులేశు
శాఖ పేరు: కర్నూల్	
027962018620	ఎస్ పెద్ద సంజీవ నాయుడు
శాఖ పేరు: కర్నూల్ - సి క్యాంప్	
756762001809	ఎరుగదిండ్ల లింగయ్య
756762002194	బి విజయ లక్ష్మి
756757000048	కొడితం రాజశేఖర్
శాఖ పేరు: [illegible]	
285662000052	వద్ద శేషయ్య ఆచారి
శాఖ పేరు: నరసన్నపేట	
751962000467	కుప్పిలి చిన్న రావ్
751962000668	కుప్పిలి చిన్న రావ్
751962000744	శైలా మల్లేశ్
శాఖ పేరు: నర్సీపట్నం	
400262001800	కమిలి సత్యవతి
శాఖ పేరు: నెల్లూర్	
631057014060	ఆర్ టి గిరిజా రాణి
శాఖ పేరు: ఒలేరు	
422162001751	బొజ్జ రాజేష్
422162001794	దొడ్డు మాధవి
శాఖ పేరు: పలాస	
069962010694	ఈరోతు భీమారావు
శాఖ పేరు: పుల్లంపేట	
204662000539	కాకి హరీష్
204662000541	గుట్ట వెంకట సుబ్బయ్య
శాఖ పేరు: పుట్టపర్తి	
130662008069	సిద్ధరాంపురం చెన్నకేశవులు
శాఖ పేరు: రాజమండ్రి - బొమ్మూరు	
735857000007	జన గోప
శాఖ పేరు: రాజాం	
378062003638	పత్సగతుల సత్యం
శాఖ పేరు: [illegible]	
440257000154	గుడల పన్నారావ్
శాఖ పేరు: రణస్థలం	
744062001182	కందిప్ప హరీష్
శాఖ పేరు: రాయచోటి	
395757000124	భూషణం సంతోషి
శాఖ పేరు: శ్రీకాకుళం	
070057000054	రౌతు సంతోష్ కుమార్
శాఖ పేరు: తాడిపత్రి	
130562007550	పూలె సరస్వతి
130562007549	పూలె సరస్వతి
130562007557	కొల్లి జనార్దన
130562007579	కొల్లి జనార్దన
శాఖ పేరు: తెనాలి	
253162005365	భవనం సందీప్
253157000016	మంద్రు శరత్ బాబు
శాఖ పేరు: తుళ్ళూరు, ఆంధ్రప్రదేశ్	
362662000753	జెట్టి శ్యామల
362662000735	జెట్టి శ్యామల
శాఖ పేరు: తిరుపతి	
630962039953	ఆర్ శ్వేత
శాఖ పేరు: తిరుపతి - బై పాస్ రోడ్	
253757000114	పి దుర్గంగర రెడ్డి
శాఖ పేరు: [illegible]	
197962012796	చవాకుల సింహాచలం
197957000394	తమురన మోహన్ కృష్ణ సంధ్య
శాఖ పేరు: విజయవాడ	
630662126973	పేటి సుగుణ
శాఖ పేరు: విజయవాడ - అజిత్‌సింగ్‌నగర్	
499557000008	పేన రామ్
శాఖ పేరు: విజయవాడ - భవానీపురం	
773962000243	దుర్గాప్రసాద్ ఏలుబండి
శాఖ పేరు: విశాఖపట్నం - జగదాంబ	
525457000013	పిల్ల జోసెఫ్
శాఖ పేరు: విశాఖపట్నం - పిఎమ్ పాలెం	
731557000086	దుర్గందాసు వెంకట నరసింహా రావు
శాఖ పేరు: విజయనగరం	
070262006531	చలుక్య రాజన్ రవ్వ
శాఖ పేరు: [illegible]	
307262001113	అవాస్య గురాల
307262001674	రామకృష్ణ వంశీ
307262002295	దార్లంక సంధీశ్వరరావ్
307262002728	రెడ్డు రాజు
శాఖ పేరు: బెంగళూరు - చంద్రప్ప మెయిన్ రోడ్	
742757000035	వసల ప్రవర్తిక
శాఖ పేరు: బెంగళూరు - [illegible]	
441357000076	సాంబగణేష్ చౌదరి పి
శాఖ పేరు: గద్వాల్	
092062014742	దిటిమ్మ దిటిమ్మ
శాఖ పేరు: ఘట్‌కేసర్	
179362007076	శివ శంకర్ పెండి
068257000112	శ్రీనివాస్ విస్లంపెల్లి
శాఖ పేరు: హైదరాబాద్ - ఎల్బీ నగర్	
131462003643	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - మోతీ నగర్	
236657000159	వెంకటేష్ అట్టాడ
శాఖ పేరు: హైదరాబాద్ - నల్లకుంట	
037057000081	[illegible]
శాఖ పేరు: [illegible]	
222262000532	గొల్ల అంజనేయులు
శాఖ పేరు: ముధోల్ - ఆంధ్రప్రదేశ్	
204562006746	అంకంవర్ సుదర్శన్
శాఖ పేరు: కుత్బుల్లాపూర్ - కొంపల్లి	
180757000103	[illegible]
శాఖ పేరు: రామచంద్రాపురం - మెదక్	
279562002107	నల్లొల జయ దీప్
శాఖ పేరు: సిద్దిపేట	
069162023591	సయ్యద్ ఖాజా ఆమీనుద్దీన్
069162023398	సయ్యద్ ఖాజా ఆమీనుద్దీన్
069162023424	మస్త విజయ లక్ష్మి
069157000143	[illegible]

తేది: 10.12.2025
ప్రదేశము: అనంతపురం, అనకాపల్లి, అన్నమయ్య, బాపట్ల, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, వై.యస్.ఆర్ కడప, తిరుపతి, గద్వాల్, నల్గొండ, కరీంనగర్, విజయవాడ, హైదరాబాద్, వరంగల్, ఆత్మకూర్, ఆదిలాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

భవానీ దీక్షల విరమణ

ఏర్పాట్లు భేష్

- అధికారులతో కలిసి పరిశీలించిన హోంమంత్రి అనిత

6

చిమ్మచీకట్లో ప్రయాణం

- అంధకారంలో ముస్తాబాద రోడ్డు
- ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి గ్రామం వరకు జాడలేని వీధి దీపాలు

హడలెత్తిస్తున్న హెచ్ఐవీ

- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోనే అధిక కేసులు
- ప్రత్యేక కార్యాచరణతోనే వ్యాధి వ్యాప్తికి కట్టడి
- నిర్ధారణ పరీక్షల సంఖ్య మరింత పెరగాలి
- ఉమ్మడి జిల్లాల్లో 450కి పైగా హెచ్ఐవీ మరణాలు

8



పార్కింగ్ టెండర్ల మాయ!

కార్పొరేషన్‌లో వైసీపీ పాలక పక్షం తీరుపై విమర్శలు

- ఎన్టీఆర్ కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్‌కు ముగిసిన టెండర్ల గడువు
- కేబీఎన్ సెల్లార్ పార్కింగ్‌కు జనవరిలో ముగియనున్న గడువు
- ఈ రెండు చోట్ల పాత కాంట్రాక్టర్లకు మరో ఏడాది పొడిగింపు
- ఆదాయం వస్తున్నా.. కొత్త టెండర్ల ఊసెత్తలేదు
- స్టాండింగ్ కమిటీలో వైసీపీ పాలక పక్షం నిర్వాకం
- నేటి కౌన్సిల్ సమావేశంలో గళం విప్పనున్న విపక్ష కార్పొరేటర్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): నగరంలోని కార్పొరేషన్ వాణిజ్య సముదాయాల్లో గవర్నర్‌పేటలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ ఒకటి. ఎన్టీఆర్ కాంప్లెక్స్ సెల్లార్, ఎన్టీఆర్ - ఏఎంసీ కాంప్లెక్స్‌ల మధ్యన పార్కింగ్ ఫీజు వసూలు చేసుకోవటానికి గత సంవత్సరం టెండర్లు పిలిచారు. ఈ నెలలో టెండర్ల మిగతా 6లో..

కేబీఎన్ సెల్లార్ పార్కింగ్ కూడా పొడిగింపు

కార్పొరేషన్‌కు చెందిన కేబీఎన్ సెల్లార్ పార్కింగ్, చిట్టూరి కాంప్లెక్స్ రోడ్డు సైడు పార్కింగ్ ప్రాంతాల్లో పార్కింగ్ ఫీజు వసూలు చేయటానికి కిందటి ఏడాదిలో టెండర్లు పిలిచారు. జనవరిలో దీని లీజు గడువు ముగుస్తోంది. దీనికి సంబంధించి కూడా కాంట్రాక్టర్ నుంచి ఎలాంటి బకాయిలు లేవు. నిర్దేశిత లీజు ఫీజు రూ.11.34 లక్షలను చెల్లించారు. దీనికి టెండర్లు పిలిస్తే ఇప్పుడున్న పరిస్థితుల్లో మరో రూ.9 లక్షల వరకు ఆదాయం పెరిగే అవకాశం ఉంది. అంటే రూ.20 లక్షల మేర కార్పొరేషన్‌కు డబుల్ ఆదాయం వచ్చే అవకాశం ఉంది. కానీ కార్పొరేషన్ ఆ పని చేయకుండా.. పాత కాంట్రాక్టర్‌కే మరో ఏడాది పొడిగించారు. ఇలా చేయటం వల్ల ఎవరికి ప్రయోజనమో వైసీపీ పాలకపక్షం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL
LIC HOUSING FINANCE LTD
with you, for your dream home

విజయవాడ ఏరియా ఆఫీస్: #27-10-1/1, ఫస్ట్ ఫ్లోర్, ఉమియా నివాస్, అత్తారత్తయ్య స్ట్రీట్, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్స్: 9951534212, 9704020357

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద **భౌతికముగా స్వాధీనము** చేసికొనియున్నారు.

షెడ్యూలు-ఎ ఆస్తి దిగువ పేర్కొన్న వ.నెం.1 నుండి 7 వరకు ఋణగ్రహీతలందరికీ కామన్‌గా ఉన్నది.

ఆస్తి యొక్క వివరము: షెడ్యూలు-ఎ ఆస్తి: ఏపీ., ఇబ్రహీంపట్నం మండలం-521225, గుంటుపల్లి గ్రామపంచాయతీ, ఖాజీపేట రోడ్డు, డాన్‌బాస్కో స్కూల్ దగ్గర, మసీదు స్ట్రీట్, సమీప డోర్ నెం.3-53, టౌన్ సర్వే నెం.238/1 నందు **4767 చ॥గ॥ లేదా 3986.166 చ॥మీ॥** విస్తీర్ణములోని **అంజనా గ్రీన్‌పార్క్ రెసిడెన్షియల్ స్థిరాస్తికి హద్దులు: తూర్పు:** పంచపర్ల చంద్రశేఖర్ యొక్క ఆస్తి & రోడ్డు; **దక్షిణం:** మరుపూడి విష్ణువర్ధన్‌రావు యొక్క ఆస్తి; **పడమర:** మరుపూడి సుదర్శన్ & సన్స్ యొక్క ఆస్తి; **ఉత్తరం:** మరుపూడి అన్నపూర్ణ యొక్క ఆస్తి.

1 **ఋణగ్రహీత: శ్రీ ధరణికోట శ్రీనివాసరావు,** లోన్ అకౌంట్ నెం. **.711400007337,** ఏరియా ఆఫీస్: **విజయవాడ, ఆస్తి యొక్క వివరము:** షెడ్యూలు-బి ఆస్తి: **17-10-2019** తేదీగల రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.**4877/2019** ప్రకారము రెసిడెన్షియల్ స్థిరాస్తి. అంజనా గ్రీన్‌పార్క్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 1207 చ॥అ॥ (ప్లింత్ ఏరియా), 202 చ॥అ॥ (కామన్ ఏరియా), 100 చ॥అ॥ (కార్ పార్కింగ్) వెరశి మొత్తము 1509 చ॥అ॥ విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.111 మరియు అవిభాజ్యపు భాగమైన 65.03 చ॥గ॥ల స్థలముతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** ఉమ్మడి వరండా మరియు మెట్లు; **ఉత్తరం:** శూన్యాకాశము.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd, Branch Name: HDFC BANK, Account Number: LHFLVW711400007337, IFSC CODE: HDFC0000109, Property Id: VW711400007337
రిజర్వుధర: రూ.32,17,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.3,21,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

2 **ఋణగ్రహీత: శ్రీ పఠాన్ సూరయ్య & సహ ఋణగ్రహీత: షేక్ మొబీన్,** లోన్ అకౌంట్ నెం. **71140007748,** ఏరియా ఆఫీస్: **విజయవాడ, ఆస్తి యొక్క వివరము:** షెడ్యూలు-బి ఆస్తి: **06-03-2020** తేదీగల రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.**1062/2020** ప్రకారము రెసిడెన్షియల్ స్థిరాస్తి. అంజనా గ్రీన్‌పార్క్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 853 చ॥అ॥ (ప్లింత్ ఏరియా), 113 చ॥అ॥ (కామన్ ఏరియా), 100 చ॥అ॥ (కార్ పార్కింగ్) వెరశి మొత్తము 1066 చ॥అ॥ విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.114 మరియు అవిభాజ్యపు భాగమైన 45.94 చ॥గ॥ల స్థలముతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** ఉమ్మడి వరండా; **ఉత్తరం:** శూన్యాకాశము.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd, Branch Name: HDFC BANK, Account Number: LHFLVW711400007748, IFSC CODE: HDFC0000109, Property Id: VW711400007748
రిజర్వుధర: రూ.22,73,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.2,27,300/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

3 **ఋణగ్రహీత: శ్రీ జ్ఞానేశ్వరరావు రామేశ్వరపు,** లోన్ అకౌంట్ నెం. **711400007771,** ఏరియా ఆఫీస్: **విజయవాడ, ఆస్తి యొక్క వివరము:** షెడ్యూలు-బి ఆస్తి: **06-03-2020** తేదీగల రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.**1059/2020** ప్రకారము రెసిడెన్షియల్ స్థిరాస్తి. అంజనా గ్రీన్‌పార్క్, మూడవ అంతస్తులో 934 చ॥అ॥ (ప్లింత్ ఏరియా), 134 చ॥అ॥ (కామన్ ఏరియా), 100 చ॥అ॥ (కార్ పార్కింగ్) వెరశి మొత్తము 1168 చ॥అ॥ విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.408 మరియు అవిభాజ్యపు భాగమైన 50.33 చ॥గ॥ల స్థలముతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd, Branch Name: HDFC BANK, Account Number: LHFLVW711400007771, IFSC CODE: HDFC0000109, Property Id: VW711400007771
రిజర్వుధర: రూ.24,89,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.2,48,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

4 **ఋణగ్రహీత: శ్రీమతి షేక్ అజీజున్నీసా,** లోన్ అకౌంట్ నెం. **720100001598,** ఏరియా ఆఫీస్: **విజయవాడ, ఆస్తి యొక్క వివరము:** షెడ్యూలు-బి ఆస్తి: **23-10-2020** తేదీగల రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.**4052/2020** ప్రకారము రెసిడెన్షియల్ స్థిరాస్తి. కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం మరియు యస్ఆర్‌ఓ, గుంటుపల్లి గ్రామపంచాయతీ ఏరియా, గుంటుపల్లి గ్రామము, డి.నెం.3-53 కి సమీపంలో, ఆర్.యస్.నెం.238/1 నందు అంజనా గ్రీన్‌పార్క్ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 884 చ॥అ॥ (ప్లింత్ ఏరియా), 121 చ॥అ॥ (కామన్ ఏరియా) మరియు 100 చ॥అ॥ (స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ నెం.48) వెరశి మొత్తము 1105 చ॥అ॥ విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.116 మరియు అవిభాజ్యపు భాగమైన 47.62 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలముతో సహా యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** ఉమ్మడి వరండా; **ఉత్తరం:** శూన్యాకాశము.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd, Branch Name: HDFC BANK, Account Number: LHFLVW720100001598, IFSC CODE: HDFC0000109, Property Id: VW720100001598
రిజర్వుధర: రూ.23,56,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.2,35,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

5 **ఋణగ్రహీత: శ్రీమతి ద్యూతి శెట్టి,** లోన్ అకౌంట్ నెం. **711400007691,** ఏరియా ఆఫీస్: **విజయవాడ, ఆస్తి యొక్క వివరము:** షెడ్యూలు-బి ఆస్తి: **15-02-2020** తేదీగల రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.**717/2020** ప్రకారము రెసిడెన్షియల్ స్థిరాస్తి. అంజనా గ్రీన్‌పార్క్, నాలుగవ అంతస్తులో 884 చ॥అ॥ (ప్లింత్ ఏరియా), 121 చ॥అ॥ (కామన్ ఏరియా), 100 చ॥అ॥ (కార్ పార్కింగ్) వెరశి మొత్తము 1105 చ॥అ॥ నిర్మాణపు ఏరియాలోని ఫ్లాట్ నెం.505 మరియు అవిభాజ్యపు భాగమైన 47.62 చ॥గ॥ల స్థలముతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd, Branch Name: HDFC BANK, Account Number: LHFLVW711400007691, IFSC CODE: HDFC0000109, Property Id: VW711400007691
రిజర్వుధర: రూ.23,56,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.2,35,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

6 **ఋణగ్రహీత: శ్రీ సయ్యద్ మొబీన్,** లోన్ అకౌంట్ నెం. **711400007611,** ఏరియా ఆఫీస్: **విజయవాడ, ఆస్తి యొక్క వివరము:** షెడ్యూలు-బి ఆస్తి: **07-02-2020** తేదీగల రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.**585/2020** ప్రకారము రెసిడెన్షియల్ స్థిరాస్తి. అంజనా గ్రీన్‌పార్క్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 884 చ॥అ॥ ప్లింత్ ఏరియా, 121 చ॥అ॥ కామన్ ఏరియా విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.117 మరియు 100 చ॥అ॥ కార్ పార్కింగ్ మరియు అవిభాజ్యపు భాగమైన 47.62 చ॥గ॥ల స్థలముతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** ఉమ్మడి వరండా & శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd, Branch Name: HDFC BANK, Account Number: LHFLVW711400007611, IFSC CODE: HDFC0000109, Property Id: VW711400007611
రిజర్వుధర: రూ.23,56,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.2,35,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

7 **ఋణగ్రహీత: శ్రీ రాజు గుడిసె,** లోన్ అకౌంట్ నెం. **711400007592,** ఏరియా ఆఫీస్: **విజయవాడ, ఆస్తి యొక్క వివరము:** షెడ్యూలు-బి ఆస్తి: **09-01-2020** తేదీగల రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.**113/2020** ప్రకారము రెసిడెన్షియల్ స్థిరాస్తి. అంజనా గ్రీన్‌పార్క్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 861 చ॥అ॥ (ప్లింత్ ఏరియా), 115 చ॥అ॥ (కామన్ ఏరియా), 100 చ॥అ॥ (కార్ పార్కింగ్) వెరశి మొత్తము 1076 చ॥అ॥ నిర్మాణపు ఏరియాలోని ఫ్లాట్ నెం.103 మరియు అవిభాజ్యపు భాగమైన 46.37 చ॥గ॥ల స్థలముతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Beneficiary Name: LIC Housing Finance Ltd, Branch Name: HDFC BANK, Account Number: LHFLVW711400007592, IFSC CODE: HDFC0000109, Property Id: VW711400007592
రిజర్వుధర: రూ.22,94,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%): రూ.2,29,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	18.12.2025 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	29.12.2025 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	30.12.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు

పైన తెలిపిన అసెట్స్/ ఆస్తుల ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన ఈ బహిరంగ ప్రకటనకు (SARFAESI చట్టం 2002 యొక్క నియమ నిబంధనలు మరియు అందలి రూల్స్ క్రింద) కొనసాగింపుగా దిగువ తెలిపిన నియమ నిబంధనల ప్రకారం "ఎక్కడ ఎలా వున్నది" మరియు "అక్కడ అలానే" పద్ధతిపై సదరు ఆస్తిని కొనుగోలు చేసేందుకు ఆన్‌లైన్ పద్ధతిలో మాత్రమే LICHFL వారు ఆఫర్లు కోరుతున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) ఇ-వేలం ద్వారా అమ్మకం **"ఎక్కడ ఎలా వున్నది" "అక్కడ అలానే"** పద్ధతిపై మరియు **"ఎటువంటి పునర్విమర్శకు తావులేని"** పద్ధతిపై **"ఆన్‌లైన్"లో** నిర్వహించబడును. LICHFLచే ఆమోదించబడిన ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఇ-వేలం నిర్వహించబడును. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్: **"M/s.4Closure".**
2) అధరైజ్డ్ ఆఫీసర్‌కు తెలిసిన సమాచారం మేరకు, పత్రికలలో తెలిపినవి తప్ప, తనఖాఆస్తిపై ఏ ఇతర తాకట్టు రుణభారాలు లేవు. అయినప్పటికీ, ఆసక్తిగల బిడ్డర్లు పాపీ ఆస్తికి సంబంధించి, తమ వ్యక్తిగత విచారణలు అనగా ఆస్తియొక్క ప్రవేశం మరియు ఐడెంటిటీ, సబ్ రిజిస్ట్రార్స్ కార్యాలయాలల్లో సివిల్ కోర్టుల్లోని పబ్లిక్ రికార్డులను తనిఖీ చేసుకోవచ్చును. ఇంకా ఏవేని తాకట్టు రుణభారాలు, చట్టపరమైన బకాయిలు, ఆస్తిపన్ను యొక్క బకాయిలు, ఆదాయపుపన్ను, ఎక్సైజ్ డ్యూటీ, లేబర్ బకాయిలు, ఎలక్ట్రిసిటీ మరియు మెయింటెనెన్స్ బకాయిలు మొ॥వంటి వాటిని సరిచూసుకోవచ్చును. సంబంధిత ఆస్తులకు సంబంధించి ఆస్తుల్ని విడిపించుకునే సమయంలో మరియు రిజర్వుధరపై ఏవేని లేదా ఉత్పన్నమయ్యే అన్ని ఖర్చులు అనగా మున్సిపల్ పన్నులు, మెయింటెనెన్స్/ సొసైటీ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ ఛార్జీలు, వాటర్‌ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు (వర్తించేవిధంగా) సఫలీకృత బిడ్డర్లే భరించవలెను. పైన తెలిపిన ఆస్తులపై ఏవేని పెండింగ్‌లోవున్న ఏవేని ఛార్జ్, తాకట్టు, బకాయిలు మొ॥వాటికి LICHFL ఎటువంటి బాధ్యత వహించదు.
3) ఆసక్తిగల బిడ్డర్లు వేలం **https://bankauctions.in** పోర్టల్ వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవలెను మరియు వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందగలరు. కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ **M/s.4Closure, Mr. T. Jaya Prakash Reddy, Contact No. 8142000064, Email Id: prakash@Bankauctions.in & info@bankauctions.in** నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును.
4) SARFAESI చట్టం/ రూల్స్ 2002లో పొందుపర్చిన నిబంధనలు మరియు దిగువ తెలిపిన/ వెబ్‌సైట్‌లో తెలిపిన నిబంధనలకు లోబడి మరియు ఆసక్తిగల పాల్గొనబోయే బిడ్డర్లచే సమర్పించనున్న ఆఫర్/ బిడ్ డాక్యుమెంట్లలోని నిబంధనలకు లోబడి ఇ-వేలం అమ్మకం నిర్వహించబడును.
5) ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనేందుకుగాను ప్రతి బిడ్డరు తమ స్వంత ఇ-మెయిల్ కలిగియుండాలి. ఆసక్తిగల బిడ్డరు LICHFL యొక్క అధరైజ్డ్ ఆఫీసర్ సమక్షమున ఒక అర్హతపొందిన టెండరుదారుగా ఒకసారి నమోదైన అనంతరం, డాక్యుమెంట్లు సమర్పించడం ద్వారా, ఇ-వేలం బిడ్డింగ్ ప్లాట్‌ఫారం ద్వారా పాల్గొనేందుకు వారు ఆసక్తిని వ్యక్తపరచవలెను. ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s.4Closure, Contact Person: Mr. T. Jaya Prakash Reddy, Contact No. 8142000064, Email Id: prakash@Bankauctions.in & info@bankauctions.in** నుండి తమ లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను టెండరుదారులు/ ఆన్‌లైన్ బిడ్డర్లు స్వంతబాధ్యతపై పొందవలెను.
6) పైన తెలిపిన రిజర్వు ధర కన్న తక్కువకు సదరు ఆస్తులు విక్రయించబడవు.
7) సఫలీకృత బిడ్డర్ వర్తించే మొత్తాలను చెల్లించుటలో విఫలమైనచో లేదా ఏ విధంగానైనా ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు పాటించడంలో విఫలమైనచో ఇప్పటికే డిపాజిట్ చేసిన మొత్తాన్ని జప్తు చేయబడుతుంది మరియు జప్తు చేయబడిన మొత్తానిపై అతను / ఆమె ఎట్టి క్లెయిమ్ పొందజాలరు.
8) పైన తెలిపిన ధరావతు (EMD) తో పాటు ఆఫర్లను పోర్టల్ అనగా **"https://bankauctions.in"** ద్వారా "ఆన్‌లైన్"లో దాఖలు చేయవలెను. మరియు పై విధంగా వేలం యొక్క ఇతర వివరాల ప్రకారం బిడ్ దాఖలుకు తుది తేది & సమయం నాడు లేదా ముందుగా పాన్ కార్డు & ఆధార్ కార్డు చిరునామా రుజువు కలుపుకొని KYC డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీ మరియు EMD ని **"https://bankauctions.in"** పోర్టల్ దాఖలు చేయవలెను. ఒకవేళ సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఆమోదం పొందనప్పుడు, బిడ్డర్ చేయబడిన అత్యధిక ఆఫర్‌ను ఆమోదించుటకు అధీకృత అధికారి బద్ధుడు కాదు.
9) ప్రతి బిడ్డరు E- వేలంలో పాల్గొనుటకు ముందుగా EMD ని డిపాజిట్ చేయవలెను. సదరు డిపాజిట్/లను సఫలీకృత బిడ్డర్/లకు సర్దుబాటు చేయబడుతుంది. లేనిపక్షంలో వాపసు చేయబడుతుంది. సదరు డిపాజిట్ / లపై ఎట్టి వడ్డీ చెల్లించబడదు.
10) మొదట బిడ్ పెంపుదల రిజర్వు ధరలో 10% ఉంటుంది.
11) సఫలీకృత బిడ్డర్/లు అమ్మకానికి సంబంధించి అధీకృత అధికారిచే బిడ్ ఆమోదించిన 24 గంటలలోగా తర్వాత పని దినమున నగదు వేళలు ముగింపునకు ముందుగా, ఇప్పటికే చెల్లించిన EMD సర్దుబాటుతో, అమ్మకం ధరలో 25% మొత్తాన్ని డిపాజిట్ చేయవలెను. లేనిచో ధరావతు జప్తు చేయబడుతుంది. అమ్మకం ధరలో మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం నిర్ధారణ చేసిన తేదీ నుండి 15 రోజుల లోగా లేదా అధీకృత అధికారిచే వ్రాతపూర్వకంగా నిర్ణయించిన విధంగా, సుమారు 30 రోజుల వ్యవధి ఇవ్వబడుతుంది. ఆ గడువు తర్వాత పొడిగింపు ఉండదు. ఒకవేళ నిర్దేశిత గడువులో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడంలో విఫలమైనచో, డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది. జప్తు చేయబడిన మొత్తానికి సంబంధించి సఫలీకృత బిడ్డర్‌కు ఎట్టి తదుపరి నోటీసు ఇవ్వవలసిన అవసరం అధీకృత అధికారికి లేదు.
12) సేల్ సర్టిఫికెట్‌కై చెల్లించవలసిన ఛార్జీలు / ఫీజులు అనగా రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీ, పన్నులు లేదా అతను / ఆమె పేరిట సెక్యూర్డ్ ఆస్తి బదిలీ పొందుట కొరకు చెల్లించవలసిన ఏదేని ఇతర బకాయిలు అధీకృత బిడ్డర్ భరించవలెను.
13) సేల్ సర్టిఫికెట్ సఫలీకృత బిడ్డర్ పేరిట మాత్రమే జారీచేయబడుతుంది మరియు అమ్మకం ధర మొత్తం అందిన తర్వాత మాత్రమే.
14) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల ప్రకారం పైన తెలిపిన ఆస్తులను కొనుగోలు చేయుటకు ఆసక్తి గల కొనుగోలుదారు/ పార్టీలను రుణగ్రహీత/లు, తనఖాదారు/లు మరియు హామీదారు/లు తీసుకొనిరావచ్చని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
15) డాక్యుమెంట్ల యొక్క ఫొటోకాపీల తనిఖీ మరియు సదరు ఆస్తుల యొక్క ఆస్తి తనిఖీ ప్రకటనలో తెలిపిన తేదీలలో జరుపుకోగలరు. ఆసక్తి గల బిడ్డర్లు పైన తెలిపిన ఇ-వేలం యొక్క ఇతర వివరాల ప్రకారం నియమించిన అధికారిని సంప్రదించవచ్చును. ఆస్తి తనిఖీ/ డాక్యుమెంట్ కాపీల తనిఖీకి సంబంధించి అన్ని కన్వేయన్స్ మరియు ఇతర ఖర్చులను ఆసక్తి గల బిడ్డర్లు భరించవలెను.
16) ఎట్టి ముందస్తు నోటీసు లేకుండా లేదా ఎట్టి కారణం తెలుపకనే వేలమును రద్దు చేయు/ ఆమోదించు/ తిరస్కరించు/ మార్పు చేయు / సడలించు/ వాయిదావేసే హక్కు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు కలదు.
17) ఈ అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది.
18) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **M/s.4Closure** వారి **https://bankauctions.in** వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు తెలుసుకొనవచ్చును.
19) మరిన్ని వివరముల కోసం దయచేసి సంప్రదించండి: **9951534212, 9704020357.**

తేది: 09.12.2025, ప్రదేశము: విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL)

వైద్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో పేద, మధ్య తరగతి వర్గాలకు ఓ వరమైంది.. రోగుల జేబులు ఎంత దండిగా ఉన్నాయో చూసే నేటి కార్పో'రేటు' వైద్యానికి పూర్తి భిన్నంగా.. రోగి వద్ద డబ్బులున్నా లేకున్నా.. జబ్బునే చూసే ఆసుపత్రి.. పేద, మధ్య తరగతి వర్గాలకు సేవ చేయాలనే సదాశయంతో ఈ ఆసుపత్రి పనిచేస్తుంది. గర్భిణులకు పూర్తి ఉచితంగా.. పేదలకు 50శాతం రాయితీతో వైద్యం అందిస్తూ సేవాతత్పరతను చాటుతోంది. కృష్ణాజిల్లా కూచిపూడిలోని సిలికానాంధ్ర వైద్యశాల 'సంజీవని' రోగులకు ఎంతో సాంత్వన కలిగిస్తోంది. కార్పొరేట్ ఆసుపత్రులకు తీసిపోకుండా.. ఉచితంగా, అతి తక్కువ ఖర్చుతో వైద్యసేవలు అందిస్తోంది.. ఈ ఆసుపత్రి గురించి తెలుసుకుందాం..





వైద్యసేవల కోసం వచ్చిన రోగులు, ఇన్ పేషెంట్లు



ఆధునిక పరికరాలతో ల్యాబ్

పేదల పాలిట సంజీవని



రవి ప్రకాష్ సిలికానాంధ్ర వైద్యశాల

(ఆంధ్రజ్యోతి, కూచిపూడి)

గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో సిలికానాంధ్ర సంస్థ దాతల సహకారంతో కృష్ణా జిల్లా మొవ్వ మండలం కూచిపూడిలో స్థాపించిన 'సిలికానాంధ్ర వైద్యశాల' పేదలకు వరంగా మారింది. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో సేవా దృక్పథంతో వైద్యసేవలు అందిస్తూ పలువురి మన్ననలు అందుకుంటోంది 'సంజీవని'. రోగులకు ఓపీ ఫీజు లేకుండా రోగ నిర్ధారణ పరీక్షల్లో 50 శాతం, మందుల కొనుగోలులో 50 శాతం రాయితీ అందిస్తూ ఆధునిక యంత్ర పరికరాల సహాయంతో రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ వైద్యసేవలు కొనసాగిస్తున్నారు. ఈ కార్పొరేట్ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లోని సుమారు 70 గ్రామాలకు వైద్యసేవలను అందిస్తోంది. బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామినీ శర్మ ఇటీవల తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేయటంతో 'సంజీవని' ఆసుపత్రి వైరల్ అయ్యింది.

- ఇక్కడ డబ్బు చూడరు.. జబ్బు చూస్తారు
- కార్పొరేట్‌కు దీటుగా వైద్యసేవలు
- మందులు, రోగ నిర్ధారణ పరీక్షల్లో 50 శాతం రాయితీ
- గర్భిణులకు పూర్తిగా ఉచితం
- కూచిపూడిలో సిలికానాంధ్ర ప్రజా వైద్యశాల
- గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవల సంకల్పం
- సిలికానాంధ్ర వ్యవస్థాపకులు కూచిభొట్ల ఆనంద్ చొరవతో సాకారం

'సంజీవని'లో అందిస్తున్న సేవలు

జనరల్ విభాగంతోపాటు ఎముకలు, గైనిక్, పీడియాట్రిక్, కార్డియాక్, ఈఎన్‌టీ, డెర్మటాలజీ, పల్మనాలజీ, న్యూరాలజీ, యురాలజీ, రేడియాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయి. వివిధ విభాగాలకు చెందిన ఆరుగురు వైద్యులు నిత్యం సేవలందిస్తుండగా, మిగిలిన వైద్యులు వారినికొకసారి, రెండు వారాలకొకసారి వచ్చి ప్రత్యేక శిబిరాల ద్వారా వైద్యసేవలు అందిస్తున్నారు. ఇక్కడ ఆరోగ్యశ్రీ సేవలు సైతం అందుబాటులో ఉన్నాయి. ప్రతీరోజు మొవ్వ, ఘంటసాల, పమిడిముక్కల మండలాలకు చెందిన 100 నుంచి 130 మంది వరకు రోగులు ఇక్కడ వైద్యసేవలు పొందుతున్నారు.

గర్భిణులకు పూర్తిగా ఉచితం

గర్భిణులు ఈ ఆసుపత్రికి వచ్చిన నాటి నుంచి కాన్పు అయి ఇంటికి వెళ్లే వరకు ఎలాంటి ఫీజులు వసూలు చేయకపోవటం విశేషం. ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందించి అంబులెన్స్‌లో వారిని సురక్షితంగా ఇంటికి చేరుస్తూ ఆదర్శ ప్రాయంగా నిలుస్తోంది 'సంజీవని'. 'ఆరోగ్యశ్రీ' కార్డు లేకున్నా డయాలసిస్ రోగులకు ఇక్కడ ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారు.

రోగి జబ్బు చూస్తున్నాం.. డబ్బు చూడం

- సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూచిభొట్ల ఆనంద్



మా వైద్యశాలకు వచ్చిన రోగి జబ్బు చూస్తాం.. కానీ అతని వద్ద డబ్బు ఉన్నదా? లేదా? అని చూడం. గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ తరహా సేవలు అందించాలన్న సంకల్పంతో 2018లో దాతలు, కూచిపూడి పరిసర గ్రామాల ప్రజల సహకారంతో ఆసుపత్రి నిర్మించాం. ఎన్నో ఒడిదుడుకులు, ఆటుపోట్లు ఎదుర్కొంటూ రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాం.

డయాలసిస్ రోగులకు ఆరోగ్యశ్రీ వర్తింపచేయాలి

- జొన్నలగడ్డ హనుమకుమార్, ఏవో

డయాలసిస్ రోగులకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. వారికి 'ఆరోగ్య శ్రీ' వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం రెండు ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయి. మరో రెండు థియేటర్లు అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నాం. రోజుకు 100 నుంచి 150 మంది వరకు వైద్యసేవలు పొందుతున్నారు. అంబులెన్స్ సౌకర్యం ఉంది.





భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లను సీపీ రాజశేఖర్ బాబు, దుర్గగుడి అధికారులతో కలిసి పరిశీలిస్తున్న హోంమంత్రి అనిత

భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లు భేష్

- అధికారులతో కలిసి పరిశీలించిన హోంమంత్రి అనిత

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 11 నుంచి నిర్వహించనున్న భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లను హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, ఇన్‌చార్జ్ కలెక్టర్ ఇలక్కియా, డీసీపీలు షరీనా బేగం, కృష్ణకాంత్ పటేల్, దుర్గగుడి ఈవో వీకే శీనానాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత సంబంధిత అధికారులతో ఏర్పాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె అధికారులతో కలిసి పలు సూచనలు చేశారు. భవానీ భక్తుల ఏర్పాట్లపై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భవానీ దీక్షల ప్రత్యేక అధికారి, రాజమండ్రి ఆర్జేసీ వెంద్ర త్రినాథరావు, ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ, ఏసీపీలు, సీఐలు ఉన్నారు. తొలుత హోంమంత్రి దుర్గమ్మను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందచేశారు. అధికారులు ఆమెకు లడ్డూ ప్రసాదం, చిత్రపటం, శేష వస్త్రం అందజేశారు. కాగా, పోలీస్ కమిషనర్ ఆలయ అధికారులతో కలిసి విరమణల ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

కలెక్టరేట్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసేలా అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సంస్థ చైర్మన్ విజయకుమార్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వై.శంకర్‌నాయక్ అధ్వర్యంలో ఐదురోజుల శిక్షణ కార్యక్రమం నగరంలోని ఏపీఏవో కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వ అధ్వర్యంలో జరిగిన రైతన్న మీకోసం' కార్యక్రమంలో రైతులు ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ సలహాదారు రాయుడు, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, రైతులందరికి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కలిగేలా సిబ్బంది వద్ద అన్ని రకాల పంటలు, సాగుచేస్తున్న ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్స్ వుండాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమారి మాట్లాడుతూ, అందరూ రసాయన రైతులు కొండ ప్రకృతి వ్యవసాయంలోకి రావాలన్నారు. జిల్లాహార్టికల్చర్ ఆఫీసర్ బాలాజీకుమార్, వేణుమాధవ్, ఆర్పీసీఅరుణ తదితరులు పాల్గొన్నారు.

మామిడి ఎగుమతులు ప్రారంభం

విస్సన్నపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : విస్సన్నపేట నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు తోతాపురి మామిడి ఎగుమతులు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. కిట్టు మ్యాంగోస్ గ్రోయర్స్ నుంచి ముంబాయికి ఎగుమతి చేశారు. మొదటిరోజు మార్కెట్ ధర రూ.80 వేల నుంచి లక్ష పలికింది. తొలి రోజు 20 టన్నులు ఎగుమతి చేసినట్టు నిర్వాహకుడు రాయల కృష్ణయ్య(కిట్టు)తెలిపారు.



14న రెవెన్యూ సర్వీసెస్ సంఘం ఎన్నికలు

గాంధీనగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా బ్రాంచ్ నూతన కార్యవర్గం ఎన్నికలు ఈనెల 14న జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల అధికారి బి.ఫుల్లయ్య మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతనెల 29న ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం.. రెవెన్యూ భవన్‌లో ఎన్నికలు జరుగుతాయన్నారు. అధ్యక్ష, కార్యదర్శులు సహా 16 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య నామినేషన్ల పత్రాల జారీ, 11 నుంచి నామినేషన్ల స్వీకరణ, 1 నుంచి 1.30 పరిశీలన, 2 గంటలకు ప్రచురణ, 2 నుంచి 3 వరకు ఉపసంహరణ, సాయంత్రం 4నుంచి 6 మధ్య ఎన్నికలు నిర్వహించి అదేరోజు ఫలితాల ప్రకటన, ప్రమాణస్వీకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆర్.దుర్గాప్రసాద్ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.

అరకొరే..

(5వ పేజీ తరువాయి)

ప్రయాణాలు చేసే చోట పీక్ సమయాల్లో 100 మంది వరకు కూడా ప్రయాణిస్తున్నారు. దీంతో ప్రస్తుతమున్న డొక్కుబస్సులపై ఓవర్ లోడ్ పడుతోంది. ఈ ఓవర్ లోడ్ కారణంగా బస్సులు ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతున్నాయి. రేడియేటర్లు హీటెక్కి నీరు ఆవిరై.. ఆగిపోతున్నాయి. రేడియటర్లను చల్లార్చటానికి ఆర్టీసీ సిబ్బంది ఆగిపోయిన బస్సుల దగ్గరకు నీళ్ల క్యాన్లను పంపించాల్సి వస్తోంది. ఇవన్నీ కూడా రానున్న రోజుల్లో తలెత్తే పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. సిటీ బస్సుల ఫ్లీట్‌లోకి కొత్త బస్సులను కొంత వరకైనా తీసుకురాకపోతే రానున్న రోజుల్లో ఇబ్బందికర పరిస్థితులు తప్పవు.

సిటీ సబర్బన్ పరిధి విస్తృతం

విజయవాడ సిటీ బస్సుల ఆపరేషన్ అంటే.. కేవలం నగరంలోని 59 డివిజన్లకే పరిమితం కాదు. ప్రస్తుత ప్రతిపాదిత 75 గ్రామాల గ్రేటర్ విజయవాడ విలీన ప్రతిపాదిత ప్రాంతాన్ని దాటి ఉంటుంది. విజయవాడ సబర్బన్ లిమిట్ దక్షిణాన గ్రేటర్‌లో ఉన్న గన్నవరం దాటి హనుమాన్ జంక్షన్ వరకు ఉంది. రూట్ నెంబర్ 252 బస్సులు హనుమాన్‌జంక్షన్ వరకు నడుస్తాయి. విజయవాడ నుంచి కంకిపాడు దిగువ వరకే గ్రేటర్ ప్రతిపాదన ఉంటే ఆర్టీసీ సిటీ సబర్బన్ ప్రాంత మాత్రం ఉయ్యూరు దాటి పామర్రు వరకు ఉంటుంది. ఇబ్రహీంపట్నం, కొండపల్లి వరకు విజయవాడ గ్రేటర్ పరిధి ఉంటే మైలవరం వరకు ఆర్టీసీ సబర్బన్ పరిధి ఉంది. నున్నవరకు గ్రేటర్ పరిధి ఉంటే.. ఆగిరిపల్లి వరకు సిటీబస్సుల ఆపరేషన్ సాగుతోంది.

సూపర్ లగ్జరీలను సిటీ బస్సులు మార్చి ప్రయోగం

విజయవాడ సిటీ సబర్బన్ పరిధిలో ఏడాది కిందట వరకు 500 సిటీ బస్సులు ఉండేవి. కాలం తీరిపోయినా కూడా పదేపదే తిప్పి తుక్కు అయిన తర్వాత స్క్రాప్‌కు పోగా, ప్రస్తుతం 374 సిటీ బస్సులు మాత్రమే మిగిలాయి. అంటే 126 సిటీ బస్సులు తగ్గిపోయాయి. ఇంత భారీ సంఖ్యలో బస్సులు తగ్గిపోవటం వల్ల సబర్బన్ సిటీ బస్సుల కొరతను ఎదుర్కొంటోంది. ఈ కొరతను అధిగమించటానికి ఆర్టీసీ అధికారులు నిర్ణీత కాలం ఉపయోగించి వదిలేసిన సూపర్ లగ్జరీ బస్సులను సిటీ బస్సులుగా కన్వర్షన్ చేశారు. ఇలా మొత్తం మీద ఓ 100 లోపు సిటీ బస్సులను సమకూర్చుకున్నారు. దాదాపుగా షార్టేజీ ఉన్న బస్సులను ఈ రూపంలో బ్యాలెన్స్ చేసుకున్నా .. ఇవన్నీ కూడా కాలం తీరిపోవటం వల్ల సరికొత్త సమస్యలు సృష్టిస్తున్నాయి.

విస్తరిస్తున్న ప్రాంతాలకు కనెక్టివిటీ నిల్

ఆర్టీసీ సిటీ సబర్బన్ లిమిట్ చాలా పెద్దదైనా.. కొన్ని పెద్ద రూట్లకే సిటీ బస్సులు పరిమితం అవుతున్నాయి. గ్రేటర్ విలీన ప్రాంతంతో పాటు సబర్బన్ ప్రాంతమంతా పెద్ద పెద్ద కాలనీలతో విస్తరించి ఉంది. హైవే ప్రాంతాలలో తప్పితే గ్రామీణ ప్రాంతాలు, విస్తరించిన కాలనీలకు సిటీ బస్సుల కనెక్టివిటీ దాదాపుగా లేదనే చెప్పాల్సి వస్తోంది. ఈ ప్రాంతాలకు బస్సులను నడపాలంటే ప్రస్తుతం ఉన్న మొత్తం సర్వీసులు ఏమాత్రం సరిపోవు.

ఎలక్ట్రిక్ సర్వీసులు వచ్చినా.. డీజిల్ బస్సులు అవసరమే!

రానున్న రోజుల్లో నగరానికి 100 ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయి. సిటీ బస్సుల కొరతను ఇవి తీర్చగలవు. ప్రయాణికులకు కూడా సౌకర్యవంతంగా ఉంటాయి కాబట్టి ఆహ్వానించాల్సిందే. ఇదే సమయంలో ఆ వచ్చే బస్సుల కెపాసిటీ కూడా చూడాల్సిన అవసరం ఉంది. తిరుపతిలో నడుపుతున్న ఎలక్ట్రిక్ బస్సును పరిశీలిస్తే బ్యాటరీ రీ చార్జింగ్ 200 కిలోమీటర్లు మాత్రమే తిరుగుతోంది. అది కూడా సీటింగ్‌కు తగినట్టుగానే ఉండాలి. లోడ్ పెరిగిన కొద్దీ మైలేజీ గణనీయంగా తగ్గిపోతుంది. ప్రస్తుతం స్త్రీ శక్తి పథకం ద్వారా బస్సులపై విపరీతమైన లోడ్ పడుతోంది. ఎలక్ట్రిక్ బస్సుల్లో ఇదే లోడ్ పడితే మాత్రం మైలేజీ దారుణంగా తగ్గిపోతుంది. డీజిల్ బస్సునే కనుక చూస్తే 160 లీటర్ల ట్యాంక్ సదుపాయం ఉంటుంది. ఒకసారి ఫిల్ చేస్తే లీటర్ 4.50 కిలోమీటర్లు వేసుకున్నా హీనపక్షం 500 కిలోమీటర్ల మేర నడుస్తున్నాయి. ఇలాంటపుడు ఎలక్ట్రిక్ బస్సులు 150 - 200 కిలోమీటర్ల మైలేజ్ రేంజ్‌తో ఉంటే.. బస్సుల సంఖ్య కనిపిస్తుంది తప్పితే ఎక్కువ ట్రిప్పులు వేయలేదు. తరచూ చార్జింగ్ పెట్టాల్సి వస్తుంది. చార్జింగ్ కోసం సమయం పడుతుంది. అందువల్ల సిటీలో పూర్తి స్థాయిలో సీఎన్‌జీ బస్సులు తిప్పాలంటే 100 బస్సులు సరిపోవు. ఇప్పుడున్న ఫ్లీట్ 340కు రెట్టింపు ఉంటే తప్ప అవసరాలు తీరవు. ఇన్ని సీఎన్‌జీ బస్సులను విజయవాడకు సమకూర్చుకునే పరిస్థితి లేదు కాబట్టి .. డీజిల్ శ్రేణిలో కొత్త బస్సులను సమకూర్చుకోవాల్సిన అవసరం ఉంది.

విస్సన్నపేట ఎంపీపీ సీటుకు ఆశావహుల పోటీ

తిరువూరు : ఉప ఎన్నికలో విస్సన్నపేట ఎంపీపీ స్థానం దక్కించుకునేందుకు ఆశావహులు పోటీపడుతున్నారు. వెలుగు కార్యాలయంలో, ఈనెల 11న ఎంపీపీ ఉపఎన్నికకు సంబంధించి ఎన్నికల అధికారిణి, ఆర్డీవో కె.మాధురి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల పరిశీలకులుగా జేసీ ఇలక్కియా వ్యవహరించనున్నారు. మండలంలో 17 ఎంపీటీసీ సెగ్మెంట్లకుగాను మొత్తం వైసీపీ గెలుపొందగా సార్వత్రిక ఎన్నికలకు ముందు విస్సన్నపేట-1సెగ్మెంట్ సభ్యురాలు దొంతు విజయలక్ష్మి టీడీపీలో చేరడంతో వైసీపీ 16 స్థానాల్లో ఉంది. ఎంపీపీ రేస్‌లో గద్దల మల్లయ్య, మేడా తిరుపతిరావు, చాట్ల మణి ఉన్నారు. ఎంపీపీ స్థానం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు సాగిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే కొందరు మద్దతు సమకూర్చుకునే పనిలో ఉండగా, పార్టీకి నష్టం జరగని విధంగా మండల వైసీపీ నాయకులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు.

గుంటూరు-రాయగడ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగీలు

రైల్వేస్టేషన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేందుకు 17243-17244 గుంటూరు-రాయగడ, రాయగడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్‌లకు అదనపు బోగీలను అనుసంధానం చేస్తున్నట్టు విజయవాడ డివిజన్ పీఆర్వో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న గుంటూరులో, 21న రాయగడలో ఈ రైలు బయలుదేరుతుంది. రైలు 3 ఏసీ త్రీటైర్ కోచ్‌లు, 12 స్లీపర్ క్లాస్ కోచ్‌లు, 3 జనరల్ సెకండ్‌క్లాస్ కోచ్, రెండు ఎస్ఎల్ఆర్ కోచ్‌లు, మొత్తం 20 కోచ్‌లతో నడుస్తుంది. వీటి స్థానే శాశ్వత ప్రాతిపదికన ఒక ఏసీ టూటైర్ కోచ్, 3 ఏసీ త్రీ టైర్ కోచ్‌లు, 14 స్లీపర్ క్లాస్ కోచ్‌లు, 4 జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు, రెండు ఎల్ఎస్ఆర్ కోచ్‌లు మొత్తం 24 కోచ్‌లు అనుసంధానమై ఉంటాయి. అదనంగా నాలుగు కోచ్‌లను కలుపుతున్నారు.

ఇక ట్రాఫిక్ సందేశం!

(5వ పేజీ తరువాయి)

చెక్‌పోస్టు దగ్గర, మహానాడు, స్వాతి సెంటర్, రామవరప్పాడు కూడళ్లలో ఈ వీఎంఎస్‌లు ఏర్పాటు చేశారు. వాటిని ఆపరేషనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు. ప్రస్తుతం వాటిపై రోడ్డు ప్రమాదాల నివారణ, నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన వీడియోలను ప్రదర్శిస్తున్నారు.

అస్త్రంతో కానున్న అనుసంధానం

నగరంలోని ఐదు కూడళ్లలో ఏర్పాటు చేసిన వీఎంఎస్ ఎల్ఈడీ బోర్డులను త్వరలో అస్త్రం ఏఐ టూల్‌కు అనుసంధానం చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఏయే రహదారులపై వాహనాల రద్దీ ఏ విధంగా ఉందో దీనిపై తెలియజేయాలని యోచిస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే హెచ్‌ట్రిమ్స్ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పాదచారుల కోసం ప్రత్యేక సిగ్నల్స్, ట్రాఫిక్ రద్దీ వివరాలను తెలియజేయడానికి వీఎంఎస్ బోర్డులను ఏర్పాటు చేశారు. విజయవాడలో ట్రాఫిక్ రద్దీ నిత్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న వీఎంఎస్ బోర్డులను అస్త్రం ఏఐ టూల్‌కు అనుసంధానం చేయబోతున్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ ఏయే రహదారులపై ఏ స్థాయిలో ఉంది, ఏ రహదారి పై ఏ కారణంగా ఎంత సమయం ఆగిపోయిందో ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి కమిషనరేట్ అధికారులు అస్త్రం ఏఐ టూల్‌ను రూపొందించారు. దీన్ని పర్యవేక్షించడానికి ఆపరేషనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. టెలిగ్రాం యాప్‌లో ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు అప్‌డేట్స్ అందుతున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసిన వీఎంఎస్ బోర్డులను ఈ టూల్‌కు అనుసంధానం చేయడం ద్వారా ట్రాఫిక్ అప్‌డేట్స్‌ను ఎల్ఈడీ స్క్రీన్‌పై చూపించవచ్చని భావిస్తున్నారు. ఈ బోర్డులన్నీ కూడళ్లలో ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులకు సమాచారం తక్షణమే తెలుస్తుందని చెబుతున్నారు. ఈ సందేశాలను బట్టి వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

గోదారి వరద ప్రభావిత జిల్లాలకు అదనపు నిధులు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి) : గోదావరి వరద ప్రభావిత జిల్లాలకు ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేసింది. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో వరద ప్రభావానికి గురైన అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు, కోనసీమ జిల్లాలకు రూ.12,85,93,273 మంజూరు చేసింది. వరదలకు ఇళ్లు, గృహోపకరణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఉపశమనం కల్పించేందుకు ఈ నిధులు వినియోగించనున్నారు. ఇందులో నిత్యావసర వస్తువుల పంపిణీకి రూ.4,93,46,273, కుటుంబానికి రూ.3వేలు చొప్పున ప్రత్యేక నగదు సాయం కింద రూ.7,61,37,000, దెబ్బతిన్న గృహాలకు రూ.31,10,000కేటాయించింది. అల్లూరి జిల్లాకు రూ.12,04,89,235, తూర్పుగోదావరికి రూ.8,83,890, ఏలూరుకు రూ.69,74,148, కోనసీమకు రూ.2,46,000 మంజూరు చేసింది. ఈ మేరకు విపత్తుల నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

పార్కింగ్ టెండర్ల మాయ!

(5వ పేజీ తరువాయి)

గడువు ముగియటంతో ఇటీవల స్టాండింగ్ కమిటీకి దీనికి సంబంధించిన ప్రతిపాదన వచ్చింది. టెండరుదారుడు ఎలాంటి బకాయిలు లేకుండా రూ. 92 లక్షలను చెల్లించినట్టుగా కార్పొరేషన్ ఎస్టేటు విభాగం అధికారులు ఆ ప్రతిపాదనలో పొందుపరిచారు. కాంట్రాక్టర్ బకాయిలు లేకుండా చెల్లింపులు జరిపారంటే ఆదాయం వచ్చినట్టుగానే భావించాలి. రూ. 92 లక్షల ఆదాయం వచ్చిందంటే.. ఏడాది కాలంలో పెరిగే వాహనాలు, అవసరాల ప్రాతిపదికన చూస్తే.. ఖచ్చితంగా ఇంకా ఆదాయం పెరుగుతుంది. టెండర్లు పిలిస్తే రూ. కోటిన్నర ఆదాయం వచ్చేదేమో ఎవరికి తెలుసు. టెండర్లు పిలిస్తే పాటదారులు ముందుకు వస్తారు. వారి మధ్య పోటీ పెరిగేది. దీంతో ఎక్కువ ఆదాయం రావటానికి అవకాశం ఉంటుంది. అసలు టెండర్లే పిలవకపోతే పోటీ అనేది ఉండదు. ఎలాంటి పరిస్థితులలో టెండర్లను పొడిగించాల్సి వచ్చిందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. నష్టాలు రాకపోయినా.. టెండర్లు పిలవకపోవటం వెనుక ఎవరి ప్రయోజనాల కోసమన్న తీవ్ర విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. కార్పొరేషన్ ఎస్టేటు విభాగం ప్రతిపాదిస్తే వైసీపీ పాలకపక్షం గుడ్డిగా ఆమోదిస్తుందా ? వైసీపీ పాలకపక్షం ఎందుకు లాలూచీ పడిందన్నది వెలుగు చూడాల్సి ఉంది. కార్పొరేషన్ ఎస్టేటు విభాగమే ప్రతిపాదిస్తే.. ఆదాయాన్ని కోల్పోయే అవకాశం ఉంటుంది కాబట్టి స్టాండింగ్ కమిటీలో ప్రతిపాదన రాగానే వైసీపీ పాలకపక్షం తిరస్కరించాల్సింది పోయి.. మరో ఏడాది పాటు అప్పనంగా కారు చౌకగా పాతవాళ్లకే కట్టబెట్టేశారు. ఈ ప్రతిపాదన రాగానే.. టెండర్లు ఎందుకు పిలవకూడదని వైసీపీ పాలకపక్షం ప్రశ్నించలేదు. ఎందుకు పొడిగిస్తున్నారన్నది కూడా తెలుసుకోలేదంటే.. ఏం జరిగి ఉంటుందో ఊహించుకోవాల్సిందే. అధికార పక్షంలో ఉన్నామన్న ఉద్దేశ్యంతో వైసీపీ పాలకపక్షం దీపం ఉండగానే చక్కదిద్దుకునే కార్యక్రమాలను చేపడుతోందన్న తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. స్టాండింగ్ కమిటీలో విపక్షాలకు బలం లేదు కాబట్టి.. ప్రతిపాదనను ఆమోదించేశారు. దీంతో కార్పొరేషన్‌కు మరో రూ.అర కోటి ఆదాయం వచ్చే అవకాశం ఉన్నా కాలదన్నుకోవాల్సి వచ్చింది.

నేడు కౌన్సిల్ సమావేశం.. అడ్డగోలు నిర్ణయాలను విపక్షాలు ప్రశ్నిస్తాయా ?

కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం జరగనుంది. స్టాండింగ్ కమిటీలో ఎలాగూ బలం లేదు కాబట్టి అధికార వైసీపీ పక్షం తీసుకున్నదే నిర్ణయం. వైసీపీ పాలకపక్షం తీసుకున్న నిర్ణయాల వల్ల కార్పొరేషన్‌కు జరుగుతున్న నష్టం గురించి, వైసీపీ విధానాలను ఎండగట్టడానికి విపక్షాలకు ఇది మంచి అవకాశం. టీడీపీకి చెందిన కార్పొరేటర్లు ఈ అడ్డగోలు నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకించారు. మరి బుధవారం ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

వ్యవసాయరంగంలో కృత్రిమ మేధస్సుది కీలక పాత్ర

- ఏఐ వినియోగంపై ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్నకు కేంద్ర మంత్రి రామనాథ్ ఠాకూర్ వివరణ

విజయవాడ అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దేశంలో వ్యవసాయరంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు, పంట ఉత్పాదకతను పెంచేందుకు, సరఫరా గొలుసు సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు, రైతుల ఆదాయాన్ని పెంపొందించేందుకు కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతికతలను ప్రభుత్వం విస్తృతంగా ఉపయోగిస్తున్నట్టు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రామనాథ్ ఠాకూర్ వెల్లడించారు. లోక్‌సభలో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యవసాయ సరఫరా గొలుసులో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంపై కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖను ప్రశ్నించగా, మంత్రి రామనాథ్ ఠాకూర్ లిఖిత పూర్వకంగా తెలియజేశారు. వ్యవసాయ సరఫరా గొలుసులో కృత్రిమ మేధస్సు టెక్నాలజీల వినియోగం రైతుల నిర్ణయాలపై, వ్యవసాయ పద్ధతులు, రైతుల ఆదాయం పెంపుదలపై సానుకూల ప్రభావం చూపుతోందన్నారు. రైతుల సందేహాలకు వాయిస్ ఆధారిత సమాధానాలు అందించేందుకు అభివృద్ధి చేసిన 'కిసాన్ ఈ-మిత్ర' చాట్‌బాట్ ప్రస్తుతం పీఎం-కిసాన్, పంట బీమా, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలపై సమాచారం అందిస్తోందని పేర్కొన్నారు.

అవాస్తవాలతో తప్పుదారి పట్టిస్తున్నారు..!

- ఏపీ కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్

విజయవాడ(స్పోర్ట్స్), డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కొడాలి పిచ్చేశ్వరరావు (కేపీ రావు) అనే వ్యక్తి తనపై అవాస్తవాలు ప్రచారం చేసి అందరినీ తప్పుదోవ పట్టించాడని ఏపీ కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ, పిచ్చేశ్వరరావు తనపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, అతడ్ని ఆల్ ఇండియా కబడ్డీ ఫెడరేషన్ బ్యాన్ చేసిందని, ప్రస్తుతం ఆయన ఏ అసోసియేషన్‌లోనూ సభ్యుడు కాదన్నారు. క్రీడాకారుల వయస్సు తప్పుగా చూపించానని, ఇటీవల నిర్వహించిన సెలక్షన్ ట్రయిల్స్‌లో మ్యాచ్ ఫిక్సింగ్‌లు జరిగాయని తనపై కేసు పెట్టడం జరిగిందన్నారు. దీనిపై పటమట పోలీసులకు వాస్తవ ధృవీకరణ పత్రాలు అందజేసినట్టు తెలిపారు. ఇటువంటి వ్యక్తుల మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దన్నారు. ప్రస్తుత వివాదంతో ఎంపీ కేశినేని శివనాథ్‌కు ఎటువంటి సబంధం లేదని, దీనిలోకి ఆయన్ను లాగడం దరదృష్టకరమన్నారు. కొండలరావుపై ఫిర్యాదు నిజమని తేలితే టోర్నమెంట్ నుంచి తప్పిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు ఎస్.అర్జునరావు, ఎమ్.సుబ్బరాజు, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఆరోపణను నిరూపిస్తా.. : కేపీ రావు

యలమంచిలి శ్రీకాంత్ చేస్తున్న తప్పుడు ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని కేపీ రావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా క్రీడాకారిణులతో తనపై ఫిర్యాదులు చేయించాడని, అయితే దీనిపై పోలీసులు విచారించి తప్పుడు ఫిర్యాదులని తేల్చడంతో పాటు వారినుంచి క్షమాపణ పత్రాలను తీసుకోవడం జరిగిందని కేపీ రావు అన్నారు. తప్పుడు ధృవీకరణ పత్రాలవిషయంలో నిరూపించడం జరిగిందని, శ్రీకాంత్‌ను అరెస్టు చేశారా లేదా అనేది పోలీసులు నిర్ధారించాల్సి ఉందన్నారు. తనపై ఎటువంటి చట్టపరమైన కేసులు లేవన్నారు. న్యాయస్థానాలకు అతను సమర్పించిన పత్రాలు ఫోర్జరీ అన్న దానిపై ఇప్పటికీ అదే క్లారిటీతో ఉన్నామని, అతడిపై చేసిన ప్రతి ఆరోపణను నిరూపిస్తానని, దీనిపై ఎవరైనా బహిరంగ చర్చకు రావచ్చని సవాల్ చేశారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	149,158, 169
చికెన్ విత్ స్కిన్	284
చికెన్ స్కిన్‌లెస్	294

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 670

అభివృద్ధి పనులకు భూమిపూజ

గుణదల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా మంగళవారం రెండో డివిజన్ పరిధిలోని పడవరేవు సెంటర్ వద్ద రూ.30 లక్షల విలువ చేసే పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొండప్రాంత వాసులు రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంపు, మెట్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుధ్య సిబ్బందికి యూనిఫాంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దాసరి గాబ్రియేల్, టీడీపీ నాయకులు నవనీతం సాంబశివరావు, గద్దె రమేష్, శ్రీహరి, ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్ పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, లక్ష్మీ నారాయణ

పటమట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విభిన్న ప్రతిభా వంతులకు సీఎం చంద్రబాబు ఏడు వరాలను ప్రకటించినందుకు కృతజ్ఞతగా దివ్యాంగులు చంద్రబాబు చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. వీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లెల లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో అశోక్‌నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు పింఛన్‌ను రూ.6 వేలకు పెంచారని, వారి ఆశీస్సులు చంద్రబాబుపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పరమేశ్వర రావు, నూరు అహమ్మద్, ఎలిషా మండల, పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ


బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న క్రాంతికుమార్

కృష్ణలంక, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : స్థానిక 20వ డివిజన్ రణదివె నగర్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద ఘటనలో నష్టపోయిన కుటుంబాలను టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతికుమార్ మంగళవారం పరామర్శించి నిత్యావసర సరుకులు, దుప్పట్లు, చీరలు, కండువాలు, ఇతర వస్త్రాలు అందించారు. ప్రభుత్వం తరఫున కూడా సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గల్లా శ్రీనివాస్, మోటేపల్లి చిన్నా, పొనమాల లక్ష్మీ, వన్నెంరెడ్డి రాధా, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా ఎన్టీఆర్ సర్కిల్ పునర్నిర్మాణ పనులు



పటమట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ సర్కిల్ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం క్లోబల్ స్టోనింగ్ పనులు చేస్తున్నామని, అనంతరం ఎర్రమట్టి వేసి పచ్చటి మొక్కలు నాటుతామని అటు తర్వాత ఐరన్ గ్రిల్స్‌తో కూడిన బొల్లాడ్స్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామని ఈఈ ప్రభాకరరావు తెలిపారు. నెలాఖరులోగా పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

12న దత్తపీఠంలో అనగాష్టమి వ్రతం

పటమట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పటమట దత్తపీఠంలో సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో ఈ నెల 12న అనగాష్టమి వ్రతం నిర్వహిస్తున్నామని శ్రీ జయలక్ష్మి మాతృ మండలి నిర్వాహకులు తెలిపారు.



వాలీబాల్ టోర్నీకి తరలిన కేయూ జట్టు

విజయవాడస్పోర్ట్స్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాకినాడలో ఈ నెల 10 నుంచి 14వరకు జరిగే సౌత్‌జోన్ అంతర్ విశ్వ విద్యాలయాల వాలీబాల్ పురుషుల పోటీల్లో పాల్గొనే కృష్ణాయూనిర్సిటీ జట్టును ఎంపిక చేసినట్లు శాతవాహన కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బ్రహ్మయ్య తెలిపారు. ఎంపికైన జట్టు మంగళవారం బయలుదేరి వెళ్లిందని, జట్టుకు మేనేజర్‌గా డాక్టర్ బిహెచ్ సంగీతరావు, కోచ్‌గా జి.రఘునాథ్ వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జట్టు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

మహాసభ జరపడానికి అనుమతివ్వండి

కమిషనర్ ధ్యానచంద్రకు వినతి


కమిషనర్ ధ్యానచంద్రను కలిసిన బొప్పరాజు వెంకటేశ్వర్లు, నాయకులు

కార్పొరేషన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్రమహాసభను తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుపుకునేందుకు అనుమతి ఇవ్వాలని మంగళవారం వీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ధ్యానచంద్రని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, నాయకులు కోరారు. కమిషనర్‌ని కలిసిన వారిలో పలిశెట్టి దామోదరావు, నాగేశ్వరరావు, శివరామ ప్రసాద్, కృష్ణదేవరాయులు, శ్యామ్ సురేంద్రబాబు, తోకడా అరుణ, శీలం కరుణ పాల్గొన్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభాలు

ఆందోళనలో స్థానికులు


ఎస్ఎస్ఎం స్కూల్ వెనుక రోడ్డులో ఒరిగిన విద్యుత్ స్తంభాలు

రామలింగేశ్వర నగర్, ఆంధ్రజ్యోతి: స్థానిక 14 వ డివిజన్ పటమట ఎస్ఎస్ఎం స్కూలు వెనుక రోడ్డులో విద్యుత్ స్తంభాలు ఓ వైపు ఒరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. అంబేద్కర్ నగర్ ప్రజలు ఈ మార్గంలోనే దర్శిపేట, లంబాడీపేటకు వెళతారు. విద్యుత్ స్తంభాలు ఒరిగి పక్కకు ఉండడంతో ఎప్పుడు కూలతాయోనని ఆయా ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ తీగలు సాగి తెగిపడి ప్రాణనష్టం వాటిల్లే ప్రమాదం ఉండటంతో వాహన చోదకులు ఆ మార్గంలో వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వైసీపీ పాలనలో

నగరపాలక సంస్థ అవినీతిమయం

● కౌన్సిల్ సమావేశంలో వైసీపీ అవినీతి అక్రమాలను నిలదీస్తాం ● వీఎంసీ టీడీపీ ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి


మాట్లాడుతున్న వీఎంసీ టీడీపీ ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి

విజయవాడ అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో విజయవాడ నగరపాలక సంస్థ అవినీతి మయంగా మారిందని, కౌన్సిల్ హక్కులను హరించారని టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి ఆరోపించారు. ఆటోనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం కార్పొరేటర్లతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కౌన్సిల్‌కి పెట్టవలసిన ప్రతిపాదనలను పెట్టకుండా స్టాండింగ్ కమిటీలో వైసీపీకి చెందిన ఆరుగురు సభ్యులు మేయర్‌తో కలిసి ఆమోదించుకుంటున్నారని విమర్శించారు. రోడ్లు వేయాలన్నా, స్పీడ్ బ్రేకర్లు వేయాలన్నా, డ్రెయినేజీ వ్యవస్థను ఆధునీకరించాలన్నా స్టాండింగ్ కమిటీలో పెట్టుకొని ఆమోదించుకుంటున్నారన్నారు. గత స్టాండింగ్ కమిటీ మీటింగ్ పెట్టుకుని చిత్తు తీర్మానాలు కూడా సభ్యులకు ఇవ్వకుండా మేయర్ చాంబర్‌లో తొక్కిపెట్టి ఉంచారన్నారు. 7 టెండర్లలో 5 టెండర్లు జీఎంఆర్ సంస్థకు సింగిల్ టెండర్ రూపంలో కట్టబెట్టారన్నారు. జీఎంఆర్ సంస్థ మేయర్ బినామీ అని ఆరోపించారు. ఎన్టీఆర్ పార్కింగ్ కాంప్లెక్స్, వస్త్రలత పార్కింగ్ కాంప్లెక్స్, ఇంకా పలు కాంప్లెక్స్‌లకు టెండర్లు పిలవకుండా పాతవారికే మరో సంవత్సరానికి రెన్యూవల్ చేశారన్నారు. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులకు డబ్బులు ముట్టాయని ఆరోపించారు. ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్తామన్నారు. బుధవారం జరగబోయే కౌన్సిల్ సమావేశాల్లో వీటన్నింటిపై వైసీపీ సభ్యులను నిలదీస్తామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సాయిబాబు, చెన్నగిరి రామ్మోహన్‌రావు, సిద్ధం నాగేంద్ర రెడ్డి, చెన్నుపాటి కాంతిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి సాయం అభినందనీయం

హోం మంత్రి అనిత


జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అనిత, గద్దె అనురాధ, అలేఖ్య తదితరులు

భారతీనగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పేద బాలికలు విద్యను అభ్యసించేందుకు తరగతి గదులు నిర్మాణానికి రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ నిధులు సేకరించడం అభినందనీయని అని హోం మంత్రి అనిత అన్నారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన కోదాడ సమీపంలో మేళ్ల చెరువు గ్రామంలో మహాత్మాగాంధీ కస్తూర్బా ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం కోసం రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ ఆధ్వర్యంలో చేసిన డీ 3 కార్యక్రమం గురునానక్ కాలనీలోని న్యాక్ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు డ్యాన్స్ తంబోలా ఈవెంట్‌లతో పాటు పలు ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అనిత మాట్లాడుతూ పీ 4 విధానం వలన పేద ప్రజల కుటుంబాలలో సంతోషాలు వెల్లి విరుస్తున్నాయని అన్నారు.

జిల్లాపరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ లేడీస్ సర్కిల్‌కు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. లేడీస్ సర్కిల్ చైర్‌పర్సన్ కాట్రగడ్డ అలేఖ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వచ్చే నిధులు తరగతి గదుల నిర్మాణానికి వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ సర్కిల్ చైర్మన్ కాట్రగడ్డ మోహన్, డాక్టర్ చందన, శైలజ నవీన్, శాంతి, లేడీస్ సర్కిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దేశ్వర్ హెల్త్‌కేర్ సెంటర్‌లో అరుదైన ఈఎన్టీ సర్జరీలు

● 89 ఏళ్ల వృద్ధురాలికి విజయవంతంగా థైరాయిడ్ సర్జరీ
● మొట్టమొదటిసారిగా స్కల్‌బేస్ డిఫెక్ట్ రిపైర్ సర్జరీ
● ఎండీ డాక్టర్ పెద్దేశ్వరరావు, సీఈవో డాక్టర్ ఆకాశ్ పల్లెం


మాట్లాడుతున్న ఆసుపత్రి ఎండీ, కార్డియాలజిస్ట్ డాక్టర్ పెద్దేశ్వరరావు

విజయవాడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పెద్దేశ్వర్ హెల్త్‌కేర్ సెంటర్ ఈఎన్టీ విభాగంలో ఇటీవల పలు అరుదైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి ఎండీ, కార్డియాలజిస్ట్ డాక్టర్ పెద్దేశ్వరరావు, ఆసుపత్రి సీఈవో డాక్టర్ ఆకాశ్ పల్లెం తెలిపారు. పెద్దేశ్వర్ హెల్త్‌కేర్ సెంటర్‌లో మంగళవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, తమ ఆసుపత్రిలో ఈఎన్టీ విభాగాన్ని ప్రారంభించామని, ఈఎన్టీ సర్జన్ డాక్టర్ పవన్‌కుమార్ నేతృత్వంలో అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈఎన్టీ సర్జన్ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, ఆరు నెలల్లో సుమారు 200పైగా ఈఎన్టీ శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. ఛాతీ భాగంలో గుండె వరకు థైరాయిడ్ వ్యాపించిన 89 ఏళ్ల వృద్ధురాలికి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించామని, రోగి మూడు రోజుల్లోనే కొలుకునేలా చేశామని తెలిపారు. మరో కేసులో స్కల్‌బేస్ డిఫెక్ట్ రిపైర్ సర్జరీ చేశామని చెప్పారు. బ్రెయిన్ ఫ్లూయిడ్ ముక్కు వరకు వ్యాపించిపోయిందన్నారు. ఈ తరహా కేసులో ఎండోస్కోపీ విధానంలో సర్జరీ చేసి సమస్యను పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏవీ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవై రావు

క్యూటికాన్-2025లో సిద్ధార్థ వైద్య విద్యార్థులకు బహుమతులు

ప్రభుత్వాసుపత్రి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో ఈ నెల 6, 7 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి చర్మవ్యాధి నిపుణుల సదస్సు(క్యూటికాన్)-2025లో స్థానిక సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. చర్మవ్యాధి విభాగాధిపతి డాక్టర్ టి.వాణి మార్గదర్శకత్వంలో పీజీ విద్యార్థులు డాక్టర్ అశ్విని, డాక్టర్ జి.వర్ధినిరితిక, డాక్టర్ పి.నేహా ఈ పోటీల్లో పాల్గొన్నారు. అవార్డ్ పేపర్ విభాగంలో డాక్టర్ అశ్విని సమర్పించిన పరిశోధనా పత్రానికి, అరుదైన కేసు నివేదికకు పోస్టర్ విభాగంలో డాక్టర్ జి.వర్ధిని రితికకు, క్విజ్ పోటీల్లో డాక్టర్ నేహాకు మొదటి బహుమతులు లభించాయి. బహుమతుల ప్రదానోత్సవ సభలో కళాశాల చర్మవ్యాధి విభాగాధిపతి డాక్టర్ టి.వాణి క్యాన్సర్ చికిత్సలో కిమో థెరపీ వల్ల కలిగే చర్మ దుష్ప్రభావాలు- నివారణ-చికిత్స అనే అంశంపై ప్రసంగించారు. పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఏడుకొండలరావు కాలేజీ ప్రాంగణంలో అభినందించారు.

సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి

● ఏఐఆర్ రిటైర్డ్ డైరెక్టర్ కొండలరావు
● ఘనంగా ఆంధ్ర లయోలా కళాశాల 72వ వ్యవస్థాపక దినోత్సవం


సంప్రదాయ వస్త్రాలతో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, విద్యార్థులు, విద్యార్థుల నృత్యం

భారతీనగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ డైరెక్టర్ జి.కొండలరావు హితవు పలికారు. ఆంధ్ర లయోలా కళాశాల 72వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. కరస్పాండెంట్ ఫాదర్ డాక్టర్ రెక్స్‌ఏంజెలో మాట్లాడుతూ ఈ కళాశాలను ఈ ప్రాంతంలోని శ్రేయోభిలాషులు నిర్మించారని, వీరిలో చాలా మంది దేశంలోని ఇతర జెస్యూట్ సంస్థల పూర్వ విద్యార్థులని అన్నారు. ఫాదర్ జాన్ మాట్లాడుతూ కళాశాల నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు. ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ మెల్చియర్ మాట్లాడుతూ కళాశాల వ్యవస్థాపకుల ఉదార దార్శనికతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిరణ్, ఫాదర్ సురేష్, డీన్స్ డాక్టర్ శుభ, డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్,కళాశాల సిబ్బంది, విద్యార్థి మండలి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా...దేశంలోని 22రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ సంస్కృతిని సూచించే సంప్రదాయ దుస్తులను ధరించి పాల్గొన్నారు. విద్యార్థులు 40రకాల ఆహార స్టాళ్లు ఏర్పాటు చేసి, వాటిలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ వంటకాలను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అనేక ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు.

లయోలలో ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌పై ప్రత్యేక సదస్సు

భారతీనగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఇంటెలిజెంట్ సిస్టమ్స్, జనరేటివ్, రోబోటిక్స్ అండ్ అప్లికేషన్ వంటి అంశాలపై ప్రత్యేక ఆన్‌లైన్ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌కు సంబంధించి పలు కంపెనీల ప్రముఖులు పాల్గొని నేటి సమాజంలో ఇంటెలిజెంట్ సిస్టమ్స్, రోబోటిక్స్ రంగాల ప్రాముఖ్యతను వివరించారు. రాబోయే రోజుల్లో ఏఐ ఏవిధంగా పనిచేస్తుందో తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ డైరెక్టర్ ఫాదర్ జోజిరెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినర్ ఫాదర్ ఇమ్మాన్యుయేల్, ఫాదర్ మహేష్, డాక్టర్ ఎల్. కన్యాకుమారి, డాక్టర్ కె. శిరీష , వివిధ కళాశాలలకు చెందిన 256 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

'కౌశల్' క్విజ్ విజేతలకు బహుమతులు

భారతీనగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విజ్ఞాన భారతి, ఏపీ కాస్ట్ సైన్స్ సిటీ సంయుక్తంగా 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన కౌశల్ క్విజ్ జిల్లాస్థాయి పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేసినట్లు డీఈవో యూవీ సుబ్బారావు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో పిచ్చేశ్వరరావు, జిల్లా కౌశల్ కో- ఆర్డినేటర్ బీవీ పద్మజ, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

దాసాంజనేయ స్వామికి బొండా సిద్ధార్థ పూజలు

గుణదల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు బొండా సిద్ధార్థ పుట్టిన రోజును పురస్కరించుకుని మాచవరం దాసాంజనేయ స్వామిని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం సిద్ధార్థకు ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ ఇన్‌చార్జ్ వల్లభనేని సతీష్, డివిజన్ అధ్యక్షుడు తోట పాండు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

కాల్వలో పడి వ్యక్తి మృతి


విజయవాడ అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సూర్యారావుపేట పోలీసు స్టేషన్ పరిధిలోని సీఎస్ఐ చర్చి ఎదురుగా సైడ్ కాల్వలో పడి ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం శిఖామణి సెంటర్, నెహ్రూనగర్, జయరాజు వీధిలో దర్శినపు రమేష్ (34) కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. ఇతను ఐదేళ్ల నుంచి మూర్ఛవ్యాధి (ఫిట్స్), లివర్ సమస్య, ఇంకా పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. రమేష్ సోమవారం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మంగళవారం ఉదయం రమేష్ సీఎస్ఐ చర్చి ఎదురుగా ఉన్న బస్టాప్ వెనుక సైడ్ కాల్వలో అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నాడు. స్థానికులు మృతుడిని గుర్తించి అతని కుటుంబ సభ్యులకు సమాచారం తెలియపరిచారు. మృతుడు కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం తెలియపరిచారు. పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి వివరాలు తెలుసుకుని మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడే చూడండి అప్సర సినిమా


రోజూ 4 ఆటలు
11-15AM, 2-30PM, 6-15PM, 9-30PM
www.bookmyshow.com

NAVRANG A/c
RUNNING VERY SUCCESSUFLLY

DHURANDHAR
(HINDI) DAILY 3 SHOWS ONLY
11-30AM, 3-30PM, 7-30 PM
STG.RANVIR SINGH, SANJAYDUTT, AKSHAY KHANNA, ARJUN RAMPAL
ONLINE TICKETS AVAILABLE IN " BOOK MY SHOW"

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల


నవరంగ్	- విజయవాడ
ఎల్ఇపిఎల్ ఐనాక్స్	- విజయవాడ
క్యాపిటల్ సినిమాస్	- విజయవాడ
పివిఆర్ సినిమాస్	- విజయవాడ
బాలాజి	- గుడివాడ
పివిఆర్ వరంమాల్	- మచిలీపట్నం

SUCHIN CINEMAS

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259798

WANTED
» ప్రభుత్వ బ్యాంక్ అనుబంధ సంస్థలో పార్ట్ టైం / ఫుల్ టైం పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు, బిజినెస్ పర్సన్స్ కావలెను. Age: 40 to 65, Q. ఇంటర్, 20k to 40k సంప్ర: 98662 85503
AJB-259905

COACHING
» MATHEMATICS COACHING FOR INTER, EAMCET AND ECET, POLYTECNIC, SDS EDUCATION POINT, H.NO-40-6-29, BESIDE HOTEL KANDHARI. PH.No. 99634 96844
AJB-124

ఎడ్యుకేషన్
» Spot Admissions by Govt AP by 12 Dec: M.Com / MA English / MSW only Rs 5000 per sem, PLNM Degree College, Cont: 9177408565
AJG-0267436

ఫిష్ కర్రీస్ & డీప్ ఫ్రైస్
» శ్రీ ఫిష్ & ఫిష్., అమ్మ చేతి వంట అన్ని రకముల ఫిష్ కర్రీస్, డీప్ ఫ్రైస్, బ్యాంక్ కాలనీ, రోడ్ నెం.5, విజయవాడ-8. సెల్: 85558 79101. SWIGGY, ZOMOTO
AJB-259867

PLOTS FOR SALE
» ప్రైడ్ ప్రాజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16 ఎ. ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్. గన్నవరం మండి పురుషోత్తపట్నం 100 ft. రోడ్ ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్‌లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ గ. 21,500/- Hyma Prasad. © 99596 45468
AJB-399

FLATS FOR SALE
» 14 లక్షలకే మురళీనగర్‌లో 1 బెడ్ రూమ్ పెంట్ హౌస్, 16 లక్షలకే అయోధ్యనగర్‌లో 1 బెడ్ రూమ్ ఫ్లాట్, గొల్లపూడిలో 23 లక్షలకే & 30 లక్షలకే 2 B/R ఫ్లాట్స్ అమ్మకం సంప్ర : 93810 60509
AJB-259796

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ.290/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777 మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.


పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733 గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
© 99854 11868, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
© సర్క్యులేషన్ మేనేజర్ 9985411604, జీఎం : 99854 11234

కనీస వేతనం రూ.30 వేలు చేయాలి

● మంత్రి సత్యకుమార్‌ను కలిసిన ఏపీఎంసీపీ సభ్యులు

విజయవాడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను రాష్ట్ర మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎంసీపీ) సభ్యులు బుధవారం నగరంలోని ఫ్యామిలీ వెల్ఫేర్ భవనంలో కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. సమ్మె సమయంలో చెప్పిన రూ.30వేల బేసిక్ శాలరీగా రూ.10వేలు ప్రోత్సాహకాలుగా ఇచ్చి ఆదుకోవాలని కోరారు. రాత్రి 8 గంటల ఎఫ్ఆర్ఎస్ తీసేసి, సమ్మెకాలపు జీతాన్నివ్వాలని కోరారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్ ఇన్సెంటివ్స్ ఇచ్చి బదిలీలు చేయడానికి అంగీకరించినందుకు వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి స్పందిస్తూ రూ.30వేల బేసిక్ శాలరీతో పాటు రూ.10 వేలు ప్రోత్సాహకాలుగా ఇస్తూ త్వరలో స్ట్రక్చర్ ఫైల్ పెడతామని, రాత్రి 8గంటల ఎఫ్ఆర్ఎస్ వేయడాన్ని కూడా తొలగిస్తామన్నారు. త్వరలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌తో మీటింగ్ ఏర్పాటుచేసి సమస్యలపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీఎంసీపీ రాష్ట్ర సెక్రటరీ సందీప్‌కుమార్, గుంటూరు సెక్రటరీ లింగరాజు, కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ యామిని పాల్గొన్నారు.

లైంగికదాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

విజయవాడ లీగల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బాలికపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడిపై నేరం రుజువుకావడంతో 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయాధికారి వేల్పుల భవానీ మంగళవారం తీర్పు చెప్పారు. మాచవరం పోలీసు స్టేషన్ పరిధిలోని విజయనగర్ కాలనీ ఏరియాలో బాధితురాలు (16) తల్లి, ఇద్దరు తమ్ముళ్లతో నివసిస్తోంది. కొంతకాలం హాస్టల్‌లో చదువుకొని కరోనా వచ్చినప్పటి నుంచి ఇంటిదగ్గరే ఉంటోంది. ఈ క్రమంలో మారుతీనగర్ ప్రాంతంలో నివసించే సాయి అనే వ్యక్తి పరిచయమవగా అప్పుడప్పుడు ఫోన్లో మాట్లాడుకొనేవారు. ఈ క్రమంలో 2021 జూలై 23న ఇంటిలో ఎవరూ లేని సమయంలో సాయికుమార్ వచ్చి గుణదల సమీపంలో హోటల్‌లో రూమ్‌లోకి తీసుకొని వెళ్లి నిన్ను ప్రేమిస్తున్నాను, పెళ్లి చేసుకొంటానని బలవంతం చేసినట్టు బాధితురాలు ఇంటికి వచ్చి తల్లికి చెప్పింది. ఇద్దరూ కలిపి మహిళా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా పోలీసులు నిందితుడు సాయికుమార్‌పై పోక్సో కేసు నమోదుచేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పీపీ గద్దం రాజేశ్వరరావు 15 మంది సాక్షులను విచారించగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితుడిపై నేరం రుజువుకావడంతో పైవిధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.



ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ద్వితీయ రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ నేతలు

ఎన్ఎంయూ ద్వితీయ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

బస్‌స్టేషన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ద్వితీయ రాష్ట్ర మహాసభను ఈనెల 12న విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న నేపథ్యంలో వాల్ పోస్టర్‌ను మంగళవారం అసోసియేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, విష్ణుకుమార్ రాజు, గద్దె రామ్మోహన్ రావు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, ఏపీ జేఏసీ చైర్మన్ ఏ విద్యాసాగర్, ఏపీ జేఏసీ డిప్యూటీ సెక్రటరీ జనరల్ డీవీ రమణ, విశిష్ట అతిథులుగా, గౌరవ అతిథులుగా పాల్గొంటారని అసోసియేషన్ నేతలు తెలిపారు. అలాగే ఉన్నతాధికారులు, ఈడీలు, సలహాదారులు, ఉద్యోగులు పాల్గొంటారన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది అసోసియేషన్‌లోని అన్ని స్థాయి కమిటీల నేతలు, కమిటీల గౌరవాధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు హాజరుకానున్నట్టు చెప్పారు.

ఐలా ఎన్నికలకు సమాయత్తం

● అభ్యర్థుల ఎంపికపై సంఘాల కసరత్తు
● 60 శాతానికి పైగా పన్నుల వసూలు
● ఎన్నికల నిర్వహణకు క్లియరెన్స్
● త్వరగా ఎన్నికలు నిర్వహించాలంటూ ఎంపీ సూచన

ఆటోనగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గేడ్-1గా ఉన్న జవహర్ ఆటోనగర్ ఐలా సర్వీస్ సొసైటీ పాలకవర్గం ఎన్నికలకు కార్మికవాడలోని కార్మిక సంఘాలు సమాయత్తమవుతున్నాయి. వివిధ సంఘాల ప్రతినిధులు తమ ప్యానళ్లకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కసరత్తు చేస్తున్నారు. గత పాలకవర్గం పదవీ కాలం ముగిసిన మూడేళ్ల తరువాత ఐలాకు ఎన్నికల జరుగుతుండటంతో ఈ ఎన్నికలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

1,775 మంది ఓటర్లు

ఐలా సర్వీస్ సొసైటీ పాలకవర్గ ఎన్నికల్లో 1,775 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఈనెలాఖరులో గానీ లేదా వచ్చేనెల మొదటి వారంలో గానీ ఐలా సర్వీస్ సొసైటీ పాలకవర్గానికి ఎన్నికలు జరపాలని అధికారులు భావిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఆస్తిపన్ను 60శాతం పైగా లబ్ధిదారుల నుంచి వసూలైంది. దీంతో పాలకవర్గం ఎన్నికలకు క్లియరెన్స్ లభించింది. దీనిపై ఐలా కమిషనర్ కే బాజ్జీ ఏపీఐఐసీ ఉన్నతాధికారులకు నివేదిక కూడా పంపారు. నేడో లేదా రేపో ఎన్నికల అధికారిని నియమించాలంటూ ఐలా కమిషనర్ ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్టు తెలిసింది. ఎన్నికల అధికారిని నియమిస్తే నోటిఫికేషన్ జారీ అయి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఎన్నికలు త్వరగా నిర్వహించాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఐలా కమిషనర్‌కు సూచించినట్టు తెలిసింది. విదేశ పర్యటనలో ఉన్న ఏపీఐఐసీ ఎండీ వచ్చాక ఎన్నికల అధికారి నియమితులయ్యే అవకాశం ఉంది.

పెనమలూరు అభివృద్ధికి చర్యలు

● అధికారులకు కలెక్టర్ బాలాజీ ఆదేశం

పెనమలూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని సమస్యలను సత్వరమే పరిష్కరించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. మంగళవారం పోరంకిలోని ద్వారకా కన్వెన్షన్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి ఆయన అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాలకు ప్రతిష్టాత్మకంగా విజన్ యూనిట్ రూపొందించిందన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో సమీక్ష సమావేశం నిర్వహించి కీలక పనితీరు సూచికలు సాధించడానికి నియోజకవర్గ వారీగా శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలతో కలిసి సమీక్ష నిర్వహించామని, దీర్ఘకాలికంగా ఉన్న భూసమస్యలపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. ఉయ్యూరు ఆర్డీవో హేలా షారోన్, డ్వామా పీడీ శివ, డీఆర్డీవో పీడీ హరినాథ్, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, గృహనిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, ఎస్ఈ సోమశేఖర్, ఆర్అండ్‌బీ లోకేష్, అధికారులు శివరాంప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, జిల్లా ఏవో పద్మావతి, తాడిగడప కమిషనర్ నజీర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.





చీకట్లో రద్దీగా ఉన్న రోడ్డు



దీపాలు లేక చీకటిమయం

చిమ్మచీకట్లో భయానక ప్రయాణం

అంధకారంలో ముస్తాబాద రోడ్ ● భారీ గోతుల్లో విన్యాసాలు ● పట్టించుకోని అధికారులు

ముస్తాబాద రోడ్‌లో అంధకారం రాజ్యమేలుతోంది. నెలల తరబడి వీధి లైట్లు వెలగకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ప్రజా సంక్షేమంపై అధికారులు వహిస్తున్న నిర్లక్ష్యానికి చీకట్లు అలుముకున్న ఈ రోడ్లే నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. ఆదాయ వనరులు మెండుగానే ఉన్నప్పటికీ మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం పరిధిలో విజయవాడ నగరానికి ఆనకుని ఉండే ముస్తాబాద పరిధిలోని గ్రామాలు రోజురోజుకీ అభివృద్ధి చెందుతూనే ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వెంచర్లు, పలు కంపెనీల స్థాపనతో ఆదాయం బాగానే ఉంటుంది. అయితే అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రజల పట్ల శాపంగా మారింది.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ

ముస్తాబాద వీధి లైట్లు 6 నెలలుగా వెలగడం లేదని అక్కడి ప్రజలు వాపోతున్నారు. రోడ్లపై భారీగా గోతులు పడినా ఇంతవరకు పట్టించుకోలేదు. అంతేకాక రోడ్ల వెంబడి లైట్లు వెలగకపోవడం పలు ప్రమాదాలకు కారణమవుతోంది. ప్రధానంగా రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలు అత్యధికంగా విజయవాడకు రాకపోకలు సాగిస్తుంటారు. విజయవాడలోని ఆటోనగర్‌తో పాటు పలు కంపెనీలు, షాపింగ్ కాంప్లెక్స్‌లో పని చేసేందుకు గ్రామస్థులు అత్యధికంగా రాకపోకలు సాగిస్తుంటారు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేపుడు కార్మికులు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి వెదురుపావులూరు మీదుగా ముస్తాబాద గ్రామానికి చేరుకునే రోడ్డుపై భారీ గోతులు ఏర్పడ్డాయి. రింగ్‌రోడ్డు నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డు ప్రారంభంలో రోడ్డు పక్కన మీడియం డ్రెయినేజీ ఉంది. ఈ ప్రాంతంలో రోడ్డు కోతకు గురైంది. డ్రెయినేజీ వైపునకు రోడ్డు ఒరిగి ప్రమాదకరంగా మారింది. ఈ ప్రాంతంలో ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గ్రామ పంచాయతీ పరిసరాల్లోని కంపెనీలకు భారీ వాహనాల రాకపోకలు ఇదే రోడ్డు మార్గం ద్వారా సాగుతుంటాయి. గుంతలతో ఉన్న రోడ్లపై పగటి సమయంలోనే వాహనాలు సర్కస్ ఫీట్లు చేస్తూ ముందుకు సాగుతుంటాయి. ఇక చీకటి పడితే ప్రమాద తీవ్రత స్థాయి రెట్టింపు అవుతుంది. చిమ్మచీకట్లు అలుమున్న రోడ్లపై ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో వాహనాలకు విస్తృతంగా వినియోగిస్తున్న ఎల్ఈడీ లైట్ల కారణంగా ఎదురుగా రోడ్డు కనిపించని పరిస్థితి. ఎల్ఈడీ లైట్లతో కళ్లు మూసుకుపోయే పరిస్థితుల్లో కనీసం వీధి లైట్లు అయినా ఉంటే కొద్దిసేపటికైనా రోడ్డు కనిపించే ఆస్కారం ఉంటుంది. 6 నెలలుగా లైట్లు వెలగకపోవడంతో ప్రమాదపు అంచున ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగిస్తున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కనీసం ఇప్పటికైనా పంచాయతీ పాలకులు, అధికారులు స్పందించి వీధి లైట్లను పునరుద్ధరించాలని కోరుతున్నారు.



అంధకారంగా మారి ముస్తాబాద రోడ్

ఇటీవల గుడివాడ ఆసుపత్రి పక్కన ఏఆర్‌టీ సెంటర్ ఏర్పాటు చేశారు. ఆ సెంటర్ తొలగించకపోతే విధులకు హాజరవ్వనని సర్జన్‌గా విధులు నిర్వహించే డాక్టర్ నాలుగు రోజుల పాటు మొండికేశాడు. చివరికి జిల్లా వైద్యాధికారి రంగంలోకి దిగడంతో మంకుపట్టు వదిలారు. చివరకు సెంటర్‌ను ఆసుపత్రిలోని మరోచోటకు మార్చారు.

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని ఓ యూపీహెచ్‌సీలో హెచ్‌ఐవీ నిర్ధారణ పరీక్షలు చేయాలని వెళ్లిన వారిని పాతాసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌కు వెళ్లాలని సూచిస్తున్నారు. దీంతో అక్కడే ఏఆర్‌టీ సెంటర్‌లో పరీక్షలు జరుగుతున్నాయి.

హడలెత్తిస్తున్న హెచ్‌ఐవీ

● వియవాడ సెంట్రల్ నియోజకవర్గంలోనే అధిక కేసులు
● ఉయ్యూరు, అవనిగడ్డ, గుడివాడ కేంద్రాల్లో కేసుల ప్రభావం ● ప్రత్యేక కార్యాచరణతోనే కట్టడి
● నిర్ధారణ పరీక్షలు పెరగాలి ● ఉమ్మడి జిల్లాల్లో 450కి పైగా హెచ్‌ఐవీ మరణాలు

బెంజ్‌సర్కిల్, ఆంధ్రజ్యోతి: హెచ్‌ఐవీ చాపకింద నీరులా అంతకంతకూ పెరుగుతూ హడలెత్తిస్తోందని నిర్ధారణ పరీక్షలు చేసేవారు చెబుతున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం 25,368 మంది హెచ్‌ఐవీ మందులు వినియోగిస్తున్నారు. బహిరంగ పరచని కేసులు మరో 18వేల వరకు ఉండొచ్చని అనధికారికంగా చెబుతున్నారు. అన్నీ తెలిసిన వైద్యులు, పరీక్ష నిర్ధారణ సిబ్బందే పరీక్షలు నిర్వహణకు వెనకడుగు వేస్తుండడం గమనార్హం. ఎన్టీఆర్ జిల్లాలో 2,567 కేసులు కొత్తగా నమోదయ్యాయి. కృష్ణాజిల్లాలో 500కు పైగా నమోదయ్యాయి. అవనిగడ్డ, గుడివాడ, ఉయ్యూరు మండలాల్లో ఇది అధికంగా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో సెంట్రల్ నియోజకవర్గంలో కేసుల ప్రభావం ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఎన్‌జీవోలు అవగాహన కల్పిస్తున్నా కేసుల తగ్గడం లేదంటున్నారు. ఉమ్మడి జిల్లాల్లో సుమారు 450 మందికి పైగా మరణించినట్టు గణంకాలు చెబుతున్నాయి. లెక్కలోకి రాని మరణాల సంఖ్య ఇంకా ఎక్కువే. 23 నుంచి 35 ఏళ్లవారిలో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయి. 2009 నుంచి 2015 వరకు కొత్త కేసుల నమోదు ఎక్కువగా ఉందని గత పదేళ్లలో చూస్తే ప్రస్తుతం తగ్గినట్టు చెబుతున్నారు. ఏడాదికి 50 కంటే తక్కువ కేసులు నమోదైతే పూర్తిగా నియంత్రణలోకి వచ్చినట్టు 2030 వరకు పూర్తిగా తగ్గే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

లెక్కలోకి రాని వారితో మరింత ప్రమాదం

హెచ్‌ఐవీపై అవగాహన రాహిత్యం, భయం, పరువు పోతుందన్న కారణాలతో పరీక్షలు చేయించుకోవడానికి ముందుకు రావడం లేదని అంచన వేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాల్లో సుమారు 20వేల మందికి పైగా హెచ్‌ఐవీ సోకినవారు పరీక్షలు చేయించుకోవడానికి రావడం లేదని చెబుతున్నారు. నిర్ధారణ పరీక్షలు చేస్తే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. వీరివల్ల మరికొంత మందికి వ్యాధి ప్రబలే ప్రమాదం ఉంది.



ఉచిత నిరోధ్‌ల పంపిణీ

హెచ్‌ఐవీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉచితంగా నిరోధులను ఎన్‌జీవోలు పంపిణీ చేస్తున్నాయి. చిరు వ్యాపారాలు సాగించే వారి వద్ద, మండల కేంద్రాల్లోనూ పంపిణీ చేస్తున్నా వినియోగంలో అంత ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఎన్‌జీవోల సాయంతో నెలకొల్పిన నిరోధుల పంపిణీ కేంద్రాలు ప్రభావం చూపడం లేదని చెబుతున్నారు.

ప్రత్యేక కార్యచరణతోనే కంట్రోల్

వయసు, లింగ బేధం లేకుండా హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహిస్తేనే వ్యాధి ప్రభావం లెక్కలోకి వస్తుంది. దీంతో వ్యాధి బారిన పడినవారు ఎన్నో దశలో ఉన్నారో లెక్కించడం కుదురుతోంది. దీన్నిబట్టి వారికి మందులు సూచిస్తే మరణాలను కట్టడి చేయొచ్చు. అంతేకాకుండా కచ్చితమైన లెక్క బయట పడుతుంది. దీంతోనే హెచ్‌ఐవీని కంట్రోల్ చేసే అవకాశం ఉంది.

చేతివాటం ఎవరిది..?

తొలగించిన ఇళ్లను మళ్లీ గృహాలుగా చూపించే యత్నం ● అప్పుడు అండగా ఉన్న వారెవరు..?
● మొండిగోడలతో భయభ్రాంతులకు గురవుతున్న స్థానికులు ● ప్రహరీ నిర్మించాలని డిమాండ్

రాణిగారితోట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ లెక్కల ప్రకారం అవి తొలగించిన ఇళ్లు, ఇందులో నివసించే వారికి పునరావాసం కింద ఎప్పుడో ఇళ్లు కేటాయించారు. అయితే స్థానిక వైసీపీ నేతల కనుసన్నల్లో జరిగిన గిమ్మిక్కులో అవి మళ్లీ జనావాసాల కింద చూపించే ప్రక్రియ ప్రత్యక్షంగా చూసిన వారికి దిమ్మతిరుగుతోంది. కృష్ణానది రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భాగంగా కృష్ణలంక, రాణిగారితోటతో పాటు వాల్ పరివాహక ప్రాంతంలో ఇళ్లను తొలగించారు. ఆ ఇళ్లల్లో నివసించే వారికి పునరావాసం కింద ఇళ్లను కేటాయించారు. అనంతరం వాల్ నిర్మాణం పూర్తి చేయడంతో పాటు రిటైనింగ్ వాల్‌కు మిగిలిన ఇళ్లకు మధ్య ఉన్న ప్రాంతంలో ప్రహరీ నిర్మాణం చేపట్టారు. అనంతరం ప్రస్తుతం ఉన్న ఇళ్ల నుంచి వాల్ వైపు రాకపోకలు లేకుండా మరో సరిహద్దు గోడను నిర్మించారు. ఇక్కడే అసలు కథ మొదలైంది. అప్పటి వైసీపీ నేతలు ఈ గోడ నిర్మాణ సమయంలో తమ ఆలోచనలకు పదును పెట్టి కొన్నిచోట్ల తొలగించిన ఇళ్లస్థలాల్లోకి గోడ రాకుండా చేశారు. అధికారులు తీసివేసిన ఇళ్ల వద్ద వేసిన మార్కింగ్ ప్రకారం గోడ నిర్మించాల్సి ఉండగా కొన్నిచోట్ల అదే జరిగినా, మరికొన్ని చోట్ల ఆ స్థలాలు ఆక్రమించే ప్రయత్నంలో భాగంగా గోడను భిన్నంగా నిర్మించేలా పావులు కదిపారు. అదే విధానం రాణిగారితోట 17వ డివిజన్‌లో జరిగింది. తారకరామానగర్‌లో రెడ్డిగారి కొట్టు సమీపంలో వాల్ నిర్మాణంలో భాగంగా రెండు నివాసాల్లో కొంత తొలగించి అందులో నివసిస్తున్న దాదాపు నాలుగు కుటుంబాలకు ఇళ్లు కేటాయించారు. మిగిలిన భాగాన్ని తొలగించలేదు. ఎందుకనేది అప్పుడు ఇళ్లు తొలగించిన అధికారులకు తెలియాలి. ఇక్కడే ఓ వైసిపి నేత తన బుద్ధిని వాడి వాటిని తొలగించకుండా ప్రహరీ నిర్మించేలా చేసి వాటిని తన ఆధీనంలో ఉంచుకున్నట్టు స్థానికులు చెబుతున్నారు. కాలక్రమేణా వాటి గురించి అందరూ మర్చిపోయాక తిరిగి నివాస గృహాలుగా చేసే ప్రయత్నంలో ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సగం కూల్చిన ఈ ఇళ్లల్లో స్థానికంగా కొందరు ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడంతో పాటు విషసర్పాలకు నిలయంగా మారడంతో కొందరు స్థానికులు ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెంటనే ఈ వ్యవహారంపై దృష్టి సారించి సగం కూల్చిన ఇళ్లను పూర్తిగా తొలగించి, ఆ స్థలం అన్యాక్రాంతం కాకుండా గోడను నిర్మించాలని, అలాగే ప్రమాదకరంగా ఉన్న గోడలను కూల్చాలని కోరుతున్నారు,



సగం కూల్చగా మిగిలిన రెండు ఇళ్లు, ప్రమాదకరంగా ఉన్న గోడలను చూపిస్తున్న స్థానికుడు



దూరంగా నిర్మించిన ప్రహరీ గోడ

ఎమ్మెల్యే గద్దె దృష్టికి తీసుకువెళతాం!

రాయి రంగమ్మ, టీడీపీ డివిజన్ అధ్యక్షురాలు

ప్రహరీ నిర్మాణంలో జరిగిన అవకతవకలు, ఇళ్లు తీసివేసిన తరువాత ప్రభుత్వ ఆధీనంలో ఉన్న స్థలాల్లో నిర్మించిన ఇళ్లను ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్న విషయాన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ దృష్టికి తీసుకువెళతాం. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యం వహించిన, వహిస్తున్న అధికారులపై, వైసీపీ నేతలకు వంతపాడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరతాం.

చిన్నారులను స్వతంత్రంగా ఎదగనీయాలి

● సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్





సభలో ప్రసంగిస్తున్న మంత్రి కందుల దుర్గేశ్, సాంస్కృతిక ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

మొగల్రాజపురం/విజయవాడ సిటీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): చిన్నారులను స్వతంత్ర భావాలతో ఎదగనీయాలని అపుడే వారిలో సృజనాత్మకత బయటకు వస్తుందని మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. మొగల్రాజపురం పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో బాలోత్సవం 8వ పిల్లల పండుగ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. మంత్రి కందుల దుర్గేష్‌తోపాటు అమరావతి బాలోత్సవం సభ్యులు జాతీయ పతాకంతో పాటు బాలోత్సవం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో బాల్యం ఒక మరపురాని జ్ఞాపకమని, ఇలాంటి పండగలను నిర్వహిస్తున్న బాలోత్సవం కమిటీ చేస్తున్న కార్యక్రమంలో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని ప్రతి జిల్లాలో నిర్వహించేలా చూస్తానని చెప్పారు. చిన్నారులపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను బలవంతంగా రుద్దవద్దని చెప్పారు. విశిష్ట అతిథిగా హాజరైన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లలు దేవుళ్లతో సమానమని వారిని ప్రపంచం గర్వించదగ్గ విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ అధికారి సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు, గురువులే మొదటి మార్గదర్శకులని అన్నారు. అధ్యక్షత వహించిన అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు రాష్ట్ర విభజనానంతరం బాలోత్సవాన్ని ఎలా రూపొదించాం, అందుకు దారి తీసిన అవస్యకతను వివరించారు. సభావేదికకు కోటి మొక్కలు నాటిన వనజీవి పద్మశ్రీ దరిపల్లి రామయ్య పేరుపెట్టడం గురించి మాట్లాడుతూ మొక్కలు నాటాల్సిన అవసరం గురించి విద్యార్థులకు అవగాహన కలుగుతుందని రామయ్య పేరు పెట్టినట్టు చెప్పారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

5 వేదికలపై నిర్వహించిన పోటీల్లో 200 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిత్రలేఖనం పోటీలు, మట్టితో ఆకృతులను తయారు చేయడం, వక్తృత్వం, కథారచన, కార్టూనిస్ట్, అంతర్జాలంలో అన్వేషణ, విచిత్ర వేషధారణ, లఘునాటిక, క్లాసికల్ నృత్యాలు, ఫాన్సీ డ్రెస్ వంటి వివిధ అంశాల్లో పోటీలను నిర్వహించారు. అమరావతి బాలోత్సవం ప్రతినిధులు ఎస్పీ రామరాజు, మురళీకృష్ణ, నాగళ్ల విద్యాఖన్నా, యార్లగడ్డ సుబ్బారావు, కే యతిరాజు నాయుడు (నవ స్కంద డెవలపర్స్, బెంగుళూరు), బండి రాజేష్ (నైరా ఇన్‌ఫ్రా హైట్స్, బెంగుళూరు), క్రెడాయ్ అధ్యక్షుడు జీఎస్ రామ్మోహన్, క్రెడాయ్ కార్యదర్శి కే రఘురాం పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

పీబీ సిద్ధార్థ వేదికగా 8వ అమరావతి బాలోత్సవ్‌లో పాల్గొన్న విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో అలరించారు. విజయవాడ, పరిసరాల్లోని 192 పాఠశాలల నుంచి 5,500 మంది విద్యార్థులు పాల్గొనడంతో ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ప్రకృతే సర్వం అనే నినాదంతో వేసిన జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. మట్టి బొమ్మల తయారీతో ఆలోచింపజేశారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, కుటుంబ వ్యవస్థను కాపాడాలని, నిజాయితీ, స్వేచ్ఛగా జీవించాలని నాటకాల ద్వారా సందేశమిచ్చారు. 10, 11న సైతం పోటీలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. నిర్వాహకులు ముందుస్తుగా ఇచ్చిన థీమ్ ప్రకారమే చిన్నారులు సన్నద్ధులై పోటీలకు హాజరయ్యారు. తమ సృజనాత్మకతకు పదును పెట్టి ప్రదర్శన ఇచ్చారు. భూమిపై నాగరికత మొదలైనప్పటి నుంచి నేటి వరకు మనిషి ఎదిగిన తీరుకు ప్రకృతి ప్రభావితమవుతున్న ఘటనలను క్రోడీకరించి ఇచ్చిన ప్రదర్శనలు, డిబేట్‌లు, గీసీన చిత్రాలు, రాసిన లేఖలు, చెప్పిన కథలు, చేసిన నృత్యాలు ఆద్యంతం ఆలోచింపజేశాయి.

గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

● శాఖల మధ్య సమన్వయంతో సౌకర్యాల కల్పన
● పుష్కరాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించాలి
● అధికారులకు దేవదాయ మంత్రి ఆనం ఆదేశాలు

అమరావతి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాబోయే గోదావరి పుష్కరాల-2027 సమయంలో భక్తుల సౌకర్యార్థం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలపై మంగళవారం సచివాలయంలో ఆయన సమీక్షించారు. గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో జరగనున్న పుష్కర స్నాహక పనులు, ఆలయాల అభివృద్ధి, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మంత్రి ఆనం మాట్లాడుతూ పుష్కరాల సమయంలో ప్రతిఘాట్‌లో భద్రత, సౌకర్యాల కల్పన, ప్రత్యేక డ్రెస్సింగ్ రూమ్‌లు, తాగునీటి సదుపాయాలు, వైద్య శిబిరాల ఏర్పాటుతో పాటు అగ్రిమాపక, పోలీస్ వంటి అత్యవసర సేవల విభాగాలతో సమన్వయం అత్యంత కీలకమన్నారు. తీరంలో ప్రత్యేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక హారతులు, ఘాట్‌ల వద్ద శాశ్వత, తాత్కాలిక సదుపాయాల విస్తరణ, యాత్రికుల రద్దీ నియంత్రణకు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. టూరిజం శాఖతో సమన్వయం చేసుకుని దర్శన-యాత్ర ప్యాకేజీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కరాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పుష్కరాలంటే భక్తి, సంస్కృతి, ఆధ్యాత్మికతల సమ్మేళనమని, ఈ మహోత్సవాన్ని అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. దేవదాయ శాఖ కార్యదర్శి హరిజవహర్ లాల్, కమిషనర్ కె.రామచంద్రమోహన్, చీఫ్ ఇంజనీర్ శేఖర్, బి.పరమేశ్వరప్ప పాల్గొన్నారు.

బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలి

కలెక్టరేట్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 16 బాలల సంరక్షణ కేంద్రాలను, వైద్య శిబిరాలను తనిఖీ చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ఇలక్కియా ఆదేశించారు. మంగళవారం ఆమె కలెక్టరేట్‌లో జువైనల్ జస్టిస్ రూల్స్ 41(8) ప్రకారం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి తనిఖీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 16, 17న అన్ని బాలల సంరక్షణ కేంద్రాల్లో తనిఖీలు, వైద్య శిబిరాల నిర్వహణ, ఆధార్ లేని బాలలకు ఆధార్ కల్పించడం, బాలలను స్కూళ్లల్లో చేర్పించడంపై చర్చించారు. బాలల సంరక్షణ కేంద్రాలకు తుది రిజిస్ట్రేషన్ సరిఫికెట్లు అందజేశారు.

నవ్య

కుటుంబ కదంబం
బుధవారం
10 డిసెంబరు 2025

శాకాహారులకు ప్రొటీన్లు ఎలా...

రోగనిరోధక శక్తి పెంపొందడానికి, ఎముకల బలోపేతానికి, హార్మోన్ల సమతౌల్యానికి, ప్రశాంతమైన నిద్రకు ప్రొటీన్లు దోహదం చేస్తాయి. శరీరానికి అవసరమైన మోతాదులో ప్రొటీన్లు అందాలంటే శాకాహారులు ఏ పదార్థాలు తీసుకోవాలో తెలుసుకుందాం...



- శనగలు, పెసలు, మినపగుండ్లు, రాజ్మా, చిక్కుళ్లు, బఠాణీలు, క్వినోవా, పాలు, పెరుగు, పన్నీర్ తదితరాల్లో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ప్రొటీన్లు పొందవచ్చు. .
- రోజుకు పావు కప్పు సోయాబీన్స్‌ను తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన ప్రొటీన్లలో 70 శాతం వరకు అందుతుంది. ఒక కప్పు సోయా పాలు తాగినా ఫలితం లభిస్తుంది.
- నువ్వులు, అవిసెలు, గుమ్మడి గింజలను రోజుకు ఒక రకాన్ని రెండు చెంచాల చొప్పున ఆహారంలో చేర్చుకుంటే శరీరంలో ప్రొటీన్ల లోపం ఏర్పడదు.
- రోజూ రాత్రి పడుకునేముందు పది బాదం పప్పులను నీటిలో నానబెట్టుకుని ఉదయాన్నే తింటే శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు లభిస్తాయి.
- వేరుశనగ గుండ్లలో అర్జినైన్ అనే ప్రొటీన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని నేరుగా వేయించుకుని తినవచ్చు లేదా నీటిలో నానబెట్టి గుగ్గిళ్లు చేసుకోవచ్చు.
- జామ, పనస, బ్లాక్ బెర్రీ, కివీ, చెర్రీ, అరటి, నారింజ, దానిమ్మ పండ్లలో కూడా కొద్దిమోతాదులో ప్రొటీన్లు ఉంటాయి. వీటిని తరచూ తింటూ ఉంటే శరీరంలో ప్రొటీన్ లోపం ఏర్పడదు.

ఆలూతో అందంగా...

ముఖం మృదువుగా కాంతివంతంగా మెరిసేందుకు రకరకాల క్రీమ్‌లు, లోషన్లు వాడుతూ ఉంటాం. ఫేషియల్స్ చేయించుకుంటూ ఉంటాం. ఇవన్నీ చాలా ఖర్చుతో కూడుకున్నవి. అలాకాకుండా ఆలుగడ్డను ఉపయోగించి ముఖాన్ని అందంగా మార్చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఆ వివరాలు



- ఆలుగడ్డలో యాంటీ బ్యాక్టీరియల్, బ్లీచింగ్ గుణాలు అధికంగా ఉంటాయి. ఒక పెద్ద సైజు ఆలుగడ్డను తీసుకుని శుభ్రంగా కడిగి సన్నగా తురమాలి. ఈ తురుమును చేత్తో తీసుకుని గిన్నెలోకి గట్టిగా పిండితే రసం వస్తుంది. ఈ రసాన్ని చూపుడు వేలు సహాయంతో ముఖానికి పట్టించాలి. అరగంట తరువాత మంచినీటితో కడిగేసుకుంటే చర్మ రంధ్రాల్లో పేరుకున్న మురికి తొలగిపోయి ముఖం సహజంగా ప్రకాశిస్తుంది.
- చిన్న గిన్నెలో నాలుగు చెంచాల బంగాళదుంప రసం, ఒక చెంచా పెరుగు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి పావుగంట తరువాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. వారానికి రెండుసార్లు ఇలా చేస్తూ ఉంటే ఎండలో తిరిగినప్పుడు వచ్చిన ట్యానింగ్, కళ్ల కింద ఏర్పడిన నలుపుదనం తగ్గిపోతాయి. చర్మం తేమతో నిండి ముఖం మృదువుగా మెరుస్తుంది.
- బంగాళదుంపను.. తొక్క తీసి మెత్తటి గుజ్జులా బ్లెండ్ చేయాలి. అందులో ఒక చెంచా తేనె, ఒక చెంచా కీర రసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి అరగంటసేపు ఆరనిచ్చి చల్లటి నీటితో కడిగేసుకోవాలి. మూడు రోజులకు ఒకసారి ఇలా చేస్తుంటే మొటిమలు, వాటి వల్ల ఏర్పడే మచ్చలు తగ్గిపోతాయి.
- ఒక గిన్నెలో రెండు చెంచాల ఆలుగడ్డ రసం, రెండు చెంచాల టమాటా గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి చేతి వేళ్లతో సున్నితంగా మర్దన చేయాలి. అరగంట తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. రెండు రోజులకు ఒకసారి ఇలా చేస్తుంటే ముఖం మీద చర్మం బిగుతుగా మారుతుంది. అకాల వార్ధక్య లక్షణాలు తగ్గుతాయి.

అభిరుచి



వెటర్నరీ కాలేజీలో చదివే రోజులు... ఓ గుర్రం ఆమెను ఆకర్షించింది. దాని పక్కన నిలబడి ఒక ఫొటో దిగుదామని ముచ్చటపడ్డారు. కానీ 'ఆ అవకాశం ఎన్‌సీసీలో ఉన్నవారికే' అనడంతో చిన్నబుచ్చుకున్నారు. ఆ తరువాత ఫొటోనే కాదు... ముచ్చటపడిన గుర్రంపై స్వారీ కూడా చేశారు. ఇప్పుడు హార్స్ రైడర్‌గా అదరగొడుతూ... రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలెన్నో గెలిచారు. పశువుల వైద్యురాలిగా సేవలందిస్తూ... ప్రముఖుల ప్రశంసలు అందుకొంటున్న సాహసనారి... డాక్టర్ చాట్ల బాలసువర్ణతో 'నవ్య' మాటామంతి.



తగ్గేదే లే..

ఒక్కోసారి అనుకోని సంఘటనలు జీవితాన్ని మలుపు తిప్పుతాయి. కొత్త దారిలో నడిపిస్తాయి. అలాంటి కథే బాలసువర్ణది. కాకినాడకు చెందిన ఆమె తండ్రి పుష్పారెడ్డి వ్యాపారవేత్త. తల్లి రాజేశ్వరి. ఆమె సోదరుడు జనరల్ సర్జన్. బాల సువర్ణ ఎన్టీఆర్ జిల్లా గన్నవరంలోని ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాలలో పశు వైద్య విద్యను అభ్యసించారు. ఆ సమయంలో జరిగిన ఓ సంఘటన ఆమెను గుర్రపు స్వారీలో నిష్ణాతురాలిగా చేసింది. టీమోర్ అనే గుర్రంతో ఏర్పరచుకున్న బంధం ఆమెను హార్స్ రైడింగ్ వైపు అడుగులు వేయించింది. గుర్రపు స్వారీ సాహసంతో కూడినది కావడంతో బాల సువర్ణ నిర్ణయాన్ని తల్లిదండ్రులు అంగీకరించలేదు. వద్దని వారించారు. అయితే 'తగ్గేదేలే...' అంటూ ఆమె స్వారీకి సిద్ధమయ్యారు. తరువాత తన ప్రతిభ చూసి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించారు.

పతకాలు... ప్రశంసలు...

అలా నేర్చుకున్న గుర్రపు స్వారీ జాతీయ స్థాయిలో పతకాలు సాధించే దిశగా సాగింది. కోచ్ కల్నల్ బగేల్ సహకారంతో బాలసువర్ణ పోటీలకు సన్నద్ధమయ్యారు. 2015-16లో రాష్ట్రస్థాయిలో జరిగిన గుర్రపు స్వారీ పోటీల్లో పాల్గొన్నారు. 2017లో ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే క్యాంప్ పోటీలకు ఎంపికయ్యారు. ఆ ఈవెంట్‌లో 80 మంది పోటీపడి విజేతగా నిలిచారు. ఎన్‌సీసీ హార్స్ రైడింగ్ తరఫున ఢిల్లీలో ప్రధాని మోదీ సమక్షంలో గుర్రంపై ఖడ్గంతో సెల్యూట్ చేసే అవకాశం కూడా దక్కించుకున్నారు. జాతీయ స్థాయిలో బంగారు, రజత పతకాలు సాధించారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. నాటి ఏపీ, తెలంగాణ సీఎంల నుంచి కూడా ఆమె ప్రశంసలు పొందారు.

పెట్ క్లినిక్ కూడా...

ప్రస్తుతం కాకినాడలో పశు వైద్యురాలిగా పని చేస్తున్న బాలసువర్ణ... సొంతంగా పెట్ క్లినిక్ కూడా నిర్వహిస్తున్నారు. కొన్ని పక్షులను పెంచుతూ వాటి బాగోగులు చూసుకొంటున్నారు. వృత్తిపరంగా చేస్తున్న సేవలకు గానూ ఉత్తమ పశు వైద్యురాలిగా అవార్డులు అందుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాలు పంచుకుంటున్నారు. చిన్నారులకు గుర్రపు స్వారీలో మెళకువలు నేర్పిస్తున్నారు.

• పీవీవీ వరప్రసాద్, కాకినాడ

అనుబంధం అలా...

"మా వెటర్నరీ కళాశాలలో గుర్రాలు ఉండేవి. ఓ రోజు ఓ గుర్రంతో ఫొటో దిగాలని అనుకుంటే అది సాధ్యపడలేదు. వాటి దగ్గరకు వెళ్లాలంటే ఎన్‌సీసీ విద్యార్థులై ఉండాలి. ఆ విషయం అప్పుడు నాకు తెలియదు. దీంతో వెంటనే ఎన్‌సీసీలో చేరాను. ఒకసారి నేను నడిచి వెళ్తూ ఉండగా... ఎత్తయిన గుర్రం నా దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చింది. దాని పేరు టీమోర్. అది నా భుజంపై తల పెట్టింది. అప్పటి నుంచి ఆ గుర్రంతో అనుబంధం ఏర్పడింది. తరువాత గుర్రపు స్వారీ నేర్చుకోవాలని కోరిక కలిగింది. అలా సరదాగా నేర్చుకున్న స్వారీ... కల్నల్ సార్ ప్రోత్సాహంతో జాతీయ పతకాలు సాధించే స్థాయికి వెళ్లింది."

- బాలసువర్ణ



మహిళలకు స్వర్గధామం ఈ దేశాలే!

మహిళలు స్వేచ్ఛగా, సురక్షితంగా జీవించడానికి, సమాన అవకాశాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ప్రపంచంలో అత్యుత్తమ దేశాలు ఏవి? ఈ ప్రశ్నకు జార్జిటౌన్ ఫర్ ఉమెన్, పీస్ అండ్ సెక్యూరిటీ, పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఓస్లో సంయుక్తంగా విడుదల చేసిన 'ఉమెన్ పీస్ అండ్ సెక్యూరిటీ (డబ్ల్యూపీఎస్) ఇండెక్స్ 2025-26 నివేదిక సమాధానం ఇచ్చింది. ఈ జాబితాలో యూరోపియన్ దేశాలు మరోసారి తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించాయి. మహిళల భద్రత, సాధికారతకు చిరునామాగా నిలుస్తూ తొలి ఏడు స్థానాల్లో కొలువుదీరాయి.

అగ్రపీఠంపై డెన్మార్క్

ఈ జాబితాలో 0.939 స్కోర్‌తో డెన్మార్క్ అగ్రస్థానంలో నిలిచింది. ఇక్కడ మహిళలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. బలమైన సంక్షేమ పథకాలు, తక్కువ ఖర్చుతో శిశు రక్షణ, సురక్షితమైన పబ్లిక్ ప్రదేశాలు, లింగ ఆధారిత హింస చాలా తక్కువగా ఉండటం వంటి అంశాలు డెన్మార్క్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాయి. ఆ తర్వాత 0.932 స్కోర్‌తో ఐస్‌లాండ్ రెండోస్థానంలో ఉంది. ఇక్కడ మహిళల భాగస్వామ్యం దాదాపు పురుషులతో సమానంగా ఉంది. గృహహింసకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు ఉన్నాయి. ఇక 0.924 స్కోర్‌తో నార్వే, స్వీడన్ సంయుక్తంగా మూడో స్థానాన్ని పంచుకున్నాయి. ఈ రెండు దేశాల్లోనూ రాజకీయాలు, ఉన్నత యాజమాన్యాల్లో మహిళలకు పెద్దపీట వేయడంతోపాటు బలమైన కార్మిక సంఘాలు, సమాన వేతన చట్టాలు వారి భద్రతకు భరోసా ఇస్తున్నాయి.

ఫిన్‌లాండ్ (0.921), లక్సెంబర్గ్ (0.918), బెల్జియం (0.912) వరుసగా 5,6,7 స్థానాల్లో నిలిచాయి. పార్లమెంటులో అధిక మహిళా ప్రాతినిధ్యం, మెరుగైన విద్య, ఆర్థిక స్వేచ్ఛ, వివక్షకు వ్యతిరేకంగా పటిష్ఠమైన చట్టాలు ఈ దేశాలను జాబితాలో ముందు వరుసలో నిలబెట్టాయి. మొత్తంమీద ఈ దేశాలన్నీ మహిళల భద్రత, సాధికారతకు కేవలం చట్టాలు చేస్తే సరిపోదని, వాటిని సమర్థంగా అమలు చేస్తూ, సామాజికంగా సమానత్వ భావనను పెంపొందించడం ఎంత ముఖ్యమో ఈ ప్రపంచానికి చాటిచెబుతున్నాయి.

ఇవి రాస్తే పేలు రాలిపోతాయి

ఒక్కోసారి తలలో పేలు పడుతుంటాయి. దీంతో తలలో దురద, జుట్టురాలడం, నిద్రలేమి, రక్తహీనత లాంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. అలాంటప్పుడు తలకు కొన్ని రకాల నూనెలను పట్టించి పేల సమస్యను నివారించుకోవచ్చు.

- చిన్న గిన్నెలో ఐదు చెంచాల ఆలివ్ ఆయిల్‌ను తీసుకుని అందులో నాలుగు చుక్కల లావెండర్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని రాత్రి పడుకునేముందు తలకి పట్టించాలి. ఉదయాన్నే వెడల్పాటి పళ్లున్న దువ్వెనతో తలను దువ్వి గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా మూడురోజులకు ఒకసారి చేస్తూ ఉంటే తలలో పేలన్నీ రాలిపోతాయి.



- చిన్న గిన్నెలో అయిదు చెంచాల కొబ్బరినూనెను తీసుకుని గోరువెచ్చగా వేడిచేయాలి. అందులో రెండు చెంచాల లవంగాల నూనె వేసి బాగా కలపాలి. దీన్ని మాడు మీద జుట్టు కుదుళ్లకు బాగా పట్టించాలి. అయిదు గంటల తరువాత దువ్వెనతో శిరోజాలను దువ్వి ఆపైన గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. దీంతో తలలో పేలన్నీ రాలిపోతాయి.
- రాత్రి పడుకునేముందు తలకు వేపనూనె లేదా టీ ట్రీ ఆయిల్ పట్టించి ఉదయాన్నే షాంపూతో తలస్నానం చేసినా మంచి ఫలితం కనిపిస్తుంది.
- చిన్న కొబ్బరినూనె బాటిల్‌లో అయిదారు చుక్కల పిప్పర్‌మెంట్ ఆయిల్ (పుదీనా నూనె) లేదా నట్‌మెగ్ ఆయిల్ (జాజికాయ నూనె) వేసి బాగా కలపాలి. రోజూ ఈ నూనెను తలకు రాసుకుని పేల దువ్వెనతో దువ్వుకుంటూ ఉంటే సమస్య తీరుతుంది.
- తలస్నానానికి ముందు దువ్వెనలను తప్పనిసరిగా శుభ్రం చేసుకోవాలి. అలాగే దిండు గలీబులు, దుప్పట్లను ఎప్పటికప్పుడు గోరువెచ్చని నీటిలో ముంచి ఆరేయాలి.

బరువు పెరిగినా ఆరోగ్యమే!

ప్రముఖ న్యూట్రిషనిస్ట్ రుజుత దివేకర్, సామాజిక మాధ్యమాల ద్వారా ఆరోగ్యం చుట్టూ అలుముకుని ఉన్న అపోహలను పారదోలే ప్రయత్నం చేస్తూ ఉంటారు. తాజాగా పైబడే వయసులో వచ్చిపడే బరువుతో బెంబేలు పడొద్దని మహిళలకు సూచిస్తూ, 40ల్లో 20ల్లా కాకుండా 40లాగే కనిపించాలని హితబోధ చేశారు. మరిన్ని వివరాలు....

వార్తల్లో వ్యక్తి



వయసును తగ్గించుకోవాలనే తాపత్రయం అందరికీ ఉంటుంది. అందుకోసం డైటింగ్‌లూ, వ్యాయామాలూ, గృహ చిట్కాలూ, సౌందర్య చికిత్సలు... ఇలా తోచిన మార్గాన్ని ఎంచుకుంటూ ఉంటాం. నిజానికి అసలైన ఆరోగ్యం, సంతోషం ఒకదానితో మరొకటి ముడిపడి ఉంటాయి. కాబట్టి పరిమితమైన సౌందర్య ప్రమాణాలను అందుకోడానికి ప్రయత్నించడానికి బదులుగా వయసు, ఆకారం, పరిమాణాన్ని స్వీకరించేలా ఒకర్నొకరు ప్రోత్సహించుకోవాలి.

40ల్లో 40లాగే కనిపించాలి

యవ్వనంగా కనిపించడం పట్ల పెరుగుతున్న మక్కువ, సంతృప్తికరమైన జీవితానికి అవరోధంగా మారుతోంది. 'చిన్న పిల్లలా కనిపిస్తున్నావ్' అనే ప్రశంస ఆనందాన్ని అందించవచ్చు. కానీ ఆ క్రమంలో కొన్ని కీలకమైన అంశాలను మహిళలు విస్మరిస్తున్నారు. బరువు తగ్గామనే ఆనందాన్ని పక్కన పెట్టి, అందుకోసం వదులుకుంటున్న ఆనందాల గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. బరువు అదుపులో ఉంచుకోవడం ఆరోగ్యకరమే, కానీ అదొక శిక్ష కాకూడదు. మరీ ముఖ్యంగా 40 ఏళ్ల దాటిన మహిళలు బరువు పెరగడం సహజం. ఇది ప్రకృతిసిద్ధ మార్పు. పెరిగే వయసులో శరీరం సమర్థమైన జీవక్రియలకు తగ్గట్టు తనను తాను సర్దుబాటు చేసుకుంటుంది. ఇది ఆరోగ్యకరమే! కాబట్టి 40లో 20లా కనిపించడం కంటే 40లో 40లా, 60లో 60లాగే కనిపించడం కీలకం.

బరువు కాదు, ఆరోగ్యం ముఖ్యం

బరువు, పరిమాణం ఆరోగ్యానికి కొలమానాలు కావు. అసలైన ఆరోగ్యం కొన్ని ప్రాథమిక లక్షణాల్లో ప్రతిఫలిస్తుంది. రాత్రి కంటి నిండా నిద్రపోవడం, ఉదయాన్నే హుషారుగా నిద్రలేవడం, సీజనల్ స్వీట్స్‌తో సహా ఆహారాన్ని ఇష్టంగా ఆస్వాదించడం, శరీరం తేలికగా అనిపించడం, నొప్పి లేని నెలసరులు... ఇవన్నీ నిండైన ఆరోగ్యానికి సూచనలు. మన పరిమాణం, బరువులు ఆరోగ్యాన్ని నిర్ధారించలేవు. కాబట్టి రెండు కాళ్ల మీద నిలబడినప్పుడు మన శరీర బరువును సౌకర్యవంతంగా మోయగలుగుతున్నామా? అన్నది గమనించుకోవాలి. శరీరాన్ని తేలికగా, చురుగ్గా కదల్చగలిగితే, మీ ఆరోగ్యం నిక్షేపంగా ఉన్నట్టే!

బాడీ పాజిటివిటీ

మన శరీరాల్ని మనమే విమర్శించుకోవడం, ఇతరుల శరీర పరిమాణాలను ఆరోగ్యంతో ముడిపెట్టడం సరి కాదు. అలాగే మనం కనిపించే తీరు గురించి కామెంట్స్ చేసేవారికి వివరణలు ఇచ్చుకోవడం మానేయాలి. అన్నిటికంటే ముఖ్యంగా మనల్ని మనం అంగీకరించాలి. కాబట్టి ప్రతి ఒక్కరూ బాడీ పాజిటివిటీని సాధన చేయాలి. ప్రపంచంలో చూడాలనుకుంటున్న మార్పు మనతోనే మొదలు కావాలి.

ఫ్యాషన్



భలే 'బోహో'

సౌకర్యం ప్రధానంగా రూపొందే దుస్తులు మళ్లీ మళ్లీ ట్రెండ్‌గా మారుతూనే ఉంటాయి. బోహో స్కర్ట్స్ ఆ కోవకు చెందినవే! తాజాగా ట్రెండ్‌గా మారిన ఈ ఫ్యాషన్ మహిళలను విపరీతంగా ఆకట్టుకుంటోంది. కాబట్టి మగువల మనసులను దోచుకుంటున్న బోహో స్కర్ట్స్ గురించి తెలుసుకుందామా...



లేత ఆకుపచ్చ, నీలం, లేత నారింజ... ఇలా ప్రకృతిలో కంటపడే సహజసిద్ధ రంగులను కలిగి ఉండడం బోహో స్టైల్ ప్రత్యేకత. మరీ ముఖ్యంగా బోహో స్టైల్‌లో రూపొందే స్కర్ట్స్ సర్వత్రా మగువలను ఆకట్టుకుంటూనే ఉంటాయి. మిడీ, మినీ, లాంగ్.. ఇలా వేర్వేరు పొడవుల్లో రూపొందే బోహో స్కర్ట్స్ హై వెయిస్ట్, ఫ్రంట్ బటన్స్‌ను కలిగి ఉంటాయి. ప్రింట్లతో, సాదాగా రూపొందే బోహో స్కర్ట్స్‌ను సందర్భానికి తగ్గట్టు ఎంచుకోవడంతో, వాటిని సరైన యాక్సెసరీస్‌తో జోడించి ధరిస్తూ ఉండాలి. అదెలాగంటే...

డెనిమ్: డెనిమ్‌తో తయారయ్యే బోహో స్కర్ట్‌కు ప్రింటెడ్ బ్లౌజ్‌ను ఎంచుకోవాలి. అలాగే ఈ డ్రెస్‌కు కౌబాయ్ బూట్లు చక్కగా నప్పుతాయి

సాదా: ప్లెయిన్ స్కర్ట్ ఎంచుకుంటే, దానికి ముదురు రంగు టాప్ జోడించాలి. స్లీవ్‌లెస్, బుట్ట చేతుల జాకెట్ సాదా బోహో స్కర్ట్‌కు చక్కగా నప్పుతాయి. చేతికి లెదర్ బ్రేస్‌లెట్, కాళ్లకు బూట్లు, జర్మన్ సిల్వర్ ఆభరణాలు ఈ దుస్తులకు సూటవుతాయి

మిని : బోహో లుక్‌ను మరిపించేలా మిని స్కర్ట్ ధరించాలనుకుంటే, దానికి లెదర్ జాకెట్ మ్యాచ్ చేయాలి. సిల్వర్ జ్యువెలరీ, లెదర్ వాచ్, తోలు చెప్పులు ఈ దుస్తులకు బాగా నప్పుతాయి

ప్రింటెడ్: ప్రింటెడ్ స్కర్ట్ ఎంచుకుంటే, సాదా టాప్ వేసుకోవాలి. ముందరి వైపు గుండీలున్న స్కర్ట్‌కు, క్రాప్ టాప్, బెల్ట్ బాగుంటాయి.





బిజినెస్
విజయవాడ ● బుధవారం 10 డిసెంబరు 2025

manepally Jewellers Pvt. Ltd. trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP Ph: 99120 10888



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,30,090	1,19,250 ▼	1,99,000 ▲
విజయవాడ	1,32,000 ▲	1,23,000 ▲	1,84,700 ▲
విశాఖపట్నం	1,32,120 ▼	1,19,550 ▲	1,99,000 ▲
రాజమండ్రి	1,29,440 ▼	1,18,650 ▼	1,84,000 ▲
ప్రొద్దుటూరు	1,27,300 ▼	1,17,120 ▼	1,76,000 ▼
ముంబై	1,27,970 ▼	1,17,220 ▼	1,78,890 ▼

ఏటా రూ.1.80 లక్షల కోట్ల ఐపీఓలు

ఈ ఏడాది రూ.2.07 లక్షల కోట్ల సమీకరణ ● జేపీ మోర్గాన్ నివేదిక



ముంబై: భారత్‌లో ఏటా ఐపీఓల ద్వారా 2,000 కోట్ల డాలర్ల (సుమారు రూ.1.80 లక్షల కోట్లు) సమీకరణ సాధారణంగా మారిందని అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ దిగ్గజం జేపీ మోర్గాన్ తాజా నివేదిక పేర్కొంది. మరి కొన్నేళ్లపాటు వార్షిక ఐపీఓల నిధుల సమీకరణకు ఇది ప్రామాణిక స్థాయి కానుందని ఈ సంస్థలో ఈక్విటీ మార్కెట్స్ అధిపతి అభినవ్ భారతి మంగళవారం అన్నారు. ఈ ఏడాదిలో కంపెనీల ఆఫరింగ్‌ల విలువ ఇప్పటికే 2,100 కోట్ల డాలర్లకు (సుమారు రూ.1.89 లక్షల కోట్లు) చేరిందని, ఇది గత ఏడాది సాధించిన స్థాయని సంస్థ ఆ నివేదికలో ప్రస్తావించింది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ రూ.10,000 కోట్ల భారీ ఆఫరింగ్ ఈ నెలలోనే పూర్తి కానుంది. వచ్చే 2-3 వారాల్లో మరిన్ని బడా కంపెనీలు ఆఫరింగ్‌కు రానున్నాయి. కాబట్టి, 2025 చివరినాటికి ఐపీఓల మొత్తం విలువ 2,300 కోట్ల డాలర్లకు (రూ.2.07 లక్షల కోట్లు) చేరుకోవచ్చని జేపీ మోర్గాన్ నివేదిక అంచనా వేసింది. అభినవ్ భారతి ఇంకా ఏమన్నారంటే..

● ఐపీఓకు వస్తున్న కంపెనీల్లో దాదాపు 20 శాతం కన్స్యూమర్ టెక్నాలజీ, ఆధునిక వ్యాపార కంపెనీలే. వచ్చే ఐదేళ్లలో ఈ వాటా 30 శాతానికి మించవచ్చు.

● ప్రస్తుతం మార్కెట్లో వేల కోట్ల విలువ చేస్తున్న కనీసం 20 స్టార్టప్‌లు సమీప భవిష్యత్‌లో ఐపీఓకు వచ్చేందుకు సన్నద్ధమవుతున్నాయి.

● 4-5 కంపెనీలు ఐపీఓ ద్వారా 100 కోట్ల డాలర్లకు (రూ.9,000 కోట్లు) పైగా నిధుల సమీకరణకు సిద్ధమవుతున్నాయి. ఈ కంపెనీలన్నీ కలిసి మార్కెట్ నుంచి 800 కోట్ల డాలర్ల వరకు నిధులను సమీకరించే అవకాశాలున్నాయి.

ఐదు ఇష్యూలకు సెబీ ఆమోదం

సప్లై చెయిన్ అసెట్ పూలింగ్ కంపెనీ లీప్ ఇండియా, ఎల్డోరాడో అగ్రిటెక్ సహా ఐదు కంపెనీల ఐపీఓ ప్రతిపాదనలకు సెబీ ఆమోదం తెలిపింది. మోల్బయో డయాగ్నోస్టిక్స్, క్యాటరింగ్/ఫుడ్ రిటైలింగ్ చెయిన్ కంపెనీ ఫుడ్‌లింక్ ఎఫ్ అండ్ బీ హోల్డింగ్స్, వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ సొల్యూషన్స్ కంపెనీ టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. కాగా, ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ, స్కై అల్లాయ్స్ అండ్ పవర్ కంపెనీలు ఐపీఓ పత్రాలను ఉపసంహరించుకున్నాయి.

● పరిశ్రమలకు ఆవిరి, గ్యాస్ సరఫరా చేసే స్టీమ్‌హౌస్ ఇండియా సెబీకి నవీకరించిన ఐపీఓ ముసాయిదా పత్రాలను సమర్పించింది. ఇష్యూ ద్వారా కంపెనీ రూ.425 కోట్లు సమీకరించాలనుకుంటోంది.

● సిటియస్ ట్రాన్స్‌నెట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ ఐపీఓ ద్వారా రూ.1,340 కోట్ల వరకు నిధుల సమీకరణకు అనుమతి కోరుతూ సెబీకి ముసాయిదా పత్రాలు సమర్పించింది.

ఫోర్బ్స్ అండర్ -30లో ఆర్కిన్ గుప్తా



న్యూఢిల్లీ: ఆర్థిక ఆవిష్కరణల్లో 30 ఏళ్లలోపు విజయ సాధకులకు సంబంధించి ఫోర్బ్స్ విడుదల చేసిన వార్షిక జాబితాలో భారత్‌కు చెందిన ఆర్కిన్ గుప్తాకు స్థానం లభించింది. డేటా ఆధారిత పెట్టుబడి ఫ్రేమ్‌వర్క్‌ల అభివృద్ధిలో తన కృషితోపాటు ఆర్థిక ఉత్పత్తుల సృష్టిలో నాయకత్వ పాత్ర పోషించినందుకుగాను గుప్తాను ఈ జాబితాకు ఎంపిక చేసినట్లు ఫోర్బ్స్ పేర్కొంది. పలు ఫైనాన్షియల్ టెక్నాలజీ (ఫిన్‌టెక్) కంపెనీలతో కలిసి పనిచేస్తున్న గుప్తా.. తనకు దక్కిన ఈ గుర్తింపు ఆర్థిక సేవల రంగ నిర్ణయాల్లో సాంకేతికత, అనలిటిక్స్‌కు పెరుగుతున్న ప్రాముఖ్యతను నిదర్శనమని అన్నారు.

శాలరీ సే భాగస్వామ్యంలో సీయూబీ రుపే క్రెడిట్ కార్డు

హైదరాబాద్: ప్రైవేటు రంగంలోని సిటీ యూనియన్ బ్యాంకు వేతన ఆధారిత ఆర్థిక సంక్షేమ వేదిక శాలరీ సే భాగస్వామ్యంలో లెవెల్ అప్ రుపే క్రెడిట్ కార్డును విడుదల చేసింది. ప్రత్యేకంగా వేతనజీవులను ఉద్దేశించి దేశంలో జారీ అయిన తొలి క్రెడిట్ కార్డు ఇదే. ఉద్యోగాల్లోని వృత్తి నిపుణుల వ్యయ ధోరణుల ఆధారంగా వారికి రివార్డులు అందచేస్తారు. రోజువారీ యూపీఐ చెల్లింపులు, ఆన్‌లైన్ లావాదేవీలు, నెలవారీ నిత్యావసర బిల్లులు, ఇన్-స్టోర్ కొనుగోళ్ల రివార్డుల మదింపునకు పరిగణనలోకి వస్తాయి.

కార్వీ ఇన్వెస్టర్ల క్లెయిమ్‌లకు వచ్చే మార్చి 31 వరకు గడువు

హైదరాబాద్‌కు చెందిన దివాలా బ్రోకింగ్ కంపెనీ కార్వీ స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ (కేఎస్‌బీఎల్) ఇన్వెస్టర్లు తమకు సంస్థ నుంచి రావాల్సిన బకాయిలను క్లెయిమ్ చేసుకునేందుకు గడువును వచ్చే ఏడాది మార్చి 31 వరకు పొడిగిస్తున్నట్లు సెబీ ఒక ప్రకటనలో తెలిపింది. ఇందుకోసం గతంలో నిర్దేశించిన గడువు ఈ నెల 31తో ముగియనుంది. కార్వీ బ్రోకింగ్ 95,000 మంది క్లయింట్లకు చెందిన రూ.2,300 కోట్ల విలువైన షేర్లను సొంత అవసరాలకు తాకట్టు పెట్టుకున్న కుంభకోణం 2019లో వెలుగు చూసింది. 2020 నవంబరు 23న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కేఎస్‌బీఎల్‌ను డిఫాల్టర్‌గా ప్రకటించింది.

రెండో రోజూ నష్టాల్లోనే..

● సెన్సెక్స్ 436 పాయింట్లు డౌన్

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. మంగళవారం ట్రేడింగ్ తొలి గంటలో 720 పాయింట్ల వరకు క్షీణించిన సెన్సెక్స్.. మళ్లీ కాస్త కోలుకుని 436.41 పాయింట్ల నష్టంతో దాదాపు రెండు వారాల కనిష్ఠ స్థాయి 84,666.28 వద్ద ముగిసింది. నిఫ్టీ 120.90 పాయింట్లు కోల్పోయి 25,839.65 వద్దకు జారుకుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై నిర్ణయాన్ని బుధవారం ప్రకటించనున్న నేపథ్యంలో అప్రమత్తమైన ఈక్విటీ మదుపరులు ప్రైవేట్ బ్యాంకింగ్, ఆయిల్, ఐటీ రంగ షేర్లలో లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం.

● డాలర్‌తో రూపాయి మారకం విలువ 18 పైసలు పెరిగి రూ.89.87 వద్ద ముగిసింది.

● ఢిల్లీ మార్కెట్లో కిలో వెండి ధర రూ.4,500 తగ్గుదలతో రూ.1,80,500కు దిగివచ్చింది.

నేడే నెఫ్రోప్లస్ ఐపీఓ

డయాలసిస్ సేవల రంగంలోని నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్ మంగళవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.260 కోట్లు సేకరించింది. ఈ కంపెనీ తొలి పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) బుధవారం మార్కెట్లోకి రానుంది. ఎస్‌బీఐ ఎంఎఫ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఎంఎఫ్ సహా 14 కంపెనీలకు ఒక్కోటి రూ.460 ధరకు 56.58 లక్షల షేర్లను కేటాయించినట్టు బీఎస్ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన సర్క్యులర్ తెలిపింది. రూ.871 కోట్ల పరిమాణం గల ఈ ఐపీఓ శుక్రవారంతో ముగుస్తుంది. షేరు ధర శ్రేణిని కంపెనీ రూ.438-460గా నిర్ణయించింది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



10వ తేదీ			
హైదరాబాద్	651	విజయవాడ	670
వరంగల్	653	గోదావరి	650
చిత్తూరు	663	విశాఖపట్నం	640
		డజను గుడ్లు రూ. 90	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	129	విజయవాడ	130
వరంగల్	129	గుంటూరు	135
కరీంనగర్	129	ఒంగోలు	135
మహబూబ్‌నగర్	129	చిత్తూరు	127
కర్నూలు	129	నెల్లూరు	132
విశాఖపట్నం	126	అనంతపురం	132
గోదావరి	130		

రెపో కోత ప్రయోజనం కస్టమర్లకు అందించండి

బ్యాంకర్లతో ఆర్‌బీఐ గవర్నర్



ముంబై: దేశంలో వృద్ధికి ఉత్తేజం కల్పించడం కోసం రెపో రేటు కోత ప్రయోజనాన్ని కస్టమర్లకు అందించాలని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బ్యాంకులకు సూచించారు. మంగళవారం ఆయన ప్రైవేటు, ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎండీ, సీఈఓలతో సమావేశమైన సందర్భంగా ఈ విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి పలు విడతల్లో రెపోరేటును ఆర్‌బీఐ 1.25% మేరకు తగ్గించింది. దాంతో ప్రస్తుతం రెపోరేటు 5.25 శాతానికి దిగి వచ్చింది. ఈ ఏడాది దేశంలో బ్యాంకింగ్ రంగ స్వస్థత, కార్యకలాపాలు నిలకడగా మెరుగయ్యాయని అన్నారు. అయినప్పటికీ అవి నిర్లక్ష్య వైఖరి వీడి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపు ఇచ్చారు. రెపో కోతతో పాటు టెక్నాలజీని విస్తృతంగా వినియోగించడం ద్వారా మధ్యంతర వ్యయాలను తగ్గించి సామర్థ్యాలు పెంచుకోవడం, సుస్థిర వృద్ధికి మద్దతు ఇవ్వడం సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే బ్యాంకులు కస్టమర్ సేవలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలంటూ ఫిర్యాదులను తగ్గించి అంతర్గత వ్యవస్థలను పటిష్ఠం చేసుకోవడంపై దృష్టి సారించాలని మల్హోత్రా సూచించారు.

2035కి ఎంఎఫ్ ఆస్తులు రూ.300 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: రాబోయే దశాబ్ది కాలంలో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమకు అద్భుతమైన వృద్ధి సాధించనుంది. 2035 ఆర్థిక సంవత్సరం నాటికి ఎంఎఫ్ సంస్థల నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏయూమ్) రూ.300 లక్షల కోట్లు దాటవచ్చునని కన్సల్టింగ్ సంస్థ బెయిన్ అండ్ కంపెనీ, ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్ గ్రో సంయుక్త నివేదికలో వెల్లడించాయి. ఇందులో ఈక్విటీ హోల్డింగ్స్ విలువ ఒక్కటే రూ. 250 లక్షల కోట్లకు చేరుకోవచ్చని ఆ నివేదికలో స్పష్టం చేశారు. పెరుగుతున్న రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం, వేగంగా డిజిటల్ మౌలిక సదుపాయాల విస్తరణ, పారదర్శకమైన నియంత్రణలు ఈ భారీ వృద్ధికి దోహదపడనున్నట్లు 'హౌ ఇండియా ఇన్వెస్ట్' పేరు తో విడుదల చేసిన ఆ నివేదికలో తెలిపారు. డెరివేటివ్ మార్కెట్‌లో స్పెక్యులేషన్‌ను తగ్గించేందుకు సెబీ తీసుకున్న కఠిన చర్యలతో రిటైల్ పెట్టుబడుదారులు స్థిరమైన ఈక్విటీలవైపు మళ్లుతున్నారని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాల్లో డిజిటల్ అవగాహనతో 9కోట్ల కొత్త రిటైల్ ఇన్వెస్టర్లు మార్కెట్లోకి అడుగుపెట్టనున్నారని, ఈ పెట్టుబడుల్లో చిన్న మొత్తాలే ప్రధానంగా ఉండొచ్చని అంచనా.

12 నుంచి విజయవాడలో బిజినెస్ ఎక్స్‌పో

● 160కి పైగా స్టాల్స్, స్టార్టప్ పెవిలియన్ల ఏర్పాటు



అమరావతి(ఆంధ్రజ్యోతి): ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బిజినెస్ ఎక్స్‌పో-2025'ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య (ఏపీ ఛాంబర్స్) చైర్మన్ పొట్లూరి భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ బీ రాజశేఖర్ తెలిపారు. ఈ ఎక్స్‌పోలో వివిధ రంగాలకు చెందిన 160కి పైగా స్టాల్స్‌తోపాటు, స్టార్టప్ పెవిలియన్లు, కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని వారు విలేకరులకు తెలిపారు. వ్యాపార అవకాశాలు, వ్యవస్థాపకత, ఆయా రంగాల వారీగా టెక్నాలజీ, నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్‌కు ప్రాధాన్యమిస్తూ పారిశ్రామిక నిపుణులతో ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో తయారీ రంగం, ఎంఎస్ఎంఈ రంగంలో పోటీతత్వం, పర్యాటకం, కొత్త పోకడలు, సవాళ్లు, సన్‌రైజ్ సెక్టార్లు, వృద్ధి, పెట్టుబడి మార్గాలు, అగ్రి వ్యాల్యూ చైన్స్, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రి టెక్ ఇన్నోవేషన్, మౌలిక సదుపాయాలు, పోర్ట్ ఆధారిత వృద్ధి, లాజిస్టిక్స్ ప్రయోజనాలు, మహిళా సాధికారత, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ తదితర అంశాలపై చర్చలు జరుగుతాయని వివరించారు.

వచ్చాడు.. గెలిపించాడు!

హార్దిక్ ఆల్‌రౌండ్ షో

సఫారీలు 74 రన్స్‌కే ఆలౌట్

తొలి టీ20లో భారత్ ఘన విజయం



హార్దిక్ పాండ్యా (28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 59 నాటౌట్)

కటక్: టీ20 ప్రపంచకప్ సన్నాహకాలను డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు ఘనంగా ఆరంభించింది. గాయంతో సుదీర్ఘ బ్రేక్ తర్వాత బరిలోకి దిగిన హార్దిక్ పాండ్యా (28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 59 నాటౌట్) అజేయ అర్ధసెంచరీతో చెలరేగగా.. ఆ తర్వాత బౌలర్లు మూకుమ్మడిగా దక్షిణాఫ్రికాపై విరుచుకుపడ్డారు. దీంతో మంగళవారం జరిగిన ఈ తొలి టీ20లో సూర్య సేన 101 పరుగులతో భారీ విజయం అందుకుంది. తద్వారా ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యం సాధించింది. ముందుగా భారత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 175 పరుగులు చేసింది. తిలక్ (26), అక్షర్ (23) ఫర్వాలేదనిపించారు. పేసర్లు ఎన్‌గిడికి 3, సిపమ్లాకు 2 వికెట్లు లభించాయి. ఛేదనలో సౌతాఫ్రికా 12.3 ఓవర్లలో 74 పరుగులకే కుప్పకూలింది. బ్రెవిస్ (22) టాప్ స్కోరర్. అర్ష్‌దీప్, బుమ్రా, వరుణ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా హార్దిక్ పాండ్యా నిలిచాడు.

వికెట్ల జాతర: లక్ష్య ఛేదనలో సఫారీలు తొలి ఓవర్ నుంచే తడబడ్డారు. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శన ముందు నిలవలేకపోయారు. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోగా.. బ్రెవిస్ ఒక్కడే కాస్త ఫర్వాలేదనిపించాడు. భారత్ తరఫున బౌలింగ్‌కు దిగిన ఆరుగురు కూడా వికెట్లు తీశారు. 50 పరుగులకే సగం జట్టు పెవిలియన్‌కు చేరడంతో దక్షిణాఫ్రికా మరిక కోలుకోలేకపోయింది. పేసర్ అర్ష్‌దీప్ ఇన్నింగ్స్ రెండో బంతికే డికాక్ (0) వికెట్ తీయగా, పవర్‌ప్లేలో స్టబ్స్ (14), మార్‌క్రమ్ (14) కూడా వెనుదిరిగారు. ఈ దశలో బ్రెవిస్‌తో పాటు యాన్సెన్ (12) ఎదురుదాడికి దిగే ప్రయత్నం చేసినా అప్పటికే మ్యాచ్ చేజారింది. కేవలం ఆరు పరుగుల వ్యవధిలోనే చివరి ఐదు వికెట్లు కోల్పోయిన సౌతాఫ్రికా కనీసం వంద పరుగులైనా చేయలేక ఆటను ముగించింది.

హార్దిక్ అదుర్స్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఇన్నింగ్స్‌లో హార్దిక్ ధనాధన్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మ్యాచ్ ప్రాక్టీస్ పెద్దగా లేకపోయినా అదిరే స్ట్రోక్‌ప్లేతో సఫారీ బౌలర్లను సునాయాసంగా ఆడేశాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా తను మాత్రం ఎడాపెడా బౌండరీలతో ఆఖరి ఆరు ఓవర్లలో 71 పరుగులు అందించి భారీ స్కోరుకు తోడ్పడ్డాడు. పేసర్ ఎన్‌గిడి తొలి ఓవర్‌లో ఓపెనర్ గిల్ (4), మూడో ఓవర్‌లో కెప్టెన్ సూర్య (11)ను అవుట్ చేయగా 17 రన్స్‌కే జట్టు రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో మరో ఓపెనర్ అభిషేక్ (17)-తిలక్ జోడీ మూడో వికెట్‌కు 31 పరుగులు జోడించింది. భారీ షాట్లు ఆడలేకపోయిన అభిషేక్ ఏడో ఓవర్‌లో వెనుదిరిగాడు. అయితే క్రీజులో ఇద్దరు ఎడమచేతి బ్యాటర్లను ఉంచాలనే లక్ష్యంతో హార్దిక్‌కన్నా ముందు అక్షర్‌ను పంపినా తను వేగం చూపలేదు. నిదానంగా ఆడిన తిలక్‌ను 12వ ఓవర్‌లో ఎన్‌గిడి అవుట్ చేశాడు. అప్పటికి స్కోరు 78/4. ఈ పరిస్థితిలో 150 కూడా కష్టమే అనిపించినా హార్దిక్ రాకతో సీన్ మారింది. తానెదుర్కొన్న తొలి నాలుగు బంతుల్లోనే రెండు సిక్సర్లు బాది స్టేడియంలో జోష్ నింపాడు. అక్షర్ 14వ ఓవర్‌లో వెనుదిరగ్గా, అటు పాండ్యా మాత్రం ధాటిని ఆపలేదు. నోకియా ఓవర్‌లో రెండు ఫోర్లు బాదగా, అటు దూబే (11) సైతం ఎన్‌గిడి ఓవర్‌లో మరో రెండు ఫోర్లతో సహకరించాడు. ఐదో వికెట్‌కు వీరి మధ్య 33 పరుగులు జత చేరాయి. 19వ ఓవర్‌లో హార్దిక్ 6,4.. జితేశ్ (10 నాటౌట్) 6తో 18 రన్స్ వచ్చాయి. ఇక ఆఖరి ఓవర్‌లో 6,4తో హార్దిక్ 25 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసి స్కోరును 170 దాటించాడు.

> మూడు ఫార్మాట్లలోనూ వంద వికెట్లు పూర్తి చేసిన ఏకైక భారత బౌలర్‌గా బుమ్రా. ఓవరాల్‌గా ఐదో బౌలర్. అలాగే అర్ష్‌దీప్ తర్వాత
>
> **1** టీ20ల్లో 100+ వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు.
>
> భారత్ తరఫున టీ20ల్లో వేగంగా వెయ్యి పరుగులు పూర్తి చేసిన యంగెస్ట్ బ్యాటర్ (23 ఏళ్లు)గా తిలక్ వర్మ. అభిషేక్ (25)ను అధిగమించాడు.
>
> టీ20ల్లో తమ అత్యల్ప స్కోరు (74) నమోదు చేసిన దక్షిణాఫ్రికా.
>
> **4** టీ20ల్లో ఎక్కువ సిక్సర్లు (100) బాదిన నాలుగో భారత బ్యాటర్‌గా హార్దిక్. రోహిత్ (205), సూర్య (155), విరాట్ (124) ముందున్నారు.

స్కోరుబోర్డు

భారత్: అభిషేక్ (సి) యాన్సెన్ (బి) సిపమ్లా 17, గిల్ (సి) యాన్సెన్ (బి) ఎన్‌గిడి 4, సూర్య (సి) మార్‌క్రమ్ (బి) ఎన్‌గిడి 12, తిలక్ (సి) యాన్సెన్ (బి) ఎన్‌గిడి 26, అక్షర్ (సి) ఫెరీరా (బి) సిపమ్లా 23, హార్దిక్ (నాటౌట్) 59, దూబే (బి) ఫెరీరా 11, జితేశ్ (నాటౌట్) 10; **ఎక్స్‌ట్రాలు: 13; మొత్తం: 20 ఓవర్లలో 175/6. వికెట్ల పతనం:** 1-5, 2-17, 3-48, 4-78, 5-104, 6-137. **బౌలింగ్:** ఎన్‌గిడి 4-0-31-3, యాన్సెన్ 4-0-23-0, సిపమ్లా 4-0-38-2, నోకియా 4-0-41-0, కేశవ్ 2-0-25-0, ఫెరీరా 2-0-13-1.

దక్షిణాఫ్రికా: డికాక్ (సి) అభిషేక్ (బి) అర్ష్‌దీప్ 0, మార్‌క్రమ్ (బి) అక్షర్ 14, స్టబ్స్ (సి) జితేశ్ (బి) అర్ష్‌దీప్ 14, బ్రెవిస్ (సి) సూర్య (బి) బుమ్రా 22, మిల్లర్ (సి) జితేశ్ (బి) హార్దిక్ 1, ఫెరీరా (సి) జితేశ్ (బి) వరుణ్ 5, యాన్సెన్ (బి) వరుణ్ 12, కేశవ్ (సి) జితేశ్ (బి) బుమ్రా 0, నోకియా (బి) అక్షర్ 1, సిపమ్లా (సి) అభిషేక్ (బి) దూబే 2, ఎన్‌గిడి (నాటౌట్) 2, **ఎక్స్‌ట్రాలు: 1; మొత్తం: 12.3 ఓవర్లలో 74 ఆలౌట్. వికెట్ల పతనం:** 1-0, 2-16, 3-40, 4-45, 5-50, 6-68, 7-68, 8-70, 9-72, 10-74. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 2-0-14-2, బుమ్రా 3-0-17-2, వరుణ్ 3-1-19-2, అక్షర్ 2-0-7-2, హార్దిక్ 2-0-16-1, దూబే 0.3-0-1-1.

మెస్సీ ర్యాంప్ వాక్..

● సువారెజ్, జాన్ అబ్రహాం కూడా..
● తారాతోరణం కనువిందు



మూడు రోజుల పర్యటనలో దేశం నలుదిక్కులను మెస్సీ చుట్టేయనున్నాడు. కోల్‌కతాలో తన భారీ విగ్రహాన్ని ఆవిష్కరించనుండగా.. భాగ్యనగరంలో ఫుట్‌బాల్ మ్యాచ్‌తో ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించనున్నాడు. తర్వాతి రోజు ముంబై ఫ్యాషన్ షోలో ర్యాంప్ వాక్..చివరగా ఢిల్లీలో మోదీని కలిసిన అనంతరం గ్రాండ్‌గా భారత్‌కు బై..బై!

సువారెజ్

3 రోజుల్లో.. హైదరాబాద్‌కు

కోల్‌కతా: భారత పర్యటనలో భాగంగా అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ ఓ ఫ్యాషన్ షోలో పాల్గొననున్నాడు. స్వచ్ఛంద సంస్థ కోసం విరాళాల సేకరణలో భాగంగా ఆదివారం ముంబైలో ఈ ర్యాంప్ వాక్‌ను ఏర్పాటు చేసినట్టు ప్రమోటర్ దత్తా మంగళవారమిక్కడ తెలిపాడు. ముంబై లెగ్‌ను వాంఖడే స్టేడియంలో 14వ తేదీ సాయంత్రం 5 నుంచి షెడ్యూల్ చేశారు. 45 నిమిషాల పాటు సాగే ఫ్యాషన్ షోలో ఉరుగ్వే మాజీ స్ట్రయికర్ లూయిస్ సువారెజ్, అర్జెంటీనా మిడ్‌ఫీల్డర్ రోడ్రిగో డి పాల్‌తో కలసి మెస్సీ ర్యాంప్ వాక్ చేయనున్నట్టు దత్తా చెప్పాడు. ప్రముఖ క్రికెటర్లు, మోడల్స్‌తో పాటు బాలీవుడ్ నటులు టైగర్, జాకీ ష్రాఫ్, జాన్ అబ్రహాం కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అంతేకాకుండా స్పానిష్ మ్యూజిక్ షోలో కూడా సువారెజ్ భాగం కానున్నాడు. 2022 వరల్డ్‌కప్‌నకు సంబంధించిన మెస్సీ జ్ఞాపికలను వేలానికి ఉంచే చాన్సుంది.

70 అడుగుల విగ్రహావిష్కరణ..

వాస్తవంగా మెస్సీ మూడు రోజుల పర్యటన కోల్‌కతా నుంచి ఆరంభం కానుంది. శుక్రవారం అర్ధ రాత్రి అతడు ఇక్కడకు చేరుకోనున్నాడు. శ్రీభూమిలో ఏర్పాటు చేసిన 70 అడుగుల తన విగ్రహాన్ని మెస్సీ ఆవిష్కరించాల్సి ఉంది. కానీ, భద్రతా పరమైన కారణాల రీత్యా హోటల్ నుంచే వర్చువల్‌గా మెగా విగ్రహాన్ని మెస్సీ ఆవిష్కరించనున్నాడు. ఫైబర్ గ్లాస్‌తో నిర్మిస్తున్న ఈ విగ్రహం కోసం దాదాపు రెండు నెలలుగా కార్మికులు శ్రమిస్తున్నారు. శనివారం ఉదయం 9.30 నుంచి 10.30 వరకు అతిథుల మీట్ అండ్ గ్రీట్ జరగనుండగా.. అర్జెంటీనా-భారత్ ఫుడ్‌ఫెస్టివల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. తర్వాత మెస్సీ సాల్ట్ లేక్ స్టేడియం చేరుకోనున్నాడు. ఇక్కడ భారీ చిత్రాన్ని కూడా మెస్సీకి బహూకరించే అవకాశం ఉందని దత్తా చెప్పాడు. ఆ తర్వాత 2 గంటలకు హైదరాబాద్ పయనమవుతాడని తెలిపాడు. సౌత్ టూర్‌లో భాగంగా రాత్రి 7 గంటలకు ఉప్పల్‌లో జరిగే 'గోట్‌కప్'లో మెస్సీ పాల్గొననున్నాడు. 7-7 సెలెబ్రిటీ మ్యాచ్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలసి మెస్సీ ఆడనున్నాడు. మెస్సీ రాకను పురస్కరించుకొని సంగీత విభావరిని కూడా ఏర్పాటు చేశారు.

> **ఆఖర్లో మోదీని కలసి..**
>
> టూర్ ముగింపులో భాగంగా సోమవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని మెస్సీ కలుసుకోనున్నాడు. మెనిర్వా అకాడమీ యూత్ టీమ్‌ను కూడా లియోనెల్ సన్మానించనున్నాడు. 9 మంది సభ్యుల సెలెబ్రిటీ మ్యాచ్‌లో కూడా పాల్గొనే చాన్సుంది.

చెస్ చాంపియన్ ప్రణీత్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రోమ్ సిటీ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ మాస్టర్స్ టైటిల్‌ను తెలుగు గ్రాండ్‌మాస్టర్ ప్రణీత్ కైవసం చేసుకున్నాడు. ఇటలీలోని రోమ్‌లో జరిగిన ఈ పోటీల్లో తొమ్మిది రౌండ్లు ముగిసేసరికి ప్రణీత్ ఏడు విజయాలు, రెండు డ్రాలతో 8 పాయింట్లు సాధించి టాప్‌లో నిలిచాడు.

టీమిండియాలోకి కమలిని, వైష్ణవి

న్యూఢిల్లీ: యువ క్రికెటర్లు కమలిని, వైష్ణవి శర్మలకు టీమిండియాలో స్థానం లభించింది. వచ్చే నెలలో శ్రీలంకతో జరిగే ఐదు టీ20ల సిరీస్‌కు మంగళవారం ప్రకటించిన భారత జట్టులో వీరికి చోటు దక్కింది.

జట్టు: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), స్మృతి మంధాన, దీప్తి శర్మ, స్నేహ రాణా, జెమీమా, షఫాలీ, హర్లీన్, అమన్‌జోత్, అరుంధతి రెడ్డి, క్రాంతి, రేణుక సింగ్, రిచా ఘోష్, కమలిని, శ్రీచరణి, వైష్ణవి.

మినీ వేలానికి 350 మంది

● డికాక్ మళ్లీ ఐపీఎల్‌లో?
● గ్రీన్ కోసం డిమాండ్



ముంబై: ఐపీఎల్ మినీ వేలం కోసం 350 మంది ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ సిద్ధం చేసింది. ఈ నెల 16న దుబాయ్‌లో ఈ వేలం జరగనుంది. మొత్తం 1390 మంది క్రికెటర్లు వేలం కోసం పేర్లు నమోదు చేసుకోగా.. 1005 మందికి తగ్గించిన బీసీసీఐ మరింతగా వడపోసి 350కి కుదించింది. వీరిలో 240 మంది భారతీయులు కాగా.. 110 మంది విదేశీ ఆటగాళ్లు. అయితే, రిటైర్మెంట్‌ను వెనక్కితీసుకొని వన్డేలు, టీ20లు ఆడుతున్న దక్షిణాఫ్రికా వికెట్ కీపర్-బ్యాటర్ క్వింటన్ డికాక్ పేరు కూడా వేలానికి రానుండడం విశేషం. తొలుత జాబితాలో అతడి పేరు లేకపోయినా.. ఓ ఫ్రాంచైజీ ఒత్తిడితో చేర్చినట్టు తెలుస్తోంది. డికాక్ కనీసధర రూ. కోటి కాగా.. 2021లో ఐపీఎల్ ఆడిన ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ పేరు రూ. 2 కోట్ల కేటగిరీలో ఉండడం అందరినీ ఆశ్చర్యపర్చింది. ఈ వేలంద్వారా ఖాళీగా ఉన్న 77 స్థానాలను భర్తీ చేయనుండగా.. అందులో 31 విదేశీ ప్లేయర్ల కోసం ఉద్దేశించినవి. కాగా, కనీస ధర రూ. 2 కోట్ల కేటగిరీలో 40 మంది పేర్లు నమోదు చేసుకోగా.. కోల్‌కతా వదిలేసిన వెంకటేష్ అయ్యర్, రవి బిష్ణోయ్ మాత్రమే ఈ జాబితాలో ఉన్న భారత ప్లేయర్లు. కామెరూన్ గ్రీన్ భారీ ధర పలికే అవకాశం ఉంది. కాగా పృథ్వీ షా మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోనుండగా.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆకట్టుకొంటున్న దేశవాళీ ప్లేయర్లు కునాల్ చండేలా, అశోక్ కుమార్‌పై ఫ్రాంచైజీలు ఆసక్తి ప్రదర్శించే అవకాశం ఉంది. లివింగ్ స్టోన్, జేమీ స్మిత్, అట్కిన్సన్, బెన్ డకెట్ ఇలా 21 మంది ఇంగ్లండ్ ఆటగాళ్లు వేలంలో పాల్గొననున్నారు. మాథ్యూ షార్ట్, జోష్ ఇంగ్లిస్, నోకియా, ఎన్‌గిడి, షాయ్ హోప్, రోస్టన్ చేజ్, అల్జరీ జోసెఫ్, హసరంగ, రచిన్ రవీంద్ర లాంటి విదేశీ ప్లేయర్లకు డిమాండ్ నెలకొనే అవకాశం ఉంది. వేలంలో పాల్గొనే ఫ్రాంచైజీల్లో అత్యధికంగా కోల్‌కతా రూ. 64.3 కోట్లు, చెన్నై రూ. 43.4 కోట్లు, సన్‌రైజర్స్ రూ. 25.5 కోట్ల పర్స్ కలిగి ఉన్నాయి.

రాష్ట్రంలో డీఈవోల బదిలీలు

- పలు జిల్లాల విద్యాశాఖ అధికారులకు స్థానచలనం
- మరికొందరికి డీఈవోలుగా పూర్తి అదనపు బాధ్యతలు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పలువురు జిల్లా విద్యాశాఖాధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మరికొందరికి డీఈవోలుగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారిగా ఎ.రవిబాబు నియమితులయ్యారు. ఈయన అదే జిల్లా డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టరుగా పని చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డీఈవో పి.బ్రహ్మాజీరావును పార్వతీపురం మన్యం జిల్లా డీఈవోగా బదిలీ చేశారు. విజయనగరంలోని డైట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న కె.రామకృష్ణారావుకు అల్లూరి జిల్లా డీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. కోనసీమ డీఈవో ఆఫీసు అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేస్తున్న పి.నాగేశ్వరరావుకు అదే జిల్లా డీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడి డీఈవో ఎస్.కె.సలీం బాషాను గుంటూరు డీఈవోగా బదిలీ చేశారు. గుంటూరు డీఈవో సి.వి.రేణుకను ప్రకాశం డీఈవోగా పంపించారు. ప్రకాశం డీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న బోయపాలెం డైట్ కాలేజీ సీనియర్ లెక్చరర్ ఎ.కిరణ్‌కుమార్‌ను ఆ బాధ్యతల నుంచి రిలీవ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో డీఈవోగా పనిచేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ యు.వి.సుబ్బారావును కృష్ణా జిల్లా డీఈవోగా నియమించారు. ఆ స్థానంలో ఉన్న పి.వి.జె.రామారావును గుంటూరు జిల్లా బోయపాలెంలోని డైట్ ప్రిన్సిపాల్‌గా నియమించారు. దీంతోపాటు పల్నాడు జిల్లా డీఈవోగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇప్పటి వరకు గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ ప్రిన్సిపాల్‌గా, పల్నాడు జిల్లా డీఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహించిన ఎల్.చంద్రకళను కృష్ణా జిల్లా అంగలూరు డైట్ ప్రిన్సిపాల్‌గా నియమించడంతోపాటు ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారికగా అదనపు బాధ్యతలు అప్పగించారు. బాపట్ల జిల్లాలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సింగ్ శ్రీనివాస్‌కు అదే జిల్లా డీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో ఉన్న ఎస్.పురుషోత్తమ్‌ను రిలీవ్ చేశారు. బుక్కపట్నంలోని డైట్ సీనియర్ లెక్చరర్ కె.రాజేంద్రప్రసాద్‌కు చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు ఇక్కడ బాధ్యతలు నిర్వర్తించిన బి.వరలక్ష్మిని చిత్తూరు జిల్లా కార్వేటినగర్‌లోని డైట్‌కు రెగ్యులర్ ప్రిన్సిపల్‌గా నియమించారు. భీమునిపట్నంలోని డైట్ సీనియర్ లెక్చరర్ ఎల్.సుధాకర్‌కు కర్నూలు డీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వర్తించిన ఎస్.శామ్యూల్ పాల్‌ను రిలీవ్ చేశారు.

రాష్ట్రానికి 8 మంది కొత్త ఐఏఎస్‌లు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఎనిమిది మంది ఆలిండియా సర్వీసెస్ అధికారులను కేటాయించింది. 2024 బ్యాచ్‌కు చెందిన 179 మంది ఐఏఎస్‌ల్లో ఏపీకి ఎనిమిది మందిని ఎంపిక చేసింది. మన రాష్ట్రానికే చెందిన బన్నా వెంకటేష్, ఏ.ఆర్.పవన్‌తేజ, తెలంగాణకు చెందిన కె.ఆదిత్యశర్మ, చింతకింది శ్రవణ్‌కుమార్ రెడ్డి, హరిఓం పాండియా (రాజస్థాన్), నమ్రతా అగర్వాల్ (హరియాణా), ప్రియ (ఢిల్లీ), సుయష్‌కుమార్ (ఉత్తరప్రదేశ్)లను ఏపీకి కేటాయించింది. వారు శిక్షణ అనంతరం ఏపీలో రిపోర్టు చేయనున్నారు.

నేటి నుంచి టెట్ పరీక్షలు

- 133 కేంద్రాలు.. 2.71 లక్షల మందికి పైగా అభ్యర్థులు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. టెట్‌కు 2,71,692 మంది దరఖాస్తు చేసుకోగా 96.25 శాతం మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ నెల 21 వరకు రోజూ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. రాష్ట్రంలో 133 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, అభ్యర్థుల వివరాల్లో పొరపాట్లు ఉంటే వాటిని పరీక్షా కేంద్రంలో సరిదిద్దుకునే అవకాశం ఉందని టెట్ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆధార్, ఓటరు ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఏదైనా ఒక గుర్తింపు కార్డును పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు.

అన్నవరం ఈవోగా త్రినాథ్‌రావు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): దేవదాయశాఖ మల్టీజోన్-1 జాయింట్ కమిషనర్‌గా ఉన్న వి.త్రినాథ్‌రావుకు అన్నవరం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో)గా ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఈవోగా ఉన్న వి.సుబ్బారావును, ఇచ్చిన గడువు పూర్తి కావడంతో తిరిగి రెవెన్యూ శాఖకు పంపించారు. ఆయన రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ.. అన్నవరం ఈవోగా వచ్చారు.

సిలికానాంధ్ర తెలుగు లఘుచిత్రాల పోటీ

(డాలస్ నుంచి కిలారు గోకుల్ కృష్ణ)

వచ్చే ఏడాది ఆగస్టు 7,8,9 తేదీల్లో కాలిఫోర్నియాలో నిర్వహించనున్న సిలికానాంధ్ర సంస్థ రజతోత్సవాన్ని పురస్కరించుకొని 'అంతర్జాతీయ వెండి తెర వైభవం' పేరిట తెలుగు లఘుచిత్రాల పోటీ నిర్వహించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కూచిభొట్ల ఆనంద్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సోమవారం నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈ పోటీలో పాల్గొనేందుకు నమోదు చేసుకోవొచ్చునని పేర్కొన్నారు. జూన్ 15న విజేతలను ప్రకటించి రజతోత్సవ వేదికపై బహుమతులను అందజేస్తామని వెల్లడించారు. ప్రథమ బహుమతి రూ.వెయ్యి డాలర్లు, రెండో బహుమతి 500 డాలర్లు అందజేస్తారు. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా ఈ పోటీలో పాల్గొనవచ్చు. మరింత సమాచారం కోసం shortfilmfestival@SILICONANDHRA.ORG అనే ఈ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

అమరావతిలో ఎన్‌ఎఫ్‌ఎస్‌యూ



సీఎం చంద్రబాబుకు ప్రతిపాదనలు ఇచ్చాం

- భూములు అప్పగిస్తే వెంటనే కార్యకలాపాలు
- కీలక కేసుల్లో దర్యాప్తు సంస్థలకు సహకారం: వీసీ వ్యాస్

(అహ్మదాబాద్ నుంచి ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

తూర్పు ఆఫ్రికా దేశం ఉగాండాలో వేలాది మంది జనం మధ్యలో ఉన్న ఓ వ్యక్తిని దుండగుడు కాల్చి చంపాడు. రద్దీగా ఉన్న ఆ ప్రాంతంలో తనను ఎవరూ గుర్తుపట్టలేరన్న ధీమాతో తాపీగా ఇంటికి వెళ్లిపోయాడు. హంతకుడి ఆచూకీ కనిపెట్టడంలో విఫలమైన ఉగాండా పోలీసులు నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్‌ఎఫ్‌ఎస్‌యూ)ను సంప్రదించారు. ఈ కేసును సవాలుగా తీసుకున్న వర్సిటీ అధికారులు.. ఘటన జరిగిన ప్రాంతంతో పాటు చుట్టుపక్కల పరిసరాల్లోని సీసీ టీవీ ఫుటేజీలను పలుమార్లు విశ్లేషించి, అనుమానితుల జాబితాను సిద్ధం చేశారు. వారిలో ఎరుపు రంగు దుస్తులు ధరించిన ఓ వ్యక్తి కదలికలు సందేహాస్పదంగా ఉండటంతో అతడిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. హత్య జరిగిన సమయంలో అతను ధరించిన దుస్తుల నుంచి సేకరించిన డీఎన్‌ఏను, నిందితుడి డీఎన్‌ఏతో పోల్చిచూడటం ద్వారా హంతకుడి ఆచూకీని గుర్తించారు. శ్రీనగర్, ఢిల్లీలో ఉగ్రవాదుల కాల్పుల కేసుల్లోనూ ఈ వర్సిటీ బృందాలు నిందితులను గుర్తించాయి. ఎన్‌ఎఫ్‌ఎస్‌యూ సాధించిన విజయాల్లో ఇవి కొన్ని మాత్రమే. ఇటువంటి ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీ త్వరలో ఏపీ రాజధాని అమరావతిలోనూ ఏర్పాటు కానుంది. దీనికి కేంద్ర హోంశాఖ ఇప్పటికే ఆమోదం తెలిపిందని వ్యవస్థాపక వైస్ చాన్సలర్ జేఎం వ్యాస్ చెప్పారు. గుజరాత్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వైజ్ఞానిక రంగం, విద్య తదితరాలపై అధ్యయనం చేసేందుకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) తరఫున అమరావతి నుంచి మీడియా ప్రతినిధుల బృందం అక్కడకు వెళ్లింది. ఈ బృందం రెండో రోజు పర్యటనలో భాగంగా మంగళవారం గాంధీనగర్‌లోని ఎన్‌ఎఫ్‌ఎస్‌యూను సందర్శించింది. ఈ సందర్భంగా బృందం ప్రతినిధులతో వర్సిటీ వీసీ వ్యాస్ మాట్లాడారు. అమరావతిలో జాతీయ ఫోరెన్సిక్ సైన్సెస్ వర్సిటీ ఏర్పాటుకు సంబంధించి సీఎం చంద్రబాబుకు ప్రతిపాదనలు ఇచ్చామని చెప్పారు. శాశ్వతంగా భూములు కేటాయించేలోగా తాత్కాలికంగా తమకు భూములు అప్పగిస్తే వెంటనే కార్యకలాపాలు ప్రారంభిస్తామని వ్యాస్ స్పష్టం చేశారు. "ప్రధాని మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో 2008లో గాంధీనగర్ ఫోరెన్సిక్ వర్సిటీని ఏర్పాటు చేశారు. 11ఏళ్ల తర్వాత దీన్ని జాతీయ ఫోరెన్సిక్ సైన్సెస్ వర్సిటీగా మార్పు చేశారు. ఈ వర్సిటీ మాత్రం కేంద్ర హోంశాఖ నియంత్రణలో ఉంటుంది" అని వ్యాస్ తెలిపారు. "హత్యలు, బాంబు పేలుళ్ల ఘటనల్లో ఆధారాల సేకరణ, దర్యాప్తునకు మాత్రమే ఎన్‌ఎఫ్‌ఎస్‌యూ పరిమితం కాలేదు. ప్రస్తుతం ఫోరెన్సిక్ విభాగంలో 72 కోర్సులు అందిస్తోంది" అని వీసీ వెల్లడించారు.

వైద్యుల్లో జవాబుదారీతనం పెరగాలి

ప్రజలకు నాణ్యమైన సేవలందించాలి

- విభాగాధిపతులే దీనికి బాధ్యత వహించాలి
- ఆరోగ్యశాఖపై సమీక్షలో మంత్రి సత్యకుమార్


మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనం నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్

అమరావతి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య రంగంలో ఏడాదిన్నరలోనే కొంత మార్పు తీసుకురాగలిగామని, కానీ.. చేయాల్సింది ఇంకా ఉందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనంలో ఆరోగ్యశాఖ విభాగాధిపతులతో మంగళవారం ఆయన 3 గంటల పాటు సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయిన సందర్భంగా ఆరోగ్యశాఖ పనితీరు, ఫలితాలను సమీక్షించారు. వైద్యులు, ఇతర సిబ్బంది బాధ్యతతో, జవాబుదారీతనంతో ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని కోరారు. దీనికి విభాగాధిపతులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఇటీవల కొందరు ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్య ధోరణిపై వచ్చిన వార్తల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్లు చేసి బ్లేడ్లు దేహాల్లోనే వదిలేయడం, రోగులకు సరిపడని ఇంజక్షన్లు ఇవ్వడం, గంటల తరబడి వారిని పట్టించుకోకపోవడం, రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించడం వంటి ధోరణిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వాస్పత్రులపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుందని, ఇవి పునరావృతం కాకూడదని హెచ్చరించారు. డీఎంహెచ్‌వోలు, డీసీహెచ్‌ఎస్‌ల పనితీరును మంత్రి ఆక్షేపించారు. తమ బాధ్యతల పట్ల అవగాహన లేనట్లు వ్యవహరిస్తున్నారని, దీనికి అడ్డుకట్ట వేయాలని డీహెచ్‌ను ఆదేశించారు. జీజీహెచ్‌ల సూపరింటెండెంట్లు, అడ్మినిస్ట్రేటర్ల మధ్య సమన్వయ లోపం ఉండకూడదన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న స్క్రబ్ టైఫస్ కేసుల గురించీ మంత్రి ఆరా తీశారు. స్క్రబ్ టైఫ్ నివారణ, చికిత్స పద్ధతులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

11 డ్రగ్ భవనాలు ప్రారంభం

రాష్ట్రవ్యాప్తంగా రూ.11.12 కోట్లతో కొత్తగా నిర్మించిన 11 ఔషధ పరిపాలనా భవనాలు, టెస్టింగ్ ల్యాబ్‌లను మంత్రి సత్యకుమార్ మంగళవారం ప్రారంభించారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనం నుంచి ఆయన వర్చువల్‌గా పాల్గొనగా... స్థానిక ఎమ్మెల్యేల ఆయా భవనాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో వీటి నిర్మాణాలు పూర్తి చేసినట్లు చెప్పారు. కొత్తగా ప్రారంభించిన ల్యాబ్‌ల్లో రూ.6 కోట్ల వ్యయంతో అత్యాధునిక పరికరాలు సమకూర్చనున్నామని చెప్పారు. ఔషధ నియంత్రణ పరిపాలనా శాఖలో ఖాళీగా ఉన్న ఎనలిస్టులు, ఇతర పోస్టులను మెడికల్ సర్వీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 152 మందుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడితే 148 షాపుల్లో ఏదో ఒక లోపం కనిపించిందని వెల్లడించారు. కొందరు విధి నిర్వహణలో ప్రలోభాలకు లోనవుతున్నారని తెలిసిందని, అవినీతికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

పాడేరుకు 100 ఎంబీబీఎస్ సీట్లు..

పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి పూర్తిస్థాయిలో 100 ఎంబీబీఎస్ సీట్ల ప్రవేశాలకు జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) ముందస్తుగానే అనుమతించిందని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. సంబంధిత అధికారుల్లో సమన్వయ లోపం కారణంగా ప్రస్తుత విద్యా సంవత్సరానికి 50 సీట్లు కోల్పోయామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాతో చర్చించామని, వచ్చే ఏడాది మరో 50 ఎంబీబీఎస్ సీట్లకు అనుమతులు కూడా ఈ ఏడాదే ఇచ్చారని చెప్పారు. పిడుగురాళ్లలో కేంద్ర ప్రాయోజిత పథకం కింద చేపట్టిన వైద్య కళాశాలలో 2026-27లో ఎంబీబీఎస్ ప్రవేశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని డీఎంఈని ఆదేశించారు. ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో చేపడుతున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల వైద్య కళాశాలల్లో 2026-27లో ఎంబీబీఎస్ ప్రవేశాలకు చర్యలు చేపట్టాలని కోరారు. సమీక్షలో కమిషనర్ వీరపాండియన్, ఎండీ గిరీషా, డీఎస్‌హెచ్ చక్రధర్‌బాబు, వైద్య సేవ ట్రస్ట్ సీఈవో దినేష్‌కుమార్, ఏపీ శాక్స్ ఎండీ నీలకంఠారెడ్డి, డీఎం డా.రఘునందన్, డీహెచ్ పద్మావతి పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి

- హోంమంత్రిని కోరిన బాధితుల సంఘం
- సచివాలయంలో వంగలపూడి అనిత సమీక్ష

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): అగ్రిగోల్డ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం డిమాండ్ చేసింది. 14 వేల మంది బాధితులు స్థలాలు, పొలాలు కొనుగోలు చేయగా, వాటిని అటాచ్‌మెంట్లు చేశారని, వాటిని కేసుల నుంచి తప్పించాలని విజ్ఞప్తి చేసింది. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అగ్రిగోల్ బాధితుల సమస్యలపై హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ యూనియన్ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు నేతృత్వంలో బాధితులు తమ సమస్యలను హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ముప్పాళ్ల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ 8 రాష్ట్రాల బాధితుల నుంచి రూ.7,386 కోట్లను అగ్రిగోల్డ్ సంస్థ కొల్లగొట్టిందన్నారు. బాధితులకు న్యాయం చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని, కేసును నీరుగార్చేలా సీఐడీ చీఫ్ వ్యవహరించారని ఆరోపించారు. ప్రభుత్వ సాయం అందక ఏపీలో 600 మంది బాధితులు, 500 మంది ఏజెంట్లు ప్రాణాలు తీసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో 9.50 లక్షల మందికి రూ.3,080 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఆస్తులు అటాచ్ చేయకుండా కొందరు అడ్డుపడుతున్నారన్నారు. సిట్‌ను ఏర్పాటు చేసి, ఆరు నెలల్లో బాధితులకు న్యాయం జరగకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాధితులకు సాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హోంమంత్రి భరోసా ఇచ్చారు.

వక్ఫ్‌బోర్డు చట్టబద్ధతపై హైకోర్టుకు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): వక్ఫ్‌బోర్డు ఏర్పాటు, ఛైర్మన్ ఎన్నికను సవాల్ చేస్తూ కడప జిల్లాకు చెందిన న్యాయవాది షేక్ ఆరిఫ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. చట్టప్రకారం బోర్డులో ఎన్నికైన సభ్యుల సంఖ్య నామినేటెడ్ సభ్యుల కంటే ఎక్కువ ఉండాలన్నారు. ప్రస్తుత బోర్డులో ముగ్గురు ఎన్నికైన సభ్యులు, ఎనిమిది మంది నామినేటెడ్ సభ్యులు ఉన్నారని తెలిపారు. బోర్డుకు చట్టబద్ధత లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

అమెరికాలో తెలుగు యువకుడి మృతి

మంచులో ప్రమాదవశాత్తు జారిపడి మృతి

నేడు హైదరాబాద్‌కు మృతదేహం


సంకీర్త్ పినుమళ్ల

దాచేపల్లి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): అమెరికాలో తెలుగు యువకుడు సంకీర్త్ పినుమళ్ల (24) ప్రమాదవశాత్తూ మృతి చెందారు. ఈ నెల 6న ఉదయం రోడ్డుపై నడుస్తుండగా దట్టంగా కురుస్తున్న మంచు కారణంగా ప్రమాద వశాత్తు కాలు జారి పడి మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు మంగళవారం తెలిపారు. కాగా, సంకీర్త్ సొంతూరు హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి. తండ్రి సుధాకర్ కొన్నేళ్లుగా దాచేపల్లి అంబుజా సిమెంట్స్‌లో పని చేస్తూ కుటుంబంతో ఇక్కడే ఉంటున్నారు. దీంతో సంకీర్త్ ఇక్కడి దుర్గా పబ్లిక్ స్కూల్‌లో పదో తరగతి వరకు చదువుకున్నారు. ఇంటర్, బీటెక్ హైదరాబాద్‌లో చేశారు. ఆ తర్వాత అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ సైటోన్ ఒహియోలో ఎమ్మెస్ చేశారు. ప్రస్తుతం అక్కడే ఉద్యోగం చేస్తున్నారు. సంకీర్త్‌కు ఒక చెల్లెలు ఉంది. ఆమె కూడా అమెరికాలోనే ఎమ్మెస్ చదువుతున్నారు. ఈ నేపథ్యంలో సంకీర్త్‌కు త్వరలోనే వివాహం చేయాలని సంబంధాలు కూడా చూస్తున్నారు. ఇంతలోనే సంకీర్త్ మృతి చెందడాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతదేహం బుధవారం అమెరికా నుంచి హైదరాబాద్‌కు చేరనుండగా, మల్కాజ్‌గిరిలో అంత్యక్రియలు జరుగుతాయని తండ్రి తెలిపారు. సంకీర్త్ మరణవార్త తెలిసి.. ఇక్కడి పూర్వ విద్యార్థులు, దుర్గా పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

ఏపీలో అత్యధికంగా 638 పారిశ్రామిక పార్కులు

న్యూఢిల్లీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఏపీలో 2020-21 నుంచి 2024-25 వరకు 16,053 సూక్ష్మ పరిశ్రమలు స్థాపితమైనట్లు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరండ్లాజే తెలిపారు. మంగళవారం, రాజ్యసభలో టీడీపీ ఎంపీ సానా సతీశ్ అడిగిన ప్రశ్నకు ఆమె లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. ఈ కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.614 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీ విడుదల చేసినట్లు వివరించారు. అంతేకాకుండా సూక్ష్మపరిశ్రమల ద్వారా సుమారు 1.28 లక్షల ఉద్యోగాల కల్పన జరిగినట్లు తెలిపారు.

16 వేల సూక్ష్మ పరిశ్రమలు

దేశవ్యాప్తంగా మొత్తం 4,597 పారిశ్రామిక పార్కులు ఉండగా, అందులో అత్యధికంగా 638 పారిశ్రామిక పార్కులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని కేంద్ర వాణిజ్య పరిశ్రమల సహాయ మంత్రి జితిన్ ప్రసాద వెల్లడించారు. మంగళవారం, లోక్‌సభలో ఎంపీలు పుట్టా మహేశ్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 638 పారిశ్రామిక పార్కులతో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, మహారాష్ట్ర (527)రెండో స్థానంలో, రాజస్థాన్(460) మూడో స్థానంలో ఉన్నాయన్నారు. తెలంగాణలో 169 పారిశ్రామిక పార్కులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం తెలంగాణ (వరంగల్) సహా దేశంలోని ఏడు రాష్ట్రాల్లో మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్ అండ్ అపెరల్ పార్కుల ఏర్పాటు జరుగుతోందని మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

పన్నెండున 'అఖండ' ఆగమనం



నందమూరి బాలయ్య అభిమానులకు శుభవార్త. 'అఖండ 2: తాండవం' సినిమా విడుదల తేదీ ఖరారు అయింది. ఈనెల 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈనెల 11న గ్రాండ్ ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు. నిజానికి షెడ్యూల్ ప్రకారం ఈనెల 5నే సినిమా విడుదల కావాల్సి ఉంది. చిత్ర నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ నుంచి తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించాలని కోరుతూ ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దాంతో 'అఖండ' విడుదలపై కోర్టు స్టే విధించింది. అనంతరం డిసెంబరు 12, డిసెంబరు 25 లేదా సంక్రాంతికి విడుదల అంటూ రకరకాల ఊహాగానాలు తెరమీదకు వచ్చాయి. అయితే మంగళవారం మధ్యాహ్నం ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థతో సెటిల్‌మెంట్ చేసుకున్నట్లు 14 రీల్స్ ప్లస్ సంస్థ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. 'అఖండ' ఆగమనానికి అడ్డంకులు తొలగి మార్గం సుగమం అయింది.

రంపంపం... స్టెప్పేస్తే భూకంపం



పవన్ కల్యాణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' నుంచి తొలి గీతం 'దేఖ్ లేంగే సాలా' ప్రోమో వచ్చేసింది. ఉర్రూతలూగించే పాటకు పవన్ కల్యాణ్ అదిరిపోయే స్టెప్పులేశారు. రంపంపం...స్టెప్పేస్తే భూకంపం..' అంటూ సాగే ఈ పాటను భాస్కర భట్ల రాశారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చగా విశాల్ దడ్లానీ పాడారు. పూర్తి పాట ఈనెల 13న విడుదల కానుంది. 'గబ్బర్ సింగ్ తర్వాత పవన్ కల్యాణ్ - డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రమిది. పవన్ సరసన రాశీ ఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బేనర్‌పై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ నిర్మిస్తున్నారు.

డార్లింగ్ సేఫ్‌గానే ఉన్నారు


మారుతి

'బాహుబలి: ద ఎపిక్' సినిమా ప్రచారంలో భాగంగా ప్రభాస్ ప్రస్తుతం జపాన్‌లో ఉన్న సంగతి తెలిసిందే. అయితే, జపాన్ ఉత్తర తీరంలో భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.5గా నమోదవ్వడంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆందోళన చెందుతూ పోస్టులు పెడుతున్నారు. అందులో ఓ అభిమాని 'జపాన్‌లో భూకంపం వచ్చింది. సునామీ హెచ్చరికలు జారీ చేశారు. మా హీరో ఎక్కడ ఉన్నారు. ఈ రోజు రిటర్న్ అవుతున్నాడు అంట' అని పెట్టిన పోస్టుకు దర్శకుడు మారుతి రిప్లై ఇచ్చారు. 'డార్లింగ్‌తో మాట్లాడాను. ఆయన టోక్యోలో లేరు. మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, ప్రభాస్ క్షేమంగానే ఉన్నారు' అని మారుతి పేర్కొన్నారు. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటించిన హారర్ థ్రిల్లర్ 'రాజాసాబ్' వచ్చే ఏడాది జనవరి 9న విడుదలవుతున్న సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ప్రభాస్ ప్రస్తుతం హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న 'ఫౌజీ'తో పాటు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతోన్న 'స్పిరిట్' చిత్రాలు చేస్తున్నారు. వీటి చిత్రీకరణ పూర్తయ్యాక 'కల్కి 2898 ఏడీ', 'సలార్' సీక్వెల్స్ పట్టాలెక్కనున్నట్లు సమాచారం.

మరో వంద రోజుల్లో...



యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'టాక్సిక్. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ఉపశీర్షిక. వచ్చే ఏడాది మార్చి 19న చిత్రం విడుదలవుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్ మరో వంద రోజుల్లో చిత్రం మీ ముందుకు రాబోతోంది అని పేర్కొన్నారు. ఇంగ్లీష్, కన్నడ భాషల్లో ఏకకాలంలో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తెలుగు, హిందీ, మలయాళం తదితర భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. మాన్‌స్టర్ క్రియేషన్స్, కేవీన్ ప్రొడక్షన్స్ బేనర్లపై యశ్, వెంకట్ కే నారాయణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్షయ్ ఒబెరాయ్, నయనతార, కియారా అద్వాణీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

కుటుంబంతో కలసి చూసేలా ఉంటుంది



ఈషా రెబ్బ, హర్ష చెముడు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'త్రీ రోజెస్'. ఆహా ఓటీటీలో ప్రేక్షకాదరణ పొందిన ఈ సిరీస్‌కు కిరణ్ కే కరవల్ల దర్శకత్వంలో ఎస్‌కేఎన్ సీజన్ 2ను నిర్మించారు. ఈ నెల 12 నుంచి స్ట్రీమింగ్ అవుతున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈషారెబ్బ మాట్లాడుతూ 'సీజన్ 1లో నా పాత్రకు కొనసాగింపుగా ఉంటుంది. సమకాలీన సమాజంలో చర్చనీయాంశంగా మారిన ఓ ముఖ్యమైన పాయింట్‌ను తీసుకొని కథను రూపొందించారు. గ్లామర్ డోస్ పెంచకుండా, యూత్‌తో పాటు ఫ్యామిలీ అంతా కలసి చూసేలా సాగుతుంది. తొలి సీజన్‌లో కన్నా హర్ష పాత్రలో మరిన్ని షేడ్స్ ఉంటాయి. రాశీసింగ్ పాత్ర చాలా శక్తిమంతంగా ఉంటుంది. దర్శకుడు' అని అన్నారు. హర్ష చెముడు మాట్లాడుతూ 'సీజన్ 1లో జరిగిన దానికి ప్రతీకారం తీర్చుకునే పాత్రలో కనిపిస్తాను. తొలి సీజన్‌ను తక్కువ బడ్జెట్‌లో తీశారు' అని చెప్పారు.

సాయంత్రం ఆటతో షురూ



శర్వానంద్ కథానాయకుడిగా నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నారీ నారీ నడుమ మురారి'. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలు. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర నిర్మించారు. ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారుజామున షోలతో ప్రారంభమవుతాయి. కానీ 'నారీ నారీ నడుమ మురారి' చిత్రం మాత్రం సాయంత్రం ఆటతో ప్రారంభమవుతుంది. జనవరి 16న సాయంత్రం 5:49 నిమిషాలకు ప్రీమియర్స్ మొదలవుతాయని మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో శర్వానంద్ స్టైలిష్ లుక్‌లో ఆకట్టుకున్నారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా శిల్పగురు అవార్డు అందుకుంటున్న డి.శివమ్మ, జాతీయ హస్తకళ అవార్డులు అందుకుంటున్న సంతోశ్, విజయలక్ష్మి

రాష్ట్ర కళాకారులు ముగ్గురికి జాతీయ అవార్డులు

» శివమ్మను వరించిన 'శిల్ప గురు'

న్యూఢిల్లీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురికి జాతీయ హస్తకళల అవార్డులు దక్కాయి. మంగళవారం, విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2023, 2024కు గానూ జాతీయ హస్తకళల అవార్డులను ప్రదానం చేశారు. 2023కు గానూ శిల్ప గురు అవార్డును డి.శివమ్మ అందుకున్నారు. ఈమె శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన వారు. తోలుపై రామాయణం, మహాభారతం, శ్రీకృష్ణ లీలలను ఆమె అద్భుతంగా చిత్రీకరించారు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఆమెను అవార్డుకు ఎంపిక చేసింది. ఏటికొప్పాక బొమ్మల తయారీలో ప్రావీణ్యం ఉన్న గోర్సా సంతోశ్ 2024కు గానూ జాతీయ అవార్డును అందుకున్నారు. సంతోశ్ అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందినవారు. కలంకారి చేతి పెయింటింగ్‌లో విశేష కృషి చేసిన పి.విజయలక్ష్మి 2023కు గానూ జాతీయ హస్తకళ అవార్డును అందుకున్నారు. ఈమె నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం కుప్పం గ్రామానికి చెందినవారు.

లిటిగేషన్ పాలసీపై ఉపసంఘం

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిటిగేషన్ పాలసీ-2025పై ప్రభుత్వం ఐదుగురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఉపసంఘంలో న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ఉన్నారు. దీనికి న్యాయశాఖ కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. లిటిగేషన్ పాలసీని ఆమోదించేందుకు న్యాయ నిపుణుల సలహాలు, సూచనలు తీసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ప్రభుత్వ పరిపాలనలో సామర్థ్యాన్ని పెంచుకొనేందుకు, ప్రభుత్వంపై అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించేందుకు ఎలాంటి పద్ధతులు పాటించాలన్న దానిపై ఉపసంఘం సమీక్ష చేయాల్సి ఉంటుంది. సబ్ కమిటీ తన సిఫారసులను వీలైనంత త్వరగా ప్రభుత్వానికి నివేదించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

2,123 కోట్లతో 4,007 కి.మీ రోడ్ల నిర్మాణం

» పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాల కోసం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూ.2,123 కోట్లతో 1,299 పనులు మంజూరు చేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. 157 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 484 మండలాల్లో 4,007 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. సాస్కి, ఫేజ్-1 కింద చేపట్టనున్న రోడ్లతో పాటు నాలుగు వంతెనల నిర్మాణాలు కూడా చేపట్టనున్నారు.

కరకట్టపై పాల్ హడావిడి

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ మంగళవారం ఉదయం ఉండవల్లి కరకట్ట వద్ద హడావుడి చేశారు. సీఎం చంద్రబాబు కాన్వాయ్ రాష్ట్ర సచివాలయానికి వెళ్తున్న సమయంలో ఉండవల్లి ఎత్తిపోతల పథకం వద్ద కరకట్టపై పోలీసులు కొద్దిసేపు వాహనాలను నిలుపుదల చేశారు. అదే సమయంలో ట్రాఫిక్‌లో ఉన్న పాల్ కారు దిగి, పోలీసుల వద్దకు వచ్చి.. హైకోర్టుకు వెళ్లాలని, తన వాహనాన్ని పోనివ్వాలని కోరారు. అయితే సీఎం కాన్వాయ్ వెళ్లాక వదులుతామని పోలీసులు చెప్పడంతో ఆయన ఒకింత అసహనం ప్రదర్శించారు. 'చంద్రబాబు వీవీఐపీ అయి ఉండొచ్చు. నేనూ వీవీఐపీనే. హైకోర్టులో నేను వాదన వినిపించాలి. సమయం లేదు. నా ఒక్క కారుని పంపించండి' అని పాల్ మొత్తుకున్నా పోలీసులు సానుకూలంగా స్పందించలేదు. దీనితో అయన మొత్తం విషయాన్ని రికార్డు చేసి మీడియాకు పంపించారు.

ఎఫ్‌బీఎంఎస్ కోసం కమిటీ ఏర్పాటు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కుటుంబ ప్రయోజనాల నిర్వహణ వ్యవస్థ(ఎఫ్‌బీఎంఎస్)ను మెరుగ్గా అమలు చేసేందుకు వీలుగా ప్రభుత్వం మంగళవారం డేటా గవర్నెన్స్ - ఎథిక్స్ కమిటీని ఏర్పాటు చేసింది. కంప్యూటర్‌లో ఉన్న డేటా ఆధారంగా ఒక్కో కుటుంబానికి ఎంత స్కోర్ ఇవ్వచ్చనే కోణంలో ఈ ఎఫ్‌బీఎంఎస్‌ను డిజైన్ చేస్తున్నారు. దీనికి మెరుగైన సూచనలు, సలహాల కోసం ఈ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఐటీ శాఖ టెక్నికల్ విభాగం డైరెక్టర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఐఐటీ కాన్పూర్, ఐఐటీ తిరుపతి నుంచి ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ప్రణాళికా శాఖ డైరెక్టర్ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు.

కొనసాగుతున్న దళిత పారిశ్రామికవేత్తల నిరసన

అమరావతి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక ప్రోత్సాహకాల డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు మంగళగిరిలోని ఏపీఐఐసీ భవన్ వద్ద చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ మంగళవారం ఏపీఐఐసీ భవన్ వద్దకు వచ్చి ఆందోళనకారులకు సంఘీభావం తెలిపారు. ఆరు రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన ఇన్సెంటివ్స్ చెల్లించేదాకా ఇక్కడ నుంచి కదిలేది లేదని ఆందోళనకారులు స్పష్టం చేశారు.

పరువు హత్య ఆరోపణకు ఆధారాలు చూపండి

» మాజీ ఎంపీ తలారి రంగయ్యకు పోలీసుల నోటీసు



కళ్యాణదుర్గం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఓ యువకుడి ఆత్మహత్యను పరువు హత్య అని ఆరోపించిన అనంతపురం జిల్లా వైసీపీ నేత, మాజీ ఎంపీ తలారి రంగయ్యకు కళ్యాణదుర్గం పట్టణ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఆ ఆరోపణలకు తగిన ఆధారాలను చూపించి, కేసు దర్యాప్తునకు సహకరించాలని కోరారు. బ్రహ్మసముద్రం మండలం యనకల్లు గ్రామానికి చెందిన బోయ ఆనంద్ (21) గత నెల 20న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉద్యోగం రానికారణంగా తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆనంద్ తండ్రి వెంకటేశులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. అయితే ఇది ఆత్మహత్య కాదని, పరువు హత్య అని తలారి రంగయ్య ఆరోపించారు. దీంతో పోలీసులు స్పందించారు. ఆధారాలు చూపాలంటూ పట్టణ సీఐ హరినాథ్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 2న పోలీసులు రంగయ్యకు నేరుగా నోటీసులు అందించేందుకు వెళ్లగా, ఆయన తిరస్కరించడంతో ఇంటి గోడకు అతికించారు. తర్వాత ఆయన పోలీసులకు ఫోన్‌లో వివరణ ఇచ్చారు. దీనిపై పోలీసులు సంతృప్తి చెందకపోవడంతో మరోమారు ఈనెల 7న నోటీసులు అందించారు.

17, 18 తేదీల్లో కలెక్టర్ల సమావేశం

అమరావతి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ల ఐదో సమావేశం ఈనెల 17-18 తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది సెప్టెంబరు 15-16 తేదీల్లో సచివాలయంలో 4వ కలెక్టర్ల సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గడచిన మూడున్నర నెలల్లో ఆయా శాఖలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, కొత్త ప్రాజెక్టులు, గత ఆదేశాల అమలు, తాజా లక్ష్యాలపై నివేదికలు సిద్ధం చేయాలని కార్యదర్శులను ప్రభుత్వం ఆదేశించింది.

పునర్వికకు పునర్జన్మనివ్వరూ..!



» రూ.16 కోట్ల ఇంజెక్షన్‌తో బతికే అవకాశం
» కర్నూలు జిల్లాలో చిన్నారికి అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధి
» ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

వెల్దుర్తి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆ చిన్నారి పుట్టినప్పుడు 3.5 కిలోల బరువు ఉంది. ఆరు నెలలైనా శరీరం కదిలించపోవడంతో వైద్యులకు చూపించారు. ఆమెకు జన్యుపరమైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ) వ్యాధి సోకిందని, చికిత్సలో భాగంగా రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేయించాలని వైద్యులు చెప్పడంతో తల్లిదండ్రులకు గుండె ఆగినంత పనైంది. సాధారణ వైద్య ఖర్చులనే భరించలేని ఆ నిరుపేదలకు తమ కుమార్తెను ఎలా బతికించుకోవాలో అర్థం కావడం లేదు. దీంతో దాతల సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతిది మేనరిక వివాహం. వారికి కుమారుడు, కూతురు ఇద్దరు సంతానం. కుమార్తె పేరు పునర్విక్‌శ్రీ.. 2025 మే 12న జన్మించింది. పుట్టినప్పుడు 3.5 బరువు ఉంది. ఆరు నెలలైనా శరీరాన్ని కదిలించలేకపోవడంతో కర్నూలులోని ప్రైవేటు వైద్యుల సలహా మేరకు హైదరాబాద్‌లోని రెయిన్‌బో చిన్నపిల్లల ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చిన్నారిని పరీక్షించిన వైద్యులు ఆమెకు అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకిందని చెప్పారు. ఇదొక జన్యుపరమైన వ్యాధి. వెన్నెముకలోని కణాలను దెబ్బతీసి కండరాల బలహీనత, క్షీణతకు దారితీస్తుంది. దీనివల్ల నడవడం కష్టమవుతుంది. ఈ వ్యాధి చికిత్సకు ఒకే ఒక్కసారి ఇచ్చే జోల్‌జెన్‌స్మా ఇంజెక్షన్ ఖరీదు రూ.16 కోట్లు ఉంటుంది.

దాతల సాయం కోసం ఎదురుచూపు..

పునర్విక్‌శ్రీ తండ్రి సురేశ్ వెల్దుర్తి కొత్తబస్టాండ్ సమీపంలో చిన్న బంకులో క్షవర వృత్తి చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. కనీస వైద్య ఖర్చులు కూడా పెట్టుకోలేని దుర్భర పరిస్థితి ఆ పేద తల్లిదండ్రులది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన రూ.16 కోట్ల ఇంజక్షన్‌ను కొనుగోలు చేయడం వారి వల్ల కాదు. ఈ నేపథ్యంలో వెన్నెముక కండరాల క్షీణత వ్యాధి గతంలో చాలా మందికి వచ్చి, దాతల సహాయంతో, ఇంజక్షన్ కంపెనీ వారి లక్కీడ్రా ద్వారానో, క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా సహాయం పొందవచ్చని తెలుసుకున్న సురేశ్... 'ఇంపాక్ట్ గురు క్రౌడ్ ఫండింగ్ సంస్థను ఆశ్రయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు సాయం చేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇటీవల విశాఖపట్నంలో భారత్-దక్షిణాఫ్రికా మధ్య వన్డే క్రికెట్ మ్యాచ్ సందర్భంగా కూడా తన కూతురి పరిస్థితిని వివరిస్తూ సురేశ్ సాయం అర్థించాడు. సాయం చేయదలచిన వారు సురేశ్ ఫోన్‌పే నంబర్ 7799279441 లేదా సెల్ నంబర్ 9052635529లో సంప్రదించవచ్చు. క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫామ్ ఇంపాక్ట్‌గురు.కామ్ ద్వారా స్కాన్‌చేసి ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, అమేజాన్ లేదా యూపీఐ కోడ్ (supportpunarv@yes-bank) ద్వారా సాయం చేయవచ్చు.

గ్లోబల్ హబ్‌గా ఏపీ!

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందం మేరకు క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్టు -అమరావతిని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ఫౌండర్ సజన్ రాజ్ కురుప్, సీనియర్ పార్టనర్ ఇయాంగ్ కాపింగ్‌ను లోకేశ్ కోరారు. అమెరికా పర్యటనలో ఉన్న లోకేశ్ సోమ, మంగళవారాల్లో శాన్‌ఫ్రాన్సిస్కోలో పలువురు పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీ అయ్యారు. లోకేశ్ పిలుపుపై సజన్ రాజ్ కురుప్ స్పందిస్తూ.. ఎంవోయూ మేరకు 24 నెలల్లో ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అది పూర్తయితే రూ.10 వేల కోట్ల పెట్టుబడులు, 1.5 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. భారతదేశంలో తొలి ట్రాన్స్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ క్రియేటర్ ల్యాండ్‌ను అమరావతిలో ఏర్పాటు చేయడానికి 2024, మే 4న క్రియేటివ్ ల్యాండ్ ఆసియా సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. కాగా, అమరావతి క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్టులో శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధికి క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో కలిసి పనిచేయాలని కాన్వా సంస్థను లోకేశ్ ఆహ్వానించారు. ఆ సంస్థ చీఫ్ కస్టమర్ సక్సెస్ ఆఫీసర్ రోబ్ గిగిలియో, ఎడ్యుకేషన్ అండ్ పబ్లిక్ సెక్టార్ విభాగాధిపతి జాసన్ విల్‌మాట్‌తో మంత్రి భేటీ అయ్యారు. గిగిలియో స్పందిస్తూ.. ఆస్ట్రేలియాలోని సిడ్నీ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. తమ సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో మాట్లాడి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

'పాఠశాల'కు ఉచిత చాట్ జీపీటీ

ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శ్రీనివాస్ నారాయణన్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ఒక కుటుంబం-ఒక ఏఐ పరిజ్ఞానం ఉన్న వ్యక్తి' అనే లక్ష్యాన్ని సాధించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీతో కలిసి పనిచేయాలని కోరారు. తొలిదశలో ఏపీలోని అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులకు ఉచిత చాట్‌జీపీటీ అందించాలని భావిస్తున్నామన్నారు. ఏపీలో ఏఐ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు. దీనిపై శ్రీనివాస నారాయణన్ స్పందిస్తూ.. 'ఎంటర్‌ప్రైజ్ ఏఐ ఇంటిగ్రేషన్' కోసం ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి టెక్ దిగ్గజాలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. శాన్‌ఫ్రాన్సిస్కో ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థ 180కిపైగా దేశాల్లో వినియోగదారులు, సంస్థలకు సేవలు అందిస్తోందని చెప్పారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఉన్నత స్థాయి బృందంతో చర్చిస్తామని తెలిపారు.

ఏఎండీ అసెంబ్లింగ్ యూనిట్



ఏఎండీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వంశీకి అరకు కాఫీ బాక్స్‌ను అందజేస్తున్న మంత్రి లోకేశ్

ఏఎండీ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వంశీ బొప్పనతో జరిగిన భేటీలో.. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో ఏపీ.. 'ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్'గా తయారవుతోందని మంత్రి లోకేశ్ చెప్పారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్ రంగ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ పాలసీని ప్రకటించామని లోకేశ్ తెలిపారు. ఏపీలోని ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లలో శ్రీసిటీ, కొప్పర్తి ఏఎండీ ఉత్పత్తుల అసెంబ్లింగ్, టెస్టింగ్, ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటు చేసి సప్లయ్ చెయిన్‌లో భాగస్వామ్యం కావాలని కోరారు. వంశీ స్పందిస్తూ.. అమెరికా వెలుపల ఏఎండీ అతిపెద్ద ఆర్అండ్‌డీ హబ్‌ను భారత్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు., బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ క్యాంపస్‌లలో సిలికాన్ డిజైన్, సాఫ్ట్‌వేర్, ఏఐ ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధునాతన చిప్ ఉత్పత్తి కోసం టీఎస్ఎంసీ, గ్లోబల్ ఫౌండ్రీస్, ప్యాకేజింగ్ భాగస్వాములతో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఎలక్ట్రోలైజర్ పరిశ్రమను పెట్టండి



ఓమియం చీఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్ చొక్కలింగం కరుప్పయ్యను సత్కరిస్తున్న మంత్రి లోకేశ్

అంతర్జాతీయ సంస్థ ఓమియం చీఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్ చొక్కలింగంతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సంస్థ ఎలక్ట్రోలైజర్, ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ కాంట్రాక్ట్ సేవలు, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అవసరమైన ఎలక్ట్రోలైజర్లను తయారు చేస్తుంది. ఈ నేపథ్యంలో ఏపీలోని ఇండస్ట్రియల్ జోన్లలో ఎలక్ట్రోలైజర్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు. చొక్కలింగం స్పందిస్తూ.. తమ సంస్థ బెంగళూరులో ప్రపంచంలోనే అతిపెద్ద గిగావాట్ ఎలక్ట్రోలైజర్ ఫ్యాక్టరీని నిర్వహిస్తోందని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.

క్వాంటమ్ కంప్యూటింగ్ రీసెర్చి వింగ్

రిగెట్టి కంప్యూటింగ్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ డేవిడ్ రివాస్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ పరిశోధన విభాగాన్ని ఏర్పాటు చేయాలని డేవిడ్‌ను ఆహ్వానించారు. ఏపీ ప్రభుత్వ డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో రిగెట్టి క్లౌడ్ క్వాంటమ్ వ్యవస్థలను అనుసంధానించడం ద్వారా ఏపీని భారత్‌లో తొలి క్వాంటమ్ రెడీ స్టేట్‌గా నిలిపేందుకు సహకరించాలని కోరారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని డేవిడ్ పేర్కొన్నారు.

డిజైన్ అండ్ ఇన్నోవేషన్ అకాడమీ..

ఎంటర్‌టైన్‌మెంట్ సాఫ్ట్‌వేర్, 3డీ డిజైన్, ఇంజనీరింగ్ రంగాల్లో పేరెన్నికగన్న 'ఆటో డెస్క్' సంస్థ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్, సీనియర్ డైరెక్టర్ అల్లిసన్ రోస్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. అమరావతిలో 'ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ' ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామని, అక్కడ ఆటో డెస్క్ సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు. ప్రపంచంలోనే తొలిసారిగా బీఐఎం సాంకేతికతతో రూపుదిద్దుకుంటున్న రాజధాని నగరం అమరావతి అని తెలిపారు. ఆటోడెస్క్ ఇన్‌ఫ్రావర్క్స్, బీఐఎం 360ని ఉపయోగించి అమరావతిలో డిజిటల్ ట్విన్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. అమరావతిలో ఆటోడెస్క్ డిజైన్ అండ్ ఇన్నోవేషన్ అకాడమీని ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. ఆటోడెస్క్ ప్రతినిధులు స్పందిస్తూ.. ఏపీ ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

మరింత మందితో..

- క్లౌడ్ సెక్యూరిటీ సేవల్లో పేరెన్నికగన్న జడ్ స్కాలర్ సీఈవో జే. చౌదరితో జరిగిన భేటీలో.. విశాఖలో సైబర్ సెక్యూరిటీ కోసం జడ్ స్కాలర్ ఆధ్వర్యంలో ఆర్అండ్‌డీ సెంటర్, డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ కోరారు. ఏపీ ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని చౌదరి తెలిపారు.
- ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ కూనపనేనితో జరిగిన భేటీలో.. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునికీకరణకు మద్దతు ఇవ్వాలని కోరారు.
- అంతర్జాతీయ వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్టనర్ అరుణ్‌కుమార్‌తో జరిగిన భేటీలో.. ఏపీలో డీప్‌టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు.
- సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేశ్ రాగినేనితో జరిగిన భేటీలో.. విశాఖలో సేల్స్ ఫోర్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జీసీసీ), ఆర్అండ్‌డీ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ కోరారు.

శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్

శ్రీకర్ రెడ్డితో మంత్రి లోకేశ్ భేటీ

శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా శ్రీకర్ రెడ్డితో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తున్నామని, దేశంలో తొలిసారిగా ఎంవోయూల తర్వాత నిర్దిష్ట సమయంలో పరిశ్రమలను గ్రౌండింగ్ చేసే సంస్థలకు 'ఎస్క్రో అకౌంట్' ద్వారా నేరుగా ప్రోత్సాహకాలు అందించే విధానం తీసుకొచ్చామని తెలిపారు. ఏపీలో పారిశ్రామికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని శ్రీకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

నేడు డిప్యూటీ సీఎం 'మాటామంతీ'

పీఆర్, ఆర్డీ ఉద్యోగులతో పవన్ సమావేశం



అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం ఉదయం 10.30 గంటలకు గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులతో 'మాటామంతీ' కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం వరకూ జరిగే ఈ కార్యక్రమానికి జడ్పీ సీఈవోలు, డ్వామా పీడీలు, పంచాయతీరాజ్ ఎస్ఈలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు, జడ్పీ డిప్యూటీ సీఈవోలు, డీడీఓలు, డీఎల్‌పీవోలు హాజరుకావాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కృష్ణతేజ ఆదేశించారు. మాటామంతీలో పాల్గొనాలని ఉపాధి హామీ పథకం డైరెక్టర్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీలు, సోషల్ ఆడిట్ డైరెక్టర్లకు కూడా సమాచారమందించారు.

రెండో రోజు రూ.3.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

గ్లోబల్ సదస్సులో తెలంగాణకు భారీ పెట్టుబడులు

హైదరాబాద్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సులో రెండో రోజు కూడా పెట్టుబడులు వెల్లువెత్తాయి! దేశ, విదేశ కంపెనీలు క్యూ కట్టాయి! రెండు రోజుల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో మొత్తంమీద రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. సదస్సులో తొలిరోజు రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూలు కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. రెండో రోజు ఏకంగా రూ.3.32 లక్షల కోట్ల పెట్టుబడుల కోసం ఒప్పందాలు కుదరడం విశేషం. ఈ పెట్టుబడుల్లో సగానికి సగం వాటా హరిత ఇంధనానిదే! గ్రీన్ ఎనర్జీలో ఏకంగా రూ.2.99 లక్షల కోట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా 1,61,250 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయా సంస్థలు ప్రభుత్వానికి నివేదించాయి. రూ.1,76,348 కోట్ల పెట్టుబడులకు 11 సంస్థలు తెలంగాణ జెన్‌కోతో ఒప్పందం చేసుకోగా.. టీజీరెడ్‌కోతో రూ.1,23,350 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 12 సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. పంప్డ్ స్టోరేజీల కోసం జెన్‌కోతో ఒప్పందం చేసుకోగా... సౌర విద్యుత్, బయోగ్యాస్, ఈ-మెథనాల్, ఈథనాల్ వంటి రంగాల్లో పెట్టుబడులకు రెడ్‌కోతో ఒప్పందం జరిగింది. అలాగే, ఫార్మా, డేటా పార్కులు, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాల్లో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకొచ్చాయి. రాష్ట్రంలో ఏకంగా 10,120 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ జలవిద్యుత్ కేంద్రాలతోపాటు 3 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లు పెట్టనున్నారు. ఈ పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే.. తెలంగాణ ముఖ చిత్రం సమూలంగా మారిపోనుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. కాగా, పర్యాటక రంగంలోనూ రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి. వీటితో ప్రత్యక్షంగా 10 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుంది. ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ రూ.3,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది. గోల్ఫ్ అండ్ రిసార్ట్స్‌ను డ్రీమ్ వ్యాలీ రూ.1,000 కోట్లతో నిర్మించనుంది.

- సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,000 కోట్లు, అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) రూ.200 కోట్లు, మల్టీవర్స్ హోటల్స్ రూ.300 కోట్లు, ఫ్లుడ్రా ఇండియా (స్పెయిన్) రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ రూ.120 కోట్లు, సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550-600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది.



పెట్టుబడుల సదస్సులో టీ సీఎం రేవంత్, చిరంజీవి, ఆనంద్ మహీంద్ర

సల్మాన్‌ఖాన్, అజయ్ దేవ్‌గణ్ స్టూడియోలు..

- అజయ్ దేవగణ్ ఫిల్మ్ స్టూడియోలో స్టూడియోలు, వీఎఫ్ఎక్స్, వర్క్‌షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌ను పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. సల్మాన్‌ఖాన్ కూడా ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్, స్టూడియో నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. వాటితో యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు బ్లాక్‌స్టోన్ ఆసియా ఆసక్తి చూపింది. సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాలను ప్రతిపాదించింది.



గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై సమీక్షలో మంత్రి నిమ్మల

గోదావరి డెల్టాకు పూర్వవైభవం తెస్తాం

» ముంపు, సాగునీటి సమస్యలు పరిష్కరిస్తాం
» ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల సమీక్ష

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): గోదావరి డెల్టా ముంపు సమస్యతో పాటు సాగునీటి సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. డెల్టా ప్రాంతంలో లైడార్ సర్వే కోసం రూ.13.4 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై మంగళవారం ఇరిగేషన్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ నెలాఖరులోగా గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య, లాకులు, గేట్ల మరమ్మతులకు సమగ్ర డీపీఆర్ తయారు చేయాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో గోదావరి డెల్టా ఆధునీకరణకు నిధులున్నా.. పనులు చేయకపోవడమే కాకుండా సగంలో ఉన్న పనుల్ని ప్రీక్లోజర్ చేసి, 150 ఏళ్లలో గోదావరి డెల్టాకు ఎవరూ చేయనంత ద్రోహం చేసిందని అన్నారు. డెల్టా అభివృద్ధి, ఆధునీకరణ పనులకు సైంధవుడిలా జగన్ అడ్డుపడ్డారని ధ్వజమెత్తారు. ఆధునీకరణ పనులను మధ్యలోనే నిలిపివేయడంతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య తలెత్తడంతో పాటు లాకులు, గేట్లు మరమ్మతు, డ్రెయిన్లలో పూడికతీత, ఏటిగట్లను పటిష్టం చేసే పనులు నిలిచిపోయి.. పంటలు నాశనమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. గోదావరి డెల్టాకు పూర్వవైభం తీసుకొచ్చేలా వెంటనే లైడార్ సర్వే పూర్తి చేసి, డెల్టా ఆధునీకరణ పనులు మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో నిధులున్నా కూడా కాలువలు, డ్రెయిన్లలో మట్టి తీయకపోగా, లాకులు, షట్టర్లకు కనీసం గ్రీజు పెట్టడానికి రూపాయి కూడా విడుదల చేయలేదని మంత్రి మండిపడ్డారు. ఇప్పటికే ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త గేట్లను ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబు రూ.150 కోట్లు మంజూరు చేశారని గుర్తుచేశారు. సమీక్షలో జలవనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, గోదావరి డెల్టా సీఈ, ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

భవిష్య తరాలకు వాజపేయి స్ఫూర్తి తెలియాలి

- అటల్ సందేశ్ యాత్రను విజయవంతం చేయండి
- ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు తరాలకు వాజపేయి స్ఫూర్తిని తెలిపేలా బీజేపీ తలపెట్టిన 'అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన' యాత్రలో మూడు పార్టీల నేతలు పాల్గొనాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "ఈ నెల 11 నుంచి 25 వరకు జరిపే 'యాత్ర'లో నేతలు పాల్గొనాలి. రాజకీయ భీష్మునిగా భావించే అటల్‌జీ శత జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉంది. దేశంలో సుపరిపాలనకు ఆయన నాంది పలికారు. ఆయన అజాతశత్రువు. ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారు. నాకు వ్యక్తిగతంగా కూడా అటల్‌జీతో అనుబంధం ఉంది. రాష్ట్రాభివృద్ధిలో ఆయన నాడు ఎంతో సాయం చేశారు. రాష్ట్రం కోసం ఏది అడిగినా కాదనేవారు కాదు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని 2047కు నంబర్‌వన్ చేసేందుకు పనిచేస్తున్నారు. యువతరానికి ఆయన స్ఫూర్తినిస్తున్నారు' అని అన్నారు.

ప్రతి సమస్యకీ మంత్రులు రాజీనామా చేయరు

- ఇండిగో అహంకారానికి కేంద్ర మంత్రి బాధ్యత వహించరు: అనగాని

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రతి సమస్యకీ మంత్రులు రాజీనామా చేస్తే... ప్రభుత్వాలు ఉండవు, పరిపాలనా సాగదు అని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇండిగో విమానాల రద్దు వివాదంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను మీడియా ప్రస్తావించగా, 'ఇండిగో అహంకారం కారణంగా విమాన ప్రయాణీకులు ఇబ్బందిపడ్డారు. ఆ సంస్థ సృష్టించిన సమస్యకు మంత్రి రామ్మోహన్‌నాయుడు రాజీనామా చేయాల్సిన అవసరం లేదు. సమస్య వచ్చిందని రాజీనామా చేస్తూ పోతే.. పాలన సాగదు. విమానయాన శాఖ మంత్రి అయినంత మాత్రాన ఎయిర్ పోర్టులో కూర్చొని పరిష్కారం చేసేది కాదు. స్పాట్‌లో అన్నీ చేస్తేనే డైనమిక్ లీడర్ అవ్వరు. సమస్య తలెత్తినప్పుడు ఎలా పరిష్కారం చేశారన్నదే ముఖ్యం. సమస్య మనది కాదు. కేంద్రం పరిధిలో ఉన్నందున కేంద్రమే పరిష్కరిస్తుంది' అని మంత్రి అనగాని వ్యాఖ్యానించారు.

జగన్ కడప బిడ్డ కాదు... కర్ణాటక బిడ్డ

- ఆయన రాయలసీమ ద్రోహి: రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): రాయలసీమ బిడ్డని అని చెప్పుకునే జగన్ సీమకు తీరని ద్రోహం చేశాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'జగన్‌రెడ్డి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని పక్క రాష్ట్రాల్లో దాచుకునేందుకు కర్ణాటక వెళ్తున్నారు. జగన్ కడప బిడ్డ కాదు... కర్ణాటక బిడ్డ. రాష్ట్రంపై ఆయనకు ప్రేమ లేదు. సీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో చేస్తోంది. పూర్వోదయ పథకం ద్వారా రూ.44 వేల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమవుతోంది' అన్నారు.

తిరుమలకు వైసీపీ అవినీతి మకిలి: సప్తగిరి

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తిరుమలను వైసీపీ హయాంలో అవినీతి కేంద్రంగా మార్చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'తాను దోచుకున్న రూ.లక్షల కోట్లు ముందు రవికుమార్ దోచుకున్న డబ్బు జగన్‌కు చిన్న చోరీగానే ఉంటుంది. తిరుమల పరకామణిలో చోరీ జరిగితే సీఎం కార్యాలయం జోక్యం చేసుకుని రాజీ చేయడం ఏమిటి? సుమారు రూ.240 కోట్ల ఆస్తిని కొట్టేసి కేవలం రూ.14 కోట్లను తిరిగి రాసిచ్చారు. వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి మిగిలిన రూ.వందల కోట్లు పంచుకున్నారు' అన్నారు.

విధ్వంసం నుంచి వికాసం వైపు..: కుటుంబరావు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): 'ఐదేళ్ల ఆర్థిక విధ్వంసం నుంచి పుంజుకొని ఏపీ మళ్లీ అభివృద్ధి బాట పట్టింది. దీనికి నిదర్శనమే జీఎస్‌డీపీ గణాంకాలు' అని స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్ చైర్మన్ కుటుంబరావు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'జగన్ పాలనలో రాష్ట్రం జీఎస్డీపీ రూపంలో రూ.7 లక్షల కోట్లకు పైగా నష్టపోయింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారు' అని కుటుంబరావు పేర్కొన్నారు.

నిర్మాణాత్మక ఎన్నికల సంస్కరణలు చేపట్టండి

- ఎన్నికల నేరాల దర్యాప్తునకు స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయండి
- బయోమెట్రిక్ ఆధారిత ఓటరు ఐడీలు ఉండాలి: లావు

న్యూఢిల్లీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తక్షణమే నిర్మాణాత్మక ఎన్నికల సంస్కరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. ఎన్నికల సంస్కరణలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)పై మంగళవారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. నకిలీ ఓట్లను తొలగించడానికి బయోమెట్రిక్ ఆధారిత ఓటరు ఐడీలను ప్రవేశపెట్టాలని కోరారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లకు ఎన్నికల ముందు మాత్రమే శిక్షణ ఇస్తున్నారని, ఇది నిరంతరం ఉండాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ సర్‌ను అమలు చేయాలని కోరారు. ఎన్నికల నేరాలను దర్యాప్తు, పర్యవేక్షణ, ప్రాసిక్యూట్ చేయడానికి ఈడీ తరహాలో స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పనితీరును బలోపేతం చేసేలా ఆర్టికల్ 243కేను సవరించాలన్నారు.

మిథున్‌రెడ్డి వ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలి: కలిశెట్టి

న్యూఢిల్లీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని లోక్‌సభలో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఖండించారు. ఆ వ్యాఖ్యలను మిథున్‌రెడ్డి భేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీభవన్‌లో మీడియా సమావేశంలో కలిశెట్టి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేసిందన్నారు. తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ పాల్పడిన దురాగాతాలు ప్రజల మనసుల్లోంచి చెరిగిపోలేదన్నారు.

డ్రగ్స్ దందాకు నాలుగు ఫోన్ నంబర్లు


- బెంగళూరులో ముగ్గురు ఏజెంట్ల ద్వారా నార్కోటిక్స్
- పోలీసు విచారణలో బయటపడుతున్న కొండారెడ్డి లీలలు
- నేటితో ముగియనున్న వైసీపీ విద్యార్థి నేత కస్టడీ

(విజయవాడ - ఆంధ్రజ్యోతి)

విద్యార్థులు, యువతే లక్ష్యంగా డగ్స్ దందా చేసిన వైసీపీ విద్యార్థి విభాగం విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కొండారెడ్డి వ్యవహారంలో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. మొత్తం నాలుగు ఫోన్ నంబర్లను నార్కోటిక్ డ్రగ్స్ కోసం అతను వినియోగించినట్టు విచారణలో పోలీసులు గుర్తించారు. విశాఖపట్నం జైలులో ఉన్న కొండారెడ్డిని విజయవాడ మాచవరం పోలీసులు మూడు రోజుల కస్టడీకి తీసుకున్నారు. విశాఖకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి ఆర్జా శ్రీవాత్సవ్, ఇంజనీరింగ్ పట్టభద్రురాలు హవిలా డిలైట్ బెంగళూరు నుంచి ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ డ్రగ్స్‌ను ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో తీసుకెళ్తుండగా విజయవాడలో ఈగల్ టీం పట్టుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో మరిన్ని వివరాలను రాబట్టడానికి కొండారెడ్డిని కస్టడీకి తీసుకున్నారు. బెంగళూరులోని మల్లెల మధుసూదన్‌రెడ్డి నుంచి కొండారెడ్డి డ్రగ్స్‌ను రప్పించుకునేవాడు. విశాఖపట్నంలో యువత పుట్టినరోజు పార్టీలకు ఈ డ్రగ్‌ను సరఫరా చేసేవాడు. బెంగళూరులో మరో ముగ్గురు ఏజెంట్లను కూడా ఏర్పాటు చేసుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అందుకోసమే కొండారెడ్డి మొత్తం నాలుగు ఫోన్ నంబర్లు ఉపయోగిస్తున్నాడని గుర్తించారు. తన చేతికి మట్టి అంటుకోకుండా కొండారెడ్డి ఈ నంబర్లను స్నేహితుల చేతుల్లో పెట్టినట్టు అనుమానిస్తున్నారు. కొండారెడ్డి పోలీసు కస్టడీ బుధవారంతో ముగుస్తుంది. అనంతరం అతడికి ఎంఎస్‌జే కోర్టులో హాజరుపరుస్తారు.

నాడు అవమానం.. నేడు ప్రశంస!





ఆర్‌జీఎస్‌ఏ అమల్లో అనూహ్య ప్రగతి

వైసీపీ హయాంలో ఢిల్లీ ముందు తలొంచుకున్న రాష్ట్రం.. ఇప్పుడు సగర్వంగా తలెత్తుకుని నిలబడింది. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్(ఆర్‌జీఎస్‌ఏ) అమలును అటకెక్కించిన జగన్ ప్రభుత్వానికి హస్తినలో నాడు అవమానాలు ఎదురవగా.. అదేపథకాన్ని అమలు చేయడంలో వేగం పెంచిన ప్రస్తుత ప్రభుత్వానికి ప్రశంసలు దక్కాయి. ఈ పథకాన్ని సమగ్రంగా అమలు చేస్తున్న రాష్ట్రాల్లో నాడు 24వ స్థానంలో ఉన్న ఏపీ.. నేడు 1వ స్థానానికి ఎగబాకి దేశరాజధానిలో సత్తా చాటింది!

- కేంద్ర ప్రభుత్వ పథకం సద్వినియోగం
- 2.56 లక్షల మంది ప్రజాప్రతినిధులు, అధికారులకు 'అభియాన్' కింద శిక్షణ
- దేశంలో 24వ స్థానం నుంచి 1వ మెట్టుకు
- జగన్ హయాంలో దీనిని పట్టించుకోని వైనం
- దీంతో కేంద్రం ముందు తలొంచుకున్న రాష్ట్రం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

కేంద్ర ప్రభుత్వ పథకాలను గత జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకుంటూ.. ఢిల్లీ పెద్దల మన్ననలు పొందుతోంది. గత టీడీపీ హయాంలో ప్రతి శాఖకు సంబంధించి లక్ష్యాలు సాధించడంలో ముందున్న రాష్ట్రాన్ని.. వైసీపీ అధికారంలోకి వచ్చాక వెనక్కినెట్టింది. పలు పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా కేంద్ర పథకాలను అటకెక్కించింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని స్థానికసంస్థల ప్రజాప్రతినిధుల శిక్షణకు ఉద్దేశించిన కీలక పథకం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్(ఆర్‌జీఎస్‌ఏ)ను సైతం జగన్ సర్కారు విస్మరించింది. ఒక్క ప్రజాప్రతినిధికి కూడా శిక్షణ ఇవ్వకపోవడంతో కేంద్రం నుంచి రూపాయి నిధులు కూడా రాలేదు. దీంతో రాష్ట్రం దేశంలో 24వ స్థానంలో నిలిచింది. ఢిల్లీలోని కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ అధికారుల వద్దకు వెళ్లినప్పుడు తప్పు చేసిన వాళ్లలా మన అధికారులు తలవంచుకునేవారు.

2.56 లక్షల మందికి శిక్షణ

ఆర్‌జీఎస్‌ఏ ద్వారా 2024-25 సంవత్సరంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్‌సంస్థ ఉద్యోగులు సుమారు 3 లక్షల మందికి శిక్షణ ఇచ్చేందుకు లక్ష్యాలు నిర్దేశించగా.. జూలై నుంచి నవంబరు లోపు 1.36 లక్షల మందికి శిక్షణ ఇచ్చారు. దీంతో గత ఏడాది రాష్ట్రం దేశంలో నాలుగో స్థానం సాధించింది. ఇక, 2025-26లో ఇప్పటి వరకు 2.56 లక్షల మందికి శిక్షణ ఇచ్చి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమీక్షలు, అధికారుల పనితీరుతో ఆర్‌జీఎస్‌ఏ అమలులో 18 నెలల్లో మొదటి స్థానానికి ఎగబాకింది. శిక్షణ పరంగా పలు వినూత్న విధానాలు తీసుకొచ్చారు. మహిళా ప్రజా ప్రతినిధులు సహకారం, పంచాయతీల్లో ఆదాయం పెంపు, మహిళా ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీ నమూనా, ఎంపీడీఓలు, డీడీఓలకు, జూనియర్ అసిస్టెంట్లకు ఫౌండేషన్ కోర్సుల్లో శిక్షణ అందించడం ద్వారా అటు సంస్థలు, ఇటు ఉద్యోగుల సామర్థ్యం పెంచేందుకు పంచాయతీరాజ్ అధికారులు కృషి చేశారు. విశాఖపట్నం ఐఐఎం నేతృత్వంలో 500 మంది పంచాయతీరాజ్ అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు ఎస్ఐఆర్‌డీ ఎంఓయూ చేసుకుంది. మొదటి బ్యాచ్‌లో 57 మందికి శిక్షణ ఇచ్చారు.

శిక్షణసంస్థపై ప్రత్యేక దృష్టి

పంచాయతీరాజ్ విభాగంలో ఉద్యోగులు, స్థానిక సంస్థల ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారు గ్రామీణాభివృద్ధి కోసం ప్రభావవంతంగా కృషి చేయగలరని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ భావించారు. ఈ క్రమంలోనే 617 గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలను మంజూరుచేశారు. వాటిలో చాలా భవనాల నిర్మాణాలు పూర్తవుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బంది వెయ్యిమందిని ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లి పంచాయతీరాజ్‌శాఖ పనితీరుపై అధ్యయనం చేశారు. కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ ఆదేశాలతో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను విజయనగరంలోని కేంద్రగిరిజన యూనివర్సిటీలో ఏర్పాటు చేశారు. రూ.కోటితో రాష్ట్రస్థాయి కేంద్రాన్ని(స్టూడియో) ఏర్పాటుచేశారు. ఇలా పలు కార్యక్రమాల ద్వారా ఆర్‌జీఎస్‌ఏకు తిరిగి పూర్వ వైభవం తీసుకురాగలిగారు. కేంద్రం సహకారంతో ఆర్‌జీఎస్‌ఏను అమరావతిలో నెలకొల్పడంద్వారా దేశంలో ఈ శిక్షణా సంస్థను తలమానికంగా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

పవన్ కల్యాణ్ చొరవతో

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు తిరిగి 'ఆర్‌జీఎస్‌ఏ' పథకాన్ని గాడిలో పెట్టారు. దీంతో ఇప్పుడు దేశంలో ఆర్‌జీఎస్‌ఏ కింద స్థానిక ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇవ్వడంలో ఏపీ వడివడిగా పుంజుకుని.. 24వ స్థానం నుంచి 1వ స్థానానికి చేరుకుంది. ఈ పరిణామంపై పంచాయతీరాజ్ అధికారులు స్పందిస్తూ.. కేంద్ర అధికారుల ముందు రాష్ట్రాన్ని తలెత్తుకునేలా చేశామన్నారు.

త్వరితగతిన పాస్ పుస్తకాల జారీ



- 45 రోజుల్లో ఇనాం భూములకు పరిష్కారం
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): భూముల రీ సర్వే జరిగిన ప్రాంతాల్లో వెంటనే పట్టాదారులకు పాసు పుస్తకాలు అందజేస్తామని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. పాసు పుస్తకాల పంపిణీలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమే అని ఆయన అంగీకరించారు. ఇకపై త్వరితగతిన రైతులకు పాసు పుస్తకాలు చేరుస్తామన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎం సమీక్ష అనంతరం మంత్రి అనగాని విలేకరులతో మాట్లాడారు. ఏఐ సహకారంతో రెవెన్యూశాఖలో జీరో ఎర్రర్ లక్ష్యంగా పనిచేస్తామని మంత్రిచెప్పారు. గతంలో జగన్ ప్రభుత్వం రీ సర్వే పేరిట చేసిన తప్పులను గత ఏడాదిన్నర కాలంలో సరిదిద్దామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆటో మ్యుటేషన్ ప్రారంభించామని, ఇప్పటికే 1.74 లక్షల ఆటో మ్యుటేషన్లు పూర్తయ్యాయన్నారు. భూమి రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆన్‌లైన్‌లో ఆటో మ్యుటేషన్ జరిగి, ఆయా డాక్యుమెంట్లు రిజిస్టర్ పోస్టులో భూ యజమానికి చేరేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ఇక ప్రతీ గురువారం రెవెన్యూ సమస్యలపై కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. 45 రోజుల్లోగా ఇనాం భూములకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేయాల్సి ఉందని మంత్రి అనగాని వ్యాఖ్యానించారు.

విదేశీ విద్యకు చలో!

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ మంది ఎంపిక చేసుకుంటున్నారు. ఇటీవల బ్రిటన్ వీసాను సులభతరం చేయడంతో ఎక్కువ మంది తెలుగు విద్యార్థులు రెండో ఆప్షన్ కింద లండన్‌ను ఎంచుకుంటున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణాంకాలను పరిశీలిస్తే ఎక్కువ మంది ఏపీ నుంచే విదేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్తున్నట్టు స్పష్టమవుతోంది. 2016లో దేశం నుంచి 3.71లక్షల మంది వెళ్తే వారిలో ఏపీ విద్యార్థులు 46,818 మంది ఉన్నారు. 2017లో 56,093 మంది, 2018లో 62,771 మంది, 2019లో 35,614 మంది విదేశీ విద్య కోసం వెళ్లారు. 2021లో కొవిడ్ నేపథ్యంలో ఆ సంఖ్య 11,790కు తగ్గిపోయింది. కొవిడ్ అనంతరం ఆ సంఖ్య మళ్లీ భారీగా పెరిగింది. తాజాగా 'ఓపెన్ డోర్స్' సంస్థ విడుదల చేసిన నివేదికలో విదేశీ విద్యకోసం భారతీయ విద్యార్థుల్లో మహారాష్ట్ర తర్వాత ఏపీ విద్యార్థులే అత్యధికంగా ఉన్నారని స్పష్టం చేసింది. మహారాష్ట్ర, ఏపీ, పంజాబ్, తెలంగాణనుంచి ఎక్కువమంది విదేశాల్లో చదువుతున్నారు.

అమెరికాలో తెలుగు హవా

ఇతర దేశాలు ఒకెత్తు అయితే.. అమెరికా వెళ్లడానికి ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తి చూపుతారు. 'ఓపెన్ డోర్స్' నివేదిక ప్రకారం 2024-25లో 3,63,019 మంది విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు వెళ్లారు. వారిలో ఎక్కువ మంది తెలుగు విద్యార్థులు ఉన్నట్లు అంచనా. యూఎస్ కాన్సులేట్ వివరాల ప్రకారం 2023లో 1.8 లక్షల మంది విద్యార్థులకు అమెరికా వీసాలు జారీచేస్తే అందులో 56శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారు. వీరిలో 22శాతం మంది విద్యార్థులు ఏపీ నుంచి ఉండచ్చని అంచనా. మిగిలినవారు తెలంగాణ నుంచి వెళ్లారు. అలాగే కెనడాకు ఎక్కువగా వెళ్తున్న విద్యార్థులు కూడా తెలుగువారే. మరో నివేదిక ప్రకారం విదేశాల్లో చదువుకునేందుకు వెళ్తున్న భారతీయ విద్యార్థుల్లో ఏపీ వాటా 12శాతంగా ఉంది. మహారాష్ట్ర 11శాతం, గుజరాత్ 8శాతం, తమిళనాడు 7శాతం, కర్ణాటక 5శాతం మంది ఉన్నారు. కాగా, ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన కొత్త వీసా ఆంక్షల నేపథ్యంలో అమెరికాకు వెళ్లేవారి సంఖ్య కొంతమేరకు తగ్గుముఖం పట్టింది.

ప్రపంచమంతా భారతీయులు

అమెరికా, కెనడా, లండన్ లాంటి దేశాలతో పాటు భారతీయ విద్యార్థులు ప్రపంచమంతా విస్తరిస్తున్నారు. ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలకు వెళ్తున్నారు. కేంద్రప్రభుత్వ నివేదిక ప్రకారం 2024లో ఆస్ట్రేలియాకు 68,572 మంది వెళ్లారు. బంగ్లాదేశ్‌కు 29,323 మంది, కెనడాకు 1,37,608 మంది, చైనాకు 4,978 మంది, సైప్రస్‌కు 3,162 మంది, ఫ్రాన్స్‌కు 8,536 మంది, జార్జియాకు 9,720 మంది, జర్మనీకి 34,702 మంది, ఐర్లాండ్‌కు 10,438 మంది, ఇటలీకి 3,965 మంది, ఖజకిస్తాన్‌కు 11,638 మంది, కిర్గిస్తాన్‌కు 11,875 మంది, న్యూజిలాండ్‌కు 7,297 మంది, ఫిలిప్పీన్స్‌కు 8,101 మంది, రష్యాకు 31,444 మంది, సింగపూర్‌కు 14,547 మంది, యూకేకు 98,890 మంది, యూఎస్‌కు 2,04,058 మంది, ఉజ్బెకిస్తాన్‌కు 9,915 మంది వెళ్లారు. ఇలా.. ప్రపంచంలో 215 దేశాల్లో భారతీయ విద్యార్థులు చదువుతున్నారు.

'పూర్వోదయ'తో ఉషోదయం

- మూడు ప్రాంతాల అభివృద్ధికి కార్యాచరణ: సీఎం

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పూర్వోదయ పథకం కింద కేంద్రం ఇచ్చే నిధుల ఆధారంగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాల అభివృద్ధికి సత్వరం ప్రతిపాదనలు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యాన పంటల విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు ఈ పథకం నిధులను వినియోగించాలన్నారు. మంగళవారం సచివాలయంలో పూర్వోదయ పథకం ప్రతిపాదనలపై సీఎం సమీక్షించారు. "ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో 82 క్లస్టర్లు ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి, 20లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు విస్తరించేలా చర్యలు చేపట్టాలి. పూర్వోదయలో భాగంగా రూ.40వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. ఇందులో రూ.20వేలకోట్లు సాగునీటి ప్రాజెక్టులకు, మిగతా రూ.20వేల కోట్లతో మౌలిక వసతుల ప్రాజెక్టులను చేపట్టాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. ఇందులో రూ.ఐదు వేల కోట్లతో ప్రత్యేకంగా గ్రామీణ రహదారులు నిర్మించాలి. వాటికి జాతీయ, రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలి. అలాగే ప్రకాశం, రాయలసీమ పరిధిలో మొత్తం 23 మేజర్, మీడియం ప్రాజెక్టులను, 1,021 చెరువులను పూర్తి చేసి, ఉద్యాన పంటలకు నీరు అందించేలా కార్యాచరణ చేపట్టాలి" అని సీఎం నిర్దేశించారు. కాగా, పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుల అనుసంధానంపై కూడా అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే నెల్లూరు,ప్రకాశం జిల్లాల్లో కొత్తగా ఏడు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులు చెప్పారు. మరో ఆరు లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 60 లక్షల మందికి తాగునీరు అందుతుందని వివరించారు. పారిశ్రామిక అవసరాలకు 20 టీఎంసీల నీరు కేటాయించే వీలుంటుందని చెప్పగా, ఇందుకు సంబంధించి త్వరలోనే పనులు మొదలు పెట్టాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వృద్ధి రేటును పెంచేదెలా?

రాష్ట్రంలో వృద్ధి రేటు పెంపునకు రానున్న నాలుగు నెలల్లో తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన ప్రణాళికపై సచివాలయంలో బుధవారం మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించనున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై చర్చించి, మూడు, నాలుగు త్రైమాసికాల్లో సాధించాల్సిన లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తారు.

పథకాలు, పౌర సేవలపై ప్రజల్లోని సంతృప్త స్థాయిని అంచనా వేయడంతోపాటు ఫైళ్ల క్లియరెన్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటాలేక్, ఐటీ అప్లికేషన్లపై అధికారులు ప్రజంటేషన్ ఇస్తారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదుల పరిష్కారంపై హెచ్‌ఓడీలకు సీఎం సూచనలు ఇస్తారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్రంలో అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి ఫలితాలపై, గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న రుణాలు, వాటి రీస్ట్రక్చరింగ్ అంశాలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహిస్తారు.

నెలలో 'ఫ్రీ హోల్డ్'!

(మొదటి పేజీ తరువాయి)

అవకాశమని సీఎం స్పష్టం చేశారు. నెలరోజుల్లోగా తేల్చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కూడా తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం అనగాని నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సచివాలయంలో భేటీ కానుంది. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రికి నివేదించారు. మంగళవారం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి సచివాలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అనగాని సత్యప్రసాద్, ఆ శాఖ స్పెషల్ సీఎస్ జి. సాయిప్రసాద్, ఇతర అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. 'రెవెన్యూ రాంగ్ రూట్' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన వార్తల్లో ప్రస్తావించిన ప్రజా ఫిర్యాదులు, ఫ్రీహోల్డ్ భూములు, 22(ఏ) అంశాలు, ఇంకా కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న భూ కబ్జా నిరోధక చట్టం-2024కు సంబంధించిన బిల్లు వంటి కీలక విషయాలపై సీఎం ఆరా తీశారు. విశ్వసనీయంగా తెలిసిన సమాచారం ప్రకారం....రెవెన్యూలో ఉన్న అనేకానేక అంశాలపై సాయిప్రసాద్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఫ్రీ హోల్డ్ భూముల అంశం చర్చకొచ్చినప్పుడు సీఎం ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసైన్డ్ భూములకు సంబంధించి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవీ..

- మున్సిపల్ ప్రాంతాల పరిధిలో అసైన్డ్ భూములను కేటాయించిన కేసుల్లో 250 చదరపు గజాల వరకు బేసిక్ విలువలో 50 శాతం ధరకు క్రమబద్ధీకరించాలి.
- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అసైన్డ్ భూములు దురాక్రమణకు గురయితే ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల చట్టం-1977 (పీఓటీ) ప్రకారం చర్యలు తీసుకోవాలి.
- అక్సాసాగులో ఉన్న రైతులు తమ భూముల వెంటే ఉన్న ప్రభుత్వ భూమి లేదా అసైన్డ్ భూమిని సాగులో కలుపుకుంటే , ఆ భూమి విస్తీర్ణం తక్కువగా ఉంటే, వెంటనే గుర్తించి స్థానిక సబ్‌రిజిస్ట్రార్ విలువ ప్రకారం క్రమబద్ధీకరించాలి. ఒకవేళ కబ్జాకు గురయిన భూమి పెద్ద విస్తీర్ణంలో ఉంటే వెంటనే స్వాధీనం చేసుకోవాలి.
- అనంతపురంతో పాటు ఇతర జిల్లాల్లో ఉన్న బంజరు భూములు 1954కు ముందే రిజిస్టర్ ఆఫ్ హోల్డింగ్స్ పరిధిలో ఉండి, వాటిపై అనేక లావాదేవీలు ఇప్పటికే జరిగి ఉంటే, ఆ భూములను నిషేధ జాబితా 22(ఏ) నుంచి తొలగించాలి.
- రాష్ట్రంలో 1999 వరకు రైతు సహకార సొసైటీలు రుణాల కోసం అసైన్డ్ భూములను తనఖా పెట్టి రుణాలు తీసుకున్నాయి. సొసైటీలు రుణాలు చెల్లించని పక్షంలో కోర్టు ఆదేశాలతో ఆ భూములను వేలం వేశారు. వేలం వేసిన భూములను ఇప్పటికీ 22(ఏ)లో ఉంచారు. వాటిని నిషేధ జాబితా నుంచి తొలగించాలని కోర్టులు అనేక సందర్భాల్లో ఉత్తర్వులు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో వేలం వేసిన భూములను వెంటనే నిషేధ జాబితా 22(ఏ) నుంచి తొలగించాల్సిందే.
- ఇనాంలో దేవుడి భూములు మినహా, మిగిలిన సేవల పరిధిలోని భూములపై అమల్లో ఉన్న ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోవాలి. ఇంకా 2013 వరకు అనేక రకాల ఇనాం భూములపై రిజిస్ట్రేషన్లు జరిగాయి. అమల్లో ఉన్న ఉత్తర్వుల ఆధారంగా ఇనాం భూములను నిషేధ జాబితా నుంచి తొలగించాలి.
- పట్టణ గరిష్ఠ భూపరిమితి(యూఎల్‌సీ) భూములపై నిర్ణయాలను ప్రతీసారి మంత్రివర్గ ఆమోదం కోసం పంపిస్తున్నారు. సీసీఎల్ఏ స్థాయిలోనే ఆ నిర్ణయం తీసుకోవాలి.
- పట్టా భూములను నిబంధనలకు విరుద్ధంగా అసైన్‌మెంట్ భూములుగా (5,433 ఎకరాలు) చూపించారు. వాటిని ఫ్రీ హోల్డ్ చేశారు. ఇది పూర్తిగా తప్పు. తక్షణమే ఆ భూములను తిరిగి అసైన్డ్ జాబితా నుంచి తొలగించి, పట్టా భూములుగా మార్చాలి.
- కలెక్టర్ ఉత్తర్వులు లేకుండానే 64,151 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు. ఈ భూముల విషయంలో రైతులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలి.
- చుక్కల భూముల పరిధిలో 17,901 ఎకరాల భూమిని లోగడ ఫ్రీ హోల్డ్ చేశారు. ఇవి నిబంధనల ప్రకారమే ఉన్నాయి. కాబట్టి రైతులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలి.
- రైతులభూముల కొలతల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. రికార్డు ప్రకారం వారున్న హద్దుల మేరకే విస్తీర్ణం ఖరారు చేయాలి. భూమి తగ్గిందనే పేరిట కొత్త సమస్యలు తీసుకురావొద్దు.
- 22(ఏ) చిక్కులకు పరిష్కారం
- నిషేధ భూముల జాబితా విషయంలో రెవెన్యూ శాఖ చేసిన పలు ప్రతిపాదనలకు సీఎం ఆమోదం తెలిపారు. ఆ నిర్ణయాలివే..
- నిబంధనల మేరకు ఉన్న మాజీ సైనికుల భూములను నిషేధ గడువు ముగిసిన తర్వాత 22(ఏ) జాబితా నుంచి తొలగించాలి.
- రాష్ట్రంలో 18-06-1954కు ముందు అసైన్‌మెంట్ అయిన భూములపై నిర్దిష్ట డాక్యుమెంట్లను పరిశీలించి నిషేధ జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

ఆ భూముల వివరాలు రీ సర్వే రికార్డుల్లో చేర్చాలి

- గ్రామ సర్వీసు ఇనాంలపై కూడా సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రెవెన్యూశాఖ ఇచ్చిన జీవో 310 ప్రకారం గ్రామ సర్వీసు ఇనాం భూములపై జారీ అయిన రైత్వారీ పట్టాలు చెల్లుబాటవుతాయి. కాబట్టి, ఆ పట్టాలు కలిగిన వారు, లేదా వారి వారసులు, ఇంకా వారి నుంచి అధికారికంగా కొనుగోలు చేసిన వారికి హక్కులు ఉంటాయి.
- అలాంటి భూముల వివరాలను రీ సర్వే రికార్డుల్లో చేర్చాలి. ఇంకా 2013కు ముందే రైత్వారీ పట్టాలు పొందిన భూములను 2023లో ఇచ్చిన జీవో 310 ప్రకారం పునరుద్ధరించారు. కాబట్టి, ఆ పట్టాలున్న భూములను మళ్లీ 22(ఏ)లో పెట్టడానికి వీల్లేదు. ఒక వేళ అలాంటి భూములను రీ సర్వేలో తిరిగి సర్వీస్ ఇనాం, ఇనాంగా నమోదు చేసి, వాటిని 22(ఏ) లో పెడితే వెంటనే సరిచేయాలి. అంటే, ఆ భూములను నిషేధ జాబితా నుంచి తొలగించి జీవో 310 ప్రకారం రైత్వారీ పట్టాలుగానే గుర్తించాలి.
- రైతుల పట్టా భూములను సుమోటోగానే నిషేధ జాబితా 22(ఏ) నుంచి తొలగించేలా రెవెన్యూ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి.
- రైతుల సాగు భూమి ఉన్న నిర్దిష్ట భూమిని కాకుండా, మొత్తం సర్వే నంబరు పరిధిలో ఉన్న భూములను నిషేధ జాబితాలో చేర్చినట్టు ఫిర్యాదులున్నాయి. వాటిని వెంటనే సెటిల్ చేయాలి.
- చుక్కల భూములు, అనాధీనం, షరతుగల పట్టా భూములపై చట్టం, నిబంధనల మేరకు రైతులకు హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల ద్వారా లోగడ అనేక ఉత్తర్వులు, ఐదేశాలు ఇచ్చింది. కానీ జగన్ సర్కారు చేపట్టిన రీసర్వే సందర్భంగా ఆ కేటగిరీ భూములను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చి, నిషేధ జాబితాలో చేర్చా రు. వాటికి నిషేధ విముక్తి కల్పించాలి.

జేసీలదే బాధ్యత

జిల్లా స్థాయిలో రెవెన్యూశాఖ సమస్యల పరిష్కారంలో జిల్లా జాయింట్ కలెక్టర్లదే నైతిక బాధ్యత అని సీఎం స్పష్టం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం అనేది జేసీల పనితీరుకు, పోస్టింగ్‌లకు కొలమానంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు, ఈ విషయంలో జేసీలకు స్పష్టమైన మెసేజ్ పంపించాలని స్పెషల్ సీఎస్‌ను సీఎం ఆదేశించారు.

జేసీ నుంచి అధికారాల బదలాయింపు

కీలకమైన రెవెన్యూ అధికారాలు జాయింట్ కలెక్టర్ వద్దే ఉండటం వల్ల కూడా కొన్ని సమస్యలు వస్తున్నాయని సీఎం వద్ద రెవెన్యూశాఖ ప్రస్తావించింది. ఈనేపథ్యంలో వెబ్‌ల్యాండ్‌లో కీలక మార్పులు, సవరణలు మినహా మిగిలిన కొన్ని అధికారాలను ఆర్‌డీఓకు, మరి కొన్ని తహసీల్దార్లకు బదలాయించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. భూమి, దాని అనుబంధ అంశాల్లో పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి లక్షల సంఖ్యలో పిటిషన్లు వచ్చాయి. మ్యుటేషన్, పట్టాదారు పాసుపుస్తకాల మీద 1.97 లక్షలు భూమి తీరు, స్వభావ సంబంధిత వివాదాల పరిష్కారం కోరుతూ లక్ష, రీ సర్వే తర్వాత తమ భూమి తగ్గిందని మరో లక్ష, జాయింట్ ఎల్‌పీఎంలపై 2.40 లక్షల ఫిర్యాదులు వచ్చాయని అధికారులే సీఎంకు నివేదించారు. ఈ గణాంకాలు చూసి సీఎం ఆశ్చర్యపోయారు. ఇన్ని సమస్యలు వస్తుంటే, మీరు చూపించిన పరిష్కారం ఏమిటంటూ సీఎం అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం సాగుతున్న భూముల సర్వేను 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. జాయింట్ ఎల్‌పీఎమ్‌ల సమస్యను సత్వరమే పరిష్కరించాలన్నారు.

రిజిస్ట్రేషన్లతో 10వేల కోట్ల ఆదాయం

రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం పెరగాలని సీఎం దిశానిర్దేశం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.10,169 కోట్ల ఆదాయం తీసుకురావాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. మార్కెట్ విలువ ఆధారంగా భూమి ధరలు అప్‌గ్రేడ్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. టెన్త్ సర్టిఫికెట్ ఆధారంగా కుల ధ్రువీకరణ పత్రాల జారీపై సీఎం ఆరాతీశారు. విద్యార్థుల పదవ తరగతి సర్టిఫికెట్ ఆధారంగా కుల ధ్రువీకరణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు.



అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

రాజధాని రైతుల ప్లాట్లలో మౌలిక వసతులు

» ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తాం : మంత్రి నారాయణ

తుళ్లూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): రాజధాని రైతులకు కేటాయించిన ప్లాట్లలో ఏడాదిలోగా మౌలిక వసతుల కల్పన పూర్తవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. రాజధానిలో జరుగుతున్న రోడ్ల నిర్మాణాలు, రైతుల ప్లాట్ల అభివృద్ధి పనులను అధికారులు, ఇంజనీర్లతో కలిసి మంగళవారం పరిశీలించారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పెండింగ్ పనులు, గుంటూరు చానల్‌పై మంగళగిరి రోడ్డును సీడ్ యాక్సిస్ రహదారితో కలిపేలా నిర్మిస్తున్న స్టీల్ వంతెన పనులను మంత్రి పరిశీలించారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఇప్పటికే ప్లాట్ల కేటాయింపు తుది దశకు చేరుకుందని నారాయణ చెప్పారు. మొత్తం 29 గ్రామాల రైతులకు ఎల్పీఎస్ లేఅవుట్‌లను 13 జోన్లుగా విభజించి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ ప్లాట్లలో ఏడాదిలోగా డ్రైనేజీలు, ఇతర పనులు పూర్తవుతాయని వివరించారు. మరో ఏడాదిన్నరలోగా రోడ్ల నిర్మాణాలు కూడా పూర్తవుతాయని తెలిపారు. ఒక్కటి మినహా మిగతా జోన్లలో రోడ్ నెట్‌వర్క్, తుఫాను నీటి కాలువలు, మురుగునీటి నెట్‌వర్క్, తాగునీరు, ఎస్టీపీలు, వంతెనల నిర్మాణం కోసం మొత్తం రూ.23,645.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రైతులకు రుణాల జారీపై బ్యాంకర్లతో సీఎం చంద్రబాబు మాట్లాడుతున్నారని చెప్పారు.

కరకట్ట ప్రయాణం తగ్గిస్తాం

'ప్రస్తుతం విజయవాడ నుంచి అమరావతి రాజధానిలోకి వెళ్లాలంటే ప్రకాశం బ్యారేజీ దిగువన కరకట్ట మీదుగా సీడ్ యాక్సిస్ రోడ్డులోకి వెళ్లాల్సి వస్తోంది. ఈ నెలాఖరు నాటికి సీడ్ యాక్సిస్ రోడ్డును మరికొంతమేర అందుబాటులోకి తీసుకువచ్చి కరకట్ట ప్రయాణం తగ్గిస్తాం. ప్రకాశం బ్యారేజీ నుంచి ఉండవల్లి సెంటర్ మధ్యలో సీడ్ యాక్సిస్ రోడ్డును అనుసంధానించేలా గుంటూరు చానల్‌పై స్టీల్ వంతెన నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఫిబ్రవరి 15 నాటికి ఈ వంతెన నిర్మాణం పూర్తయితే అసలు కరకట్టతో సంబంధం లేకుండానే రాజధానిలోకి నేరుగా వెళ్లిపోవచ్చు.' అని నారాయణ తెలిపారు. రాజధానికి భూములిచ్చిన 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్లు కేటాయించామని తెలిపారు. వీటిలో ఇప్పటివరకు 27,105 మందికి 61,753 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తయిందని చెప్పారు. ఇంకా 2,128 మంది రైతులకు చెందిన 7,668 ప్లాట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. దీనిపై రైతులకు సమాచారం ఇస్తున్నామన్నారు.

అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి అభివృద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సహకారంతో రూ.1,055 కోట్లు మంజూరు చేస్తూ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాజధాని అభివృద్ధి కోసం ప్యాకేజీ 43 కింద రూ.560.57 కోట్లు, ప్యాకేజీ 44 కింద రూ.494.86 కోట్ల నిధులు మంజూరు చేసింది.

పోలవరం ప్రాజెక్టు గ్యాప్-2లో రాతి పనులు ప్రారంభం

పోలవరం డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు గ్యాప్-2 ప్రాంతం లో రాతి పనులను అధికారులు, మేఘా కంపెనీ కాంట్రాక్టర్లు మంగళవారం శాస్త్రోక్తంగా పూజలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ ఈఈలు శ్రీనివాస్, వెంకటరమణ, ప్రేమ్‌చంద్, మేఘా జనరల్ మేనేజర్ ఎం.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డయాఫ్రంవాల్ ఎగువ, దిగువ వైపున మట్టి నింపే పనులు వేగవంతం చేశామన్నారు. గ్యాప్ 1లో పనులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయని తెలిపారు.

పందెం కోళ్లూ.. జర భద్రం!



» మాయమవుతున్న పుంజులు

» అదను చూసి తస్కరిస్తున్న చోరులు

(తాడేపల్లిగూడెం రూరల్-ఆంధ్రజ్యోతి)

సంక్రాంతి సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో ఇప్పుడు పందెం కోళ్ల మాయమవుతుండడం పెంపకందారులను కలవరపెడుతోతంది. గోదావరి జిల్లాల్లో ఎక్కువగా పందేలకు పుంజులను సిద్ధం చేస్తుండగా.. కొన్ని గ్రామాల్లో ఒక కుటీర పరిశ్రమగా వీటిని పెంచుతుంటారు. ఇదే తరుణంలో చోరులు తమ చేతివాటం చూపిస్తున్నారు. ఎంతో ఖర్చుపెట్టి శ్రద్ధతో పెంచిన కోళ్ల తెల్లారేసరికి కనిపించకపోవడంతో పెంపకందారులు లబోదిబోమంటున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేటలో 2 రోజుల క్రితం 3 పందెం పుంజులను ఎత్తుకెళ్లిపోయారు. వాటి ధరలు ఒక్కొక్కటి రూ.10వేలకు పైగానే పలుకుతుండగా.. ఇలా జిల్లాలోని పలు గ్రామాల్లో పుంజుల చోరీలు జరిగినట్లు సమాచారం!

ఎంతో కష్టపడి పెంచుకుంటే..

పుంజులను ఏడాది పాటు పసిపిల్లల్లా ఎంతో జాగ్రత్తగా.. పెంచిన పెంపకందారులకు దొంగలు సవాల్ విసురుతున్నారు. పండగ సమీపిస్తున్న తరుణంలో పందేల కోసం పుంజులు కొంటామని కొందరు వ్యక్తులు బ్యాచ్‌ల వారీగా పల్లెల్లో గాలిస్తున్నారు. పెంపకందారుల వద్ద పుంజులను చూసి వాటి రంగు, పందేల హిస్టరీ, బ్రీడ్ తెలుసుకుని బేరమాడుతున్నారు. బేరం తెగకపోవడంతో మళ్లీ వస్తామంటూ వెళ్లిపోతున్నారు. అయితే ఇలా బేరం ఆడిన పదిరోజులకు ఆ పుంజులపై నిఘా వేసి తస్కరిస్తున్నారు.

ఆన్‌లైన్‌లో పుంజులంటూ మోసం

మరోవైపు ఆన్‌లైన్‌లో కొందరు పుంజుల ఫొటోలు పెడుతున్నారు. దానికి తగ్గట్టే ఆకర్షణీయమైన ధరలు పెడుతున్నారు. ధర నచ్చి పుంజులు కావాలని వాట్సాప్‌లో కొనుగోలుదారులు బేరమాడితే.. ముందు అడ్వాన్సు కొట్టమని మెసేజ్ చేస్తున్నారు. తీరా అడ్వాన్స్ కొట్టి పుంజుల కోసం వారు చెప్పిన చోటకు వెళ్లి చూస్తే ఆ ఫోన్ నంబరు స్విచ్ఛాఫ్ వస్తోంది. ఆరా తీస్తే అది ఫేక్ అని తెలిసి కంగుతింటున్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలో ఓ యువకుడికి పుంజులు పెంచడం సరదా. ఆన్‌లైన్‌లో సెర్చ్ చేయగా ఓ యాప్‌లో జాతి పుంజులు ఉన్నాయని చూసి పోస్ట్ చేశాడు. అడ్వాన్స్ కింద రూ.పది వేలు ఆన్‌లైన్‌లో పంపాడు. తరువాత ఆ నంబర్ పనిచేయ లేదు. ఏంటని ఆరా తీస్తే అది ఫేక్ అని తేలింది. ఇలా సంక్రాంతి పందేల మాటున పుంజుల మోసాలకు దిగుతున్నారు.

ఎలాగైనా.. కొట్టేద్దాం!

(మొదటి పేజీ తరువాయి)

పాల ఉత్పత్తులు విక్రయిస్తోంది. ఈ సంస్థ ఏర్పడిన తర్వాత అంతకు ముందున్న కార్పొరేషన్ ఉద్యోగులను, రాష్ట్రం నలుమూలల వివిధ సహకార సంస్థల కింద ఉన్న ప్రభుత్వ ఆస్తులను ఏపీడీడీసీఎఫ్‌ఎకు బదలాయిస్తూ 1985, జనవరి 31న జీవో 67ని ఇచ్చింది. ఆయా సంస్థలు తమ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులను ఏపీడీడీసీఎఫ్‌కు బదలాయించి, లీజు ప్రాతిపదికన ఏడాదికి రూ.1000 చెల్లించాలని జీవోలో స్పష్టం చేశారు. ఆ తర్వాత 1995లో ఏపీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ముఖ్య ఉద్దేశం సహకార సంఘాలకు స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వడం. ఈ చట్టం కిందకు మారాలంటే అప్పటి వరకు ఆయా సహకార సంస్థల కింద ఉన్న ఆస్తులను వాటిని లీజుకు ఇచ్చిన ఏపీడీడీసీఎఫ్‌కు అప్పగించేయాలని నిబంధన విధించింది. ఈ మేరకు నంద్యాలలోని కర్నూలు జిల్లా సహకార సంఘం తమ పరిధిలోని ఆస్తులను ఏపీడీడీసీఎఫ్‌కు అప్పగించేసి, ఆమేరకు ఎంవోయూ చేసుకుని మాక్స్ చట్టం కిందకు మారాలి. కానీ, ఎంవోయూ చేసుకోకుండానే కర్నూలు జిల్లా పాడి రైతుల సహకార సంస్థ మ్యాక్స్ చట్టం పరిధిలోకి రావడం.. కర్నూలు డిస్ట్రిక్ట్ మిల్క్ ప్రొడ్యూసర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్(కేడీఎంపీసీయూఎల్-నంద్యాల విజయ డైరీ)గా పేరు మార్చుకోవడం జరిగిపోయాయి. ఇప్పటి వరకు కూడా ఎంవోయూ చేసుకోకుండానే కర్నూలు విజయ డైరీ మ్యాక్స్ చట్టం పరిధిలో కొనసాగుతోంది. ఎంవోయూ చేసుకోకపోవడం వల్ల కర్నూలు విజయ డెయిరీ పరిధిలోని ఆస్తులన్నీ నిబంధనల ప్రకారం ఏపీడీడీసీఎఫ్‌కు చెందుతాయి. అంటే అవన్నీ ప్రభుత్వ ఆస్తులే.

వైసీపీ హయాంలో..

2020లో వైసీపీ హయాంలో డెయిరీ పాలకవర్గం ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశగా పావులు కదపడం ప్రారంభించింది. 2020 నాటికి రూ.25 కోట్లు ఉన్న అప్పులు 2025 నాటికి రూ.100 కోట్లకు చేరాయి. మరోవైపు టర్నోవర్ రూ.100 కోట్ల నుంచి సుమారు రూ.300 కోట్లకు చేరింది. అయితే పాలకవర్గం చూపుతున్న టర్నోవర్ వాస్తవం కాదని కేవలం అప్పుల కోసమే టర్నోవర్‌ను ఎక్కువ చేసి చూపుతున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు అప్పుల ముసుగులో డెయిరీ ఆస్తులను విక్రయించాలన్న ఉద్దేశంతో పాలకవర్గం పావులు కదపడం ప్రారంభించింది. ఈ డెయిరీకి నంద్యాలలో 30, కర్నూలులో 5 ఎకరాలు ఉన్నాయి. వీటి ఖరీదు సుమారు రూ.300 కోట్ల పైచిలుకు ఉంటుంది.

డీసీవో లేఖపై అనుమానం

డెయిరీ ఆస్తులను అన్యాక్రాంతం చేయాలంటే ముందుగా అవి ప్రభుత్వ ఆస్తులు కాదు, తమకే చెందుతాయని నిరూపించుకోవాలి. ఈ ఉద్దేశంతో 2023, జూలైలో డెయిరీ యాజమాన్యం జిల్లా సహకార అధికారి(డీసీవో)కి ఓ లేఖ రాసింది. కర్నూలు డెయిరీ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు ఏమైనా ఉన్నాయా? అని ఆ లేఖలో కోరింది. దీనికి డీసీవో సమాధానమిస్తూ.. కర్నూలు డెయిరీ పరిధిలో ఎలాంటి ప్రభుత్వ ఆస్తులు లేవని లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అయితే, అప్పట్లో వైసీపీ అధికారంలో ఉండడంతో డీసీవోపై ఒత్తిడి తెచ్చి ఈ లేఖ తెచ్చుకున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇదిలావుంటే, డీసీవో ఇచ్చిన లేఖ ఆధారంగా కర్నూలు విజయ డెయిరీ యాజమాన్యం ఇప్పటికే ఆస్తులను విక్రయించేందుకు ప్రైవేటు వ్యక్తులతో ఒప్పందాలు చేసుకుందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు పాలకవర్గం అవినీతి, అక్రమాలపైన, ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేసే ప్రయత్నాలపై ప్రభుత్వానికి కూడా ఫిర్యాదులు అందాయి.



షూటింగ్‌లో జమిందార్ పాత్రలో మంత్రి వాసంశెట్టి సుభాష్

'జమిందార్'గా కార్మిక మంత్రి సుభాష్

» 'ఎవరది?' చిత్రంతో తెరంగేట్రం.. పెదపాడులో సందడిగా షూటింగ్

పెదపాడు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఓవైపు రాజకీయాల్లో బిజీగా ఉంటూనే.. మరోవైపు తెరంగేట్రం చేశారు!. గ్రామీణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలు, దానిమాటున ఆడపిల్లలపై జరిగే బలులు, దారుణాలను ప్రధానాంశంగా తీసుకుని తెరకెక్కిస్తున్న 'ఎవరది' చిత్రంలో ఆయన జమిందార్ పాత్రలో నటిస్తున్నారు. ఏలూరు జిల్లా పెదపాడు గ్రామంలోని పిన్నమనేని చిన్న రాఘవయ్య అనే ఊరి పెద్ద ఇంటి ఆవరణలో మంగళవారం ఈ చిత్రం షూటింగ్ జరిగింది. మంత్రి సుభాష్‌తోపాటు ఇతర నటీనటులతో పలు సన్నివేశాలను చిత్రీకరించారు. మెగా మూవీ క్రియేషన్ బ్యానర్ మీద నిర్మిస్తున్న ఈ సినిమాకు వట్టి శ్యాం నిర్మాత కాగా, జుత్తిగ వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ చూడ్డానికి గ్రామస్థులు చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది.

పరకామణి చోరీ కేసులో

సీఐడీ అదనపు నివేదిక

» రెండు ప్రతులను సీజే ధర్మాసనం ముందు ఉంచాలని రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశం

» నివేదికను పరిశీలించి ఉత్తర్వులు ఇస్తామని స్పష్టీకరణ

అమరావతి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై సీఐడీ అదనపు నివేదికను హైకోర్టులో దాఖలు చేసింది. ఈ అదనపు నివేదిక మరో రెండు సెట్లను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సమర్పించాలని సీఐడీ డీజీని హైకోర్టు ఆదేశించింది. చోరీ కేసు రాజీకి సంబంధించి లోక్ అదాలత్ అవార్డ్ చట్టబద్ధతను తేల్చేందుకు విచారణ జరుపుతున్న ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్.రఘునందనరావుతో కూడిన ధర్మాసనం ముందు, అలాగే కోర్టు ఆఫీసర్‌కు అందజేయాలని రిజిస్ట్రీకి సూచించింది. అదనపు నివేదికను కూడా అధ్యయనం చేసి తగిన ఉత్తర్వులు జారీ చేసేందుకు వీలుగా విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. టీటీడీ పరకామణిలో చోరీపై నమోదైన కేసును లోక్ అదాలత్ వద్ద ఏవీఎస్‌వో వై.సతీష్‌కుమార్, నిందితుడు రవికుమార్‌తో రాజీ చేసుకున్న వ్యవహారం సమగ్రంగా దర్యాప్తు చేయాలని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. చోరీకి పాల్పడ్డ రవికుమార్, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపైన లోతైన దర్యాప్తు చేయాలని ఏసీబీకి స్పష్టం చేసింది. ఈ ఆదేశాలకు అనుగుణంగా దర్యాప్తు చేసి సీఐడీ, ఏసీబీ డీజీలు వేర్వేరుగా నివేదికలను సీల్డ్ కవర్‌లో కోర్టు ముందు ఉంచారు. మంగళవారం వ్యాజ్యం మరోసారి విచారణకు వచ్చింది. న్యాయమూర్తి స్పందిస్తూ.. సీఐడీ అదనపు నివేదిక దాఖలు చేసిన నేపథ్యంలో దానిని కూడా పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. పిటిషన్‌ను నేటికి వాయిదా వేశారు. అంతకుముందు విచారణ ప్రారంభమైన వెంటనే న్యాయవాది ఉన్నం అఖిల్ చౌదరి స్పందిస్తూ.. తాను సీఐడీ తరఫున హాజరయ్యానని వివరించారు. న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఇదే పిటిషన్‌లో ఏపీ సాధుపరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసానందను ప్రతివాదిగా చేర్చుకోవాలని కోరుతూ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసిన మీరు.. సీఐడీ తరఫున వాదనలు వినిపించడం సరి కాదన్నారు. దీంతో కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు న్యాయవాది అఖిల్ చౌదరి తెలిపారు.

వీఆర్ఎస్సా.. బదిలీనా!

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఉద్యోగులు కొనసాగుతుండటంపై హిందూ సంఘాలు ఎప్పటినుంచో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో కొత్త బోర్డు ఏర్పాటు కాగానే ఈ అంశంపై దృష్టి సారించింది. హిందూయేతర ఉద్యోగులను ఎట్టి పరిస్థితుల్లోనూ దేవస్థానంలో కొనసాగించే ప్రసక్తే లేదని చైర్మన్ బీఆర్ నాయుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే కుండబద్దలు కొట్టారు. ప్రస్తుత బోర్డు ఏర్పాటైన తర్వాత జరిగిన రెండో సమావేశంలోనే ఈ అంశాన్ని అజెండాలో చేర్చి చర్చించారు. ఇతర మతాలకు చెందిన ఉద్యోగులకు ఉద్వాసన పలికేందుకు రెండు ప్రత్యామ్నాయాలు నిర్ణయించారు. అందులో మొదటిది స్వచ్ఛంద పదవీ విరమణ(వీఆర్ఎస్). దీనికి ముందుకొచ్చే వారికి మిగిలిన సర్వీసు కాలానికి గానూ ఇవ్వాల్సిన జీతభత్యాలను ఒకేసారి చెల్లిస్తారు. అందుకు అంగీకరించని వారిని ప్రత్యామ్నాయంగా ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేస్తారు. ఈ రెండింటినీ అన్యమత ఉద్యోగుల ఎదుట ఉంచి వారి అభీష్టం మేరకు అమలు చేయాలని పాలకమండలి నిర్ణయించింది. ఇందుకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై కసరత్తు చేసిన ప్రభుత్వం తాజాగా టీటీడీ ప్రతిపాదనలు అమలు చేయడానికి అనుమతిచ్చింది. ఈ మేరకు దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి గత శనివారం టీటీడీకి ఉత్తర్వులు అందాయి.

ఎస్ఆర్‌లో మతం పేర్కొంది 40 మందే

ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో అన్యమత ఉద్యోగుల తొలగింపుపై టీటీడీ కసరత్తు ప్రారంభించింది. టీటీడీలో ఇతర మతాలకు చెందినవారిని నియమించరాదంటూ నిబంధనలు అమల్లోకి రాకముందే పలువురు ఉద్యోగాల్లో చేరారు. అలాంటి వారు సర్వీసు రిజిస్టర్లలో తమ మతాలను స్పష్టంగా పేర్కొన్నారు. వారిలో చాలామంది ఇప్పటికే రిటైరయ్యారు. ఇప్పటికీ సర్వీసులో ఉన్న ఈ తరహా ఉద్యోగులు 40 మంది మాత్రమేనని సమాచారం. తొలుత వీరికి స్వచ్ఛంద పదవీ విరమణకు అవకాశం ఇస్తూ సర్క్యులర్ జారీ చేయనున్నారు. వీఆర్ఎస్ ప్రతిపాదనకు అంగీకరించని ఉద్యోగుల జాబితాను దేవదాయ శాఖ ద్వారా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖకు టీటీడీ పంపనుంది. ఆ శాఖ అందుబాటులో ఉన్న ఖాళీలకు అనుగుణంగా వారిని ఆయా పోస్టులకు బదిలీ చేయనుంది. ఈ ప్రక్రియ త్వరలో ముగియనుంది.

వివాదం అంతా వారితోనే

సర్వీసు రిజిస్టర్లలో హిందువులుగా పేర్కొని కూడా.. ఇతర మతాలను అనుసరిస్తున్న ఉద్యోగులు టీటీడీలో పెద్దసంఖ్యలోనే ఉన్నట్టు ఆరోపణలున్నాయి. అలాంటి వారిపై టీటీడీకి, విజిలెన్స్ విభాగానికి తరచూ ఆధారాలతో సహా ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఇకపై ఇలాంటి ఫిర్యాదులు వస్తే టీటీడీ సీరియస్‌గా పరిగణించనుంది. అలాంటి వారిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించనుంది. విచారణలో పక్కా ఆధారాలు లభిస్తే వారిని సర్వీసు నుంచి తొలగించనుంది. ఈ నెల 1న జరిగిన టీటీడీ అధికారుల సమావేశంలో దీనిపై సమీక్షించినట్టు సమాచారం. విజిలెన్స్ నివేదికల ఆధారంగా సస్పెండైన 9మంది అధికారులు, ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిసింది. వారిపై లోతుగా విచారించి సమగ్ర నివేదిక ఇవ్వాలని విజిలెన్స్‌ను పాలకమండలి ఆదేశించినట్టు సమాచారం. అరకొర ఆధారాలతో చర్యలు తీసుకుంటే న్యాయపరమైన చిక్కులు వస్తాయని, న్యాయస్థానాల్లో టీటీడీ వైపు నుంచి కేసులు బలంగా నిలిచేలా పక్కా ఆధారాలు సేకరించాలని విజిలెన్స్ అధికారులను బోర్డు ఆదేశించినట్టు తెలిసింది.

ర్యాపిడో ఆటో డ్రైవర్ దురాగతం

తిరుపతిలో విద్యార్థినిపై అత్యాచారం

పరారీలో నిందితుడు.. గాలింపు ముమ్మరం

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో ఓ విద్యార్థినిపై ర్యాపిడో ఆటో డ్రైవర్ అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అలిపిరి సీఐ రాంకిశోర్ తెలిపిన ప్రకారం.. అనంతపురానికి చెందిన విద్యార్థిని తిరుపతిలోని ప్రైవేటు హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటోంది. మరో హాస్టల్ మారడానికి లగేజీ తీసుకెళ్లేందుకు కొద్దిరోజుల క్రితం ఆన్‌లైన్‌లో ర్యాపిడో ఆటో బుక్ చేసుకుంది. దీంతో ఆమె మొబైల్ నంబరు, తిరుపతిలోనే ఉంటున్న కర్నూలుకు చెందిన ఆటో డ్రైవర్ సాయికుమార్ వద్ద సేవ్ అయింది. లగేజీ తీసుకెళ్లి దించేశాక.. అతడు ఆమెకు ఫోను చేయడంతో పరిచయం పెరిగింది. ఈ క్రమంలో ఈ నెల 2న సాయంత్రం సాయికుమార్ ఆమెకు ఫోన్ చేసి భవానీనగర్ సర్కిల్‌కు రమ్మని చెప్పాడు. అక్కడి నుంచి ఆమెను ఆటోలో నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. చివరికి సోమవారం రాత్రి స్నేహితురాలితో కలిసి బాధితురాలు అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోక్సో చట్టం కింద సాయికుమార్‌పై కేసు నమోదు చేశారు. నిందితుడు ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో ఆచూకీ గుర్తించడం కష్టంగా మారింది. ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్రంగా స్పందించారు. ఆటో డ్రైవర్‌ను తక్షణమే అరెస్టు చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.



వైద్య పరీక్షల అనంతరం సిట్ కార్యాలయానికి వెళుతున్న సుబ్రహ్మణ్యం, అజయ్‌కుమార్ సుగంధి

నెయ్యి కల్తీ జరిగినట్లు వైవీకి చెప్పా

» అయినా నాటి టీటీడీ చైర్మన్ పట్టించుకోలేదు

» సీబీఐ కస్టడీ తొలి రోజు విచారణలో మాజీ జీఎం సుబ్రహ్మణ్యం వెల్లడి

» పలు ప్రశ్నలకు సమాధానాలు దాటవేసిన సుగంధి

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ జీఎం సుబ్రహ్మణ్యం, భోలేబాబా అధికార ప్రతినిధి అజయ్‌కుమార్ సుగంధి కస్టడీ విచారణ తొలిరోజు సీబీఐ సిట్ సరైన సమాధానాలు రాబట్టలేకపోయింది. వారిద్దరూ ఎక్కువగా మౌనాన్నే ఆశ్రయించారని తెలిసింది. అయితే టీటీడీకి సరఫరా అయిన నెయ్యిలో వెజిటబుల్ ఆయిల్ కలిపిన విషయాన్ని అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి చెప్పానని, అయినా ఆయన పట్టించుకోలేదని సుబ్రహ్మణ్యం చెప్పినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కల్తీ నెయ్యి ఎందుకు సరఫరా చేస్తున్నారని ఎప్పుడైనా డెయిరీ నిర్వాహకులను అడిగావా అన్న ప్రశ్నతో పాటు ఇతర ప్రశ్నలపై సుబ్రహ్మణ్యం నుంచి సమాధానం రానట్లు సమాచారం. ఇక అజయ్‌కుమార్ సుగంధి కూడా చాలా ప్రశ్నలకు మౌనంగా ఉన్నట్లు తెలిసింది. 'డెయిరీలో ఎన్నేళ్లుగా పనిచేస్తున్నావు? అక్కడ నీ పాత్ర ఏమిటి? టీటీడీలో బాగా పరిచయమున్న అధికారుల పేర్లు చెప్పు. మీ డెయిరీ నుంచి టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా అవుతున్నట్లు తెలుసా? నీతో టీటీడీ అధికారులు ఎవరెవరు.. ఎన్నిసార్లు మాట్లాడారు? అప్పటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్న ఏం మాట్లాడాడు. డెయిరీ నుంచి అతడికి ముడుపులు ఇచ్చారా' అని సుగంధిని ప్రశ్నించగా, వీటిలో ప్రాథమిక అంశాలకు తప్ప కీలకమైన ప్రశ్నలపై సుగంధి మౌనంగా ఉన్నట్లు సమాచారం. టీటీడీలో జీఎంలుగా పనిచేసిన అధికారులు తెలుసా అన్న ప్రశ్నకు.. వారితో తనకు ఏం సంబంధమని, ఏవైనా ఉంటే తమ యాజమాన్యం చూసుకుంటుందని చెప్పినట్లు తెలిసింది. వీరిద్దరిని నాలుగు రోజుల పాటు సీబీఐ కస్టడీకి ఇచ్చేందుకు సోమవారం నెల్లూరు ఏసీబీ కోర్టు అనుమతిచ్చిన విషయం విదితమే. పటిష్ఠ భద్రత మధ్య వారిని నెల్లూరు జైలు నుంచి మంగళవారం మధ్యాహ్నం 2.15 గంటలకు తిరుపతికి తీసుకొచ్చారు. రుయాలో వైద్య పరీక్షలు నిర్వహించారు. తర్వాత టీటీడీ భూదేవి కాంప్లెక్సులోని సీబీఐ సిట్ కార్యాలయానికి తీసుకెళ్లి సాయంత్రం 6 గంటలకు వరకు విచారించారు. ఈ ఇద్దరిని మరో మూడు రోజుల పాటు విచారించనున్నారు. సుబ్రహ్మణ్యంకు అధిక రక్త పోటు ఉన్నట్లు వైద్య పరీక్షల్లో తెలిసింది.

ఫైబర్‌నెట్ కేసులో గౌతంరెడ్డి ఫిర్యాదుదారుడే కాదు

» థర్డ్ పార్టీకి రికార్డు ఎలా ఇస్తారు?: సీఐడీ వాదనలు

» పిటిషన్ విచారణకు స్వీకరించే అంశంపై రేపు తీర్పు

విజయవాడ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): "ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో ఆ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పి.గౌతంరెడ్డి అసలు ఫిర్యాదుదారుడే కాదు. అప్పటి ఎండీ మధుసూదనరెడ్డి ఈ కేసులో ఫిర్యాదుదారుడు" అని సీఐడీ సీనియర్ కౌన్సిల్ యు.అఖిల్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఫైబర్‌నెట్ కేసులో తీర్పును వెలువరించే ముందు తన వాదనలు వినాలని వైసీపీ నేత, కార్పొరేషన్ మాజీ చైర్మన్ గౌతంరెడ్డి ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించాలా, వద్దా అన్న అంశంపై కోర్టులో మంగళవారం వాదనలు జరిగాయి. గౌతంరెడ్డి తరఫున మాజీ ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, ప్రాసిక్యూషన్స్ మాజీ డైరెక్టర్ సుదర్శన్‌రెడ్డి, విష్ణువర్ధన్ వాదనలు వినిపించారు. సీఐడీ తరఫున అఖిల్ వాదనలు వినిపిస్తూ.. రాజకీయ దురుద్దేశంతో వైసీపీ హయాంలో 2021లో ఫైబర్‌నెట్ కేసు నమోదు చేశారన్నారు. అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుపై సీఐడీ కేసు నమోదు చేసిందన్నారు. ఇందులో ఎక్కడా గౌతంరెడ్డి ఫిర్యాదు చేయలేదన్నారు. కేసుకు సంబంధించిన రికార్డులు ఇవ్వాలని మూడో వ్యక్తి పిటిషన్లు దాఖలు చేస్తున్నారన్నారు. వారికి రికార్డులు ఎలా ఇస్తారని వాదించారు. వాదనలు పూర్తవడంతో గౌతంరెడ్డి పిటిషన్‌పై గురువారం తీర్పు వెలువరిస్తానని న్యాయాధికారి పి.భాస్కరరావు తెలిపారు.

మద్యం కేసులో సీజ్ చేసిన కార్లపై 16న తీర్పు

» రగ్గు, దిండు ఇప్పించాలని అనిల్ చోక్రా పిటిషన్

విజయవాడ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని అరెస్టు చేసినప్పుడు సిట్ అధికారులు సీజ్ చేసిన కారుల విడుదలపై విజయవాడ ఏసీబీ కోర్టు 16న తీర్పు ఇవ్వనుంది. సిట్ అధికారులు రాజశేఖర్‌రెడ్డిని అరెస్టు చేసినప్పుడు రెండు కారులను సీజ్ చేసింది. ఆ కారులు తమ కంపెనీకి చెందినవని ఇస్పాత్ కంపెనీ కొద్దిరోజుల క్రితం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వాటిని విడుదల చేయడానికి ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించింది. దీనిపై మంగళవారం వాదనలు ముగిశాయి. జైల్లో ఉన్న తనకు దిండు, రగ్గు ఇప్పించాలని అనిల్ చోక్రా ఏసీబీ కోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రాసిక్యూషన్, జైలు అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను జడ్జి పి.భాస్కరరావు గురువారానికి వాయిదా వేశారు.

నకిలీ మద్యం నిందితులకు రిమాండ్ పొడిగింపు

విజయవాడ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యం కేసులో వివిధ జైళ్లలో ఉన్న నిందితులకు విజయవాడ ఆరో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి జి.లెనిన్‌బాబు 18 వరకు రిమాండ్‌ను పొడిగించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్దనరావు, మాజీ మంత్రి జోగి రమేశ్, రాము సోదరులు, తిరుమలశెట్టి శ్రీనివాసరావుతో పాటు కొంతమంది నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉన్నారు. మొత్తం 17 మంది నిందితులను జైలు అధికారులు వర్చువల్‌గా న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు.

నకిలీ మద్యం కేసులో జయచంద్రారెడ్డి పీఏ అరెస్టు

ములకలచెరువు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో టీడీపీ నుంచి సస్పెండైన తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్(ఏ5)ను ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కేసులో ముందస్తు బెయిల్ కోసం విజయవాడ హైకోర్టు లాయర్‌ను కలసి ఓ బస్సులో వస్తున్న రాజేశ్‌ను ఎక్సైజ్ పోలీసులు నెల్లూరు జిల్లా నాయుడుపేట వద్ద పట్టుకున్నారు. అతడిని వెంట తీసుకెళ్లి ఈ కేసులో మరో నిందితుడైన జయచంద్రారెడ్డి ఇంట్లో పనిచేసే బాబు అలియాస్ అన్బురాసు(ఏ 19)ను బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు. తంబళ్లపల్లె కోర్టులో రాజేశ్‌ను హాజరు పరిచారు. జడ్జి ఉమర్ ఫరూక్ 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో రాజేశ్‌ను మదనపల్లె సబ్‌జైలుకు తరలించారు.



గంగోత్రి నుంచి సాష్టాంగ ప్రణామాలతో సాగుతున్న ఉపేంద్రదాస్

గంగోత్రి టూ రామేశ్వరం!

» 3,300 కిలోమీటర్ల 'సాష్టాంగ' యాత్ర

» ఓ సాధువు సాహసోపేతమైన ప్రయాణం

» తనకు మార్గం చూపేది ఆ శివయ్యేనని వెల్లడి

చింతూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): విశ్వకల్యాణమే తన ఆకాంక్ష అంటూ ఓ సాధువు సాష్టాంగ ప్రణామాలతో రామేశ్వరంలోని రంగనాథస్వామి ఆలయానికి బయలుదేరారు. అత్యంత క్లిష్టతరమైన ఈ ప్రయాణం ఎక్కడా ఆగిపోకూడదన్న ఉద్దేశంతో కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక థర్మాకోల్ రోడ్డుపై పరుస్తూ.. ఒక్కొక్కటిగా సాష్టాంగ ప్రణామం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చట్టి కూడలి వద్ద ఆయన కొద్దిసేపు సేదతీరారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. 'నా పేరు ఉపేంద్ర దాస్. మాది ఉత్తరాఖండ్‌లోని గంగోత్రి. విశ్వకల్యాణమే నా ఆకాంక్ష. అందుకే గంగోత్రి నుంచి తమిళనాడులోని రామేశ్వరం వరకు పొర్లు దండాలు పెట్టుకుంటూ వెళ్తున్నాను. 3,300 కి.మీ. సాగే నా ప్రయాణం మంగళవారం నాటికి 3 నెలల పూర్తయ్యాయి. రోజుకు 20 కిలోమీటర్ల వరకు వెళ్లగలుగుతున్నాను. ఇది కష్టమైన సాధనే అయినప్పటికీ.. ఆ శివయ్యే నాకు మార్గం చూపుతున్నాడు' అని తెలిపారు. కాగా, యాత్ర పొడుగునా తనకు ఓ మనిషి సాయంగా వస్తున్నారని, రాత్రి సమయంలో మాత్రమే తాను సొంతంగా భోజనం తయారు చేసుకుని భుజిస్తున్నానని తెలిపారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : N.Rahul Kumar, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.